# భారత ప్రభుత్వము మరియు రాజకీయాలు

## (రాజానీతి శాస్త్రం)

## బి. ఎ. ద్వితీయ సంవత్సరం

## సెమిష్టర్ –3


**రచయితలు**

**డా. ఎ. వెంకటరావు**
సహ ఆచార్యులు,
రాజనీతి శాస్త్రము మరియు
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం
ఎ. యు. ఎం. ఎస్. ఎన్. పి. జి. సెంటర్, కాకినాడ.

**డా. డి . వెంకటేశ్వరరావు**
అధ్యాపకులు,
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం (పి. జి.),
శ్రీ వై. ఎన్. కళాశాల, నర్సాపూర్

**డా. బి.వి. బాలకృష్ణ**
అధ్యాపకులు,
రాజనీతిశాస్త్ర విభాగము,
సర్. సి.ఆర్.ఆర్. కళాశాల, ఏలూరు.

**డా. ఎం. పాండురంగారావు,**
అధ్యాపకులు,
రాజనీతిశాస్త్ర విభాగం (పి. జి.),
సర్ సి. ఆర్. ఆర్. కళాశాల,
ఏలూరు.

**శ్రీ పసుమర్తి అప్పారావు**
అధ్యాపకులు,
టి.జె.పి.ఎస్. కళాశాల,
గుంటూరు.

**డా.కె. వి.ఆర్. శ్రీనివాస్**
రాజనీతి శాస్త్రము మరియు
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

**సంపాదకులు**

**ఆచార్య బి. దోసగిరిరావు**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఎ.యం.యస్.యన్. పి.జి. సెంటర్, కాకినాడ.

**సంచాలకులు**

**డా. నాగరాజు బట్టు**
*ఎం ,.ఎ.బీ.ఎంహెచ్..ఆర్.ఎం.,ఎం.ఎస్. సి.(సైకాలజి), ఎల్ ,.ఎం.ఎల్.ఎం.ఎ.(సోషియాలజి), ఎంఇ.. డి., ఎం.ఫీల్., పిహెచ్.డి.*
దూర విద్యాకేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్ – 522 510, గుంటూరు.

**Ph : 0863 - 2346208, 2346222, 2346259 ( Study Material)**
**Website : www.anucde.info**
**e-mail : anucdedirector@gmail.com**

# బి. ఎ. ద్వితీయ సంవత్సరం, సెమిష్టర్ – 3
# రాజానీతి శాస్త్రం : భారత ప్రభుత్వము మరియు రాజకీయాలు

**తొలి ప్రచురణ : 2023**

**కాపీల సంఖ్య :**

**© ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం**

ఈ పాఠ్య పుస్తకం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని దూర విద్యాకేంద్రం నందు ద్వితీయ సంవత్సరం బి. ఎ. విద్యనభ్యసించున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకంగాను మరియు పరిమిత పంపిణికై ఉద్దేశించి ముద్రించబడినది.

**ప్రచురణ కర్త :**
**డా. నాగరాజు బట్టు,**
**సంచాలకులు,**
**దూర విద్యాకేంద్రం,**
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.**

**ప్రచురించినది :**

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు,పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే 'A' గ్రేడ్ ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికిసంతోషిస్తున్నాను.ప్రస్తుతం గుంటూరు , ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలలకు డిప్లమో, డిగ్రీ , పీజీ స్థాయి విద్యా బోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003 –2004 లో దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్లి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక గల గృహిణులకు ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బీ.కాం., బి. ఎస్ సి. , పీజీ స్థాయిలో ఎం.కామ్., ఎం.ఎస్ సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బీ.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అని సర్టిఫికెట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యను అభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి మున్ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవన యాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగ అవకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో–ఆర్డినేటర్లకు, అకాడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి.రాజశేఖర్**

**ఉపకులపతి**

**ఆచార్యనాగార్జునవిశ్వవిద్యాలయం.**

**B.A. POLITICAL SCIENCE SECOND YEAR**
**THIRD SEMESTER**
**(Under CBCS w.e.f 2020-21)**

## Course – 3 : INDIAN GOVERNMENT AND POLITICS

**Learning Outcomes :**

On successful completion of the course the students will be able to :

- Acquire knowledge about the historical background of Constitutional development in India, appreciate philosophical foundations and salient features of the Indian Constitution.
- Analyze the relationship between State and individual interms of Fundamental Rights and Directive Principles of State Policy.
- Understand the composition of and functioning of Union Government as well as State Government and finally
- Acquaint themselves with the judicial system of the country and its emerging trends such as judicial reforms.

**UNIT – I : SOCIAL AND IDEOLOGICAL BASE OF THE INDIAN CONSTITUTION**

Constituent Assembly – Nature, Composition, Socio – Economic, Philosophical Dimensions and Salient Features of the Indian Constitution.

**UNIT – II : INDIVIDUAL AND STATE**

Fundamental Rights, Directive Principles of State Policy and Fundamental Duties – Differences between Fundamental Rights and Directive Principles of State Policy.

**UNIT – III : UNION EXECUTIVE**

1. President of India-Mode of Election, Powers and Functions.

2. Parliament – Composition, Powers and Functions, Legislative Committees, Prime Minister and Council of Ministers – Powers and Functions, Role in Coalition Politics.

**UNIT – IV : STATE EXECUTIVE**

1. Governor – Mode of Appointment, Powers and Functions.
2. Legislature – Composition , Powers and Functions, Chief Minister and Council of Ministers-Powers and Functions

**UNIT – V : THE INDIAN JUDICIARY**

1. Supreme Court – Composition and Appointments, Powers and Functions or Jurisdiction of the Supreme Court, Judicial Review, Judicial Activism.
2. High Court – Composition, Powers and Functions, Debates on the mode of appointment of Judges-National Judicial Appointments Commission and Judicial Reforms.

**REFERENCE BOOKS :**

| | | |
|---|---|---|
| ➢ M.V.Pylee | : | *Indian Constitution,*<br>*Constitutional Government in India*<br>*Constitutional History of India* |
| ➢ Durga Das Basu | : | *An Introduction to the Constitution of India* |
| ➢ Rajni Kothari | : | *Politics in India* |
| ➢ SanghMittra | : | *Indian Constitution Acts (East India Company to Independence)* |
| ➢ Hoshiar Singh,<br>P.C.Mathur&Pankaj Singh (ed) | : | *Coalition Governments & Good Governance* |
| ➢ B.C.Fadia | : | *Indian Government and Politics* |
| ➢ SubhashC.Kashyap | : | *Concise Encyclopedia of Indian Constitution* |
| ➢ P.B.Rathod&VimlaRathod | : | *Indian Constitution, Government and Political System* |
| ➢ Verinder Grover (ed) | : | *Federal System, State Autonomy and Centre-State Relations in India.* |
| ➢ Prof.Lalaiah,P.Venkataramana,<br>K.SaiBaba&K.Mallesam,<br>Prof.V.RaveendraSastry (ed) | : | *Indian Government-Politics* |

| | | |
|---|---|---|
| ➢ M.Lakshmikant | : | *Indian Polity* |
| ➢ R.C.Agarwal& Mahesh Bhatnagar | : | *Constitutional Development and National Movement of India* |
| ➢ Singh &Saxena | : | *Indian Politics : Contemporary Issues and Concerns* |
| ➢ Austin Granville | : | *The Indian Constitution : Cornerstone of a Nation, Working of a Democratic Constitution : The Indian Experience* |
| ➢ W.H.Morris Jones | : | *Government and Politics of India* |
| ➢ M.P.Jain | : | *Indian Constitutional Law* |
| ➢ Subhash C. Kashyap. | : | *Our Constitution, Our Parliament, Our Political* |
| | | *System* |
| ➢ A.S.Narang | : | *Indian Political System, Process and Development* |
| ➢ Rajeev Bhargav | : | *Politics and Ethics of the Indian Constitution* |
| ➢ Bipin Chandra | : | *Nationalism & Colonialism in Modern India* |
| ➢ Paul R.Brass | : | *The Politics in India since Independence* |
| ➢ K.SubrataMitra | : | *Politics in India : Structure, Process and Policy* |
| ➢ S.H.Patil | : | *The Constitution, Government and Politics in India* |
| ➢ VishnooBhagwan&VidyaBhusan | : | *Indian Administration* |

***ANNEXURE***

**CO-CURRICULAR ACTIVITIES**

- All Co-curricular activities recommended at Course – I
- Peers and self-assessment outputs from individual and collaborative work.
- Individual observations in field studies and recordings in the areas related to syllabus
- Conduct of a Mock Parliament on important current issues for awareness about the proceedings of the Parliament, intensity of debates and understanding the outcomes.
- A Field Visit to a Court to observe the structure and its exercise of powers.
- Discussion of Previous Question Papers relating to Services (Service Commissions and other Recruitment Agencies) for an understanding of different approaches
- Study projects on selected local real time problems.

**MODEL QUESTION PAPER**

**B.A. DEGREE EXAMINATION.**

**Second Year – Third Semester**

**Part – II : Political Science**

**Paper III – INDIAN GOVERNMENT AND POLITICS**

**Time: Three hours** **Max. Marks : 70**

**SECTION A** **( 5 x 4 = 20 Marks)**

Answer any **FIVE** questions.

Each question carries 5 marks.

1. Fundamental duties.

   ప్రాథమిక విధులు.

2. Role of Lok – Sabha speaker.

   లోక్ సభ స్పీకర్ పాత్ర.

3. Sarkaria Commission Reommondations.

   సర్కారియా కమిషన్ సిఫార్సులు.

4. Role of Regional Parties.

   ప్రాంతీయ పార్టీల పాత్ర.

5. Abolition of 370 Article.

   370 ఆర్టికల్ రద్దు.

6. Judicial Review.

   న్యాయ సమీక్ష.

7. Right to property.

   ఆస్తి హక్కు.

8. Secular State.

   లౌకిక రాజ్యము.

9. President Rule.

   రాష్ట్రపతి పాలన.

10. Coalition politics.

    సంకీర్ణ రాజకీయాలు.

**SECTION – B** **(5 x 10 = 50 Marks)**

Answer ALL questions.

Each question carries 10 marks.

11. Define constitution, explain the salient features of Indian constitution.
రాజ్యాంగాన్ని నిర్వచించి భారత రాజ్యాంగ లక్షణాలను వివరింపుము.

Or

Write an essay on fundamental rights.

ప్రాథమిక హక్కుల పై ఒక వ్యాసం రాయండి.

12. Explain the powers and functions of the President of India.
భారత రాష్ట్రపతి అధికారాలు – విధులను వివరింపుము.

Or

Explain the directive principles of state policy.

ఆదేశిక సూత్రాలను గూర్చి వివరింపుము.

13. Explain the composition, powers and functions of the Union council of Ministers.
కేంద్ర మంత్రి మండలి నిర్మాణము, అధికారాలు విధులను వివరింపుము.

Or

Explain the composition, powers and functions of the Parliament.

పార్లమెంట్ నిర్మాణము, అధికారాలు – విధులు వివరింపుము.

14. Explain the composition, powers and functions of the Supreme Court.
సుప్రీం కోర్టు నిర్మాణము, అధికారాలు – విధులు వివరింపుము.

Or

Explain the powers and functions of the Governor.

గవర్నర్ అధికారాలు – విధులు వివరింపుము.

15. Explain the powers and functions of the Chief Minister.
ముఖ్య మంత్రి అధికారాలు – విధులు వివరింపుము.

Or

Debate on the mode of appointment of Judges.

జడ్జిల నియామకం గూర్చి చర్చింపుము.

*****

# విషయసూచిక


| యూనిట్ సంఖ్య | పాఠం సంఖ్య | పాఠం పేరు | పేజి సంఖ్య నుండి | వరకు |
|---|---|---|---|---|
| యూనిట్ - 1 | 1 | భారత రాజ్యాంగ నిర్మాణం | 1.1 | 1.7 |
| | 2 | భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు | 2.1 | 2.5 |
| యూనిట్ - 2 | 3 | ప్రాథమిక హక్కులు | 3.1 | 3.9 |
| | 4 | నిర్దశక సూత్రాలు | 4.1 | 4.6 |
| | 5 | ప్రాథమిక హక్కు లు – నిర్దశేక సూత్రాల మధ్య భేదాలు | 5.1 | 5.7 |
| యూనిట్ - 3 | 6 | భారత రాష్ట్రప తి – ఎన్నికల విధానం, అధికారాలు మరియు విధుల | 6.1 | 6.9 |
| | 7 | పార్లమెంట్ కూర్పు, అధికారాలు మరియు విధులు, శాసన సభ సంఘాలు | 7.1 | 7.9 |
| | 8 | ప్రధాన మంత్రి మరియు మంత్రి మండలి అధికారాలు మరియు విధులు. | 8.1 | 8.9 |
| | 9 | సంకీర్ణ రాజకీయాల పాత్ర | 9.1 | 9.10 |
| యూనిట్ - 4 | 10 | గవర్నర్ నియామకం – అధికారాలు మరియు విధులు | 10.1 | 10.9 |
| | 11 | శాసనసభ కూర్పు అధికారాలు మరియు విధు లు. | 11. 1 | 11.10 |
| | 12 | ముఖ్య మంత్రి మరియు మంత్రుల మండలి – అధికారాలు మరియు విధులు | 12. 1 | 12.9 |
| యూనిట్ - 5 | 13 | సుప్రం కోర్టు కూర్పు మరియు నియామకం, అధికారం మరియు విధు లు. | 13. 1 | 13.5 |
| | 14 | న్యాయ సమీక్ష మరియు న్యాయ క్రియాశీలత | 14. 1 | 14.5 |
| | 15 | హైకోర్టు కూర్పు, అధికారాలు మరియు విధులు, న్యాయ మూర్తుల నియామక విధానంపై చర్చ | 15. 1 | 15.6 |
| | 16 | న్యాయ సంస్కరణలు | 16. 1 | 16.11 |

# పాఠం-1
# భారత రాజ్యాంగ నిర్మాణం

**లక్ష్యము :**

- ఈ భాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలపై అవగాహన పెంచుకుంటారు.
- భారత రాజ్యాంగ నిర్మాణం తెలుసుకుంటారు. భారత రాజ్యాంగం ఉద్దేశ్యాలను వివరించగలుగుతారు.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


1.1 పరిచయం

1.2 రాజ్యాంగ సభ (రాజ్యాంగ పరిషత్తు)

1.3 రాజ్యాంగ పరిషత్తు నిర్మాణం

1.4 భారత రాజ్యాంగ నిర్మాణం

1.4.1 నెహ్రూ రిపోర్టు లేదా నెహ్రూ నివేదిక- 1928

1.5 రౌండ్ టేబుల్ సమావేశాలు

1.5.1 మొదటి రౌండ్ టేబుల్ సమావేశం (12 నవంబరు 1930 - 19 జనవరి 1931

1.5.1.1 గాంధీ-ఇర్విన్ ఒప్పందం (5 మార్చి, 1931)

1.5.2 రెండవ రౌండ్ టేబుల్ సమావేశం (1931)

1.5.2.1 కమ్యూనల్ అవార్డు (16 ఆగష్టు 1932)

1.5.3 మూడవ రౌండ్ టేబుల్ సమావేశం (1932)

1.5.3.1 1935 -1947 భారత ప్రభుత్వ చట్టం

1.6 రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు

1.7 ఇతర కార్యక్రమాల నిర్వహణ

1.8 స్వీయ అంచనా ప్రశ్నలు

1.9 ఉపయుక్త గ్రంధాలు


## 1.1 పరిచయం :

మూడవ ప్రపంచ దేశాల్లోని ఎక్కువ దేశాలు సామ్రాజ్యవాద ఆధిపత్యంనుండి స్వాతంత్ర్యం పొందిన దేశాలే. భారతదేశం తోపాటు కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు తమ జాతీయ పునర్నిర్మాణంకోసం సాంఘిక, ఆర్థిక మార్పు సాధనకోసం అనువైన రాజ్యాంగాన్ని నిర్మించుకోవడమే తమ తక్షణకర్తవ్యంగా భావించాయి. భారతదేశంకూడా రాజ్యాంగ వ్యవస్థను, ప్రభుత్వ యంత్రాంగా న్ని ఏర్పాటుచేసుకునేందుకు ఒక రాజ్యాంగ సభ (రాజ్యాంగ పరిషత్) ను ఏర్పాటు చేసుకుంది. ఇలా ఏర్పాటైన రాజ్యాంగ సభ ముందున్న ఏకైక లక్ష్యం భారతదేశంలో ఎదురయ్యే సాంఘిక, ఆర్థిక పరిస్థితులను నిలువగలిగిన కొత్త రాజ్యాంగాన్ని నిర్మించుకోవడం.

## 1.2 రాజ్యాంగ సభ (రాజ్యాంగ పరిషత్తు) :

భారతీయ ప్రజా ప్రతినిధులతో కూడిన "రాజ్యాంగ పరిషత్తు" ను ఏర్పాటు చేయాలని డిసెంబర్ 1918లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో స్వయం నిర్ణయాధికారం అనే భావనతో ఒక తీర్మానం చేసింది. ఇదే విషయాన్ని 8 జనవరి 1922వ తేదీన "యంగ్ ఇండియా" పత్రికలో స్వరాజ్ అనేది బ్రిటిష్ వారు ఇచ్చే ఉచిత కానుక కాదని, అది భారత ప్రజల స్వయం వ్యక్తీక రణంగా మహాత్మాగాంధీ పేర్కొన్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాణ సభ మాత్రమే దేశానికి మరియు ప్రజల అవసరాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యాంగం రూపొందిస్తుందని అభిప్రాయపడ్డారు. 17 మే 1927న బాంబే సమావేశంలో మోతీలాల్ నెహ్రూ రాజ్యాంగ రచన ఆవశ్యకత గురించి ప్రస్తావించడం జరిగింది. భారతీయ నాయకులు 28 ఫిబ్రవరి 1928న 29 పార్టీలతో ఢిల్లీలో ఒక అఖిల పక్ష సమావేశాన్ని

ఏర్పాటుచేశారు. భారత జాతీయ కాంగ్రెస్ 19 మే 1928 డా॥ M.A. అన్సారి అధ్యక్షతన బొంబాయిలో జరిగిన సమావేశంలో రాజ్యాగ రచనకు "మోతీలాల్ నెహ్రూ" అధ్యక్షతన ఎనిమిది మంది సభ్యులతో గూడిన ఒక ఉపసంఘాన్ని ఏర్పరిచింది. దీనిలోని సభ్యులు లాలాలజపతిరాయ్, తేజ్ బహదూర్ ప్రూ, సుభాష్ చంద్రబోస్, జయకర్, షోయబ్ ఖురేషి, సర్దార్ మంగళా ్సంగ్, M. N. ఆన్సర్ అలీ ఇమాం, G. R. ప్రధాన్లు.

3 నెలల సమయంలోనే మోతీలాల్ నెహ్రూ సబ్ కమిటీ "ఒక నివేదిక"ను రూపొందించి 10 ఆగష్టు 1928వ తేదీన సమర్పించినది. ఆ నివేదిక "గొప్ప రాజనీతిజ్ఞత ఉన్నవారు తయారుచేసినట్లుందని " ప్రశంసించబడింది. దీనికి నెహ్రూ నివేదిక అని పేరు. దీనిని భారతీయులు రాజ్యాంగ రచనకు చేసిన తొలి ప్రయత్నంగా చెప్పవచ్చు. ఇంకా దీనిని ప్రస్తుత రాజ్యాంగానికి ఒక "నమూనా" గా పేర్కొనవచ్చు.

బ్రిటిష్ ప్రభుత్వం ఏకపక్షంగా శ్వేత పత్రాన్ని 1933లో ప్రకటించినప్పుడు కాంగ్రెస్ దాన్ని పూర్తిగా తిరస్కరించింది. భారతీయులకు ప్రాతినిధ్యంగల రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, రాజ్యాంగ రచన జరపాలని 1934 లో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ కోరింది. మానవతావాది అయిన మానవేంద్రనాథాయ్ 1934లో భారతీయులు స్వయంగా తమ రాజ్యాంగాన్ని తాము రూపొందించుకోవాలి అని అభిప్రాయపడ్డాడు. అయితే అతని అభిప్రాయాన్ని ఏపార్టీకూడా పెద్దగా పరిగణలోనికి తీసుకోలేదు. 1935 - భారత ప్రభుత్వ చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించినప్పుడు దానిని వ్యతిరేకించిన భారత జాతీయ కాంగ్రెస్ నెహ్రూ అధ్యక్షత వహించిన ఫైజాపూర్ సమావేశంలో మొదటిసారిగా అధికారపూర్వకంగా 1937 రాజ్యాంగ పరిషత్తుకై డిమాండ్ చేసింది.

1938లో జవహర్లాల్ నెహ్రూ స్వతంత్ర భారతదేశ రాజ్యాంగం ఇతరుల జోక్యం లేకుండా సార్వత్రిక ఓటుహక్కు ద్వారా ఎన్నుకొనే రాజ్యాంగ నిర్మాణ సభ ద్వారా రూపొందించబడాలని ప్రతిపాదించారు. భారతీయులతో రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసినట్లయితే కుల, మత, వర్గాల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తన హరిజన్ పత్రికలో 25 నవంబర్ 1939న గాంధీజీ పేర్కొన్నారు.

2వ ప్రపంచ యుద్ధసమయంలో భారతీయుల సహకారంకోసం బ్రిటిష్ ప్రభుత్వం ఆగష్టు (1940) ప్రతిపాదన ద్వారా "రాజ్యాంగ పరిషత్తు" ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. అయితే దానిని భారతీయులు ఆమోదించకపోవడంతో 1942 క్రిప్స్ రాయబారాన్ని పంపి, యుద్ధం ముగియగానే రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేస్తామని వాగ్దానం చేసింది.

1945 సెప్టెంబరులో భారతీయులకోసం రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేస్తునట్లు బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది. దీనికనుగుణంగా లార్డ్ వేవెల్ 19 సెప్టెంబర్ 1945 నాడు ఆల్ ఇండియా రేడియో - ఢిల్లీ కేంద్రం నుండి మాట్లాడుతూ అతిత్వరలో రాష్ట్ర శాసనసభలకు ముందుగా ఎన్నికలు జరుగుతాయి. వాటికి ఎన్నికైన సభ్యులు రాజ్యాంగపరిషత్తు సభ్యులను ఎన్నుకుంటారని. ప్రకటించారు. కేబినెట్ మిషన్లో ముగ్గురు సభ్యులు లాల్ పధిక్ లారెన్స్, సర్ స్టాటిల్ క్రిప్స్ మరియు A.V.అలెగ్జాండర్ భారతదేశానికి మార్చి 24, 1940 న వచ్చారు.

క్యాబినెట్ మిషన్ (1946) ప్లాన్ ద్వారా నిర్ణయించబడిన రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్య 389. ఈ సంస్థ 31 డిసెంబర్ 1947 నాటికి 299 కు తగ్గింది. బ్రిటిష్ ప్రావిన్స్ సభ్యుల సంఖ్య 296 నుండి 229 కు స్వదేశీ సంస్థానాల సభ్యుల సంఖ్య 93 నుండి 70 లకు తగ్గింది.

### 1.3 రాజ్యాంగ పరిషత్తు నిర్మాణం :

మంత్రిత్రయ ప్రతిపాదన (1946) ల ఆధారంగా భారత రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేబినేట్ రాయబారి సిఫార్సుల మేరకు రాజ్యాంగ పరిషత్తు సభ్యుల సంఖ్య, ఎన్నిక విధానం ఇతర ప్రక్రియలను నిర్ణయించడం జరిగింది. రాజ్యాంగ పరిషత్తుకు పరోక్ష ఎన్నికలు జూన్ - జూలై 1946 లో జరిగాయి. ఎన్నికలు నైష్పత్తిక ప్రాతిపదికపై ఒక ఓటు బదిలీ పద్ధతిలో జరిగాయి. రాష్ట్రాల్లో కేవలం 28.5% ఓటర్లు మాత్రమే ఎన్నికల్లో పాల్గొనడానికి వీలు కలిగింది. ప్రతి ప్రావిన్సునుండి 10 లక్షల జనాభాకు ఒక సభ్యుడు ప్రాతినిధ్యం వహిస్తాడు. బ్రిటిషు పాలిత ప్రాంతాలలో 3 ప్రధాన వర్గాలైన మహమ్మదీయులు,

### 1.4 భారత రాజ్యాంగ నిర్మాణం :

సిక్కులు, జనరల్ కేటగిరి వారికి జనాభా దామాషా మేరకు సీట్లు కేటాయించారు. స్వదేశీ సంస్థానాల సభ్యులను వయోజన ఓటు ద్వారాగాక నామినేషన్ పద్ధతిద్వారా నియమించారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా జవహర్లాల్ నెహ్రూను వేవెల్ ఆహ్వానించాడు. భారత రాజ్యాంగ రూపకల్పనలో అనేక దశలను

మనం గమనించవచ్చు. పూర్తిగా రాజ్యాంగం తయారు అవ్వడానికి అనేక కమిటీలు ఇతర రాజ్యాల నుండీ నమూనాలను గ్రహించడం జరిగింది.

### 1.4.1 నెహ్రూ రిపోర్టు లేదా నెహ్రూ నివేదిక- 1928 :

సైమన్ కమీషన్ను బహిష్కరిస్తున్నా మని, దానిని ప్రతిఘటిస్తామని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీనివాస అయ్యంగార్ 14 నవంబర్ 1927న ప్రకటించాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న భారత వ్యవహారాల మంత్రి "లార్డ్ బిర్కెన్ హెడ్"24 నవంబర్ 1927న బ్రిటిష్ ఎగువ సభలో మాట్లాడుతూ "భారతీయులు " అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన రాజ్యాంగ రచన స్వయంగా రచించు కోగలరు. అని భారతీయులపై సవాలు విసిరాడు. ఆ సవాలును స్వీకరించిన భారత జాతీయ కాంగ్రెసు 19 మే 1928న బొంబాయిలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి రాజ్యాంగ రచనకు మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన 9 మంది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది.

**ముఖ్యాంశాలు:-**

- భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి ఇవ్వడం
- భాషా ప్రయుక్త రాష్ట్రాలు, స్వయం ప్రతిపత్తి రాష్ట్రాలు అనే రెండు అంశాల ఆధారంగా దేశంలో సమాఖ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం పంజాబ్, బెంగాల్లో ప్రత్యేక మత నియోజక వర్గాలను రద్దు చేయడం.
- కార్యనిర్వాహక శాఖ, శాసనశాఖకు బాధ్యత వహించడం.
- అల్ప సంఖ్యాక వర్గాల వారికి శాసన మండళ్ళలో 10 ఏళ్ళపాటు కొన్ని స్థానాలను కేటాయించడం.
- 19 ప్రాథమిక హక్కులను ప్రస్తావించడం జరిగింది.
- మొదటిసారిగా ప్రాథమిక హక్కులను సూచించింది నెహ్రూ రిపోర్ట్.

### 1.5 రౌండ్ టేబుల్ సమావేశాలు :

**దీపావళి ప్రకటన:**

సైమన్ నివేదికతోపాటు భారత్లో రాజ్యాంగ సంస్కరణలపై చర్చించేందుకు "లండన్"లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరుగుతుందని భారత్కు త్వరలో "స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం బ్రిటిష్ విధానమని భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ 31 అక్టోబర్ 1929 న ఒక ప్రకటన చేశారు. దీన్నే " దీపావళిప్రకటన అని కూడా అంటారు. 1929 మే లో బ్రిటన్ లో జరిగిన CC 22 సాధారణ ఎన్నికలలో లేబర్ పార్టీ గెలుపొందింది. రాంస్ మెక్డొనాల్డ్ ప్రధానమంత్రి అయ్యాడు. అతడు గవర్నర్ జనరల్ ఇర్విన్తో సంభాషణ జరిపిన తర్వాత, సైమన్ కమీషన్ నివేదికను భారతదేశంలోని రాజకీయ పక్షాలు తిరస్కరించడంతో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి 1930లో" రౌండ్ టేబుల్ సమావేశం" లండన్లో ఏర్పాటు కాగలదని ప్రకటించడం జరిగింది.

### 1.5.1 మొదటి రౌండ్ టేబుల్ సమావేశం (12 నవంబరు 1930 - 19 జనవరి 1931 :

12 నవంబరు 1930 నుండి 19 జనవరి వరకు మొదటి రౌండ్ టేబుల్ సమావేశం లండన్ లో జరిగింది. 89 మంది ప్రముఖ రాజనీతిజ్ఞులు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో "సంపూర్ణ బాధ్యతాయత పాలనను" చర్చిస్తామని ప్రత్యేక హామీ ని ప్రభుత్వం ఇవ్వనందువలన కాంగ్రెస్ దానిలో పాల్గొనలేదు. భావి భారత రాజ్యాంగం సమాఖ్యంగా ఉండాలా లేదా ఏక కేంద్రం గా ఉండాలా అనే అంశంమీద చర్చ జరిగింది. కాంగ్రెస్ పాల్గొనకపోవడంవలన చర్చలో నిజమైన ప్రగతి సాధ్యంకాలేదు.

#### 1.5.1.1 గాంధీ-ఇర్విన్ ఒప్పందం (5 మార్చి, 1931) :

కాంగ్రెస్ ప్రాతినిధ్యం లేకుండా భారతరాజ్యాంగ సంస్కరణలపై ఏ సమావేశం నిర్వహించినా ఫలితం ఉండదని బ్రిటిష్ ప్రభుత్వం గ్రహించి త్వరలో జరగబోయే రెండవ టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి గాంధీజీని ఒప్పించాలని వైస్రాయ్ "ఇర్విన్ న్ను" ఆదేశించింది. శాసనోల్లంఘన ఉద్యమంలో అరెస్టయిన గాంధీని విడుదల చేయడంతో గాంధీ -ఇర్విన్ ల మధ్య సమావేశం జరిగింది. దీనినే గాంధీ-ఇర్విన్ ఒప్పందం అంటారు.

- రాజకీయ ఖైదీలను విడుదల చేయడం.
- శాసనోల్లంఘనోద్యమంలో స్వాధీనం చేసుకున్న ఆస్తులను తిరిగి ఇచ్చివేయడం.

- తీరప్రాంతాలలో నివసిస్తున్న కొందరి ప్రజలకు పన్ను లేకుండా ఉప్పు తయారుచేసుకునే అవకాశాన్ని కల్పించడం
- కాంగ్రెస్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని నిలిపివేసి, రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడం.
- మద్య విక్రయం, విదేశీ వస్త్రాల వాడకంపై జరుగుతున్న ఉద్యమాలను శాంతియుతంగా కొనసాగడానికి అనుమతినివ్వడం
- ఈ ఒప్పందంలో భగత్ సింగ్ ఉరిశిక్షను రద్దుచేసే అంశంపై మాట్లాడనందుకు "యువత" గాంధీని తప్పు పట్టింది.

## 1.5.2 రెండవ రౌండ్ టేబుల్ సమావేశం (1931) :

7 సెప్టెంబర్ 1931 నుండి 1 డిసెంబర్ 1931 వరకు లండన్లో ఈ సమావేశం జరిగింది. ఇర్విన్తో చేసుకున్న ఒడంబడిక ప్రకారం కాంగ్రెస్ తరుపున గాంధీజీ సమావేశానికి హాజరయ్యాడు. అన్ని స్వదేశీ సంస్థానాధిపతులతో సహా 107 మంది పాల్గొన్నారు. మహిళా ప్రతినిధిగా సరోజినీనాయుడు హాజరయ్యారు. బలహీనవర్గాల తరుపున బి. ఆర్. అంబేద్కర్ పాల్గొన్నారు. అల్పసంఖ్యాక వర్గాల సమస్యపై గాంధీజీ జిన్నాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. "తాను, బ్రిటిషు ప్రధానమంత్రి బహుశా మార్గాలు వేరే చోటికి వచ్చామని" గాంధీజీ ప్రకటించారు. రెండుకొత్త ముస్లిమ్ మెజార్టీ ప్రావిన్సెస్లను ఏర్పాటుచేస్తున్నట్లు సదస్సు ప్రకటించడంతో అంగీకరించనని గాంధీజీ "విభజించు పాలించు" విధానాన్ని పాటిస్తున్నందుకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని నిందించారు. భారతదేశానికి వచ్చిన గాంధీజీని ప్రభుత్వం నిర్బంధంలోకి తీసుకుంది.

### 1.5.2.1 కమ్యూనల్ అవార్డు (16 ఆగష్టు 1932) :

మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యానికి ఆనాటి బ్రిటన్ ప్రధాని రామ మెక్డొనాల్డ్ 16 ఆగష్టు 1932వ తేదీన ఒక ప్రతిపాదన చేశారు. దీనిని "కమ్యూనల్ అవార్డు" అంటారు. దీని ప్రకారం ముస్లింలకు, సిక్కులకు మరియు క్రిష్టియన్లకు ప్రత్యేక నియోజక గణాలు కాకుండా షెడ్యూల్ట్ కులాలకు కూడా ప్రత్యేక నియోజక గణాలను ప్రతిపాదించారు. దీనిని వ్యతిరేకిస్తూ గాంధీ పూనాలోని ఎరవాడ కారాగారంలో 20 సెప్టెంబర్ 1932 ఆమరణ నిరాహారదీక్షకు పూనుకున్నారు. రాజాజీ, మదన్మోహన్ మాలవ్య వంటి నాయకుల చొరవతో అంబేద్కర్, మహాత్మాగాంధీతో చర్చించి దీక్షను విరమించారు. దీనితో 24 సెప్టెంబర్ 1932లో గాంధీ, అంబేద్కర్ల మధ్య పూనాలో ఒక ఒప్పందం కుదిరింది. దీనినే "పూనా ఒప్పందం" అంటారు. తద్వారా కమ్యూనల్ అవార్డు కంటే ఎక్కువగా షెడ్యూల్ద్ కులాలకు అవకాశాలు లభించాయి. షెడ్యూల్ద్ కులములు అనే పదాన్ని దళితులుగా కమ్యూనల్ అవార్డు పేర్కొంది. దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలను రిజర్వు చేస్తారు. ఇది 1935 చట్టం నుండి అమలులోకి వచ్చింది.

## 1.5.3 మూడవ రౌండ్ టేబుల్ సమావేశం (1932) :

17 నవంబర్ 1932 నుండి 24 డిశంబర్ 1932 వరకు లండన్లో జరిగింది. సమస్యలు సృష్టిస్తారనుకున్న వారికి బ్రిటిష్ ప్రభుత్వం ఆహ్వానం పంపలేదు. అందువల్ల కాంగ్రెస్ ప్రతినిధులు సమావేశానికి హాజరు కాలేదు. ఇంగ్లాండ్లోని లేబర్ పార్టీకూడా సహకరించలేదు. ఇందులో అంతకుముందు నియమించిన ఉపసంఘాల నివేదికలను చర్చించారు. సమావేశంలో చేసిన సిఫార్సు ల్లో ఎక్కువగా 1935 భారత ప్రభుత్వచట్టంలో స్థానాన్ని పొందాయి. ఈ సమావేశానికి సప్రూ, జిన్నా మరియు అంబేద్కర్లతో పాటు మొత్తం 46 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

### 1.5.3.1 1935 -1947 భారత ప్రభుత్వ చట్టం :

సెలెక్ట్ కమిటీ ఇచ్చిన నివేదికను పట్టించుకోకుండా ప్రభుత్వం రాజ్యాంగ సంస్కరణలకు సిఫారసు చేసింది. వాటి ఫలితం గా ఆవిర్భవించినదే 1935 - భారత ప్రభుత్వ చట్టం. బ్రిటిష్వారు రూపొందించిన రాజ్యాంగ సంస్కరణ చట్టాలలోకెల్లా ఈ చట్టం చాలా విస్తృతమైనది. అతి పెద్దది మరియు ముఖ్యమైనది. ఇందులో 321 ప్రకటరణలు, 10 షెడ్యూళ్ళు ఉన్నాయి. అందువలన దేశంలో ఒక నూతన రాజ్యాంగమ్ ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పవచ్చు. ఇది ఏప్రిల్ 1937 నుండి అమలుకువచ్చింది.

అఖిల భారత సమాఖ్య ఏర్పాటు ఈ సమాఖ్యలో 11 ప్రాంతాలు, 6 చీఫ్ కమీషనర్ ప్రాంతాలు, సమాఖ్యలో చేరడానికి అంగీకరించిన స్వదేశీ సంస్థానాలుంటాయి. కేంద్ర, రాష్ట్రాల మధ్య 3 జాబితాల్లో అధికార విభజన ఉంటుంది.

1. ఫెడరల్ జాబితా - 59 అంశాలు
2. ప్రావిన్షియల్ జాబితా - 54 అంశాలు

3. ఉమ్మడి జాబితా - 36 అంశాలు

అవశిష్ఠ అధికారాలు వైస్రాయ్కి ఇచ్చారు. స్వదేశీ సంస్థానాలు సమాఖ్యలో చేరకపోవడంవల్ల ఇది అమలులోకి రాలేదు. రాష్ట్రంలో ద్వంద్వ పాలనను రద్దుచేసి కేంద్రంలో ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టారు. కేంద్రంలో పాలనాంశాలను రిజర్వుడు, ట్రాన్స్ఫర్డ్ అంశాలుగా విభజించారు.

**క్రిప్స్ ప్రతిపాదనలు (1942) :**

2వ ప్రపంచయుద్ధ సమయంలో బ్రిటిష్ సైన్యాల తరుపున భారత సైన్యాలు పాల్గొనడానికి మరొకసారి భారతీయులను మభ్య పెట్టడానికి క్రిప్స్ ప్రతిపాదనలు అన్ తాయిలాన్ని ఎరగా చూపి బ్రిటిష్ ప్రధాని విన్స్టన్ చర్చిల్ 11 మార్చి 1942న ఒక ప్రకటన ద్వారా భారతరాజ్యాంగ సమస్య విషయంలో అక్కడి నాయకులతో సంప్రదింపుల నిమిత్తం కేబినెట్ మంత్రి అయిన స్టాఫర్ క్రిపన్ను భారతదేశానికి పంపిస్తున్నట్లుగా పేర్కొన్నాడు. క్రిప్స్ 1942 మార్చి 22న భారతదేశానికి రావడం జరిగింది. ఈప్రతిపాదనలలో ముఖ్యంగా భారతదేశానికి అవసరమైన కొత్త రాజ్యాంగాన్ని నిర్మించుటకై ఎన్నుకోబడిన రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటవుతుంది. భారతదేశానికి వీలైనంత త్వరలో స్వయం ప్రతిపత్తి ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రస్తుతం అమలు లో ఉన్న రాజ్యాంగాన్ని కలిగి ఉండవచ్చు లేదా నూతన రాజ్యాంగాన్ని రూపొందించుకోవచ్చు. క్రిప్స్ ప్రతిపాదనలను మహాత్మాగాంధీ తీవ్రంగా విమర్శించాడు. "దివాలా తీస్తున్న బ్యాంకు మీద ముందస్తు తేదీని వేసిన ఒక చెక్కు" అని వ్యాఖ్యానించారు. (Post dated Cheque drawn on the Crossing Bank) రాజ్యాంగ సభ ఏర్పాటు విధానం గురించి ప్రతిపాదన చేసిన మొట్టమొదటి కమిటీ క్రిప్స్ కమిటీ.

**క్విట్ ఇండియా ఉద్యమం (1942) :**

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్కు వ్యతిరేకంగా భారత రక్షణను ప్రజా ప్రభుత్వానికి అప్పజెప్పాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. దీనికి గాను గాంధీజీ "క్విట్ ఇండియా" అనే పథకాన్ని రూపొందించారు. జులై 1942 లో వార్ధాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బ్రిటిష్ వారిని భారతదేశం వదిలి వెళ్ళమని (Quit India) ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దీనిని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 8 ఆగష్టు 1942 నాడు ఆమోదించడంతో జాతీయోద్యమం తుదిదశ బొంబాయిలో ప్రారంభమయింది. అదే రోజు ఆశేష జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించాడు.

ఐక్యరాజ్యాల విజయంకోసం - భారతదేశంకోసం భారతదేశంలో బ్రిటిష్ పాలన వెంటనే ముగియడం అత్యవసరం కనుక ప్రజాపోరాటం ఏకైక మార్గమని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తీర్మానించింది. అయితే ఈ ఉద్యమానికి ఆధారం "అహింస" ' అన్న విషయం ప్రజలు గుర్తుంచుకోవాలి అనికూడా ఆ తీర్మానం పేర్కొంది. 9 ఆగష్టు 1942 నాడు గాంధీని మరియు ప్రముఖ నాయకులందరిని ప్రభుత్వం నిర్బంధించడమే కాకుండా కాంగ్రెస్ సంస్థను నిషేధించింది. పోలీసుల ఉద్యమాన్ని అణచివేసేందుకు క్రూరమైన చర్యలకు దిగారు. దీనితో భారతదేశాన్ని "విముక్తి" అయేలా చేద్దాం లేదా ఆ ప్రయత్నంలో మరణిద్దాం అని ఆయన అన్నాడు. ఉద్యమించండి లేదా మరణించండి అని. ( Do or Die).

**సిమ్లా సమావేశం (1945) :**

వేవెల్ ప్రణాళికలోని అంశాలను చర్చించేందుకు వైస్రాయ్ వేవెల్ జూలై 1945లో సిమ్లాలో ఒక సమావేశాన్ని నిర్వ హించారు. కాంగ్రెస్ యునైటెడ్ ఇండియా కోసం, ముస్లిం లీగ్ దేశ విభజనకు పట్టుపట్టడం జరిగింది. భారత ముస్లింలకు ఒకే ఒక ప్రతినిధిగా ముస్లిం లీగ్ ని మాత్రమే పరిగణించాలని లీగ్ సభ్యులు గాని ముస్లిలకు రాజప్రతినిధిగా కార్యనిర్వాహక కౌన్సిల్లో చేర్చు కోరాదని జిన్నా పట్టుపట్టాడు. దీనితో సంభాషణలు విఫలం అయ్యాయి.

**కేబినెట్ మిషన్ 1946 (మంత్రతత్వ రాయబారం) :**

1945లో బ్రిటన్లో జరిగిన సాధారణ ఎన్నికలలో లేబర్ పార్టీ విజయం సాధించింది. అట్లీ ప్రధానమంత్రి అయ్యాడు. అల్ప సంఖ్యాకుల పట్ల మాకు గుర్తింపు ఉంది. అల్పసంఖ్యాకులు నిర్భయంగా జీవించాలి. అయితే అధిక సంఖ్యాకుల పురోగతిని కాదని అల్పసంఖ్యాక వర్గాన్ని కూడా అనుమతించలేదు.

**అట్లీ ప్రకటన - 1947 :** బ్రిటిష్ ప్రధాని అట్లీ 20 ఫిబ్రవరి 1947వ తేదీన కామన్స్ సభలో మాట్లాడుతూ 30 జూన్ 1948 కల్లా బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశం నుండి వైదొలుగుతుందని ప్రకటించాడు. దీనినే అట్లీ ప్రకటనగా చెప్తారు. ఈ ప్రకటనను గాంధీ, బ్రిటిష్వారు జారీచేసి న వాటిలో అత్యుత్తమమైనదిగా పొగిడారు.

**మౌంట్ బాటన్ ప్రణాళిక – 1947 :**

భారతదేశ రాజప్రతినిధి, గవర్నర్ జనరల్ గా నియమితుడైన మౌంట్బాటన్ దేశంలోని రాజకీయ ప్రముఖులతో సంప్రదిం పులు జరిపి సమైఖ్య భారతదేశ ప్రాతిపదికమీద కాంగ్రెస్, ముస్లింలీగ్కు అంగీకారం కుదర్చడం సాధ్యంకాదని దేశ విభజన ఒక్కటే మిగిలిన పరిష్కారంగా భావించి 3 జూన్ 1947న తన ప్రణాళికను ప్రకటించారు. ఈ ప్రణాళికను "డిక్కిబర్డ్ ప్రణాళిక అనికూడా పిలుస్తారు.

**1947 - భారతదేశ స్వాతంత్ర్య చట్టం :**

భారతదేశ వ్యవహారాల నిర్వహణ, నియంత్రణ కోసం రూపొందించిన చిట్టచివరి చట్టం ఇదే బ్రిటన్ ప్రధాని క్లెమెంట్ అట్లా ఆధ్వర్యంలో భారతీయ గవర్నర్ జనరల్ లార్డ్ లూయిస్ మౌంట్బాటన్ సలహామేరకు 4 జులై 1947 వ తేదీన పార్లమెంట్లో ప్రవేశపెట్టగా 15వ తేదీన బ్రిటిష్ పార్లమెంట్ భారత స్వాతంత్ర్య చట్టాన్ని ఆమోదించింది. 18 జులై 1947 వ తేదీన బ్రిటిష్ రాజమకుటం బారత స్వాతంత్ర్య చట్టాన్ని ఆమోదించింది. ఇది 14 ఆగష్టు 1947 అర్ధరాత్రి నుండి అమలులోకి వచ్చింది. ఇండియా ,పాకిస్థాన్ అనే రెండు స్వతంత్ర దేశాలు ఏర్పడతాయి. వేరు వేరు రాజ్యాంగ పరిషత్తులు ఏర్పాటు చేయబడ్డాయి. బ్రిటిష్ రాజుకు గల "ఎంపరర్ ఆఫ్ ఇండియా" అనే బిరుదు రద్దు.

## 1.6 రాజ్యాంగ పరిషత్ సమావేశాలు :

- 1వ సమావేశం - 9 - 23 డిసెంబర్, 1946
- 2వ సమావేశం - 20 - 25 జనవరి, 1947
- 3వ సమావేశం - 28 ఏప్రిల్ 2 మే, 1947
- 4వ సమావేశం - 14 -31 జులై, 1947
- 5వ సమావేశం - 14 - 30 ఆగష్టు, 1947
- 6వ సమావేశం - 27 జనవరి, 1948
- 7వ సమావేశం - 4 నవంబర్, 1948 - 8 జనవరి 1949
- 8వ సమావేశం - 16 మే 16 జూన్ 1949
- 9వ సమావేశం - 30 జులై - 18 సెప్టెంబర్ 1949
- 10వ సమావేశం - 6- 17 అక్టోబర్ 1949
- 11వ సమావేశం - 14 - 26 నవంబర్, 1949

**రాజ్యాంగ పరిషత్తు మొదటి సమావేశం:**

రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగింది. ఈ సమావేశానికి 211 మంది హాజరయ్యారు. ఆనాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు J.B. కృపలాని ఫ్రెంచి సాంప్రదాయాన్ని అనుసరించి హాజరైన ప్రతినిధులలో అత్యంత వయోవృద్ధుడైన డా॥ సచ్చిదానంద సిన్హాను తాత్కాలిక అధ్యక్ష పదవికి ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా ఫ్రాంక్ ఆంటోనీని ఎన్నుకున్నారు. రెండురోజులకి 11 డిసంబర్ 1946న డా॥ రాజేంద్రప్రసాద్ను శాశ్వత అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతదేశం కామన్వెల్త్ రాజ్యం కావాలని కుల, మత, వర్గ రహిత సమాజం ఏర్పడే దిశగా సాగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ పరిషత్తు కమిటీలు:

1. విధాన నిర్ణాయక కమిటీలు 10 గలవు.

2.విషయక నిర్ణాయక కమిటీలు 12 గలవు.

వీటిలో ముసాయిదా కమిటీ రాజ్యాంగ రచనా కమిటిగా ఆవిర్భవించారు. డా॥ బి. ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. ముసాయిదా కమిటీ (Drafting Committee)

రాజ్యాంగ పరిషత్ 29 ఆగష్టు 1947 నాడు ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఈ క్రింది వారు గలరు.

1. డా|| B. R. అంబేద్కర్ - ఛైర్మన్
2. సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

3. యన్. గోపాలస్వామి అయ్యంగార్
4. సయ్యద్ మహ్మద్ సాదుల్లా
5. డా॥ K.M మునీ
6. B. L. మిత్తర్ ఇతడు కొంతకాలం మాత్రమే సభ్యుడుగా కొనసాగాడు తర్వాత యన్. మాధవరావుని నియమించారు .
7. D. P. ఖైతాన్ (1948 లో మరణించాడు) తరువాత కాలానికి T.T. కృష్ణమాచారిగారిని నియమించారు.

ముసాయిదా రాజ్యాంగాన్ని 5 నవంబర్ 1947 రాజ్యాంగ పరిషత్తుకు అప్పగించారు. జనవరి 26న సంపూర్ణంగా 1950 లో అమలుజరిగింది.

## 1.7 ఇతర కార్యక్రమాల నిర్వహణ :

రాజ్యాంగాన్ని రచించడం మరియు సాధారణ శాసనాలని చేయడంతో పాటు రాజ్యాంగసభ ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహించింది.

1. కామన్వెల్త్ భారతదేశం సభ్యత్వాన్ని మే, 1949లో ధృవీకరించింది.
2. జాతీయ జెండాను జులై 22, 1947 నాడు ఆమోదించింది.
3. జాతీయ గీతాన్ని జనవరి 24, 1950న ఆమోదించింది.
4. జాతీయ గేయాన్ని జనవరి 24, 1950న ఆమోదించింది.
5. జనవరి 24, 1950నాడు డా॥ రాజేంద్ర ప్రసాద్ ని మొట్టమొదటి భారత రాష్ట్రపతిగా ఎన్నుకొంది.

మొత్తంమీద రాజ్యాంగ నిర్మాణ సభ రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజులలో 11 సమావేశాలను నిర్వహించింది. రాజ్యాంగ నిర్మాతలు సుమారు 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు వారు 114 రోజులపాటు ముసాయిదా రాజ్యాంగాన్ని పరిశీలించారు. రాజ్యాంగ రచనకి మొత్తం ఖర్చు 64లక్షల రూపాయలు అయింది. జనవరి 26, 1950 నుండి మొదటి సాధారణ ఎన్నికలు (1951 - 1952) తరువాత ఏర్పడిన కొత్త పార్లమెంట్ వచ్చేవరకు అది తాత్కాలిక పార్లమెంట్గా పనిచేసింది.

## 1.8 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. రాజ్యాంగ పరిషత్ సమావేశాలు గురించి వివరింపుము.
2. రౌండ్ టేబుల్ సమావేశాలు గురించి వివరింపుము.

## 1.9 ఉపయుక్త గ్రంధాలు :


1. Indian Government and Politics - J.C Johari
2. Introduction to the Constitution of India - D.D.Basu
3. Indian Political System - Hans Raj.

# పాఠం-2
# భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు

**లక్ష్యము :**

- ఈ భాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలపై అవగాహన పెంచుకుంటారు.
- రాజ్యాంగ తత్వాన్ని తెలుసుకుంటారు. భారత రాజ్యాంగం ఉద్దేశ్యాలను వివరించగలుగుతారు.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

2.1 పరిచయం
2.2 సుదీర్ఘ లిఖిత రాజ్యాంగము
2.3 వివిధ ఆధారల నుండి గ్రహింపబడినది
2.4 ధృడత్వ, అధృడత్వ సమ్మిళితం
2.5 ఏకకేంద్ర మొగ్గుతో గల సమాఖ్యవ్యవస్థ
2.6 పార్లమెంటరీ తరహా ప్రభుత్వం
2.7 పార్లమెంటరీ సార్వభౌమాధికారం, న్యాయశాఖ ఔన్నత్యాల సమన్వయం
2.8 సమగ్ర స్వాతంత్ర్య న్యాయవ్యవస్థ
2.9 ప్రాధమిక హక్కులు
2.10 రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు
2.11 ప్రాధమిక విధులు
2.12 లౌకిక రాజ్యం
2.13 సార్వజనీన వయోజన ఓటు హక్కు
2.14 ఏకపౌరసత్వం
2.15 స్వతంత్ర సంస్థలు
2.16 అత్యవసరధికారాల నిబంధనలు
2.17 మూడంచెల ప్రభుత్వం
2.18 స్వీయ అంచనా ప్రశ్నలు
2.19 ఉపయుక్త గ్రంధాలు

### 2.1 పరిచయం :

భారత రాజ్యాంగములలో ప్రవేశిక రాజ్యాంగ మౌళిక తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. మరోమాటలో చెప్పాలంటే రాజ్యాంగ స్వభావాన్ని అర్థం చేసుకోడానికి ప్రవేశిక మార్గదర్శకంగా పనిచేస్తుంది. మన దేశం మీద ఏ ఇతర రాజ్యానికి ఎటువంటి అధికారం లేదు. మన దేశం సర్వస్వతంత్రమైనది.

### భారతరాజ్యాంగము యొక్క లక్షణాలు :

విషయ సంగ్రహణలోనూ, స్పూర్తిని కలిగించడంలోనూ భారతరాజ్యాంగం విభిన్నమైనది. ప్రపంచంలోని అనేక రాజ్యాంగా ల నుండి వివిధ లక్షణాలని భారతరాజ్యాంగం స్వీకరించినప్పటికీ, భారతరాజ్యాంగంలోని పెక్కు విశిష్టలక్షణాలు మరే ఇతర రాజ్యాంగంలోనూ కనిపించవు, ప్రపంచంలోనే మిక్కిలి శ్రేష్ఠమైనది మరియు పెద్ద రాజ్యాంగంగా భారతరాజ్యాంగం గుర్తించబడింది. భారతీయ రాజ్యాంగం, భారత ప్రజలను దృష్టిలో ఉంచుకుని, పాలకులకు దిశానిర్దేశాలను ఇస్తుంది.

**రాజ్యాంగ ముఖ్య లక్షణాలు :**

### 2.2 సుదీర్ఘ లిఖిత రాజ్యాంగం :

రాజ్యాంగాలని లిఖిత, అలిఖిత రాజ్యాంగాలుగా విభజించవచ్చును. అమెరికా రాజ్యాంగం లిఖిత రాజ్యాంగానికి, బ్రిటిష్ రాజ్యాంగం అలిఖిత రాజ్యాంగానికి ఉదాహరణలు. భారతరాజ్యాంగం ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలకన్నా సుదీర్ఘమైనది. అది ఎంతో సమగ్రమైన విస్తృత వివరణాత్మక అధికార పత్రం. రాజ్యాంగం ఆరంభంలో 395 ప్రకరణలు, 22 భాగాలుగా, 8 షెడ్యూల్స్ గా నిర్మించబడింది. ప్రస్తుతం రాజ్యాంగంలో సుమారు 465 ప్రకరణలు 25 భాగాలుగా 12 షెడ్యూళ్ళుగా ఉన్నాయి. 1951 నుండి జరిగిన అనేక రాజ్యాంగ సవరణల ద్వారా సుమారు 20 ప్రకరణలను ఒక భాగాన్ని VII వభాగాన్ని తొలగించడం, 85 వ ప్రకరణ లను, 4 భాగాలను (IVA,IXA,IXB మరియు XVA ) 4 షెడ్యూళ్ళను (9,10,11,12) చేర్చడం జరిగింది. ప్రపంచంలోని ఏ రాజ్యాంగంలో ఇన్ని ప్రకరణలు గాని షెడ్యూళ్ళుగాని లేవు. ఐరావతంగా మన రాజ్యాంగం గుర్తించబడింది.

### 2.3 వివిధ ఆధారాల నుండి గ్రహింపబడినది :

భారతరాజ్యాంగం అనేక అంశాలని ప్రపంచంలోని అనేక రాజ్యాంగాల నుండి, భారత ప్రభుత్వ చట్టం - 1935 నుండి గ్రహింపబడినది. రాజ్యాంగ తాత్విక భాగం (ప్రాథమిక హక్కులు, రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు) అమెరికా, ఐర్లండ్ రాజ్యాంగాల నుండి క్రమానుసారంగా గ్రహించబడినాయి. రాజ్యాంగంలోని రాజకీయభాగం చాలావరకు బ్రిటిష్ రాజ్యాంగం నుండి గ్రహింప బడటం జరిగింది. రాజ్యాంగంలోని అనేక ఇతర అంశాలని కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, యూ. ఎస్. ఎస్. ఆర్ (రష్యా) ఫ్రాన్స్, దక్షిణాఫ్రికా, జపాన్ మొదలగు రాజ్యాంగాల నుండి గ్రహించడం జరిగింది. భారతరాజ్యాంగాన్ని "అరువు తెచ్చుకున్న రాజ్యాంగమని అతుకులబొంత" అని ఏమాత్రం కొత్తదనం లేనిది అని ఒరిజినాలిటి లేనిదని అనేక విమర్శలు ఉన్నాయి. కాని ఈ విమర్శలలో ఎటువంటి ఔన్నత్యం కానీ ధర్మబద్ధత కానీ లేవు.. భారతరాజ్యాంగ నిర్మాతలు ఎంతో విజ్ఞతతో మన దేశకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఇతర రాజ్యాంగాల లోపాలను విస్మరించి, వాటిలోని మంచి లక్షణాలను గ్రహించి భారత ప్రజలకు ఒక అత్యుత్తమ రాజ్యాంగాన్ని ప్రసాదించారని చెప్పవచ్చు.

### 2.4 ధృడత్వ, అధృడత్వ సమ్మిళితం :

రాజ్యాంగాలని ధృడ, అధృడ రాజ్యాంగాలుగా వర్గీకరిస్తారు. ధృడ రాజ్యాంగాన్ని సవరించడానికి ప్రత్యేక పద్ధతి అవసరం.

ఉదా:- అమెరికన్ రాజ్యాంగం సాధారణ శాసనాలు చేసే పద్ధతితోనే అధృడ రాజ్యాంగాన్ని సవరించవచ్చును.

ఉదా:- బ్రిటిష్ రాజ్యాంగం

భారతరాజ్యాంగం ధృడమైనదీ కాదు. అధృడమైనదీకాదు అది ధృడ, అధృడ సమ్మిళితం 368 ప్రకరణ రెండు రకాల సవరణ పద్ధతులను పేర్కొంటుంది. రాజ్యాంగంలోని కొన్ని అంశాలని పార్లమెంట్ సాధారణ శాసన ప్రక్రియ పద్ధతిలో సాధారణ మెజారిటీతో సవరిస్తుంది. అయితే వీటిని 368 వ ప్రకరణ క్రింద సవరణలుగా పరిగణించడం జరుగుతుంది.

### 2.5 ఏకకేంద్ర మొగ్గుతో గల సమాఖ్య వ్యవస్థ :

భారతరాజ్యాంగం సమాఖ్య తరహా ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుంది. సాధారణ సమాఖ్య వ్యవస్థ లక్షణాలు ఇందులో ఉన్నాయి ఉదా:- రెండు ప్రభుత్వాలు, అధికార విభజన, రాజ్యాంగ ఔన్నత్యం, రాజ్యాంగంలో ధృడత్వం, స్వతంత్ర్య న్యాయశాఖ, ద్వివిధ సభ మొ.. నవి.

అయితే భారతరాజ్యాంగంలో ఏకకూడా లక్షణాలు కూడా ఉన్నాయి. అవి:- ఒక రాజ్యాంగం, రాజ్యాంగంలో సరదత్వం, సమగ్రన్యాయ వ్యవస్థ, కేంద్రంతో రాష్ట్ర గవర్నర్ల నియామకం అఖిల భారత సర్వీసులు, అత్యవసర అధికారాలు మొ.. సమాఖ్య అనే పదం రాజ్యాంగంలో ఎక్కడా కానరాదు. ఈ కారణంగా భారతరాజ్యాంగాన్ని ఏకకేంద్ర స్ఫూర్తితో ఉన్న సమాఖ్య స్వరూపం అని అన్నారు. దీనిని k.C వేర్ " అర్ధ సమాఖ్య" అని మారిస్ జోన్స్ బేరసారాల సమాఖ్య అని, గ్రాన్విల్ ఆస్టిన్ "సహకార సమాఖ్య అని ఐవర్ జెన్నింగ్స్ కేంద్రీకృతమైన బలమైన సమాఖ్య అని వ్యాఖ్యానించారు.

## 2.6 పార్లమెంటరీ తరహా ప్రభుత్వం :

భారతరాజ్యాంగం అమెరికా అధ్యక్ష తరహా వ్యవస్థను స్వీకరించకుండా బ్రిటిష్ తరహా పార్లమెంటరీ వ్యవస్థను ఎంపిక చేసుకుంది. పార్లమెంటరీనే వ్యవస్థను ఎంపిక చేసుకుంది. పార్లమెంటరీ వ్యవస్థలో శాసనసభ, కార్యనిర్వాహక వర్గాల మధ్య సహ కారం సమన్వయం ఉంటాయి. అయితే ఈ రెండు ప్రభుత్వ శాఖలు అధ్యక్ష తరహా వ్యవస్థలో అధికార ఏర్పాటు సిద్ధాంతంన్ని అనుసరిస్తాయి. పార్లమెంటరీ వ్యవస్థని "వెస్ట్ మినిస్టర్" తరహా ప్రభుత్వమని బాధ్యతాయుత ప్రభుత్వమని, కేబినెట్ ప్రభుత్వమని కూడా అంటారు. రాజ్యాంగం పార్లమెంటరీ వ్యవస్థని కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ ఏర్పరిచింది. భారత పార్లమెంట్ వ్యవస్థలో ప్రధానమంత్రి కీలకమైన, ప్రముఖమైన పాత్ర వహిస్తాడు.

### పార్లమెంటరీ తరహా లక్షణాలు :

a) నామమాత్ర కార్యనిర్వాహణాధి నేతలు ఉండటం
b) మెజార్టీ పార్టీ పాలన
c) శాసన సభకు కార్యనిర్వాహక వర్గం సమిష్ఠి బాధ్యత వహించడం
d) శాసన సభలో మంత్రుల సభ్యత్వం
e) ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి నాయకత్వం

## 2.7 పార్లమెంటరీ సార్వభౌమాధికారం, న్యాయశాఖ ఔనత్యాల సమన్వయం :

పార్లమెంటరీ సార్వభౌమాధికార సిద్ధాంతం బ్రిటిష్ పార్లమెంటుకు వర్తిస్తుంది. న్యాయశాఖ ఔన్నత్యం సూత్రం అమెరికన్ సుప్రీంకోర్ట్కి వర్తిస్తుంది. భారత పార్లమెంట్ వ్యవస్థకు, బ్రిటిష్ వ్యవస్థకి ఉన్న కొన్ని తేడాలను పై అంశంలో తెలుసుకున్నాం. ఇదే విధంగా న్యాయశాఖ ఔన్నత్యంలోకూడా భారత సుప్రీంకోర్ట్ సమీక్ష అధికార పరిధి అమెరికా సుప్రీంకోర్ట్ అధికార పరిధికన్నా పరిమితమైనదని చెప్పవచ్చు. ఈవిధంగా భారత రాజ్యాంగం బ్రిటిష్ పార్లమెంటరీ సార్వభౌమాధికార సూత్రాన్ని, అమెరికా న్యాయ శాఖ ఔన్నత్య సూత్రాన్ని సమన్వయ పరిచింది.

## 2.8 సమగ్ర స్వతంత్ర్య న్యాయవ్యవస్థ :

భారత రాజ్యాంగం ఒక సమగ్ర స్వతంత్ర్య న్యాయవ్యవస్థని ఏర్పరచింది. దేశ సమగ్రత న్యాయవ్యవస్థలో సుప్రీంకోర్ట్ అగ్ర భాగాన ఉంటుంది. దాని క్రింద రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ఉంటాయి. హైకోర్ట్ క్రింద క్రమానుగతిలో సబార్డినేట్, జిల్లాకోర్టులు ఉంటాయి. భారత సుప్రీంకోర్ట్ అప్పీళ్ళ విచారణలు తుది కోర్టు పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటంలోనూ రాజ్యాంగ రక్షణ లోనూ దీనికి తగు బాధ్యతలు ఉన్నాయి. కనుక దీనికి స్వతంత్రతను కలిగించడానికి రాజ్యాంగంలో అనేక రక్షణలు ఉన్నాయి.

## 2.9 ప్రాథమిక హక్కులు:

భారత రాజ్యాంగంలోని 3వ భాగం ఆరు ప్రాథమిక హక్కులను పౌరులందరికీ ఇస్తుంది.

అవి

1. సమానత్వపు హక్కు (14 - 18) ప్రకరణలు
2. స్వేఛ్చా హక్కు ( 19 - 22)
3. పీడనాన్ని నిరోధించే హక్కు ( 23 - 24)
4. మత స్వాతంత్ర్యపు హక్కు ( 25 - 28)
5. సాంస్కృతిక, విద్యా హక్కులు ( 29 - 30)
6. రాజ్యాంగ పరిరక్షణ హక్కు (32)

రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ప్రాథమిక హక్కులు ప్రతిపాదిస్తాయి. కార్య నిర్వాహక వర్గం నిరంకుశత్వాన్ని సహేతుకం కాని శాసన సభ శాసనాలని ప్రాథమిక హక్కులు నిరోధిస్తాయి. ఇవి న్యాయ నిర్వాతుక మైనవి. అయితే ప్రాథమిక హక్కులు అపరిమిత మైనవి కావు. అవి సహేతుకమైన హద్దులకు పరిమితమై ఉండాలి. అవి పరమ

పవిత్రమైనవి కూడా కావు. ఎందుకంటే రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పార్లమెంట్ వాటిని పరిమితం చేయవచ్చును. లేదా తొలగించవచ్చును. 20, 21 అధికరణలు తప్ప మిగిలిన హక్కులు అత్యవసర పరిస్థితి కాలంలో రద్దు కావచ్చు.

## 2.10 రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు :

రాజ్య విధాన ఆదేశిక సూత్రాలని ఒక నూతన లక్షణం అని డా. బి. ఆర్. అంబేద్కర్ అన్నారు. ఈ సూత్రాలు రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్నాయి. వీటిని 3 రకాలుగా విభజించవచ్చును.

అవి.

1. సామ్యవాద సూత్రాలు
2. గాంధేయ సూత్రాలు
3. ఉదారవాద సూత్రాలు

ఆదేశిక సూత్రాలు సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని కలుగజేస్తాయి. భారతదేశంలో సంక్షేమరాజ్యం స్థాపనకు అవి దోహదపడతాయి. అయితే ఇవి ప్రాథమిక హక్కులవలె న్యాయ నిర్ణీతకమైనవి కావు. అనగా వీటికి భంగం జరిగితే న్యాయస్థానాల లో వేటికీ రక్షణ లేదు. అయినప్పటికీ రాజ్యాంగం ఈ సూత్రాలను దేశ పాలనకు మూలాధారమని, శాసనములు చేయడంలో వీటి ని అనువర్తింపజేయడం ప్రభుత్వకర్తవ్య అని పేర్కొన్నది. కనుక రాజ్యం ఈ సూత్రాలని అనుసరించడం ప్రధాన నైతిక బాధ్యత అని చెప్పవచ్చును. అయితే ఈ సూత్రాలని నిజంగా అమలుచేయడానికి రాజకీయ నిబద్ధత బలమైన ప్రజాభిప్రాయం అవసరం.

## 2.11 ప్రాథమిక విధులు :

మౌళిక రాజ్యాంగం పౌరుల ప్రాథమిక విధులను పేర్కొనలేదు. అయితే దేశంలో అత్యవసర పరిస్థితి కాలంలో (1975 - 77) జరిగిన 42వ రాజ్యాంగ సవరణ చట్టం (1976) లో స్వరణ్ సింగ్ కమిటీ సూచన మేరకు ప్రాథమిక విధులను రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. 86వ రాజ్యాంగ సవరణచట్టం (2002) ద్వారా ఒక విధిని అదనంగా ప్రాథమిక విధులలో చేర్చడం జరిగింది. ప్రస్తుత రాజ్యాంగంలోని IVA భాగం (51 - A) పదకొండు ప్రాథమిక విధులను పేర్కొంటుంది. రాజ్యాంగాన్ని, జాతీయజెండాను, జాతీయ గీతాన్ని గౌరవించడం.

దేశ సార్వభౌమాధికారాన్ని సమైఖ్యతని సమగ్రతను కాపాడడం మన ఔన్నతమైన సాంప్రదాయాన్ని మిశ్రమ సంస్కృతిని పరిరక్షిండం మొదలగు ప్రాథమిక విధులు రాజ్యాంగంలో పొందుపరిచారు. హక్కులను అనుభవించే పౌరుల ఎడల గల విద్యుక్త ధర్మాన్ని నిర్వహించాల్సిన బాధ్యతలని ఈ ప్రాథమిక విధులు గుర్తు చేస్తాయి.

## 2.12 లౌకిక రాజ్యం :

భారత రాజ్యాంగం ఒక లౌకిక రాజ్యాన్ని ఏర్పరుస్తుంది. అందుచేత ఏ మతాన్ని భారతదేశం అధికార మతంగా గుర్తించదు భారతదేశ లౌకిక స్వభావాన్ని ఈ క్రింది రాజ్యాంగ అంశాల ద్వారా తెలుసుకోవచ్చు. లౌకిక అనే పదాన్ని భారత రాజ్యాంగ ప్రవేశిక లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం (1975)లే చేర్చడం జరిగింది. విశ్వాసంలో, నమ్మకంలో, ఆరాధనలో స్వేచ్ఛని రాజ్యాంగ ప్రవేశిక కలగజేస్తుంది. చట్టంముందు సమానత్వాన్ని, చట్టంవల్ల సమాన రక్షణను రాజ్యం ఏ వ్యక్తిని నిరాకరించరాదు. (14వ సవరణ). మత ప్రాతిపదికలపై రాజ్యం ఏవ్యక్తి ఎడల విచక్షణ చూపరాదు. (15వ సవరణ) ప్రభుత్వ ఉద్యోగాలలో పౌరులందరికీ సమాన అవకాశాలు ధార్మిక సంస్థల మతపరమైన కార్యకలాపాలు పాటించవచ్చు. పౌరులందరికీ ఒకే విధమైన ఉమ్మడి పౌరసతిని కలుగ జేయడానికి రాజ్యం ప్రయత్నించాలని (44) వ అధరణ.

## 2.13 సార్వజనీన వయోజన ఓటుహక్కు :

లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలకు జరిగే ఎన్నికలలో 12. సార్వజనీన వయోజన ఓటింగ్ పద్ధతి ని భారత రాజ్యాంగం ఏర్పర చింది. 18 సం..లకు తక్కువ కాని ప్రతి భారతీయ పౌరునికి కుల, జాతి, మత, లింగ, అక్షరాస్యత, సంపద వంటి వివక్ష లేకుండా ఓటుహక్కు ఉంటుంది. 61వ రాజ్యాంగ సవరణ చట్టం (1988) ఓటుహక్కు వయస్సుని 21 నుండి 18 సం..లకు తగ్గించడం జరిగింది. ఇది 1989 నుండి అమలులోకి వచ్చింది సార్వజనీన వయోజన ఓటుహక్కు సాధారణప్రజల ఆత్మగౌరవాన్ని హోదాన్ని ఇనుమడింపజేసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అర్థవంతం చేస్తుంది. సమానత్వం ద్వారా ఈపద్ధతి అల్ప సంఖ్యాక వర్గాలవారి బలహీన వర్గాలవారికి ఆశాజనకంగా ఉంటుంది. రాజ్యాంగ

నిర్మాతలు సార్వజనీన వయోజన ఓటుహక్కుని మన దేశం లో ఏర్పచడంలో చొరవని, విజ్ఞతను చూపారని చెప్పవచ్చు.

### 2.14 ఏక పౌరసత్వం :

భారత రాజ్యాంగంలోని సమాఖ్య విధానం రెండు తరహా ప్రభుత్వాలని ఏర్పరచినప్పటికీ రాజ్యాంగం భారతీయ పౌరులం దరికీ ఏక పౌరసత్వాన్ని మాత్రమే ఇస్తుంది. కాని అమెరికాలో ఒక వ్యక్తికి రెండు పౌరసత్వాలు ఉంటాయి. ఒకటి జాతీయ పరంగా పౌరసత్వం. రెండు అతను నివాసం ఉన్న రాష్ట్ర పౌరసత్వం కనుక అతడు రెండు ప్రభుత్వాలక విధేయత చూపాలి. అతనికి రెండు ప్రభుత్వాల నుండి హక్కులు ఉంటాయి. అయితే భారతదేశంలో పౌరులు ఏరాష్ట్రంలో జన్మించినా, ఏ రాష్ట్రంలో నివాసం ఉంటున్నా సరే వారికి దేశమంతా సమాన రాజకీయ, పౌరహక్కులు ఉంటాయి.

### 2.15 స్వతంత్ర సంస్థలు :

భారత రాజ్యాంగం కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో శాసన కార్యనిర్వాహక న్యాయ వ్యవస్థలతో పాటు కొన్ని స్వతంత్ర సంస్థలను కూడా ఏర్పరచింది. భారత ప్రజాస్వామ్యం ప్రక్రియని విజయవంతం చేయడానికి ఈ సంస్థలు దోహదపడతాయి.

→ ఎన్నికల కమీషన్
→ C. A. G
→ U. P. S. C

రాజ్యాంగం ఈ సంస్థల స్వతంత్రాన్ని కాపాడడానికి కొన్ని అంశాలని పొందుపరిచింది. అవి:- పదవి కాల భద్రత, నిర్ణీత స ర్వీస్ కండిషన్లు, భారత సంఘటిత నిధి ద్వారా జీతభత్యాలు చెల్లింపులు మొ..

### 2.16 అత్యవసరాధికారాల నిబంధనలు :

ఎటువంటి సాధారణ పరిస్థితులు అయినా సమర్థవంతంగా ఎదుర్కోడానికి రాష్ట్రపతికి భారత రాజ్యాంగం అత్యవసర అధికారాలని సమకూర్చింది. దేశ సార్వభౌమాధికారాన్ని ఐక్యత, సమగ్రత, భద్రతలను కాపాడడానికి దేశ రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థను రాజ్యాంగాన్ని సంరక్షించడానికి ఈ అత్యవసర అధికారాల అవసరం ఎంతైనా ఉంది. భారత రాజ్యాంగం ప్రకారం 3రకాల అత్యవసర పరిస్థితులు ఉన్నాయి.

అవి

1. జాతీయ అత్యవసర పరిస్థితి (352)
2. రాష్ట్రపతి పాలన (365)
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి (360)

### 2.17 మూడంచెల ప్రభుత్వం :

ఇతర సమాఖ్య వ్యవస్థలలో భారత రాజ్యాంగం మొదట రెండు స్థాయిలలో ప్రభుత్వాలని ఏర్పరచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థల నిర్మాణాన్ని అధికారాలను విధులను పేర్కొన్నది. అయితే రాజ్యాంగంలో 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు (1922) మూడంచెల ప్రభుత్వాన్ని గుర్తించడం జరిగింది. ఈ విధమైన మూడంచెల ప్రభుత్వం ప్రపంచంలోని ఇతర రాజ్యాంగాలలో కానరాదు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) గ్రామీణ స్థానిక ప్రభుత్వాలకి రాజ్యాంగపరమైన గుర్తింపునిచ్చింది. దీనికోసం 11వ షెడ్యూళ్ళు కొత్తగా చేర్చారు. 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) పట్టణ స్థానిక ప్రభుత్వాలకి రాజ్యాంగపరమైన గుర్తింపుని చ్చింది. 12వ షెడ్యూల్ని కొత్తగా చేర్చడం జరిగింది.

### 2.18 స్వీయ అంచనా ప్రశ్నలు :

1 రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు గురించి వివరింపుము.

2 పార్లమెంటరీ సార్వభౌమాధికారం, న్యాయశాఖ ఔన్నత్యాల సమన్వయం గురించి వివరింపుము.

3 అత్యవసరధికారాల నిబంధనలు వివరింపుము.

### 2.19 ఉపయుక్త గ్రంధాలు :


1. Indian Government and Politics - J.C Johari
2. Introduction to the Constitution of India - D.D.Basu
3. Indian Political System - Hans Raj.

# పాఠం - 3
# ప్రాథమిక హక్కులు

**లక్ష్యము :**

భారత రాజ్యాంగంలో మూడవ భాగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను వివరించటం ఈ పాఠము యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

3.1 పరిచయం
3.2 ప్రాథమిక హక్కులుకు సాధారణ హక్కులకు మధ్యగల బేధాలు
3.3 రాజ్యాంగ పరిషత్తు - ప్రాథమిక హక్కులు
3.4 ప్రాథమిక హక్కులు లక్షణాలు
3.5 ప్రాథమిక హక్కులు
 3.5.1 సమానత్వపు హక్కు
 3.5.2 స్వేచ్ఛ వ్యక్తి స్వాతంత్రపు హక్కులు
 3.5.3 పీడనాన్ని నిరోధించే హక్కు
 3.5.4 మత స్వాతంత్రపు హక్కు
 3.5.5 సాంస్కృతిక, విద్యాసంబంధ హక్కు
 3.5.6 రాజ్యాంగ పరిహారపుహక్కు
3.6 ప్రాథమిక హక్కులు మీద పరిమితులు
3.7 సారాంశం
3.8 స్వీయ అంచనా ప్రశ్నలు
3.9 ఉపయుక్త గ్రంధాలు

### 3.1 పరిచయం :

మన రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగపరిషత్తు సభ్యులు బ్రిటీషు మాగ్నా కార్టా (1215), అమెరికా రాజ్యాంగం లోని హక్కుల బిల్లు (15 డిసెంబరు, 1791), ఫ్రాన్స్ లో మానవహక్కుల ప్రకటన (1789), ఐరిష్, జపాన్, బర్మా రాజ్యాంగాలు మరియు ఐక్యరాజ్య సమితి మానవహక్కుల ప్రకటన (10 డిసెంబర్, 1948) లచే ప్రభావితులై మన రాజ్యాంగంలో ఎట్టి పరిస్థితులలోను పూర్తిగా రద్దు చేయడానికి వీలులేని విధంగా ప్రాథమిక హక్కులను పొందుపరచడం జరిగింది. 20వ శతాబ్దం లో మారిన రాజకీయ పరిస్థితులు, సిద్ధాంతాల ఫలితంగా పౌర హక్కులకు విశేష ప్రాధాన్యం లభించింది. సమాజంలో ప్రతి పౌరునికి సహజసిద్ధంగా లభించే హక్కులను ప్రాథమిక హక్కులు అంటారు. భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో పాటు, కనీస మౌలిక హక్కులను కల్పించాలని దాదాభాయ్ నౌరోజీవంటి ప్రముఖ జాతీయ నాయకులు బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రమంగా ఈ వాదన బలబడుతూ వచ్చింది. బాలగంగాధర్ తిలక్ వంటివారు స్వరాజ్యం నాజన్మ హక్కు అనే నినాదం లో భారతీయులకు వివిధ హక్కులను కల్పించాలని అనేక ఉద్యమాలు నిర్వహించారు. 1931 లో భారత జాతీయ కాంగ్రెస్ ప్రాథమిక హక్కుల తీర్మానం ఆమోదించింది. ప్రతి వ్యక్తికి స్వాభావికంగా లభించే, అతని మనుగడకు, మేధాశక్తి వికాసానికి తోడ్పడే ఈ హక్కులను భంగం వాటిల్లరాదని, వాటికి భగం కలిగించే చర్యలను ప్రభుత్వం చేపట్టరాదని భావించడం జరిగింది. ప్రాథమిక హక్కులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. బ్రిటిష్ పాలననుండి విముక్తి పొందిన నేపథ్యంలో రూపొందించిన భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను పొందుపరచడం జరిగింది. రాజ్యాంగంలోని మూడో భాగం 12వ నిబంధన నుండి 35 వ నిబంధన వరకు, కల 24 అధికరణలను ప్రాథమిక హక్కులకు కేటాయించారు. ప్రారంభంలో ఏడు రకాల ప్రాథమిక హక్కులు భారత పౌరులకు ప్రసాదించారు. కాని 1978 లో 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తిహక్కు ప్రాథమిక హక్కుల నుంచి తొలగించబడింది.

### 3.2 ప్రాథమిక హక్కులకు, సాధారణ హక్కులకు మధ్యగల భేదాలు :

| ప్రాథమిక హక్కులు (Fundamental Rights) | సాధారణ హక్కులు (Legal Rights) |
|---|---|
| 1. ప్రాథమిక హక్కులు రాజ్యాంగముచే హామీ ఈయబడినవి | 1. సాధరణ హక్కులు పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు చేసిన చట్టాల ద్వారా హామీ ఈయబడినవి. |
| 2. ప్రాథమిక హక్కులను రాజ్యాంగబద్ధంగా వాటిస్పూర్తికి భంగం కలగని రీతిలో తగ్గించవచ్చును. లేక తీసివేయవచ్చును. వాటి అమ లకు ప్రత్యేక పరిస్థితులలో ప్రకరణ 20, 21 తప్పమిగితావాటిని తాత్కాలికంగా నిలిపివేయవచ్చును. | 2. సాధారణ హక్కులను సాధారణ శాసనాల ద్వారా తగ్గించవచ్చును లేదా తీసివేయవచ్చును వాటి అమలు ప్రక్రియను ఇబ్బందికర పరిస్థితు లు వచ్చినప్పుడు పూర్తిగా నిలిపివేయ వచ్చును. |
| 3. ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తే 226, 32 ప్రకరణల క్రింద హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించవచ్చు. | **3.** సాధరణ హక్కుల అమలకి కేవలం సాధారణ కోర్టులను మాత్రమే ఏశ్రయించాలి |
| 4. ప్రాథమిక హక్కులను ఏ పౌరుడు వదులుకోవడానికి వీలులేదు. | 4. సాధారణ హక్కులను పౌరులు తమ ఇష్టాను సారం వదులుకోవచ్చు. |

### 3.3 రాజ్యాంగ పరిషత్తు - ప్రాథమిక హక్కులు :

రాజ్యాంగ ఏర్పాటుతో పాటు ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో చేర్చడానికి ఒక "సలహా సంఘాన్ని" నియమించాల ని కేబినెట్ మిషన్ సూచన చేసింది. ఈ మిషన్ సూచనల మేరకు నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు - ఆశయాలు తీర్మానంను ఆమోదించిన తర్వాత అల్పసంఖ్యాకుల హక్కులు, ఆటవిక జాతులు, వారి ప్రాంతలను గూర్చిన నివేదికను సమర్పించడానికి సర్దార్ వల్లబాయ్ పటేల్ అధ్యక్షతన 54 మంది సభ్యులతో కూడిన సలహ సంఘంను 24 జనవరి, 1947 న నియమించడం జరిగింది. ఈ సలహా సంఘం12 ఫిబ్రవరి, 1947 నాడు 5 ఉపసంఘాలను నియమించింది. వాటిలో ఒకటి ప్రాథమిక హక్కుల ను నిర్ధారించటానికై ఆచార్య J.B కృపరాని అధ్యక్షతన 9 మంది సభ్యులతో కూడిన "పాథమిక హక్కుల ఉపసంఘము "ఏర్పడింది. దీనిలోని సభ్యులు 1. M.R మసాని, 2. ప్రొ.కె.టి.షా, 3. రాజకుమారి అమృతకౌర్, 4. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, 5. హరనామ్ సింగ్, 6. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, 7. B.R. అంబేద్కర్, 8. జైరాందాస్ - దౌలతాం, 9. K.M. మున్షి.

రాజ్యాంగ పరిషత్తు సలహాదారుడు B.N. రావు రూపొందించిన ముసాయిదాను ఈ ఉపసంఘము పరిశీలించి ఒక నివేదికను 16 ఫ్రిబ్రవరి, 1947 సలహా సంఘానికి సమర్పించినది. అని వేదికలోని ముఖ్యాంశాలు లేక ప్రాథమిక హక్కుల స్వభావం

i. హక్కులు 2 రకాలు
   a) న్యాయరక్షణ లభించేవి ( Justifiable) - ప్రాథమిక హక్కులు
   b) న్యాయరక్షణ లభించనవి (Non - Justifiable)- ఆదేశిక సూత్రాలు.

ii. కొన్ని హక్కులు కేవలం భారతదేశ పౌరులకు మాత్రమే వర్తిస్తాయి. కొన్నిహక్కులు భారత పౌరులతోపాటు విదేశీయులకు కూడా వర్తిస్తాయి.

iii. ఈ హక్కులు కేంద్రంతోపాటు రాష్ట్రాలకు కూడా సమానంగా వర్తిస్తాయి.

### 3.4 ప్రాథమిక హక్కులు – లక్షణాలు :

భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి పి.బి. గజేంద్ర గడ్కర్ రాజ్యానికి - వ్యక్తికి మధ్య సంబంధాలను నిర్ణయించే హక్కులు. అవి చట్టబద్ధంగా అమలు జరుపుకోదగిన హక్కులనీ ప్రాథమిక హక్కులను నిర్వచించడమే గాక వాటికి అనుకూల, వ్యతిరేక స్వభావాలున్నాయని కూడా పేర్కొన్నాడు.

ప్రసిద్ధ రాజ్యాంగవేత్త, న్యాయవేత్త, N.A ఫాల్కీవాలా "రాజ్యాంగానికి శాశ్వతత్వాన్ని కలిగించే లంగరు" అని ప్రాధనిక హక్కుల్ని వర్ణించాడు. ప్రాథమిక హక్కులు రాజ్యాంగానికి ఆత్మ, అంతరంగం" (Conscience of the constitution) అని జవహర్లాల్ నెహ్రూ పేర్కొన్నారు.

## ప్రాథమిక హక్కులను క్రిందతెలిపిన విధంగా వివరించవచ్చు.

1. **మానవ అనుభవ ఆధారితాలు :** మానవ జీవితానుభవం మీద ఆధారపడి ప్రాథమిక హక్కులు రూపొందాయి. అవిమానవుల వ్యక్తిత్వ అభివృద్ధికి అవసరమైనవి. వ్యక్తులు గౌరవంగా బ్రతకడానికి ఈ హక్కులు దోహదం చేస్తాయి.

2. **నిరపేక్షం (Absolute) కానివి :** ప్రాథమిక హక్కులు స్వభావరీత్యా నిరపేక్షం కావు. వీటిని అనుభవించటంలో భారత రాజ్యాంగం అనేక పరిమితులను విధించింది. ప్రతి హక్కుపై సహేతుకమైన ఆంక్షలను విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అయితే హేతుబద్ధతను పరిశీలించే అధికారం మాత్రం ఉన్నత న్యాయస్థానాలకు మాత్రమే ఉంది. జాతీయ సమగ్రత కోసం, పరిపాలనా సౌలభ్యం కోసం పరిమితమైన హక్కులను సైనికులకు, పోలీసులకు కల్పించే అధికారం రాజ్యానికి ఉంది. అత్యవసర సర్వీసులను ప్రకటించి కొన్ని రకాల ఉద్యోగులకు (వైద్య, ప్రజారోగ్య, రైల్వే, తంతితపాలా) తాత్కాలికంగా కొన్ని హక్కులు వర్తించకుండా చేయవచ్చు. నేరము - శిక్ష నుంచి రక్షణ పొందే హక్కు (20), జీవించే హక్కు (21) తప్ప ఇతర ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా జాతీయ అత్యవసర పరిస్థితులలో రద్దు చేయవచ్చును. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రాథమికహక్కుల్ని పరిమితం చేయవచ్చుగాని వాటిని మొత్తంగా కొట్టివేయరాదు.

3. **ప్రభుత్వ అధికారం పై పరిమితులు :** ప్రాథమిక హక్కులకు వ్యతిరేక స్వభావముంది. ప్రాథమిక హక్కులను రాజ్యం ఉల్లంఘించరాదు. పౌరుల ప్రాథమిక హక్కులను అతిక్రమించే, కొల్లగొట్టే శాసనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించ రాదు. ఒకవేళ రూపొందిస్తే అట్టి శాసనాలు రాజ్యాంగ విరుద్ధాలు. కాబట్టి అవి చెల్లవని ప్రకటించి రద్దుపరచే అధికారం ఉన్నత న్యాయస్థానాలకు ఉంది. కాబట్టి చట్టాలకంటే ప్రాథమిక హక్కులకే ఆధిక్యత ఉంది. ఏశాసనభాగమైనా, ఏ ప్రాథమిక హక్కు స్ఫూర్తికయినా వ్యతిరేకంగా ఉంటే దానిని అమలు పరచడానికి వీల్లేదు. ఆవిధంగా ప్రాథమిక హక్కులకు శాసనాల మీద, కార్యనిర్వాహకవర్గ నిర్ణయాల, ఆజ్ఞాసమీద లభించింది.

4. **ఆజ్ఞాపించే స్వభావము :** ప్రాథమిక హక్కులను అతిక్రమించడం నేరం. కనుక ఏ వ్యక్తిగాని, సంస్థగాని, ప్రభుత్వశాఖలుగా ని పౌరహక్కులను అతిక్రమిస్తే వారిని, వాటిని శిక్షించాలని మన న్యాయస్థానాలు ఆజ్ఞాపిస్తాయి.

5. **న్యాయపరిహార యోగ్యత :** ప్రాథమిక హక్కులకు న్యాయపరిహార స్వభావం ఉంది. ఒక వ్యక్తి హక్కుల అతిక్రమణకు సంబంధించిన వివాదాలను ఉన్నత న్యాయస్థానాలు విచారించి న్యాయపరిహారాన్ని అందింపజేస్తాయి.

6. **వ్యక్తులకు, ప్రభుత్వానికి వర్తించుట:** ప్రాథమిక హక్కులు వ్యక్తులకు, ప్రభుత్వాలకు ఇరువురికి వర్తిస్తాయి. కులం, మతం మొదలైన అంశాల ఆధారంగా వ్యక్తులుగాని, ప్రభుత్వాలు గాని వివక్షత చూపరాదు. వివక్షతకు గురైన వివాదాలను విచారించి న్యాయస్థానాలు న్యాయనిర్ణయం చేస్తాయి.

7. **సంప్రదాయ, ఆధనిక హక్కులు :** జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కు వంటి సాంప్రదాయ హక్కులనే గాక, ప్రజల సాంఘిక పరిస్థితుల దృష్ట్యా మత, సమానత్వ, విద్యా, సాంస్కృతిక, పీడన నిరోధక వంటి ఆధునిక హక్కులను కూడా చేర్చారు.

8. **అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలను కాపాడతాయి :** మెజారిటీ ఓట్ల ద్వారా శాసనసభలు రూపొందించే శాసనాలు అల్పసంఖ్యాకుల ప్రయోజనాలకు భంగం కలిగించకుండా జాతి సమగ్రతను పరిరక్షించడానికి మత, సాంస్కృతిక, విద్యాహక్కు లను రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.

కొన్ని హక్కులు కేవలం పౌరులకే యివ్వబడగా, మరికొన్ని పౌరులతో పాటు విదేశీయులకు కూడా ఇవ్వబడ్డాయి. కొన్ని హక్కులు కేవలం భారతపౌరులకు మాత్రమే వర్తిస్తాయి. భావ ప్రకటనా స్వేచ్ఛ, రాజకీయ హక్కులు, సమాదేశపుహక్కు, ఉద్యోగావకాశ హక్కులు మొదలైనవి భారతీయ పౌరులకు మాత్రమే కల్పించారు.

### 3.5 ప్రాధమిక హక్కులు :

26 జనవరి 1950 న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం "7" రకాల ప్రాధమిక హక్కులను సూచించింది. 44 వ రాజ్యాంగ సవరణ (1978) చట్టం ద్వారా ప్రాధమిక హక్కుల జాబితా నుండి "31వ ప్రకరణతో సంబంధంగల ఆస్తిహక్కు మరియు 19 (1) (f) ప్రకరణలోని ఆస్తి స్వేచ్ఛను తొలగించి (XII) వ భాగంలో ప్రకరణ 300 గా చేర్చడం జరిగింది.

ప్రస్తుతం ఆస్తిహక్కు ప్రాధమిక హక్కు కాదు. అది కేవలం చట్టబద్ధమైన హక్కు మాత్రమే. కావున ప్రస్తుతం ప్రాధమిక హక్కులు కేవలం 6 మాత్రమే.

అవి

1. సమానత్వపు హక్కు (Right to Equality) (14-18)
2. స్వేచ్ఛ, వ్యక్తి స్వాతంత్రవు హక్కులు (Right to Freedom) (19 -22)
3. పీడనను వ్యతిరేకించే హక్కు (Right against Exploitation) (23 - 24) (or) పీడనాన్ని నిరోధించే హక్కు
4. మత స్వాతంత్ర్యపు హక్కు (Right to Freedom of Religion) (25 - 28)
5. సాంస్కృతిక, విద్యాసంబంధ హక్కులు (Cultural and Educational Rights) (29 - 30)
6. రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies) (32)

### 3.5.1 సమానత్వపు హక్కు:

రాజ్యాంగంలోని 14 వ అధికరణం ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే, అందరికి సమాన రక్షణ లభిస్తుంది. డైసీ సూచించిన న్యాయప్రధాన పరిపాలనకు (Rule of Law) ఈ విధంగా మన రాజ్యాంగంలో ప్రతిపత్తి కల్పించబడింది.మతం, జాతి, కులం, వంశం, జన్మస్థలం అనే వాటిమీద ఆధారపడి రాజ్యం పౌరులకు విచక్షణ దృష్టితో చూడటాన్ని నిషేధిం చారు. 15వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తికి ఎంతటి ఉన్నత హోదా, ఆస్తి ఉన్నప్పటికీ సాధారణ న్యాయపరిధిలోకి వస్తాడు. 16వ అధిక రణ ప్రకారం ఏ ఒక్కరికి ప్రత్యేక ఆదరణ చూపరాదు. వ్యాపార సంస్థలు, హోటళ్ళు వంటి ప్రజా అవసరాలకు ఉపయోగించే బహిరంగ ప్రదేశాలు అయిన దుకాణాలు, షాపులు, బావులు, రహదార్లు, స్నానఘట్టాలు, రోడ్లు, తటాకాలు వంటి వాటిలి వినియోగించడంలో ఏ విధమైన నిషేధం విధించడం జరగకూడదు. విద్య శాసన, న్యాయ పరిపాలన, రాజకీయ, సాంఘిక వ్యవహారాలలో పౌరులందరికీ సమానమైన ఆదరణ లేదా ప్రోత్సాహం కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో అందరకి సమాన అవకాశాలు కల్పించబడాలి. అయితే కొన్ని వర్గాలవారిని ఉద్యోగాలలో నియమించడానికి, ఆరాష్ట్రంలో నివసించాలని నిర్దేశిస్తూ పార్లమెంటు హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురలకూ, ఆంధ్రప్రదేశ్లోని తెలంగాణా ప్రాంతానికి వర్తించేటట్లు 1957 లో పార్లమెంటు ఒక ప్రత్యేక చట్టం చేసింది.

17వ నిబంధన అస్పృస్యతను రద్దు చేయటమేగాక, దానిని శిక్షింపదగిన నేరంగా పరిగణిస్తుంది. అనాది నుండి ఐచరిం చబడుతున్న అండరానితనం దురాచరమును నిషేధించి నూతన సబంధాలు మీద ఆధారపడిన ఆధునిక సమాజ ఆవిర్భావానికి నాంది పలకడం ఈ నిబంధన ఆశయము. పార్లమెంటు 1955లో అస్పృశ్యత నిషేధ చట్టమును రూపొందించింది. 1976 చట్ట ము ద్వారా ఈ శిక్షలను కఠినతరం చేసింది.

18 వ అధికరణ ప్రకారం సాంఘిక అసమానతలకు అవకాశం కల్పించే బిరుదులను ఎవ్వరూ స్వీకరించరాదు, సైనిక, విద్యాపరమైన బిరుదులు మినహాయించి, ఇతర బిరుదులను ప్రభుత్వము ప్రసాదించరాదు. బ్రిటిష్వారిచే ప్రధానం చేయబడి న బిరుదులన్ని రద్దు చేయబడినవి. భారతీయులు లేదా ప్రభుత్వంలో సంబంధించిన లాభదాయకమైన పదవిని నిర్వహించు చున్న ఎవరైనా అధ్యక్షుని ముందు అనుమతి లేకుండ ఇతర దేశాల నుంచి బహుమతులను కాని, జీతభత్యాలను కాని, ఏ రకమైన పదవిని కాని స్వీకరించరాదు.

ప్రజాస్వామ్య దేశంలో పౌరులను ప్రోత్సహించుటకు, కార్యకలాపాల పట్ల ఉత్సాహము చూపుటకు ప్రభుత్వం వారి ప్రతిభకు తగ్గట్లు ఏదో ఒక బిరుదును ఇవ్వక తప్పదు. విశిష్టమైన సైనిక, క్రీడారంగాలలో ప్రతిభ గలవారిని ఘనంగా సత్కరించడం వలన వారికి స్ఫూర్తినిచ్చినట్లు వుంటుంది. ప్రజాసంక్షేమానికి, లోకకళ్యాణానికి కృషి చేసిన వారికి ఇతర దేశాల బిరుదులు, బహుమతులు, ఇతర ఆర్థికపరమైన బహుమానాలు స్వీకరించుటను భారత ప్రభుత్వం సాధారణంగా అడ్డగించ- -రాదు. బిరుదులను రద్దు చేయుటలో సమానత్వ భావనయేగాక, దేశ విధేయత సూత్రం కూడా ఇమిడి ఉంది.

### 3.5.2 స్వేచ్ఛ,వ్యక్తి స్వాతంత్రపు హక్కులు :

స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల హక్కును 19 నుండి 22 నిబంధనలలో పొందుపరచారు. ఈ భాగం భారతీయులకు వ్యక్తిగతమై న స్వేచ్ఛను ప్రతిపాదిస్తున్నది. పౌరుడు ఉత్తమమైన, సుఖప్రదమైన జీవితం గడుపుటకు రాజ్యాంగంలోని 19వ నిబంధన పౌరులకు ఏడు రకాలైన హక్కులను ప్రసాదించింది. అవి (1) వాక్స్వాతంత్రము, భావప్రకటనా స్వాతంత్ర్యము (2) నిరాయు ధంగా, శాంతిపూర్వకంగా సమావేశమయ్యే హక్కు, (3) సంఘాలు స్థాపించుకునే హక్కు, (4) సంచరించే హక్కు, (5) స్థిర నివాసం ఏర్పరచుకునే హక్కు, (6) ఆస్తి సంపాదించుకుని, అమ్ముకొని ఉపయోగింతుకునే హక్కు, (7) నచ్చిన వృత్తి, ఉద్యోగం, వ్యాపారం చేసుకునే వృత్తి స్వాతంత్ర్యపు హక్కు. అరవ హక్కు అయిన ఆస్తి హక్కును 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు.

భావప్రకటన స్వాతంత్ర్యం విస్తృతమైనది. రాజ్యాంగంలో పత్రికాస్వాతంత్రాన్ని గుర్తించక పోయినప్పటికి ఆ స్వేచ్ఛ ఉందని సర్వోన్నత న్యాయస్థానం వివరించింది. పైన పేర్కొన ఆరు హక్కులు కొన్ని పరిమితులకు లోబడి ఉంటాయి. రాజ్య భద్రత, దేశసమగ్రత, సార్వభౌమాధికారం, పరరాజ్యాలలతో స్నేహపూర్వక సంబందాలు, పౌరభద్రత, నైతికత అనే అంశాల మీద ఆధారపడి రాజ్యం కొన్ని సహేతుకమైన ఆంక్షలను ఈ హక్కులపై విధించవచ్చు. 19వ అధికారణాన్ని 19(1), 19(2) అనే రెండు భాగాలుగా విభజింపవచ్చు. 19(1) ప్రాధమిక హక్కులను ప్రసాదిస్తుంది. 19(2) నుండి 19(6) వరకు ఉన్న ఉపనిబంధ నలు కల హక్కులు మీద ఆంక్షలను వివరిస్తాయి. పార్లమెంటు శాసనము ద్వారా సహేతుకమైన ఆంక్షలను విధించవచ్చు. ప్రాధమిక హక్కులలో ప్రస్తావించబడిన ఈ పరిమితులు అమెరికా రాజ్యాంగములోని (Police Power) సిద్ధాంతాన్ని పాక్షిక ముగా క్రోడీకరించుచున్నవి. 1951 లో జరిగిన మొదటి రాజ్యాంగ సవరణ వాక్స్వాతంత్ర్యము మీద, ఆస్తిహక్కు మీద పరిమి తులను విధించింది. ప్రాధమిక హక్కులపై పరిమితుల ఆవశ్యకతను మొదటి సవరణకు చెందిన ఆశయాలు, కారకాల ప్రకట న (Statement of objectives and Reasons) వివరించింది. 19(2) అధికరణలోని ఆంక్షలకు మూడు అదనపు పరిమితులను చేర్చారు. అవి (1) ఇతర దేశాలలో స్నేహసంబంధాలు, సామాజిక భద్రత మరియు నేరమును ప్రోత్సహించుట, 19(2) సెక్షను ప్రకారం - దేశ భద్రత, సత్ప్రవర్తన, నైతికత, కోర్టు ధిక్కారణ, అగౌరవపరచడం, నేరాన్ని ప్రోత్సహించటం ("In the interests of the security of state, friendly relations with foreign states, public order, decency or morality or in relation to contempt of court, defamation or incitement to an offence")

కారణాలలో ఏ ఒక్క కారణం వలనైనా 19 వ అధికరణ వలన లభిచుచున్న స్వేచ్ఛను అదుపు చేయవచ్చును. సమా చార హక్కు నిరపేక్షమైనదికాదు. సాధారణ పరిస్థితులలో శాసన పరిస్థితులలో శాసన పరిమితులకు లోబడి దేశము మొత్తం లో సంచరించు హక్కు ప్రతిపౌరునికి ఉన్నది. ప్రజాశ్రేయస్సునుద్ధేశించి, షెడ్యూలు తెగల ప్రయోజనాలను సంరక్షించుటకు ప్రభుత్వం ఈ హక్కును పరిమితం చేయవచ్చు. పౌరులు తమకు ఇష్టం వచ్చిన పనిని చేపట్టు హక్కును ప్రభుత్వము అర్హత లను విధించటం ద్వారా పరిమితం చేయవచ్చును. 19వ నిబంధన వ్యక్తి సంపూర్ణ జీవనాభివృధ్ధికి ప్రాముఖ్యత ఇచ్చినప్పటికి సహేతుకమైన శాసనబద్ధమైన పరిమితులకు లోబడి మాత్రమే పౌరులు వాటిని అనుభవించాలి.

### 3.5.3 పీడనాన్ని నిరోధించే హక్కు :

రాజ్యాంగంలోని 23,24 ప్రకరణలు పీడన నిరోధపు హక్కును పేర్కొంటున్నాయి. బలవంతంగా వెట్టిచాకిరి చేయించు కొనే పద్ధతిని, పడపువృత్తి మొదలైన అవినీతికర కార్యకలాపాలను 23వ ప్రకరణ నిషేధిస్తుంది. పూర్వం ఫ్యూడల్ వ్యవస్థలో భూ స్వాములు పేద ప్రజలచేత బలవంతంగా వెట్టిచాకిరిని చేయించేవారు. దీనిని భారత రాజ్యాంగం నిర్మూలించి, వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వ భావాలను పెంపొందించింది. కొందరు స్త్రీలు దేవదాసి వృత్తితో బానిస బ్రతుకులు బ్రతికేవారు ఈ బానిసత్వాన్ని రాజ్యాంగ కర్తలు నిషేధించారు.

23(1) నిబంధన మానవ శ్రమను దోచుకోవడము, వ్యక్తులచేత బలవంతముగా పనిచేయించడం మొదలగు అన్ని రకాల శ్రమ దోపిడీని నిషేధించింది. 23(2) సెక్షను సాధారణ ప్రయోజనాల కోసం రాజ్యము పౌరుల శ్రమను బలవంతంగా పొందవచ్చునని వివరిస్తున్నది.

24 వ ప్రకరణ 14 సంవత్సరాల వయస్సులోపలి పిల్లలు కర్మాగారాలలో, గనులలో కష్టతరమైన బాధాకరమైన పనులు చేయడాన్ని నిషేధిస్తుంది. 14 సంవత్సరాల వయస్సులోపలి పిల్లలను ఉచితంగా ప్రాధమిక విద్యను నేర్పాలనే నిర్దేశిక నియ మావళికి ఈ ప్రకరణకు దగ్గర సంబంధం ఉంది.

### 3.5.4 మత స్వాతంత్ర్యపు హక్కు :

భారత రాజ్యాంగ నిర్మాతలు మతపరమైన అల్ప సంఖ్యాక వర్గాల హృదయాలలో భారత రాజ్యాంగ లక్ష్యం అయిన లౌకిక రాజ్యస్థాపన పట్ల ధృడమైన విశ్వాసాన్ని కలిగించడం కోసం రాజ్యాంగంలోని 25,26,27,28 ప్రగరణాల ద్వారా మతస్వా తంత్ర్యాన్ని స్పష్టం చేశారు. దేశ ప్రజలలో 85 శాతం హిందువులు. వీరు ప్రాతినిధ్య సంస్థల అధికారాన్ని చేపట్టి ఇతర మత వ్యతిరేక చర్యలను తలపెట్టవచ్చు. ఈ పరిస్థితి ఏర్పడకుండా నివారించటం కోసం. దేశ విభజన సందర్భంగా జరిగిన మతకల్లో లాల దృష్ట్యా అల్ప సంఖ్యాక మతాల వారికి ప్రత్యేకమైన రక్షణలు ఇవ్వడం జరిగింది. దేశంలో మతాన్ని బట్టి మహమ్మదీ యులు, క్రైస్తవులు మొదలైనవారు కులాన్ని బట్టి హరిజనులు, గిరిజనులు, భాషను బట్టి ప్రతి రాష్ట్రంలో ప్రధాన ప్రాంతీయ భాషను మాట్లాడని అల్పసంఖ్యాక వర్గాలుగా గుర్తించడం జరిగింది.

42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో రెండు లక్ష్యాలను చేర్చారు. దీని ప్రకారం భారతదేశ గమ్యం “సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాసాంవమ్య గణతంత్ర రాజ్యం” (Sovereign, Socialist, Secular, Democratic, Republic) స్థాపన దీని లో లౌకిక రాజ్యం (Secular), సామ్యవాదం (Socialist) అనే పదాలను క్రొత్తగా చేర్చారు. ప్రత్యేకంగా ప్రవేశికలో స్వేచ్ఛను గు రించి ప్రస్తావించారు. "Liberty of thought, expression, belief, faith and worship" వలన పౌర స్వేచ్ఛ మాత్రమే గాక మతపరమైన స్వేచ్ఛలు కూడా లభిస్తున్నాయి. 25 నుండి 28 నిబంధనలను, మత స్వేచ్ఛా హక్కుగా ప్రాథమిక హక్కులలో పొందుపరిచారు. ఇది భారతదేశంలో నివసించే వ్యక్తులకు, విదేశస్థులకు కూడా వర్తిస్తుంది. మతస్వేచ్ఛకు సంబంధించిన 25వ అధికరణం ప్రకారం ప్రతి వ్యక్తి తన అంతరాత్మ ప్రబోధం ప్రకారం నడుచుకోడానికి, మతసంబంధమైన కర్మకాండలను ఆడరించడానికి హక్కు లభిస్తుంది. తనకు నచ్చిన మతాన్ని ప్రయివేటుగాక బహిరంగముగా ప్రచారము చేసుకొనడము, వారిని తన మతములో చేరేటట్లుగా ప్రచారం చేసే హక్కు ఉంటుంది. ఈ నిబంధన ప్రకారం లభించే హక్కులను 3వ అధ్యాయములోని ఇతర హక్కులకు లోబడి మాత్రమే అనుభవించాలి. ఉదాహరణకు పబ్లిక్ ఆర్డరు, నైతికత, ప్రజారోగ్యము, జాతీయ భద్రత మొదలైన పరిమితులు. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ప్రజారోగ్యము, ప్రజలలో నైతిక భావాలను దృష్టిలో పెట్టుకొని మతసంబంధమైన కర్మకాండలపై, ప్రభుత్వము ఆంక్షలు విధించవచ్చును.

భారతదేశం లౌకిక రాజ్యం. ఏ మతాన్ని ప్రత్యేకంగా అధికార మతంగా ఆచరించదు. ఏమతస్తులను మతకారణంగా తిరస్కరించదు. లౌకికమనగా మతరాహిత్యం కాదు. అన్ని మతాల విషయంలో సమాన దృష్టిని కలిగి వుండడం.

సాఘిక శ్రేయస్సును సాధించటానికి ప్రభుత్వం మకపరమైన ఆచరణలలో జోక్యము చేసుకోవచ్చుయ వివాహము, విడాకులు, వారసత్వము మొదలైన అంశాల విషయములో సామాజిక ప్రగతి కొరకు అభివృద్ధికరమైన శాసనములను ప్రభుత్వం మత సాంప్రదాయాలను త్రోసిపుచ్చి, చేయవచ్చు.

ఒక ప్రత్యేక మతాన్ని ప్రోత్సహించడం కోసం పన్నులను ఏ వ్యక్తి నుంచి నిర్బంధంగా వసూలు చేయరాదు. ప్రభుత్వ విధానంలో నడిచే ఏ విద్యా సంస్థలోనూ, మత విశ్వాసాలను బోధించకూడదు.

“బలత్కారం, మోసం, ప్రలోభం" ఆధారంగా మతం మార్చడం గాని, మార్చడానికి ప్రయత్నించడం కాని దండనార్హమై న అపరాధమని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఒక శాసనం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని ఒక క్రైస్తవ మత ప్రచారకుడు స్థాని స్లాస్ సుప్రీంకోర్టులో దరఖాస్తు పెట్టాడు. దీనిని న్యాయస్థానం త్రోసిపుచ్చుతూ ఈ క్రింది విధంగా తీర్పునిచ్చింది.

ఇతరుల మతం మార్చే హక్కుకు 25(1) అధికరణలో మతప్రచార స్వాతంత్ర్యం ప్రసాదించరాదు. అది 25(1) అంత- -రాత్మ ప్రబోధాన్ని మాత్రమే గుర్తిస్తుంది. “బలత్కారం, మోసం, ప్రలోభం" అనేవి మతం మార్పిడికి గురయిన వ్యక్తి స్వేచ్ఛను హరిస్తాయి. మత మార్పిడి వలన ప్రజాభద్రత. నైతికతలకు భంగం వాటిల్లితే రాజ్యం తగిన చర్యలు తీసుకోవచ్చు. శాంతి భద్ర తలను కాపాడటం కోసం “బలత్కారం, మోసం, ప్రలోభం" అనే పద్ధతుల ద్వారా మతం మార్పిడి చేస్తే నిషేధించే అధికారం ప్రభుత్వానికుంది.”

### 3.5.5 సాంస్కృతిక, విద్యా సంబంధ హక్కు :

దేశంలోని మతపరమైన, భాషాపరమైన. సాంస్కృతికపరమైన అల్పసంఖ్యాక వర్గాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగం లో సాంస్కృతిక విద్యా సంబందమైన హక్కులను పొందుపరిచారు. భారత పౌరులలో ఏ వర్గానికి అయినా తమ భాషను, లిపిని, సంస్కృతిని పరిరక్షించుకొనే హక్కు ఉంది. 29(1) అధికరణ ప్రకారం ప్రభుత్వం నిర్వహించే విద్యాసంస్థలలోనూ, ప్రభుత్వ సహాయం పొందే విద్యాసంస్థలలోనూ ఏ పౌరుడికి మతం, జాతి, కులం, భాష అనే వాటి

మీద ఆధారపడి ప్రవేశం నిరాకరించరాదు. రాజ్యాంగం 29(2) అధికరణం ప్రకారం భాషనుగాని, మతాలకుగాని, సంబంధించిన మైనారిటీ వర్గాల వారికి తమకు కావలసిన విద్యాసంస్థలు ఏర్పాటు చేసుకోవడానికి హక్కు ఉంది. 30(1) వర్గాలకు చెందిన పిల్లలకు మాత్రమే, వారి భాషలో విద్యను అభ్యసించుటకు హక్కు ఏర్పడింది. ఈ విద్యా విషయక హక్కులు మైనరిటీలకు చెందినవేగాని పౌరులందరి కి ప్రసాదించినవి కావు. దేశంలో ఉన్న వివిధ మైనారిటీ వర్గాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ శాసన కర్తలు ప్రత్యేకంగా ఈ హక్కులను పొందుపరిచారు.

1957 లో కేరళ రాష్ట్రంలోని కమ్యూనిష్టు పార్టీకి ప్రభుత్వము రూపొందించిన విద్యాబిల్లు రాష్ట్రములోని విద్యాసంస్థల నిర్వహణలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే ప్రయత్నం చేసింది. అబిల్లు అధ్యక్షుని ఆమోదముద్రకు నివేదించబడినది. రాజ్యాంగం 143 నిబంధన క్రింద అధ్యక్షుడు సుప్రీంకోర్టును సలహా కోరగా, సుప్రీంకోర్టు బిల్లులను కొన్ని అంశాలను చట్టానికి అనుగుణమని ప్రకటించింది, మైనారిటీ వర్గాలు తమ భాషను లిపిని సంస్కృతిని కాపాడుకొనటానికి విద్యాసంస్థల ద్వారా మాత్రమే సాధ్యమని ప్రకటించింది. ఆదేశిక సూత్రాలను అమలు చేయుటకు నిర్బంద విద్యను ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం నిర్వహించే, ప్రభుత్వధన సహాయంతో నిర్వహింపబడే విద్యావ్యవస్థల ద్వారా ప్రయత్నించాలని అభిప్రాయపడింది.

### 3.5.6 రాజ్యాంగ పరిహారపు హక్కు:

ఆరవ ప్రాథమిక హక్కుగా రాజ్యాంగ పరిహారపుహక్కు (32 అధికరణ) సర్వహక్కులకు రక్షణవలయంగా ఉంటుంది. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను వ్యక్తుల స్వేచ్ఛగా అనుభవించడానికి అవాంతరాలు ఏర్పడితే అధిగమించేందు కు ఇచ్చిన హక్కే రాజ్యాంగ పరిహారపు హక్కు. ఈ అవకాశం లేకుంటే ప్రాథమిక హక్కుల నుంచి పొందే ప్రయోజనం వ్యర్ధమ వుతుంది. చాలా ఆధునిక రాజ్యాలలో ఈ రకమైన చట్టాలను రూపొందించబడలేదు. ఈ హక్కు ప్రకారం ఎవరు ప్రాథమిక హక్కుల విషయంలో జోక్యం చేసుకున్నా అభ్యంతరం కలుగజేసినా న్యాయస్థానానికి నివేదించవచ్చు. ప్రభుత్వం లేదా ప్రభుత్వ ఉద్యోగుల చర్యలవల్ల, లేదా తోటి పౌరులవల్ల లేదా పార్లమెంటు రూపొందించిన శాసనాల వల్ల పౌరుని ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లవచ్చు. అందుచే వాటిని కాపాడుకోవటానికి పౌరునికి శాసనబద్ధంగా అవకాశం ఉండాలి. ఈ అవకాశం 32 అధికరణ ద్వారా పరిష్కరించుకోవచ్చు. ఈ విధమైన అవకాశం లేనప్పుడు ప్రాథమిక హక్కులు నిరర్ధకం, అర్ధర హితము. రాజ్యాంగ పరిహారపు హక్కును డా. అంబేద్కర్ 32వ నిబంధనలో ఇది రాజ్యాంగానికి "గుండెకాయ వంటిది". అని పేర్కొన్నారు.

32 వ నిబంధన ప్రకారం సుప్రీంకోర్టు, హైకోర్టులకు ప్రాథమిక హక్కులను సంరక్షించవలసిన బాధ్యత ఏర్పడింది. ప్రా థమిక హక్కులను రక్షించుటానికి సుప్రీంకోర్టుకు కొన్ని అసాధారన అధికారాలు లభించాయి.

అవి

i. హెబియస్ కార్పస్ (Habeas Corpus)
ii. మాండమస్ (Mandamus)
iii. ప్రొహిబిషన్(Prohibition)
iv. సర్షియారరీ (certiorari)
v. కోవారంటో (Quo warranto

### i. హెబియస్ కార్పస్ (Habeas Corpus) (బందీ ప్రత్యక్ష) :

హెబియస్ కార్పస్ అనే పదం లాటిన్ భాష నుండి గ్రహింపబడినది. హెబియస్ అనగా "Have" అని కార్పస్ అనగా " body" అనే రెండు పదాల కలయికతో "(To have the body)" అనే అర్థాన్ని కలిగియుంది. రాజ్యాంగంలో ప్రకరణ 19 నుండి 22 వరకు పొందపరచబడిన వ్యక్తిగత స్వేచ్ఛలకు "భంగం కలిగినపుడు ఈ రిట్ జారీ చేయబడుతుంది. ఎవరైన వ్యక్తులుగాని, ప్రభుత్వంగాని ఎవరినైనా నిర్బంధించినపుడు ఆ నిర్బంధానికి గల కారణాలు ఎంత వరకు చట్టసమ్మతమో తెలుసుకోవడానికి చట్ట సమ్మతం కాకపోతే నిర్బంధితుడిని విడుదల చేయడానికి అతనిని 24 గంటల్లో న్యాయస్థానం ముందు హజరుపరచ వలసిందింగా జారీచేసే ఆదేశమే హెబియస్ కార్పస్.

మినహాయింపులు:- 24 గంటల వ్యవధి అన్ని నిర్బంధాలకు, అరెస్టులకు వర్తించదు. పార్లమెంటు ధిక్కారం, శాసన సభాధిక్కా రం, కోర్టుధిక్కారం, క్రిమినల్ అరెస్టు అయినవారికి ఈ రిట్ వర్తించదు. నివారక నిర్బందం క్రింద అరెస్టుకు కూడా ఈ రిట్ వర్తించదు.

Note : సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కుల అమలకు మాత్రమే ఈ రిట్ను జారీ చేస్తుంది.

- ఈ రిట్ను రాష్ట్రపతికి, గవర్నర్కు, విదేశీయులకు వ్యతిరేకంగా జారీ చేయరాదు.
- ఈ రిట్ను ప్రభుత్వాధికారులకు, "ప్రైవేట్ వ్యక్తులకు" కూడా జారీ చేయవచ్చు.
- హెబియస్ కార్పస్ రిట్ అన్ని రిట్ల కంటే పురాతనమైనది.

### ii. మాండమస్ (Mandamus) (అత్యున్నతాదేశం) :

"భాషపరంగా మాడమస్ అనగా We command అని అర్థం". సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జారీచేసే అత్యున్నత ఉత్త - -ర్వు లేదా అత్యున్నతాదేశం (command) గా చెప్పవచ్చు.

చట్టరిత్యా ఒక వ్యక్తిగాని, సంస్థగాని తన విద్యుక్త బాధ్యతను (Public duty)ని సక్రమంగా నిర్వహించకపోతే ఆవ్యక్తి చేతగాని, సంస్థచేత గాని సక్రమంగా విధినిర్వహణ చేయించే మార్గం మరేదీలేని సందర్భంలో మాండమసన్ను ఉపయోగిస్తారు. తమ అధికార పరిధిలో ఉన్న విధులను నిర్వర్తించడానికి నిరాకరించిన అధికారులకు, ప్రభుత్వానికి క్రింది కోర్టులకు, న్యాయ ట్రిబ్యునల్ కు మాండమస్ రిట్ జారీ చేయబడుతుంది. మాండమస్ రిట్ ద్వారా పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలి గించే విధంగా ఉండే, చట్టబద్ధంగా చేయతగని పనిని వెంటనే నిలిపివేయవలసినదిగా గాని ఆదేశించవచ్చు. మాండమస్ రిట్ ప్రాథమిక హక్కుల అమలకు మాత్రమే వ్యక్తికి లభిస్తుంది.

Note : ఈ రిట్ను రాష్ట్రపతి, గవర్నర్లకు, విదేశీయలకు వ్యతిరేకంగా జారీ చేయరాదు.

- దీనిని ప్రవేటు వ్యక్తులకు గాని, ప్రవేట్ సంస్థలకు గాని జారీ చేయరాదు.
- ఈ రిట్ను పబ్లిక్ సంస్థలకు, క్వాజి - పబ్లిక్ (Quasi -Public) సంస్థలకు, జ్యుడీషియల్ సంస్థలకు, క్వాజి జుడీషియల్(Quasi - Judicial) సంస్థలకు వ్యతిరేకంగా జారీ చేయవచ్చు.

### iii. ప్రొహిబిషన్ ( Prohibition) నిషేధిస్తూ జారీ చేసే ఉత్వర్వు లేదా ఆదేశం :

క్రింది స్థాయి న్యాయస్థానాలు తమకు లేని అధికారాలను చెలాయించి వ్యవహారాలు జరుపుతున్న సమయంలో సుప్రీంకోర్టు గాని, హైకోర్టుగాని ఆ వ్యవహారాలను కొనసాగనీయరాదని నిషేధిస్తూ ఇచ్చే ఆదేశమే ప్రొహిబిషన్, రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే చట్టం క్రింద ఒక న్యాయస్థానం గాని, ట్రిబ్యునల్ గాని అధికారం పొందిన విషయంలో కూడా ప్రొహిబిషన్ జారీ చేయవచ్చు. ఈ రిట్ ముఖ్య ఉద్ధేశ్యము దిగువ కోర్టులు తమ పరిధులను అతిక్రమించ కుండా నిరోధించడమే. ఏదేని నిర్ధిష్ట కేసులో తీర్పు ఇవ్వకుండా క్రింది కోర్టు లేదా ట్రిబ్యునల్ని నిరోధించడానికే ఈ రిట్ జారీ చేయబడుతుంది. అంటే అంతిమ తీర్పురాకమునుపే మనం దీనిని ఉపయోగించుకోవాలి. మాండమస్ ఒక పనిని చేయాలని ఆదేశిస్తే, ప్రొహిబిషన్ ఒక పనిని చేయరాదని ఆదేశిస్తుంది.

విచారణలో న్యాయపరమైన తప్పిదం కారణంగా ప్రాథమిక హక్కులకు భంగం కలిగిన సందర్భాలలో మాత్రమే సుప్రీంకోర్టు ఈ రిట్ను జారీచేస్తుంది.

Note:- ప్రొహిబిషన్ న్యాయసంస్థలకు, అర్థన్యాయ(క్యాజీ - జుడిషియల్) సంస్థలకు మాత్రమే వర్తిస్తుంది.

- పరిపాలనా సంస్థలకు, చట్టపర సంస్థలకు (statutary bodies) వర్తించదు.

### iv. సెర్షియోరరి ( Certiorari) (రికార్డును పంపవలసిందని ఆదేశించేరిట్టు) :

భాషాపరంగా సెర్షియోరరి అనగా "సుపీరియర్" లేదా "టు బి సర్టిఫైడ్" (ధృవీకరించుట అని అర్థం. క్రిందిస్థాయి కోర్టు లేదా ట్రిబ్యునల్ తన అధికార పరిధిని అతిక్రమించి, కేసును విచారించి తీర్పు లేదా ఆదేశాన్ని వెలువరించిన తర్వాత, ఆతీర్పును లేదా ఆదేశాన్ని రద్దు చేసి కేసును పైస్థాయి కోర్టుకు బదిలీ చేయమని ఇచ్చే ఆదేశమే సెర్షియోరరి. అంటే క్రింది స్థాయి కోర్టు లేదా ట్రిబ్యునల్ అంతిమతీర్పు లేదా నిర్ణయం చేసిన తర్వాత మాత్రమే సెర్షియోరరి రిట్ జారీ చేయబడుతుంది.

పై రెండు రిట్లను జ్యుడీషియల్ రిట్లు అంటారు. ex: బెస్ట్ బేకరీ కేసు (గుజరాత్ అల్లర్ల సందర్భంలోని కేసు) లో జహీరా షేక్ యొక్క కోరిన ప్రకారం కేసు ముంబయి కోర్టుకు బదిలీ చేయబడినది.

- సాధారణంగా ఈ రిట్ను ప్రొహిబిషన్తో కలిపి జారీ చేస్తారు.
- సెర్షియోరరి ప్రైవేటు సంస్థలకు, శాసన సంస్థలకు వ్యతిరేకంగా జారీ చేయబడదు. అయితే ప్రాధమిక హక్కులను ఉల్లంఘి స్తున్న పాలనాసంస్థలకు వ్యతిరేకంగా ఈరిట్ను జారీ చేయవచ్చును ఈ మధ్య సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.
- కొన్ని సందార్భాలలో కోర్టు లేదా ట్రిబ్యునల్ తమ అధికార పరిధులలోనే అట్టి తీర్పు ఇచ్చినను, న్యాయతప్పిదం (Error of law) జరిగినపుడు సెర్షియోరరి రిట్ జారీచేయబడి అట్టి తీర్పు లేదా ఆదేశం రద్దు చేయబడుతుంది.

**v. కోవారంటో ( Quo warranto)(అధికారార్హత) :**

కోవారంటో అనగా మీ అధికారమేమిటి (by what authority) అని అడగడమే. ఒక పబ్లిక్ పదవిని పొందుటకు ఒక వ్యక్తికి హక్కు లేదని కోర్టు భావించినపుడు అతనని ఆపదవినుండి తొలగించుటకు ఈరిట్ జారీ చేయబడుతుంది. ఈ రిట్ ను జారీ చేయుటద్వారా ఒక పబ్లిక్ పదవిని పొందుటకు ఒకవ్యక్తి క్లెయిము యొక్క శాసనబద్ధతను, అర్హతను కోర్టు ప్రశ్నిస్తుంది. ఈరిట్ ప్రధాన ఉద్ధేశ్యం ప్రజాపదవుల దుర్వినియోగాన్ని అరికట్టడం.

- ప్రజాపదవి (పబ్లిక్ పదవి) అనగా చట్టము చేత లేదా రాజ్యాంగం చేత ఏర్పాటుచేయబడిన స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ. ex:- ప్రభుత్వ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మంత్రులు, ముఖ్యమంత్రులు మొదలైనవారు.
- కోవారంటో ప్రభుత్వాధికారులకు వర్తిస్తుంది.

## 3.6 ప్రాధమిక హక్కుల మీద పరిమితులు :

- కొన్ని పరిమితులకు లోబడి ప్రాధమిక హక్కులను అనుభవించవచ్చు.

అవి

1. అత్యవసర పరిస్థితులలో రాజ్యాంగంలోని 352, 356,360 ప్రకరణల ప్రకారం సమాజంలొని శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ప్రాధమిక హక్కులపై కేంద్ర ప్రభుత్వం కొన్ని ఆంక్షలను విధిస్తుంది.
2. అత్యవసర పరిస్థితి కాలంలో 19 వ ప్రకరణలో చెప్పబడిన స్వేచ్ఛల మీద యోగ్యమైన పరిమితులను 358, 359 ప్రకరణల ప్రకారం కేంద్ర ప్రభుత్వం విధించవచ్చు లేదా సస్పెండు చేయవచ్చు.
3. అత్యవసర పరిస్థితి కొనసాగుతునప్పుడు ప్రాధమిక హక్కుల న్యాయస్థానాలలో ఉన్న వివాదాలను కేంద్ర ప్రభుత్వం అమ లుకోసం తాత్కాలికంగా నిలుపుదల చేయవచ్చును.
4. 350 ప్రకరణ ప్రకారం భారత రాష్ట్రపతి ప్రాధమిక హక్కులలో 20, 21 ప్రకరణలను మినహా మిగిలిన వాటి తాత్కాలికంగా నిలుపుదల (suspend) చేయవచ్చును.
5. 22 వ ప్రకరణలోని 4, 5, 6, 7 క్లాజులలోని అశాలపై పరిమితులు విధిస్తూ పార్లమెంటు ఒక చట్టాన్ని రూపొందించవచ్చు.

ex:- జాతీయ భద్రతా చట్టం.

## 3.7 సారాంశం :

భారత రాజ్యాంగం ప్రాధమిక హక్కుల్లో ఎక్కువగా వ్యక్తిగత హక్కుల అమలుకే అధిక ప్రాధాన్యత ఇచ్చింది. నిజాని కి ఈ హక్కులు అమలు చేసుకోగల స్థితి ఉన్నవారికే లభ్యం అవుతాయి కానీ సామాన్యులకు కావు. 130 (or) 121,1,69,573 కోట్ల భారత జనాభాలో న్యాయస్థానాలకు వెళ్ళి తాము హక్కుల అమలకు పోరాడే సామర్థ్యం ఎంత మందికి ఉంది? సామాన్య ప్రజల స్థితిగతులు మెరుగుపడనంత కాలం ఈ హక్కులు ప్రాధమికంగా రాజ్యాంగంలోనే మిగిలిపోతాయి.

అయితే భారత పౌరులు నిత్య జాగరూకులై ప్రాధమిక హక్కుల వెనక ఉన్న హేతుబద్ధ ప్రతిబంధకాల సారాంశాన్ని గ్రహించి ఇతరుల స్వేచ్ఛతో జోక్యం చేసుకోకుండా తమ స్వేచ్ఛను అనుభవించే ప్రవృత్తిని అలవరచుకొన్నట్లైతే, జాతీయ క్రమ శిక్షణ తనకు తానే నెలకొంటుంది. దానిని అనువైన పౌరసంస్కృతి (Civilculture) ప్రజల్లో ఉద్భవించి ఎదగాలి. రాజ్యాంగం ఆదర్శాలైన న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం మొదలైనవి అప్పుడు జాతి లక్షణాలుగా మారుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యం మూడు - పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతుంది.

## 3.8 స్వీయ అంచనా ప్రశ్నలు :

1 ప్రాధమిక హక్కులు అనగానేమి? వివరింపుము?

2 రాజ్యాంగ పరిహారపు హక్కు యొక్క ప్రాధాన్యత వివరింపుము.

3 మారుతున్న సమాజంలో ప్రాధమిక హక్కులులో తీసుకురావాల్సినటువంటి మార్పులను వివరింపుము.

## 3.9 ఉపయుక్త గ్రంధాలు :


1. Indian Government and Politics - J.C Johari
2. Introduction to the Constitution of India - D.D.Basu
3. Indian Political System - Hans Raj.

# పాఠం – 4
# నిర్దేశక సూత్రాలు

**లక్ష్యము :**

ఆదేశసూత్రాలు పోలీసు రాజ్యానికి వ్యతిరేకమైన సంక్షేమరాజ్యభావనను కలిగివున్నవి, వీటి ముఖ్య ఉద్దేశ్యం "శ్రేయోరాజ్య స్థాపన", ఆదేశ సూత్రాలు ప్రధాన లక్ష్యం రాజకీయ మరియు ఆర్థక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

4.1 పరిచయం

4.2 ఆదేశ సూత్రాలు - లక్షణాలు

4.3 నిర్దేశిక నియమాల వర్గీకరణ

4.3.1 సామ్యవాద నియమాలు

4.3.2 గాంధేయ నియమాలు

4.3.3 ఉదారవాద నియమాలు

4.4 నిర్దేశిక నియమాల అమలు సమీక్ష

4.5 సారాంశం

4.6 స్వీయ అంచనా ప్రశ్నలు

4.7 ఉపయుక్త గ్రంధాలు

## 4.1 పరిచయం :

మన రాజ్యాంగంలోని IV వ భాగంలో 36 నుండి 51 వరకు గల 16 ప్రకరణలలో ఆదేశ సుత్రాలను పేర్కొన్నారు. బ్రిటన్లో విస్తృత ప్రచారం పొందిన "ఫేబియన్ సోషలిజమ్" ప్రభావం మన ఆదేశసూత్రాల మీద ఉంది. ఆదేశ సూత్రాలు ఐర్లాండ్ రాజ్యాంగం నుండి గ్రహించబడినవి. (ఐర్లాండ్ వాటిని స్పెయిన్ నుండి గ్రహించింది). మన ఆదేశ సూత్రాలు ఐర్లాండ్ రాజ్యాంగంలోని "సాంఘిక విధాన ఆదేశ సూత్రాల (Directive Principles of Social Policy) పోలి ఉన్నాయి. ఆధునిక రాజ్యాంగాలలో ఇలా ఆదేశసూత్రాలను పేర్కొనడం "ఒక కొత్త పోకడగా" డా.బిర్. అంబేద్కర్ వర్ణించాడు.

Note: అదేశ సాత్రాలని మనం "ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్స్ట్రక్షన్స్" కు పిలిచే మరో పేరు మాత్రమే.

రాజ్యాంగంలో ఆదేశసూత్రాలను పొందుపరచడంలో 3 నివేదికలు ఎక్కువగా తోడ్పడ్డాయి.

అవి

1. నెహ్రూ కమిటీ రిపోర్టు (1928)
2. కరాచీ కాంగ్రెస్ తీర్మానం (1931)
3. సప్రూ కమిటీ రిపోర్టు (1945)

ఈ మూడింటిలో ముఖ్యమైనది "కరాచీ కాంగ్రెస్ తీర్మానం". కాంగ్రెస్ ఈ సమావేశంలో "ప్రజలకు పీడన నుండి విముక్తి కలిగించాలంటే రాజకీయ స్వేచ్ఛతోపాటు "ఆర్థిక స్వేచ్ఛ" కూడా కల్పించాలి. అని తీర్మానించింది. అయితే చివరికి సప్రూ కమిటీ నివేదిక ఆధారంగా ఆదేశ సూత్రాలను రాజ్యాంగంలో పొందుపరచటం జరిగింది.

## 4.2 ఆదేశ సూత్రాలు – లక్షణాలు :

- ఆదేశ సూత్రాలు న్యాయసంరక్షణ లేని హక్కులు (Non - Justiciable Rights)

- ❖ వీటిని అమలు చేయమని ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయించలేరు. న్యాయస్థానాలు కూడా వీటిని అమలుచేయమని ప్రభుత్వాలను ఆదేశించలేవు,
- ❖ ఆదేశసూత్రాలు పోలీసు రాజ్యానికి వ్యతిరేకమైన సంక్షేమరాజ్యభావనను కలిగివున్నవి, వీటి ముఖ్య ఉద్దేశ్యం "శ్రేయోరాజ్య స్థాపన".
- ❖ ఆదేశ సూత్రాలు ప్రధాన లక్ష్యం రాజకీయ మరియు ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం.
- ❖ ఆదేశసూత్రాలు స్వభావరీత్యా సలహ సంబంధమైనవి, అవి కొన్ని మార్గదర్శక సూత్రాలను ఏర్పరచి వాటిని అనుసరించమని ప్రభుత్వాలకు, శాసనసభలకు సలహ ఇస్తాయి.
- ❖ ప్రభుత్వ ఆర్థిక వనరుల లభ్యతకు లోబడి ఇవి అమలుచేయబడతాయి.
- ❖ ఇవి ప్రభుత్వ విధులను, బాధ్యతలను తెలుపుతాయి కనుక ఇవి సకారాత్మకమైనవి.
- ❖ ఇవి రాజ్యకలాపాల పరిధిని విస్తృతం చేస్తాయి.
- ❖ శాసనాలను రూపొందిచడంలోను, వాటిని అమలుపరచడంలోను ఇవి ప్రాథమికాలు (Fundamental in the governance of the country)
- ❖ రాజ్యాంగం నిర్దేశిక నియమాలను రాజ్యానికి సమర్పించింది.
- ❖ భారత సామాజిక విప్లవానికి ప్రతిపాదించిన మానవీయ, సామాజికవాద విధులు, లక్ష్యాలు అని ఆదేశ సూత్రాలు గురించి అంబేద్కర్ వ్యాఖ్యానించడంలో ఎంతో ఔచిత్యముంది.

రాజ్యాంగంలో నిర్దేశక నియమాలకు సంబంధించిన నిబంధనలు ఈ దిగువ ప్రకారంగా ఉన్నాయి.

- ➢ నిబం.36 రాజ్యం (state) అనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోబాటు స్థానిక ప్రభుత్వాలు కూడా అని అర్థం

- ➢ నిబం.37 నిర్దేశక నియమాలకు న్యాయరక్షణ లభించదు. కాని ప్రభుత్వ నిర్వహణలో వాటికి ప్రాధాన్యత లభిస్తుంది.

- ➢ నిబం.38 ప్రభుత్వాలు సాంఘికఆర్థిక, రాజకీయ న్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాసంక్షేమం కోసం కృషి చేయాలి.

ఈ విషయంలో ముఖ్యంగా

a) పౌరులందరికి జీవనోపాధిని కల్పించడం
b) స్త్రీ పురుషులకు సమానవేతనాన్ని నిర్ణయించటం
c) జాతీయ సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా నివారించటం న్యాయసమ్మతంగా పంపిణీ జరిగి పౌరుల మధ్య ఆర్థిక అసమానతలు తొలిగిపోయ్యేటట్లు చేయటం.

d) కార్మికుల జీవన పరిస్థితులను మెరుగుపరచి వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు గైకొనడం కార్మికులు శక్తికి మించిన పనులను చేపట్టకుండా చూడటం.

- ➢ నిబం.39 బాల బాలికలు, యువకులు వారి ఆరోగ్యానికి సరిపడని పనులు చేయడాన్ని నివారించటం. వారు దుర్వ్యసనాల్లో పడకండా కాపాడటం.

- ➢ నిబం.40 గ్రామ పంచాయతీ వ్యవస్థలను నెలకొల్పి స్వపరిపాలనా విధానంలో గ్రామీణాభివృద్ధికి కృషి చేయటం.

- ➢ నిబం.41 నిరుద్యోగులకు, వృద్ధులకు, వికలాంగులకు జీవన భృతిని కల్పించటం శక్తి కొద్దీ పౌరులకు పనిహక్కును విద్యార్జన హక్కును కల్పించటం.

- ➢ నిబం.42 కార్మికులకు న్యాయమైన పని పరిస్థితులను కల్పించటం, స్త్రీలకు ప్రసూతి సౌకర్యం కల్పించటం.

- నిబం.43 కార్మికుల, శారీరక, మానసిక వికాసం పట్ల శ్రద్ధ వహించటం వారికి పనిగంటలను నిర్ణయించటం వారు తమవిశ్రాంతి సమయంలో విజ్ఞానాన్ని పెంపొందించుకొని సాంఘిక సాంస్కృతిక వికాసాన్ని పొందడానికి అవకాశాలను కల్పించాలి. వారికి కనీస వేతనాలను నిర్ణయించాలి. కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేయాలి.

- నిబం.44 పౌరులందరికి ఒకే శిక్షాసంస్కృతిని ఏర్పాటు చేయాల.

- నిబం.45 రాజ్యాంగం అమలకు వచ్చింది మొదలుకొని 10 సంవత్సరాల్లో గాని 14 సంవత్సరాల్లోపు బాలబాలికలను నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను అమలుచేయటం.

- నిబం.46 షెడ్యూలు కూలాలు, జాతులు, ఇతర వెనకబడ్డ వర్గాలవారి విద్యాసౌకర్యాల పట్ల ఆర్ధికాభివృద్ధి గూర్చి కూడ ప్రత్యేక శ్రద్ధ వహించటం.

- నిబం.47 మత్తుమందులు, పానీయాలను నిషేధించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించటం.

- నిబం.48 వ్యవసాయం, పశుపోషణను శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి పరచటం పాడిపశువులు, గోవులు ఇతర పెంపుడు.

- జంతువుల వధను నిషేధించడం.

- నిబం.49. చారిత్రక జాతీయ ప్రాధాన్యం గల ప్రదేశాలను, వస్తువులను సంరక్షించటం.

- నిబం.50 న్యాయశాఖను కార్యనిర్వాహక శాఖ నుంచి వేరుచేయటం.

- నిబం.51 అంతర్జాతీయ శాంతి భద్రతలను అభివృద్ధి పరచే నిమిత్తం విదేశాలతో స్నేహ సంబంధాలను పెంపొందించుకొనటం అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనటం అంతర్జాతీయ న్యాయసూత్రాలను గౌరవిస్తూ, ఐక్యరాజ్య సమితి వంటి సంస్థల ద్వారా ప్రపంచశాంతికి కృషి చేయటం.

42 వ రాజాంగ సవరణ చట్టం (1976) ద్వారా పైన తెల్పిన నిబంధనలకు ఈ దిగువ తెల్పిన అంశాలు అదనంగా చేర్చ డంజరిగింది.

1. నిబం.39 కి 'f అనుచ్ఛేదంచేర్చి దానిలో పిల్లలు స్వేచ్ఛగా, హుందాగా పెరగటానికి అవసరమైన అవకాశాలను కల్పించటం యువత దోపిడికి (exploitation) గురై నైతిక పతనం చెంది సామాజిక బహిష్కరణ పొందకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

2. నిబం.39 కి అదనంగా 'A' భాగాన్ని చేర్చి దాని ప్రకారం న్యాయవ్యయస్థ పేదవర్గాల ప్రయోజనాలను కాపాడి సామాజిక న్యాయాన్ని సమకూర్చే విధంగా వారికి ఉచిత న్యాయ సహాయపద్ధతిని కల్పించాలి.

3. నిబం.43 కు అదనంగా 'A' భాగాన్ని చేర్చి దాని ప్రకారం పారిశ్రామిక యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యాన్ని కల్గించాలి.

4. నిబం. 48 కి 'A' భాగం అదనంగా చేర్చి దాని ద్వారా నిర్మలమైన పరిసర వాతావరణాన్ని సంరక్షించడానికి గాను అడవులను, అడవి జంతువులను వినాశం కాకుండా కాపాడాలి.

## 4.3 నిర్దేశక నియమాల వర్గీకరణ :

ప్రొఫెసర్ ఎమ్. పి. శర్మ ప్రకారం పైన వివరించిన నిర్దేశక నియమాలను '3' రకాలుగా వర్గీకరించాలి.

### 4.3.1 సామ్యవాద నియమాలు :

a. పౌరులందరికి జీవన భృతికి కల్పించటం

b. సంపద వికేంద్రీకరణ
c. స్త్రీ పురుషులకు సమానవేతనం
d. కార్మిక సంక్షేమం
e. నిరుద్యోగ భృతి
f. వృద్ధులు - వికలాంగుల సంక్షేమం
g. స్త్రీలకు ప్రసూతి సహాయం మొదలైనవి.

### 4.3.2 గాంధేయ నియమాలు :

a. గ్రామ పంచాయతీ వ్యవస్థ
b. షెడ్యూల్డు కులాలు, తెగలు వెనుకబడ్డ వర్గాల సంక్షేమం
c. కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం
d. గోవధ నిషేధం
e. మత్తు పానీయాలు - మాదక ద్రవ్యాల నిషేధం
f. న్యాయశాఖను కార్యనిర్వాహకశాఖ నుంచి వేరు చేయటం

### 4.3.3 ఉదార వాద నియమాలు :

a. ఒకే శిక్షాస్మృతి
b. నిర్బంధ ఉచిత ప్రాధమిక విద్య
c. ఆధునిక శాస్త్రీయ పద్ధతి లో వ్యయసాయ పశుగణాభివృద్ధి
d. పౌష్టికాహారం
e. అంతర్జాతీయ శాంతి కోసం కృషి చేయటం

## 4.4 నిర్దేశక నియమాల అమలు – సమీక్ష:

ప్రొఫెసర్ ఎమ్. వి. పైలీ చెప్పినట్లు రాజ్యాంగం అమలుకు రాగానే నిర్దేశక నియమాలను అమలుపరచే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించాయి. కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేసింది. దానికి అనుబం ధంగా జాతీయ అభివృద్ధి సలహా మండలిని కూడ ఏర్పాటు చేసింది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వాలకు సభ్యత్వం ఉంది. ఈ విధంగా ప్రజాస్వామిక అభివృద్ధి లక్ష్యాలు నిర్ణయించబడుతున్నాయి. పంచవర్ష ప్రణాళికలను అమలుపరుచే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ఇంతవరకు 6 ప్రణాళికలు అమలు జరిగాయి. ప్రస్తుతం ఏడో పంచవర్ష ప్రణాళిక అమల్లో ఉంది. అతిత్వరలో 8 వ పంచవర్ష ప్రణాళిక రూపొందబోతోంది. ఈ మధ్య కాలంలో ప్రణాళికాబద్ధంగా నిర్దేశక నియమాల అమల్లో గణనీయమైన కృషి జరిగిందని చెప్పవచ్చు.

- నిబం.38 సంపద వికేంద్రీకరణ నిమిత్తం జమీందారీ పద్ధతి నిర్మూలించడం జరిగింది. భూ పరిమితి చట్టాలు అమలు జరిగి మిగులు భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని రైతులకు పంపిణీ చేయడం జరిగింది. కౌలుదారీ చట్టం అమలు జరిగింది. బ్యాంకుల జాతీయకరణ, అదాయపు పన్ను, సంపద పన్ను చట్టాలు అమలకు వచ్చాయి, దీని మూలంగా ఆర్థిక అసమానతలను తొలగించే ప్రయత్నం జరిగింది. చట్టపరంగా ఎదురైన సమస్యలను అధిగమించడానికి రాజ్యాంగ సవరణలు 1, 4, 24, 25, 42 మరియు 44 అమలకు వచ్చాయి.
- నిబం. 39 ని అమలు పరిచే నిమిత్తం Children'S Act 1960 చేశారు దీని ప్రకారం బాల నేర విచారన, న్యాయస్థానాలు, Child welfare Board ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటైనాయి. ఈ నిబంధన కింద పేదలకు ఉచిత న్యాయసలహా సంస్థ ( free legal Aid system) ఏర్పాటు చేశారు.
- నిబం. 40 ని అమలు పర్చే నిమిత్తం గ్రామపంచయతీ వ్యవస్థ 1959 లో ఏర్పాటు చేశారు. ఇటీవల ప్రధానమంత్రి
    - రాజీవగాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థకు రాజ్యాంగ పరమైన రక్షణ కల్పించే ఉద్ధేశ్యంతో 64వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపాదించారు. ఈ చట్టం అమలకు వచ్చినట్లైతే కేంద్ర రాష్ట్ర

ప్రభుత్వాలవలె గ్రామ పంచాయతీలు స్థానిక విషయాలపై అధికారం కలిగి పనిచేయడం మొదలు పెడతాయి.

- నిబం. 41 ననుసరించి కొన్ని రాష్ట్రాలు (ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం) వృద్ధాప్య పింఛన్ పథకాన్ని అమలుపరుస్తున్నాయి. కేరళ ప్రభుత్వం నిరుద్యోగ భృతిని కల్పించింది.
- నిబం. 42 ను అమలుపరచే రీతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్మిక సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నాయి. కార్మికుల భీమా పథకాలు, పింఛన్ సౌకర్యాలు, గ్రాట్యుటీ, సౌకర్యాలు, ఆరోగ్యపథకాలు, ( Minimum wages Act, Workmen's CompensationAct మొదలైనవి. ఈ నిబంధన ప్రకారమే మహిళాసంక్షేమ పథకాలు, ప్రసూతి సౌకర్యం మొదలైన అమలు జరుగుతున్నాయి.
- నిబం.43 ను అమలుపరచడానికై అఖిల భారత ఖాదీపరిశ్రమల కమిషన్, All India Handicrafts Board, All India Hand loom Board, Small Scale Industries Board, Coir Board, Central Silk Board.

మొదలైనవి ఏర్పాటు చేశారు. ఇవి సుమారు 2 కోట్ల జనాభాకు జీవనోపాధిని కల్పిస్తున్నాయి. ఈ నిబంధన కిందే కార్మికులకు పరిశ్రమల్లో భాగస్వామ్యం కల్పించడమైంది.

- నిబం.44 ప్రకారం ఒకే శిక్షాస్మృతి దేశంలో అమలు జరిగే విధంగా చేయాలి. ఇంతవరకు (Hindu Marriages Act, Hindu Succession Act)

వరకట్న నిషేధ చట్టం మొదలైనవి ఉన్నాయి. అయితే ఈ నిబంధన అమలకు అల్పసంఖ్యాక వర్గాల్లో కొన్ని ఛాందనపు శక్తులు అడ్డుతగులుతున్నాయి.

- నిబం. 45 మొత్తం నిర్దేశక నియమాల్లో ఈ నిబంధన ప్రత్యేకత ఏమంటే రాజ్యాంగం దీని అమలకు 10 సంవత్సరాల గడువును నిర్దేశించింది. ఈ గడువులోపల '14' సంవత్సరాల్లోపు బాలబాలికలకు నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను కల్పించాలని ఆదేశించింది. కాని అనుభవంలో ఈ గడువు సరిపోదని తేలింది.
- నిబం 46 ప్రకారం షెడ్యూల్డు కులాలు, తెగలు వెనుకబడ్డ వర్గాలకు జనాభా ప్రాతిపదికపై ప్రత్యేక సదుపాయాలు మరొక దశాబ్దంపాటు ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఏప్రిల్ 1989 లో లోక్సభలో ఇచ్చిన హామీ ప్రకారం కొనసాగుతాయి. ఈ వర్గాలకు ప్రోత్సాహం కల్పించే ఉద్దేశ్యంతో ఆయా వర్గాల ప్రయోజనం కోసం సాంఘిక సంక్షేమ హస్టళ్లు, ఉన్నత విద్యలో, ఉన్నత ఉద్యోగాలలో కూడా ప్రత్యేక సౌకర్యాలను కల్పించారు.

- నిబం,47 గాంధీజీ ఆదర్శాల కనుగుణంగా 1977 - 80 మధ్య కేంద్రంలో మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిత్వంలో మద్యపాన నిషేధాన్ని చట్టరీత్యా అమలు జరపాలని ప్రయత్నం చేసింది. కొన్ని రాష్ట్రాలు కూడా ప్రయత్నం చేశాయి. కాని విచిత్రమేమంటే రాష్ట్ర ఆర్థిక వనరులకు ఇదొక్కటే నమ్మదగ్గ ఆధారమనేనెపంతో ఆ నిషేధాన్ని రద్దు చేశాయి. అట్టి రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి.

- నిబం 48 శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం, పశుగణాభివృద్ధికి గాను వ్యవసాయ విశ్వవిద్యాలయాలు వివిధ రాష్ట్రాల్లో నెలకొల్పడం జరిగింది. రేడియో, టి.వి. మొదలైన ప్రచారసాధనాల ద్వారా ప్రతి గ్రామీణ రైతు, పరిశోధనా ఫలితాలను ఆకళింపు చేసుకొని అనుసరించడానికి సౌకర్యాలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ అమలుపరుస్తున్న సింగిల్ విండో పథకం ఈ సందర్భంలో పేర్కొనదగింది.

అడవుల సంరక్షణకు, వన్యప్రాణి సంరక్షణకూ, వాతవరణ - కాలుష్య నివారణకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయి. నిబం. 49 చారిత్రక స్థలాలు, పురాతన వస్తువులు మొదలైన వానిభద్రతకు పురావస్తు శాఖ కృషి చేస్తుంది. ప్రాచీన కళల సంరక్షణకు కేంద్ర సాహిత్య అకాడమీ వంటి సంస్థలు నెలకొల్పబడ్డాయి.

- నిబం. 50 చాలా రాష్ట్రాల్లో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేస్తున్నది.
- నిబం. 51 భారతదేశం ఐక్యరాజ్యసమితిలోనూ, కామన్వెల్త్ రాజ్యాల సమ్మేళనంలోనూస అలీన రాజ్యం సంఘంలోనూ సభ్యత్వం కలిగి ఈ నిబంధన కనుగుణంగా ప్రపంచశాంతి కోసం చేస్తుంది. విదేశీ సంబంధాల్లో పంచశీల ఆధారంగా మైత్రీ సంబంధాలను వృద్ధి చేసుకొంటుంది.

## 4.5 సారాంశం:

కొందరు రాజనీతి శాస్త్ర పండితులు, రాజ్యాంగశాస్త్రవేత్తలు నిర్దేశక నియమాలను గూర్చి వ్యాఖ్యానిస్తూ ఇవి కేవలం ఆదర్శప్రాయమైనవనీ, నూతన సంవత్సరపు తీర్మానాలవలె ఉన్నవనీ, లాంఛన ప్రాయమైనవనీ విమర్శించారు.

రాజ్యాంగం అమలుకు వచ్చిననాటినుంచి నేటి వరకు 40 సంవత్సరాల కాలంలో ఇవి అమలు జరిగిన తీరును గమనిస్తే ఈ విమర్శ సరైంది కాదని తెలియక పోదు. కోట్ల జనభా ఆధిక్యత గల భారతదేశం వంటి పెద్ద దేశంలో సమస్యల కు కొదువు ఉండదు. అందువల్ల ఎంతకృషి చేసినా అది తక్కువే అనిపిస్తుంది. ఏది ఏమైనా మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విధంగా నిర్దేశక నియమాలు అమలు జరిగింది. మొదలు రాజ్యాంగ చట్టబద్ధంగా శాంతియుతమైన విప్లవం కొనసాగుతుంది.

ఎమ్.సి. చాగ్లా చెప్పినట్లు "ఈ నియమాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు జరిపినట్లైతే భారతదేశం అచిరకాలంలో భూత ల స్వర్గం అవుతుంది. మాజీ అటార్నీ జనరల్ ఎం.సి. సెటల్వాడ్ అభిప్రాయం ప్రకారం శాసన వ్యవస్థకు ఇవి కరదీపం (torch light)లాంటిది. అది చూపిన దారిలో నడచి శ్రేయోరాజ్యగమ్యాన్ని చేరుకోవచ్చు.

## 4.6 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. భారత రాజ్యాంగంలో పొందుపరిచినా నిర్దేశిక నియమాలను గురించి వివరింపుము.
2. నిర్దేశిక నియమాలలో గాంధేయవాద నియమాలను గురించి వివరింపుము.
3. నిర్దేశిక నియమాల యొక్క వివిధ దశలను వివరింపుము.

## 4.7 ఉపయుక్త గ్రంధాలు :


1. Indian Government and Politics - J.C Johari
2. Introduction to the Constitution of India - D.D.Basu
3. Indian Political System - Hans Raj.

# పాఠం – 5
# ప్రాథమిక హక్కులు - నిర్దేశక సూత్రాల మధ్య భేదాలు

**లక్ష్యము :**

భారత రాజ్యాంగంలో మూడవ భాగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను వివరించటం ఈ పాఠము యొక్క లక్ష్యం.

ఆదేశ సూత్రాలు ప్రధాన లక్ష్యం రాజకీయ మరియు ఆర్థక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం. ప్రాథమిక హక్కులు - నిర్దేశక సూత్రాల మధ్య తేడాలు.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

5.1 పరిచయం

5.2 ప్రాథమిక హక్కులు

- 5.2.1 సమానత్వపు హక్కు
- 5.2.2 స్వేచ్ఛ ,వ్యక్తి స్వాతంత్రపు హక్కులు
- 5.2.3 పీడనాన్ని నిరోధించే హక్కు
- 5.2.4 మత స్వాతంత్రపు హక్కు
- 5.2.5 సాంస్కృతిక, విద్యాసంబంధ హక్కు
- 5.2.6 రాజ్యాంగ పరిహరపుహక్కు

5.3 ఆదేశ సూత్రాలు – లక్షణాలు

5.4 ప్రాథమిక హక్కులు - నిర్దేశక సూత్రాల మధ్య తేడాలు

5.5 ప్రాథమిక హక్కులు - నిర్దేశిక నియమాలకు మధ్య సంబంధం

- 5.5.1 మొదటి దశ (1950 - 1966)
- 5.5.2 రెండవ దశ ( 1967 - 1971)
- 5.5.3 మూడో దశ (1972-1976)
- 5.5.4 నాల్గోదశ (1977 - 1980)
- 5.5.5 ఐదోదశ (1980 నుంచి నేటివరకు

5.6 సారాంశం

5.7 స్వీయ అంచనా ప్రశ్నలు

5.8 ఉపయుక్త గ్రంధాలు

## 5.1 పరిచయం :

భారత రాజ్యాంగంలో మూడవ భాగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను వివరించటం ఈ పాఠము యొక్క లక్ష్యం.ఆదేశ సూత్రాలు ప్రధాన లక్ష్యం రాజకీయ మరియు ఆర్థక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం. ప్రాథమిక హక్కులు - నిర్దేశక సూత్రాల మధ్య తేడాలు.అదేశ సాత్రాలని మనం "ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్స్ట్రక్షన్స్" కు పిలిచే మరో పేరు మాత్రమే. రాజ్యాంగంలో ఆదేశసూత్రాలను పొందుపరచడంలో 3 నివేదికలు ఎక్కువగా తోడ్పడ్డాయి.

మన రాజ్యాంగంలో ఎట్టి పరిస్థితులలోను పూర్తిగా రద్దు చేయడానికి వీలులేని విధంగా ప్రాథమిక హక్కులను పొందుపరచడం జరిగింది. 20వ శతాబ్దం లో మారిన రాజకీయ పరిస్థితులు, సిద్ధాంతాల ఫలితంగా పౌర హక్కులకు విశేష ప్రాధాన్యం లభించింది. సమాజంలో ప్రతి పౌరునికి సహజసిద్ధంగా లభించే హక్కులను ప్రాథమిక హక్కులు అంటారు.

## 5.2 ప్రాధమిక హక్కులు :

26 జనవరి 1950 న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం "7" రకాల ప్రాధమిక హక్కులను సూచించింది. 44 వ రాజ్యాంగ సవరణ (1978) చట్టం ద్వారా ప్రాధమిక హక్కుల జాబితా నుండి "31వ ప్రకరణతో సంబంధంగల ఆస్తిహక్కు మరియు 19 (1) (f) ప్రకరణలోని ఆస్తి స్వేచ్ఛను తొలగించి (XII) వ భాగంలో ప్రకరణ 300 గా చేర్చడం జరిగింది.

ప్రస్తుతం ఆస్తిహక్కు ప్రాధమిక హక్కు కాదు. అది కేవలం చట్టబద్ధమైన హక్కు మాత్రమే. కావున ప్రస్తుతం ప్రాధమిక హక్కులు కేవలం 6 మాత్రమే.

1. సమానత్వపు హక్కు (Right to Equality) (14-18)
2. స్వేచ్ఛ, వ్యక్తి స్వాతంత్రవు హక్కులు (Right to Freedom) (19 -22)
3. పీడనను వ్యతిరేకించే హక్కు (Right against Exploitation) (23 - 24) (or) పీడనాన్ని నిరోధించే హక్కు
4. మత స్వాతంత్ర్యపు హక్కు (Right to Freedom of Religion) (25 - 28)
5. సాంస్కృతిక, విద్యాసంబంధ హక్కులు (Cultural and Educational Rights) (29 - 30)
6. రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies) (32)

### 5.2.1 సమానత్వపు హక్కు:

రాజ్యాంగంలోని 14 వ అధికరణం ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే, అందరికి సమాన రక్షణ లభిస్తుంది. డైసీ సూచించిన న్యాయప్రధాన పరిపాలనకు (Rule of Law) ఈ విధంగా మన రాజ్యాంగంలో ప్రతిపత్తి కల్పించబడింది.మతం, జాతి, కులం, వంశం, జన్మస్థలం అనే వాటిమీద ఆధారపడి రాజ్యం పౌరులకు విచక్షణ దృష్టితో చూడటాన్ని నిషేధిం చారు. 15వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తికి ఎంతటి ఉన్నత హెూదా, ఆస్తి ఉన్నప్పటికీ సాధారణ న్యాయపరిధిలోకి వస్తాడు. 16వ అధిక రణ ప్రకారం ఏ ఒక్కరికి ప్రత్యేక ఆదరణ చూపరాదు. వ్యాపార సంస్థలు, హెూటళ్ళు వంటి ప్రజా అవసరాలకు ఉపయోగించే బహిరంగ ప్రదేశాలు అయిన దుకాణాలు, షాపులు, బావులు, రహదార్లు, స్నానఘట్టాలు, రోడ్లు, తటాకాలు వంటి వాటిలి వినియోగించడంలో ఏ విధమైన నిషేధం విధించడం జరగకూడదు. విద్య శాసన, న్యాయ పరిపాలన, రాజకీయ, సాంఘిక వ్యవహారాలలో పౌరులందరికీ సమానమైన ఆదరణ లేదా ప్రోత్సాహం కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో అందరకి సమాన అవకాశాలు కల్పించబడాలి. అయితే కొన్ని వర్గాలవారిని ఉద్యోగాలలో నియమించడానికి, ఆరాష్ట్రంలో నివసించాలని నిర్దేశిస్తూ పార్లమెంటు హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురలకూ, ఆంధ్రప్రదేశ్లోని తెలంగాణా ప్రాంతానికి వర్తించేటట్లు 1957 లో పార్లమెంటు ఒక ప్రత్యేక చట్టం చేసింది.

### 5.2.2 స్వేచ్ఛ,వ్యక్తి స్వాతంత్రపు హక్కులు :

స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల హక్కును 19 నుండి 22 నిబంధనలలో పొందుపరచారు. ఈ భాగం భారతీయులకు వ్యక్తిగతమై న స్వేచ్ఛను ప్రతిపాదిస్తున్నది. పౌరుడు ఉత్తమమైన, సుఖప్రదమైన జీవితం గడుపుటకు రాజ్యాంగంలోని 19వ నిబంధన పౌరులకు ఏడు రకాలైన హక్కులను ప్రసాదించింది.

అవి

- వాక్స్వాతంత్రము, భావప్రకటనా స్వాతంత్ర్యము
- నిరాయు ధంగా, శాంతిపూర్వకంగా సమావేశమయ్యే హక్కు,
- సంఘాలు స్థాపించుకునే హక్కు,
- సంచరించే హక్కు,
- స్థిర నివాసం ఏర్పరచుకునే హక్కు,
- ఆస్తి సంపాదించుకుని, అమ్ముకొని ఉపయోగింతుకునే హక్కు,
- నచ్చిన వృత్తి, ఉద్యోగం, వ్యాపారం చేసుకునే వృత్తి స్వాతంత్ర్యపు హక్కు.
- అరవ హక్కు అయిన ఆస్తి హక్కును 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు.

### 5.2.3 పీడనాన్ని నిరోధించే హక్కు :

రాజ్యాంగంలోని 23,24 ప్రకరణలు పీడన నిరోధపు హక్కును పేర్కొంటున్నాయి. బలవంతంగా వెట్టిచాకిరి చేయించు కొనే పద్ధతిని, పడపువృత్తి మొదలైన అవినీతికర కార్యకలాపాలను 23వ ప్రకరణ నిషేధిస్తుంది. పూర్వం ఫ్యూడల్ వ్యవస్థలో భూ స్వాములు పేద ప్రజలచేత బలవంతంగా వెట్టిచాకిరిని చేయించేవారు. దీనిని భారత రాజ్యాంగం నిర్మూలించి, వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వ భావాలను పెంపొందించింది. కొందరు స్త్రీలు దేవదాసి వృత్తితో బానిస బ్రతుకులు బ్రతికేవారు ఈ బానిసత్వాన్ని రాజ్యాంగ కర్తలు నిషేధించారు.

### 5.2.4 మత స్వాతంత్ర్యపు హక్కు :

భారత రాజ్యాంగ నిర్మాతలు మతపరమైన అల్ప సంఖ్యాక వర్గాల హృదయాలలో భారత రాజ్యాంగ లక్ష్యం అయిన లౌకిక రాజ్యస్థాపన పట్ల ధృడమైన విశ్వాసాన్ని కలిగించడం కోసం రాజ్యాంగంలోని 25,26,27,28 ప్రగరణాల ద్వారా మతస్వా తంత్ర్యాన్ని స్పష్టం చేశారు. దేశ ప్రజలలో 85 శాతం హిందువులు. వీరు ప్రాతినిధ్య సంస్థల అధికారాన్ని చేపట్టి ఇతర మత వ్యతిరేక చర్యలను తలపెట్టవచ్చు. ఈ పరిస్థితి ఏర్పడకుండా నివారించటం కోసం. దేశ విభజన సందర్భంగా జరిగిన మతకల్లోలాల దృష్ట్యాస అల్ప సంఖ్యాక మతాల వారికి ప్రత్యేకమైన రక్షణలు ఇవ్వడం జరిగింది. దేశంలో మతాన్ని బట్టి మహమ్మదీ యులు, క్రైస్తవులు మొదలైనవారు కులాన్ని బట్టి హరిజనులు, గిరిజనులు, భాషను బట్టి ప్రతి రాష్ట్రంలో ప్రధాన ప్రాంతీయ భాషను మాట్లాడని అల్పసంఖ్యాక వర్గాలుగా గుర్తించడం జరిగింది.

### 5.2.5 సాంస్కృతిక, విద్యా సంబంధ హక్కు :

దేశంలోని మతపరమైన, భాషాపరమైన. సాంస్కృతికపరమైన అల్పసంఖ్యాక వర్గాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగం లో సాంస్కృతిక విద్యా సంబందమైన హక్కులను పొందుపరిచారు. భారత పౌరులలో ఏ వర్గానికి అయినా తమ భాషను, లిపిని, సంస్కృతిని పరిరక్షించుకొనే హక్కు ఉంది. 29(1) అధికరణ ప్రకారం ప్రభుత్వం నిర్వహించే విద్యాసంస్థలలోనూ, ప్రభుత్వ సహయం పొందే విద్యాసంస్థలలోనూ ఏ పౌరుడికి మతం, జాతి, కులం, భాష అనే వాటి మీద ఆధారపడి ప్రవేశం నిరాకరించరాదు. రాజ్యాంగం 29(2) అధికరణం ప్రకారం భాషనుగాని, మతాలకుగాని, సంబంధించిన మైనారిటీ వర్గాల వారికి తమకు కావలసిన విద్యాసంస్థలు ఏర్పాటు చేసుకోవడానికి హక్కు ఉంది. 30(1) వర్గాలకు చెందిన పిల్లలకు మాత్రమే, వారి భాషలో విద్యను అభ్యసించుటకు హక్కు ఏర్పడింది. ఈ విద్యా విషయక హక్కులు మైనరిటీలకు చెందినవేగాని పౌరులందరి కి ప్రసాదించినవి కావు. దేశంలో ఉన్న వివిధ మైనారిటీ వర్గాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ శాసన కర్తలు ప్రత్యేకంగా ఈ హక్కులను పొందుపరిచారు.

### 5.2.6 రాజ్యాంగ పరిహారపు హక్కు:

ఆరవ ప్రాథమిక హక్కుగా రాజ్యాంగ పరిహారపుహక్కు (32 అధికరణ) సర్వహక్కులకు రక్షణవలయంగా ఉంటుంది. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను వ్యక్తుల స్వేచ్ఛగా అనుభవించడానికి అవాంతరాలు ఏర్పడితే అధిగమించేందు కు ఇచ్చిన హక్కే రాజ్యాంగ పరిహారపు హక్కు. ఈ అవకాశం లేకుంటే ప్రాథమిక హక్కుల నుంచి పొందే ప్రయోజనం వ్యర్థమ వుతుంది. చాలా ఆధునిక రాజ్యాలలో ఈ రకమైన చట్టాలను రూపొందించబడలేదు. ఈ హక్కు ప్రకారం ఎవరు ప్రాథమిక హక్కుల విషయంలో జోక్యం చేసుకున్నా అభ్యంతరం కలుగజేసినా న్యాయస్థానానికి నివేదించవచ్చు. ప్రభుత్వం లేదా ప్రభుత్వ ఉద్యోగుల చర్యలవల్ల, లేదా తోటి పౌరులవల్ల లేదా పార్లమెంటు రూపొందించిన శాసనాల వల్ల పౌరుని ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లవచ్చు. అందుచే వాటిని కాపాడుకోవటానికి పౌరునికి శాసనబద్ధంగా అవకాశం ఉండాలి. ఈ అవకాశం 32 అధికరణ ద్వారా పరిష్కరించుకోవచ్చు. ఈ విధమైన అవకాశం లేనప్పుడు ప్రాథమిక హక్కులు నిరర్థకం, అర్థర హితము. రాజ్యాంగ పరిహారపు హక్కును డా. అంబేద్కర్ 32వ నిబంధనలో ఇది రాజ్యాంగానికి "గుండెకాయ వంటిది". అని పేర్కొన్నారు.

### 5.3 ఆదేశ సూత్రాలు – లక్షణాలు :

- ఆదేశ సూత్రాలు న్యాయసంరక్షణ లేని హక్కులు (Non - Justiciable Rights).
- వీటిని అమలు చేయమని ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయించలేరు. న్యాయస్థానాలు కూడా వీటిని అమలుచేయమని ప్రభుత్వాలను ఆదేశించలేవు.
- ఆదేశసూత్రాలు పోలీసు రాజ్యానికి వ్యతిరేకమైన సంక్షేమరాజ్యభావనను కలిగివున్నవి, వీటి ముఖ్య ఉద్దేశ్యం "శ్రేయోరాజ్య స్థాపన".

- ఆదేశ సూత్రాలు ప్రధాన లక్ష్యం రాజకీయ మరియు ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం.
- ఆదేశసూత్రాలు స్వభావరీత్యా సలహా సంబంధమైనవి, అవి కొన్ని మార్గదర్శక సూత్రాలను ఏర్పరచి వాటిని అనుసరించమని ప్రభుత్వాలకు, శాసనసభలకు సలహా ఇస్తాయి.
- ప్రభుత్వ ఆర్థిక వనరుల లభ్యతకు లోబడి ఇవి అమలుచేయబడతాయి.
- ఇవి ప్రభుత్వ విధులను, బాధ్యతలను తెలుపుతాయి కనుక ఇవి సకారాత్మకమైనవి.
- ఇవి రాజ్యకలాపాల పరిధిని విస్తృతం చేస్తాయి.
- శాసనాలను రూపొందిచడంలోను, వాటిని అమలుపరచడంలోను ఇవి ప్రాథమికాలు (Fundamental in the governance of the country)
- రాజ్యాంగం నిర్దేశిక నియమాలను రాజ్యానికి సమర్పించింది.
- భారత సామాజిక విప్లవానికి ప్రతిపాదించిన మానవీయ, సామాజికవాద విధులు, లక్ష్యాలు అని ఆదేశ సూత్రాలు గురించి అంబేద్కర్ వ్యాఖ్యనించడంలో ఎంతో ఔచిత్యముంది.

## 5.4 ప్రాథమిక హక్కులు, నిర్దేశిక నియమాల మధ్య తేడా :

1. ప్రాథమిక హక్కులకు న్యాయరక్షణ ఉంది. నిర్దేశక నియమాలకు న్యాయరక్షణ లేదు.
2. స్వేచ్ఛ, సమానత్వం, మతస్వేచ్ఛ, విద్యాసాంస్కృతిక హక్కులను ప్రసాదించడం ద్వారా ప్రాథమిక హక్కులు రాజకీయ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించి రాజకీయ స్వాతంత్ర్యానికి పరిపూర్ణతను కల్గిస్తాయి.
3. ప్రాథమిక హక్కులు పౌరుల విషయంలోనూ, ప్రభుత్వం విషయంలోను విధి నిషేధాలతో కూడి ఉన్నాయి. నిర్దేశక నియమాలు మాత్రం ప్రభుత్వం లేక శాసన సభలు తప్పనిసరిగా దృష్టిలో ఉంచుకొని పరిపాలన బాధ్యతలను నిర్వర్తించాలి.
4. ప్రాథమిక హక్కులు వ్యక్తిగతమైనవి, నిర్దేశ సూత్రలు సామాజిక పరమైన హక్కులు.
5. అత్యవసర పరిస్థితి కాలంలో ప్రాథమిక హక్కులను రాష్ట్రపతి ఆదేశానుసారం తాత్కాలికంగా అమలు జరగకుండ చేయవచ్చు. నిబంధన 20 (నేరం నుంచి రక్షణ) నిబంధన 21 (ప్రాణరక్షణ, వ్యక్తి స్వేచ్ఛ) ఈ రెండుమాత్రం అలా నిలుపుదల చేయ వీలు లేదు. నిర్దేశ నియమాలను సౌకర్యాన్ని బట్టి అమలు జరుపుతున్నారు.

## 5.5 ప్రాథమిక హక్కులు - నిర్దేశక నియమాలు మధ్య సంబంధం - ఐదు దశలు:

- ప్రాథమిక హక్కులు నిర్దేశక నియమాలు పరస్పర సంబంధం కలిగి ఉంటాయి.
- ఐతే ఈ సంబంధాల్లో ఒడుదుడుకులేర్పడి

ఈ రెండిటిలో దేనికి ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వాలి అనే సమస్య ఉత్పన్నమై అది పార్లమెంటు, సుప్రీంకోర్టు మధ్య ఘర్షణకు దారితీసింది. 1950 నుంచి 1980 వరకు జరిగిన ఈ పరిణామాలను ప్రొఫెసర్. జె. ఆర్.శివాక్ తమ గ్రంథం Dynamics of Indian Government andpolitics లో ఐదు దశలుగా విభజించి వివరించారు.

1. మొదటి దశ 1950 నుంచి 1966 వరకు
2. రెండవదశ 1967 నుంచి 1971 వరకు
3. మూడో 1972 నుంచి 1975 నరకు
4. నాల్గోదశ 1976 నుంచి 1979 వరకు
5. ఐదోదశ 1980 ముంచి నేటి వరకు

### 5.5.1 మొదటి దశ (1950-1966) :

1950 నుంచి 1966 వరకు ఈ కాలంలో సుప్రీంకోర్టు తీర్పుల్లో నిర్దేశనియమాల కంటే ప్రాథమిక హక్కులకే ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడం జరిగింది. 1951 లో చంపకం దొరై రాజన్ (V) మద్రాసు ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు

ప్రధాన న్యాయ మూర్తి S.R దాస్ తీర్పు చెబుతూ నిర్దేశక నియమాల అమలును నెపంగా పెట్టుకొని వ్యక్తి ప్రాథమిక హక్కులను ఉల్లంఘించ రాదని స్పష్టం చేసి, మద్రాసు ప్రభుత్వ వాదనను తోసిపుచ్చారు.

ఆ విధాంగానే కామేశ్వరసింగ్ బీహార్ ప్రభుత్వం కేసులో బీహార్ భూసంస్కరణల చట్టం 1950 వివాద విషయంకాగా, పాట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పు కూడా నిర్దేశ నియమాల కంటే ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత నివ్వాలని చెప్పడం జరిగింది. ఈ రెండు కేసుల వల్ల ఉత్పన్నమైన సమస్యను ఎదుర్కోవడానికి మొదటి రాజ్యాంగ సవరణ చట్టం 1951 అవసరమైంది. ఈ సవరణ చట్టం ద్వారా నిబంధన 15 కు అనుచ్ఛేదం చేర్చి వెనుకబడ్డ తరగతులు, షెడ్యూల్డు కులాలు, తెగలకు ప్రత్యేక సదుపాయాలు లేక రిజర్వేషన్లు కల్పించినట్లైతే అది సమానత్వపు హక్కును భంగపరిచినట్లు కాదని వివరించడం జరిగింది. ఆ విధంగానే ఆస్తిహక్కుకు చెందిన నిబంధన 31 కి A,B అనిచ్ఛేదాలను 9వ పరిశిష్ఠాన్ని (Schedule) జతపరచారు. ఈ కొత్త నిబంధన ప్రకారం 9 వ పరిశిష్ఠంలో చేర్చిన చట్టాలు ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తాయి. అన్న కారణంగా కొట్టి వేయరాదని స్పష్టం చేశారు.

ఈ సవరణ చట్టం అమలకు రావడంతో న్యాయస్థానాల వైకరిలో కొంత మార్పు వచ్చింది. నిర్దేశక నియమాల అమలు నిమిత్తంగా చేసిన కొన్ని చట్టాలు రాజ్యాంగబద్ధమైన వేనని ప్రకటించడం మొదలుపెట్టాయి. అట్టి వానిలో ఎఫ్. ఎన్. బాల్సారా V బొంబాయి ప్రభుత్వం కేసులో మద్యపాననిషేధ చట్టం, విజయా కాటన్ మిల్ అజ్మీర్ ప్రభుత్వం కేసులో కనీస వేతనాల చట్టం 1948, ఎం.ఎచ్. ఖురైషీ VS బీహార్ ప్రభుత్వం కేసులో గోవధ నిషేధచట్టం ముఖ్యమైనవి.

బెల్లాబెనర్జీ V పశ్చిమబెంగల్, కామేశ్వరసంగ్ బీహార్ రాష్ట్రం కేసుల్లో జమిందారీ రద్దుకు సంబంధించిన చట్టాల్లో నష్టపరిహారం చెల్లింపు రేటు సమస్య ఉత్పన్నం కాగా 4 వ రాజ్యాంగ సవరణ చట్టం 1955 అవసరమైంది. ఈ చట్టం ద్వారా ఆస్తి హక్కుకు చెందిన 31 (2) నిబంధనను సవరించడం జరిగింది. 'ప్రజాపయోగం' (PublicPurpose) దృష్ట్యా ప్రభుత్వం ఏ వ్యక్తి ఆస్తినైనా స్వాధీనం చేసుకొంటే దానికి ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారం తగినంతగా లేదని విచారించే అధికారం న్యాయస్థా నాలకు ఉండదని వివరించడం జరిగింది. ఈ విధంగా న్యాయస్థానాలకు ఉండదని వివరించడం జరిగింది. ఈ విధంగా న్యాయస్థానాలు అధికారం కుచించడం ఈ సందర్భంలో గమనించదగ్గ విశేషం. ఇలా అధికారం తగ్గినప్పటికీ న్యాయస్థానాలు మాత్రం ఆయాకేసుల స్వభావాన్ని బట్టి ప్రాథమిక హక్కులు ప్రధానమైనవి. నిర్దేశక నియమాలు అంత ప్రధానమైనవి కావుఅని న్యాయసమీక్షంలో వివరిస్తూ వచ్చాయి.

### 5.5.2 రెండోదశ (1967 - 1971) :

ఈ దశలో గోలక్నాథ్ పంజాబు రాష్ట్రం కేసు విచారణకు వచ్చింది. ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు నేతృత్వంలో రాజ్యాంగధర్మాసనం చరిత్రాత్మకమైన తీర్పును చెప్పి "ప్రాథమిక హక్కులు అత్యంత పవిత్రములు. నిబంధన 13 (2) ప్రకారం వాటిని సవరించడం, తగ్గించడం మార్చడం తొలగించడం రాజ్యాంగ చట్టవిరుద్ధం అని ప్రకటించింది. 1971 వరకు సుప్రీంకోర్టు ఈ విధమైన వైఖరినే అవలంబించింది. ఈ కాలంలో ప్రాథమిక హక్కులు ముఖ్యమా? నిర్దేశక నియామాలు ముఖ్యమా? అనేప్రశ్నలు ఉత్పన్నమై జాతీయస్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. రాజకీయ నాయకులు, రాజకీయ వేత్తలు న్యాయశాస్త్రవేత్త లు మొదలైన మేధావివర్గాలు పరస్పర భిన్నాలైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

### 5.5.3 మూడోదశ (1972-76) :

1971 సాధారణ ఎన్నికల్లో శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన తర్వాత 24, 25 వ రాజ్యాంగ సవరణలు చేయడం జరిగింది. ప్రాథమిక హక్కులు, నిర్దేశక నియమాల పరస్పర సంబంధ విషయకంగా ఈ రెండు సవరణలకు చాలా ప్రాముఖ్యం ఉంది. 24 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పార్లమెంటు ప్రాథమిక హక్కులను సవరించే అధికారాన్ని తిరిగి పొందింది. దీని ప్రకారం - నిర్దేశక నియమాలను అమలుపరచే నిమిత్తం ప్రాథమిక హక్కులను కూడా సవరించినట్లైతే 13 వ నిబంధన అడ్డురాదు. 25 వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఆస్తిహక్కుకు చెందిన 31వ నిబంధనకు '31 C' అనే నిబంధనకు అదనంగా చేర్చారు. దీని ప్రకారం ప్రాథమిక హక్కుల నిబంధనలు 14, 19 మరియు 31 నిర్దేశక నియమాలకు చెందిన 39 వ నిబంధన 'బి' 'సి' అనుచ్ఛేదాలకు లోబడి ఉండేటట్లు నిర్ణయించడం జరిగింది. అంతేగాక, నిబంధన 31 లో ప్రయోగించిన మాట 'నష్టపరిహారం' (Compensation) కు బదులు 'ధనం' (Amount) అని చేర్చి ఈ సవరణ ననుసరించి రూపొందించిన చట్టాలను ప్రభుత్వం ఒక వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకొన్నట్లైతే దానికి ప్రత్యామ్నాయంగా చెల్లించే ' ధనం' (Amount) తగినంతగా లేదాని న్యాయస్థానాల్లో సవాలు చేయడానికి వీల్లేదని స్పష్టం చేయడం జరిగింది.

ఈ 24, 25 వ రాజ్యాంగ సవరణలు అత్యంత దారుణాలైన రాజ్యాంగ సవరణలుగా భావించడం జరిగింది. దానికి కారణం ఈ సవరణల వల్ల పార్లమెంటు ప్రభుత్వానికి అపరిమితమైన అధికారాలు లభించి ప్రాథమిక -

హక్కులకు ప్రాణం వంటిదైన స్వేచ్ఛహక్కు (నిబంధన 19) పూర్తిగా హరించి పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ పరిస్థితిలో కేరళకు చెందిన కేశవానంద భారతీకేసు 1973 లో సుప్రీంకోర్టు విచారణకు వచ్చింది. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ ఈ విధంగా ప్రకటించింది.

1. పార్లమెంటుకు ప్రాధమిక హక్కులను సవరించే అధికారం ఉంది.
2. ఏ సవరణ చేసినా భారతరాజ్యాంగం మౌళిక సూత్రాలను భంగపరచరాదు. ఆమేరకు అధికారాలు పరిమితమవుతాయి.
3. ఈ ప్రకారం 25 వ రాజ్యాంగ సవరణ చట్టంలో న్యాయసమీక్ష నుంచి మినహాయింపును పొందే భాగం చెల్లదు. సుప్రీంకోర్టు ఈ చారిత్రాత్మకమైన తీర్పు మేధావి వర్గాల్లో రాజకీయ వర్గాల్లో తీవ్రమైన సంచలనాన్ని రేకెత్తించింది. సుప్రీంకోర్టు తీర్పు సార్వభౌమాధికారానికి విఘాతం కల్గించేదిగా ఉందని పార్లమెంటు భావించింది.

### 5.5.4 నాల్గోదశ ( 1977 - 1980) :

1973 లో కేశవానంద భారతీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేంద్రంలో అధికార వర్గానికి అసంతృప్తిని కలిగించి ఉండింది. పార్లమెంటు కూడా అసంతృప్తి చెంది ఉంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి 42 వ రాజ్యాంగ సవరణ చట్టం 1976 ఆమోదించడం జరిగింది. ఈ సవరణ చట్టంపైన పేర్కొన్న 25వ రాజ్యాంగ సవరణ చట్టం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ దారుణమై, ప్రభుత్వానికి నిరంకుశాధికారాలను కట్టబెట్టింది.

ఎందుకంటే ఈ సవరణ చట్టం ప్రకారం:

1. సుప్రీంకోర్టు న్యాయ సమీక్షాధికారం ఇంచుమించు రద్దుచేయడం జరిగింది.
2. పార్లమెంటు రాజ్యాంగ సవరణలను చేసే విషయంలో అపరిమితాధికారాలను పొందింది.
3. నిబంధన 368 (రాజ్యాంగ సవరణ చేసి విధానాన్ని నిర్దేశించే నిబంధన ప్రకారం చేసే రాజ్యాంగ సవరణకు 13వ నిబంధన (ప్రాధమిక హక్కుల సవరణ చేసే అధికారాన్ని పరిమితం చేసే నిబంధన అడ్డురాదు).
4. ఆస్తి హక్కుకు సంబంధించిన నిబంధన 31c దీన్ని మరికొంత సవరణ చేయడం జరిగింది. దాని ప్రకారం ప్రాధమిక హక్కు లకు చెందిన నిబంధనలు నిబంధన 14 (సమానత్వపు హక్కుకు చెందింది.) నిబంధన 19 (ఆరు స్వేచ్ఛలకు సంబంధించింది) నిబంధన 31 (ఆస్తి హక్కుకు సంబంధించింది) వీటిని రాజ్యాంగం నాల్గోభాగంలో పేర్కొన్న మొత్తం 16 నిబంధనలకు లోబడే విధంగా చేశారు.

పై అంశాల దృష్ట్యా భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు కలిగే దారుణ పరిణామాలను ఈ దిగువ తెల్పిన ప్రకారం విశ్లేషించవచ్చు.

- ప్రాధమిక హక్కులకు న్యాయరక్షణ లేకుండాపోయింది.
- నిర్దేశ సూత్రాలను అమలుపరచే నెపంతో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించే వీలు కలిగింది.
- నిబంధన 368 కి చేసిన సవరణమూలం ఇక మీదట సాధారణ మెజారిటీతో ఏ రాజ్యాంగ సవరణనైనా సులభంగా చేయ వచ్చు. ఉభయ సభల్లో హజరై, ఓటు చేసిన వారి 2/3 మెజారిటీ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి అవసరముండదు. అంతే కాదు రెండు సభల్లో అభిప్రాయభేదం ఏర్పడినట్లైతే ఉభయసభల సంయుక్త సమావేశం ఏర్పాటుచేసి సాధారణ మెజారి టీతో బిల్లును ఆమోదింపజేయవచ్చు. కేంద్రంలోనూ, రాష్ట్రల్లోనూ ఒకే రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నట్లైతే 50% రాష్ట్ర, శాసనసభల ఆమోదం పొందడం ఏమంత కష్టమైన విషయం కాదు.
- రాష్ట్ర అసెంబ్లీలు కూడ 31c నిబంధన ప్రకారం తమ తమ రాష్ట్రాల పరిధిలో నిర్దేశక నియమాలను అమలుపరచే నిమిత్తం చట్టాలు చేసుకోవచ్చు. ఆ చట్టాలను రాష్ట్రపతి ఆమోదముద్ర నిమిత్తమాత్రమైందే. ఈ పరిస్థితిలో కొన్ని రాష్ట్రాల్లో పౌరులు ప్రాధమిక హక్కులను అనుభవిస్తూ ఉండగా మరికొన్ని రాష్ట్రల్లో అవి పూర్తిగా హరించిపోయే ప్రమాదం ఉంటుంది.
- ఇంతవరకు కేవలం అత్యవసర పరిస్థితి కాలంలో మాత్రమే ప్రాధమిక హక్కులను నిలుపుదల చేయడం జరుగుతుంది. ఇక మీదట సాధారణ స్థితిలో గూడ వాటిని నిలుపుదల చేయవచ్చు.

1977 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసా పార్టీకి ఓటమికలిగి జనతా పార్టీ కేంద్రంలో అధికారాన్ని పొందింది. జనతాపార్టీ నాయకులందరు 1975 - 1977 మధ్యకాలంలో అత్యవసర పరిస్థితి దారుణాలకు గురైనవారు కావడం చేత 42వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవరించడానికి పూనుకొన్నారు. 31c చట్టానికి పూర్వపు రూపాన్ని కలుగజేయాలని వారు తలపెట్టారు. కాని 44వ రాజ్యాంగ సవరణ చట్టం చేసినప్పుడు (1978) ఆస్తి హక్కుకు చెందిన 31వ నిబంధనకు రాజ్యాంగం నుంచే తీసివేశారు.

### 5.5.5 ఐదోదశ (1980 నుంచి నేటివరకు) :

42 వ రాజ్యాంగ సవరణ చట్టంలోని కొన్ని అంశాలు మినర్వామిల్లు కేసులో సుప్రీంకోర్టు విచారణకు వచ్చాయి. తేది: 31 జులై 1980 నాడు ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ రాజ్యాంగసవరణ విధానానికి చేసిన సవరణ నిబంధన 368 కి చేర్చిన 3,4,5 అనుచ్ఛేదాలు చెల్లవని కొట్టి వేసింది. ఈ పరిణామం వల్ల నిర్దేశక సూత్రాలకంటే ప్రాథమిక హక్కులకు తిరిగి ఎక్కువ ప్రాధాన్యత కలిగింది.

### 5.6 సారాంశం :

కొందరు రాజనీతి శాస్త్ర పండితులు, రాజ్యాంగశాస్త్రవేత్తలు నిర్దేశక నియమాలను గూర్చి వ్యాఖ్యానిస్తూ ఇవి కేవలం ఆదర్శప్రాయమైనవనీ, నూతన సంవత్సరపు తీర్మానాలవలె ఉన్నవనీ, లాంఛన ప్రాయమైనవనీ విమర్శించారు.

రాజ్యాంగం అమలుకు వచ్చిననాటినుంచి నేటి వరకు 40 సంవత్సరాల కాలంలో ఇవి అమలు జరిగిన తీరును గమనిస్తే ఈ విమర్శ సరైంది కాదని తెలియక పోదు. కోట్ల జనభా ఆధిక్యత గల భారతదేశం వంటి పెద్ద దేశంలో సమస్యల కు కొదువు ఉండదు. అందువల్ల ఎంతకృషి చేసినా అది తక్కువే అనిపిస్తుంది. ఏది ఏమైనా మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విధంగా నిర్దేశక నియమాలు అమలు జరిగింది. మొదలు రాజ్యాంగ చట్టబద్ధంగా శాంతియుతమైన విప్లవంకొనసాగుతుంది.

ఎమ్.సి. చాగ్లా చెప్పినట్లు "ఈ నియమాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు జరిపినట్లైతే భారతదేశం అచిరకాలంలో భూత ల స్వర్గం అవుతుంది. మాజీ అటార్నీ జనరల్ ఎం.సి. సెటల్వాడ్ అభిప్రాయం ప్రకారం శాసన వ్యవస్థకు ఇవి కరదీపం (torch light)లాంటిది. అది చూపిన దారిలో నడచి శ్రేయోరాజ్యగమ్యాన్ని చేరుకోవచ్చు.

### 5.7 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. భారత రాజ్యాంగంలో పొందుపరిచినా నిర్దేశిక నియమాలను గురించి వివరింపుము.
2. నిర్దేశిక నియమాలలో గాంధేయవాద నియమాలను గురించి వివరింపుము.
3. నిర్దేశిక నియమాల యొక్క వివిధ దశలను వివరింపుము.

### 5.8 ఉపయుక్త గ్రంధాలు :


1. Indian Government and Politics - J.C Johari
2. Introduction to the Constitution of India - D.D.Basu
3. Indian Political System - Hans Raj.

# పాఠం – 6

# భారత రాష్ట్రపతి - ఎన్నికల విధానం అధికారాలు మరియువిధులు

**లక్ష్యము :**

భారత రాష్ట్రపతి అధికార విధులు మరియు ఆయన పాత్రగురించి వివరించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

6.1 పరిచయం

6.2 భారత రాష్ట్రపతి

6.3 రాష్ట్రపతి - అర్హతలు

6.4 రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి

6.5 పదవీ ప్రమాణ స్వీకారం

6.6 రాష్ట్రపతి ఎన్నిక వివాదాలు

6.7 పదవీ కాలం

6.8 రాష్ట్రపతి జీతభత్యాలు

6.9 రాష్ట్రపతి అధికారాలు - విధులు

6.9.1 కార్యనిర్వాహణాధికారాలు

6.9.2 శాసనాధికారాలు - విధులు

6.9.2.1 రాష్ట్రపతి వీటో అధికారము

6.9.2.2 అబ్సల్యూట్ వీటో

6.9.2.3 క్వాలిఫైడ్ వీటో

6.9.2.4 స స్పెన్సివ్ వీటో

6.9.2.5 పాకెట్ వీటో

6.9.3 ఆర్థిక అధికారాలు – విధులు

6.9.4 న్యాయాధికారాలు - విధులు

6.9.4.1 క్షమాభిక్ష విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

6.9.5 సలహా అధికారం

6.9.6 సైనిక అధికారాలు

6.9.7 రాష్ట్రపతి అత్యవసర అధికారాలు

6.9.7.1 జాతీయ అత్యవసర పరిస్థితి

6.9.7.2 రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితి లేక రాష్ట్రపతిపాలన

6.9.7.3 ఆర్థిక అత్యవసర పరిస్థితి

6.9.8 రాష్ట్రపతి ఇతర అధికారాలు

6.9.9 రాష్ట్రపతి విచక్షణాధికారాలు

6.10 సారాంశం

6.11 స్వీయ అంచనా ప్రశ్నలు

6.12 ఉపయుక్త గ్రంధాలు

## 6.1 పరిచయం :

భారతదేశం చాలాకాలం బ్రిటీష్వారి పరిపాలనలో ఉండటం వలన పార్లమెంటరీ వ్యవస్థకు ప్రజలు అలవాటుపడ్డారు. వివిధ వైవిధ్యాలున్న మనదేశంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యతను కల్పించటానికి పార్లమెంట్ వ్యవస్థ అనువైనదిగా ఉంటుందని రాజ్యాంగ నిర్మాతలు ఈ వ్యవస్థను ఎంపిక చేశారు. పార్లమెంటరీ వ్యవస్థ బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని అందిస్తుంది మరియు మనదేశ పరిస్థితు - - లకు అనువైనది.

పార్లమెంటరీ వ్యవస్థలో రెండు రకాలైన అధిపతులు ఉంటారు. ఒకటి, నామమాత్రపు అధిపతి, రెండు వాస్తవ అధిపతి. నామమాత్రపు అధిపతిగా రాష్ట్రపతి లేదా రాజు ఉంటాడు. అన్ని అధికారాలు వీరి పేరుతో చెలాయించబడతాయి. చట్టపరంగా లేదా శాసనపరంగా అన్ని అధికారాలు వీరికి ఉండటం వల్ల వీరిని చట్టపర అధిపతి అంటారు. అలాగే ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలిని వాస్తవ లేదా రాజకీయ అధిపతి అంటారు. చట్టపరంగా అధికారం లేనప్పటికీ వాస్తవానికి అన్ని అధికారాలు చెలాయి - స్తారు.

## 6.2 భారత రాష్ట్రపతి :

భారతదేశంలో బ్రిటీష తరహా పార్లమెంటు ప్రభుత్వాన్ని కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో ఏర్పాటు చేశారు. రాజ్యాంగపరంగా అన్ని అధికారాలు రాష్ట్రపతికి మాత్రమే ఉన్నాయి. భారత రాజ్యాంగం 5వ భాగంలో 52 నుంచి 78 వరకు గల ప్రకరణలు కేంద్ర కార్యనిర్వాహకశాఖకు సంబంధించిన విషయాలను తెలుపు - -తున్నాయి. రాజ్యాంగంలో ప్రకరణ 52 ప్రకారం, భారతదేశానికి రాష్ట్రపతి ఉంటారు మరియు ప్రకరణ53 ప్రకారం కేంద్ర కార్యనిర్వాహక అధికారాలన్ని రాష్ట్రపతికి దక్కుతాయి. ఈ అధికారాలను రాష్ట్రపతిస్వయంగాకానీ, తన క్రింది అధికారుల సహాయంతోగాని నిర్వర్తిస్తారు. అంటే ప్రధానమంత్రి నాయకత్వంలో ఉండే మంత్రిమండలి సహాయంతో తన విధులను నిర్వహించటం జరుగుతుంది.

## 6.3 రాష్ట్రపతి – అర్హతలు :

భారత రాష్ట్రపతిగా ఎన్నిక కావటానికి ఈ క్రింద పేర్కొన్న అర్హతలు ఉండాలి.

- భారతదేశ పౌరులై ఉండాలి.
- 35 సంవత్సరాలు నిండి ఉండాలి.
- శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతుడై ఉండాలి.
- లాభదాయక ప్రభుత్వ పదవుల్లో ఉండరాదు.
- దివాళాతీసి ఉండరాదు.
- నేరారోపణ ఋజువై ఉండరాదు.
- లోక్‌సభ సభ్యుడిగా ఎన్నిక అవటానికి ఉండవలసిన ఇతర అర్హతలు కల్గి ఉండాలి.
- పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

## 6.4 రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి :

భారత రాజ్యాంగంలోని ప్రకరణ 324 ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రపతి ఎన్నికలను నిర్వహిస్తుంది. అయితే రాజ్యాంగంలో, రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి సమగ్రమైన వివరణలేదు. భారత పార్లమెంటు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి చట్టాన్ని 1952లో రూపొందించింది. అలాగే 19 74లో రాష్ట్రపతి ఎన్నిక నియమావళిని రూపొందించారు. రాష్ట్రపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రొటేషన్ పద్ధతిలో లోక్ సభ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్ వ్యవహరిస్తారు. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడడానికి ముందు 60 రోజులు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమౌతుంది. ప్రకరణ 54 ప్రకారం, రాష్ట్రపతిని ఎన్నుకోవ - -టానికి ఒక ప్రత్యేక ఎన్నికల గణం ఉంటుంది. ఇందులో పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులు, రాష్ట్ర విధాన -సభకు ఎన్నికైన సభ్యులు మరియు కేంద్రపాలిత ప్రాంతాలైన పాండిచ్చేరి మరియు ఢిల్లీ శాసన సభ్యులు కూడా పాల్గొంటారు. ప్రకరణ 55(3) ప్రకారం, రాష్ట్రపతిని నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఒక ఓటు బదలాయింపు రహస్య ఓటు పద్ధతి ద్వారా ఎన్నిక అవుతారు. ఎన్నికల్లో పాల్గొనే ఓటర్లయిన ఎం.ఎల్.ఏ, ఎం.పి.లఓటు విలువలను ఒక ప్రత్యేక సూత్రం ద్వారా లెక్కిస్తారు.

$$\text{ఎం.ఎల్.ఏ ఓటు విలువ} = \frac{\text{రాష్ట్రం మొత్తం జనాభా}}{\text{ఎన్నికైన విధానసభ సభ్యుల సంఖ్య}} \times \frac{1}{1000}$$

అత్యధికంగా ఎం.ఎల్.ఏ ఓటు విలువను కల్గిఉన్న రాష్ట్రాలు - ఉత్తరప్రదేశ్ - 208, తమిళనాడు- 176, ఝార్ఖండ్ - 176, మహారాష్ట్ర - 175, బీహార్ - 173, ఆంధ్రప్రదేశ్ - 159, తెలంగాణ - 132 గా ఉంది. అయితే అతి తక్కువ ఓటు విలువ కల్గి ఉన్న రాష్ట్రాలు - సిక్కిం - 7, మిజోరాం - 8, అరుణాచల్ ప్రదేశ్ - 8, నాగాలాండ్ - 9 గా ఉంది.

అదే విధంగా ఎం.పి.ల ఓటు విలువను గణించే పద్ధతి

$$\text{ఎం.పి.ల ఓటు విలువ} = \frac{\text{మొత్తం రాష్ట్రాల శాసన సభ్యుల ఓటు విలువ}}{\text{మొత్తం రాష్ట్రాల శాసన సభ్యులు ఓటువిలువ}}$$

లోక్‌సభ లో మొత్తం సభ్యుల సంఖ్య 543 మరియు రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 233. ఎం.పి.ల ఓటు విలువ దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉంటుంది. 2017లో 15వ రాష్ట్రపతి ఎన్నికలో ఎం.పి. ఓటు విలువ 708. రాష్ట్రపతిగా ఎన్నిక అవ్వటానికి అభ్యర్థికి కోటా ఓట్లు రావాలి. కోటా అనగా మొత్తం పోలైన చెల్లిన ఓట్లలో సగంకంటే ఎక్కువ. రాష్ట్రపతి ఎన్నికకు ప్రధానంగా రెండు సూత్రాలు ఉన్నాయి.

1. ఏకరూపతా సూత్రం
2. సామ్యతా సూత్రం

ఏకరూపతా సూత్రం ప్రకారం, రాష్ట్ర విధానసభ్యుని ఓటు విలువ ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. ప్రతి రాష్ట్రానికి ఓటు విలువ మారుతుంది. అయితే సామ్యతా సూత్రం ప్రకారం దేశంలోని ఎం.పి.ల ఓటు విలువ ఒకే విధంగా ఉంటుంది. రాష్ట్రాల వారిగా తేడాలు ఉండవు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఎం.ఎల్.ఏ, ఎం.పి.లకు నిర్దేశించిన విధంగా ఫలానా అభ్యర్థికే ఓటు వేయాలని విప్ జారీచేసే అధికారం రాజకీయ పార్టీలకు ఉండదు. కారణం, ఈ ఎన్నికలు శాసనసభ బయట జరుగుతాయి. విప్ శాసనసభలో జరిగే తీర్మానాలకు, బిల్లులకు మాత్రమే వర్తిస్తుంది. ప్రకరణ 57 ప్రకారం, రాష్ట్రపతిగా ఎన్నిసార్లు అయినా పోటీ చేయవచ్చు. కాకపోతే, సాంప్రదాయంగా ఒక అభ్యర్థి రెండు పర్యాయాలు మాత్రమే పోటీ చేయటం జరుగుతుంది. ఈ సాంప్రదాయాన్ని జవహర్లాల్ నెహ్రు ప్రతిపాదించారు. ఇప్పటి వరకు డా. రాజేంద్రప్రసాద్ మాత్రమే రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా ఉన్నారు.

## 6.5 పదవీ ప్రమాణ స్వీకారం :

ప్రకరణ 60 ప్రకారం, రాష్ట్రపతిగా ఎన్నికైన అభ్యర్థిచేత సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి, లేదా ప్రధాన న్యాయమూర్తి అందుబాటులో లేని పక్షంలో సీనియర్ న్యాయమూర్తి పదవీ ప్రమాణస్వీకారం చేయిస్తారు. రాష్ట్రపతి తన ప్రమాణాన్ని ఆత్మసాక్షిగా గాని, దేవునిపేరుతోగాని చేస్తారు. భారతరాజ్యాంగ శాసనాన్ని పరిరక్షించి దేశ ప్రజల సేవకు, వారి సంక్షేమం కోసం సంపూర్ణ సామర్థ్యంతో అంకితమవుతానని ప్రమాణం చేస్తారు.

## 6.6 రాష్ట్రపతి ఎన్నిక వివాదాలు :

రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి ఎన్నికల వివాదానికి సంబంధించిన అన్ని విషయాలను ప్రకరణ 71 ప్రకారం సుప్రీంకోర్టులోనే పరిష్కరించుకోవాలి. ఈ వివాదాలు సుప్రీంకోర్టు యొక్క ప్రారంభ పరిధిలోకి వస్తుంది. రాష్ట్రపతి ఎన్నికను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేయాలంటే నియోజకగణంలోని 20 మంది సభ్యులు పిటిషన్పై సంతకాలు చెయ్యాలి. అయితే ఎన్నిక జరిగిన 30 రోజులలోపే పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. రాజ్యాంగ పరిమితికి లోబడి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన అంశాలను పార్లమెంటు ఒక చట్టం ద్వారా నిర్ణయించవచ్చు. రాష్ట్రపతిని ఎన్నుకునే నియోజక గణంలో కొన్నిఖాళీలు ఏర్పడితే ఎన్నికలు కొనసాగించాలా, వాయిదా వెయ్యాలా అనే వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ, కొన్ని ఖాళీలు ఉన్నంత మాత్రాన రాష్ట్రపతి ఎన్నికను వాయిదా చెయ్యాల్సిన అవసరం లేదని తీర్పునిచ్చింది. రాష్ట్రపతి ఎన్నిక వివాదాన్ని సాధారణ పౌరులు న్యాయస్థానంలో ప్రశ్నించడానికి వీలులేదు. పదవికి పోటీచేసిన అభ్యర్థులకు లేదా నియోజకగణంలోని ఓటర్లకు మాత్రమే ఆ హక్కు ఉంటుంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ప్రకటిస్తే, గతంలో ఆ రాష్ట్రపతి లేదా ఉపరాష్ట్రపతి తీసుకున్న నిర్ణయాలు, జారీచేసిన ఆదేశాలు చెల్లుబాటు అవుతాయి. అదేవిధంగా సస్పెండ్ అయిన ఎం.పి.లు, ఎం.ఎల్.ఏలు కూడా రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనవచ్చును.

## 6.7 పదవీ కాలం :

భారత రాజ్యాంగంలోని ప్రకరణ 56 ప్రకారం, రాష్ట్రపతి పదవీ ప్రమాణ స్వీకారం రోజు నుండి 5 సంవత్సరాలు పదవిలో ఉంటారు. అయితే రాష్ట్రపతి పదవి ఈ పరిస్థితిలో ఖాళీ ఏర్పడుతుంది. పూర్తి పదవీకాలం ముగిసినప్పుడు, రాష్ట్రపతి పదవిలో ఉండగా మరణించినప్పుడు, రాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పుడు, మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించినా ఖాళీ ఏర్పడుతుంది. రాష్ట్రపతి రాజీనామా చేసినప్పుడు ఖాళీ ఏర్పడుతుంది. రాజీనామా చేసినప్పుడు తన రాజీనామా పత్రాన్ని ఉపరాష్ట్రపతికి సంబోధిస్తారు. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకరుకు కూడా తెలియజేయాలి. ప్రకరణ 61(1) లో రాష్ట్రపతిని తొలగించే ప్రక్రియను పేర్కొన్నారు. దీనినే మహాభియోగ తీర్మానం అంటారు. ఈ పద్ధతిని అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించడం జరిగింది. "రాజ్యాంగ అతిక్రమణ" అనే ఏకైక కారణంవల్ల రాష్ట్రపతి తొలగించబడతారు. ఈ తీర్మానాన్ని పార్లమెంటులో రెండు సభలలో దేనిలోనైనా ప్రవేశపెట్టవచ్చు. ఏ సభలో ప్రవేశ పెడుతున్నారో ఆ సభలోని మొత్తం సభ్యులలో 1/4 వంతు సభ్యులు సంతకాలు చేసి 14 రోజుల ముందస్తు నోటీసును సంబంధిత సభకు మరియు రాష్ట్రపతికి ఇవ్వాలి.

రాష్ట్రపతిని తొలగించే తీర్మానం ఇచ్చిన సభలో, దానిపై చర్చ జరుగుతుంది. చర్చించిన తరువాత ఆ సభలోని మొత్తం సభ్యులలో 2/3 వంతు సభ్యులు ఆ అభియోగాన్ని ఆమోదిస్తే మహాభియోగ ప్రక్రియలో మొదటిదశ పూర్తవుతుంది. ఈ ప్రక్రియ తరువాత రెండో సభకు మహాభియోగ తీర్మానం పంపడం జరుగుతుంది. ఈ దశలో రెండవసభ కమిటీ ద్వారాగానీ, స్వయంగా గానీ విచారణ చేయటం జరుగుతుంది. రాష్ట్రపతి తన న్యాయవాది ద్వారాగానీ, స్వయంగాగానీ తన వాదన వినిపించుకోవచ్చు. రెండవసభలో కూడా మొత్తం సభ్యులలో 2/3 వంతు సభ్యులు మెజారిటీతో మహాభియోగ తీర్మానాన్ని అమోదిస్తే, ఆమోదించిన రోజునుండి రాష్ట్రపతి తొలగింపు అమలవుతుంది.

## 6.8 రాష్ట్రపతి జీతభత్యాలు :

ప్రకరణ 59 ప్రకారం, పార్లమెంటు రాష్ట్రపతి జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది. ఈ జీతభత్యాలను కేంద్ర ప్రభుత్వ సంఘటిత నిధి నుండి చెల్లిస్తారు. అంతే కాకుండా, వీటిని ఎట్టి పరిస్థితుల లోనూ తగ్గించడానికి వీలులేదు. రాష్ట్రపతి ప్రస్తుత వేతనం 5,00,000 మరియు ఉచిత నివాసము, ఇతర సౌకర్యాలు కూడా ఉంటాయి. పదవీ విరమణ తరువాత పెన్షన్ సౌకర్యం ఉంటుంది. రాష్ట్రపతి అధికార నివాసాన్ని రాష్ట్రపతి భవన్ అంటారు. దీని రూపకర్తలు ఎడ్విన్ లుటియన్స్ మరియు బేకర్. దీనిని 1921 లో నిర్మాణం ప్రారంభించి 1927 నాటికి పూర్తిచేశారు. దీని విస్తీర్ణం 320 ఎకరాలు మరియు 340 గదులు కల్గిఉన్నది. దీనిని గతంలో వైస్రాయి రెసిడెన్స్ అని పిలిచేవారు. 1950 జనవరి 26 నుండి దీన్ని రాష్ట్రపతి భ వన్గా వ్యవహరించేవారు. అలాగే ప్రకరణ 361 ప్రకారం, రాష్ట్రపతి ఏ న్యాయస్థానానికీ జవాబుదారీకాడు. ఇతని పదవీకాలంలోని చర్యలకు ఏ న్యాయస్థానంలోను దావా వేయరాదు. రాష్ట్రపతికి సికింద్రాబాద్లో ని బొల్లారంలో శీతాకాల విడిది, సిమ్లాలో వేసవి విడిది ఉన్నాయి. భారతదేశంలో మరియు విదేశాలలో ప ర్య-టించేటప్పుడు రాజ్యగౌరవాన్ని పొందుతారు. భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతిగా డా. బాబూ రాజేం- -ద్రప్రసాద్ పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్రపతిగా రామ్నాథ్ కోవింద్ పనిచేస్తున్నారు.

## 6.9 రాష్ట్రపతి అధికారాలు – విధులు :

భారతగణతంత్ర రాజ్యాధినేత, దేశ మొదటి పౌరుడు రాష్ట్రపతి. 53వ ప్రకరణ ప్రకారం, కేంద్ర కా ర్యనిర్వహణాధికారం రాష్ట్రపతికి ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం, రాష్ట్రపతి తన అధికారాలను స్వయంగా గానీ, తన క్రింది అధికారుల ద్వారా నిర్వహించటం జరుగుతుంది. రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల ఎక్కడ కూడా విభజించలేదు. అయితే అవగాహన కోసం ఈ అధికారాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

- సాధారణ అధికారాలు - విధులు
- అసాధారణ అధికారాలు
- విచక్షణాధికారాలు.

### 6.9.1 కార్య నిర్వహణాధికారాలు :

భారతగణతంత్ర రాజ్యానికి రాష్ట్రపతి ముఖ్య కార్యనిర్వహణాధిపతి. ప్రకరణ 74(1) ప్రకారం, ప్రధానమంత్రి అధ్యక్షతన గల కేంద్రమంత్రి మండలి సలహా, సహకారాలతో రాష్ట్రపతి తన విధులను నిర్వహిస్తారు. ప్రకరణ 77 ప్రకారం, కార్యనిర్వహణాధికారాలు రాష్ట్రపతి పేరుమీదే ప్రకటించాలి. తన అధి- -కార నిర్వహణలో సహాయంగా ఉండటానికి అనేక నియామకాలు చేస్తాడు. రాజ్యాంగ సూత్రాల ప్రకారం వారిని తొలగిస్తాడు. రాష్ట్రపతి కార్యనిర్వహణాధికారాల క్రింద ప్రధానమంత్రి, మంత్రిమండలి, అటార్నీ జనరల్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల నియామకం, గవర్నర్లు, కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్, రాష్ట్ర హైకోర్టు, ఇతర

న్యాయమూర్తులు, కేంద్రపాలిత ప్రాంతాలకు లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులను, మంత్రిమండలిని, అంతరాష్ట్ర మండలి, ఆర్థిక సంఘం, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు, సభ్యుల నియామకం, ప్రధాన ఎన్నికల కమీషనర్, ఎలక్షన్ కమిషన్ సభ్యులు, షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ అధ్యక్షుడు, సభ్యులు షెడ్యూల్డ్ కులాల జాతీయ కమీషన్ అధ్యక్షుడు, సభ్యులను నియమించడం జరుగుతుంది. రాష్ట్రపతి ఏదైన ప్రాంతాన్ని షెడ్యూలు ప్రాంతంగా ప్రకటించవచ్చు. ప్రకరణ 78 ప్రకారం, కేంద్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాల సమాచారాన్ని తెలుసుకునే హక్కు రాష్ట్రపతికి ఉంది.

### 6.9.2 శాసనాధికారాలు – విధులు :

రాష్ట్రపతి పార్లమెంటులో ఏ సభలోనూ సభ్యుడు కాదు. అయితే ప్రకరణ 79 ప్రకారం రాష్ట్రపతి పార్లమెంటులో అంతర్భాగం. రాష్ట్రపతి శాసనాధికారాలలో భాగంగా పార్లమెంటు ఉభయసభలను సమావేశపరచటం, వాయిదా వేయటం, రద్దుచేయటం, పార్లమెంటు ఉభయసభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడితే దీనిని పరిష్కరించడానికి ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేయడం, ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను లోక్‌సభ కు నామినేట్ చేయడం, పార్లమెంటు సభ్యుల అనర్హతలను నిర్ణయించడం, రాజ్యసభకు 12 మంది వివిధ రంగాలలో నిష్ణాతులను నామినేట్ చేయడం, పార్లమెంటు సభలలోగానీ సంయుక్త సమావేశంలో ఉన్నప్పుడుగాని ప్రసంగించడం, పార్లమెంటు సమావేశంలో లేనప్పుడు ఆర్డినెన్సు జారీచేయడం, లోక్సభ లో ఆర్థిక బిల్లులను రాష్ట్రపతి అనుమతితోనే ప్రవేశపెట్టటం, లోకసభ, రాజ్యసభ సమావేశాలు నిర్వహించడానికి సభాధ్యక్షుడు లేనప్పుడు తాత్కాలిక సభాధ్యక్షులను నియమించడం, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, ఆర్థికసంఘ నివేదికలను పార్లమెంటు పరిశీలనకు పంపడంపార్లమెంటు ఆమోదించిన బిల్లులను చట్టాలుగా మారటానికి ఆమోదం తెలపడం, రాష్ట్ర గవర్నర్ తనకు పంపించిన రాష్ట్ర బిల్లులను ఆమోదించటం లేదా తిరస్కరించటం, రాజ్యాంగ సవరణ బిల్లులకు ఆమోదముద్ర వేయడం వంటి శాసనాధికారాలను కల్గి ఉన్నారు.

రాష్ట్రపతి బిల్లులను ఆమోదించే క్రమంలో కొన్ని రకాల వీటో అధికారాలను కల్గి ఉంటారు.

#### 6.9.2.1 రాష్ట్రపతి వీటో అధికారము:

ఆంగ్లంలో ఫర్బిడ్ అంటారు. వీటో అనే పదము లాటిన్ భాష నుండి గ్రహించబడింది. వీటో అనగా తిరస్కరించే అధికారం అని అర్థం. ఏదైన ప్రతిపాదనగాని, బిల్లుగాని పార్లమెంటు ఆమోదించిన తరువాత రాష్ట్రపతి ఆమోదానికి పంపితే 111 ప్రకారం రాష్ట్రపతి బిల్లు ఆమోదించవచ్చు, బిల్లును ఆమో- -దించకుండా అట్టిపెట్టవచ్చు, ద్రవ్యబిల్లును మినహాయించి పునఃపరిశీలనకు పంపవచ్చు, లేక బిల్లుపై ఎలాంటి అభిప్రాయం చెప్పకుండా మౌనంగా ఉండవచ్చు.

వీటిని ఆధునిక ప్రజాస్వామ్యంలో –

- ❖ అబ్స- ల్యూట్ వీటో
- ❖ క్వాలిఫైడ్ వీటో
- ❖ సస్పెన్సివ్ వీటో
- ❖ పాకెట్ వీటో అంటారు

##### 6.9.2.1.1 అబ్సల్యూట్ వీటో :

ఏదైన బిల్లును రాష్ట్రపతి తిరస్కరిస్తే, ఆ బిల్లు ఎట్టి పరిస్థితులలో చట్టంగా మారదు. ఆ బిల్లు శాశ్వతంగా రద్ధవుతుంది. రాష్ట్రపతి ఎటువంటి సందర్భంలో ఈ వీటో అధికారాన్ని ఉపయోగిస్తారు అంటే క్యాబినెట్ ఆమోదం పొందిన ప్రభుత్వ బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడి, రాష్ట్రపతి ఆమోదం తెలుపకముందే మంత్రిమండలి రాజీనామా చేస్తే, క్రొత్తగా ఏర్పడిన మంత్రిమండలి ఆ బిల్లులను ఆమోదించవద్దని రాష్ట్రపతికి సలహా ఇచ్చినప్పుడు కొన్ని బిల్లుల విషయంలో ఉపయోగించవచ్చు.

##### 6.9.2.1.2 క్వాలిఫైడ్ వీటో :

పార్లమెంటుచేత ఆమోదించబడి రాష్ట్రపతి ఆమోదానికి బిల్లును పంపినట్లయితే, రాష్ట్రపతి తిర- -స్కరిస్తే, రెండవ పర్యాయం అదే బిల్లును పార్లమెంటు 2/3 వంతు మెజారిటీతో ఆమోదిస్తే రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదాన్ని తెలపాలి. ఈ తరహా అధికారం అమెరికా అధ్యక్షునికి ఉంది కానీ భారత రాష్ట్రపతికి లేదు.

**6.9.2.1.3 సస్పెన్సివ్ వీటో :**పార్లమెంటు ఒక బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపినప్పుడు మొదటిసారి దానిని తిరస్కరిస్తే, రెండవసారి అదే బిల్లును పార్లమెంటు సాధారణ మెజారిటీతో ఆమోదించి తిరిగి పంపితే రాష్ట్రపతి ఆ బిల్లును తప్పనిసరిగా ఆమోదించాలి. ఒకవేళ ఆమోదించకపోయినా, ఆమోదించినట్లుగా భావిస్తారు.

### 6.9.2.1.4 పాకెట్ వీటో :

బిల్లులు పార్లమెంటుచేత ఆమోదించబడి, రాష్ట్రపతి ఆమోదముద్రకు పంపినప్పుడు ఆ బిల్లుల ను తిరస్కరించకుండా, పునఃపరిశీలనకు పంపకుండా రాష్ట్రపతి నిరవధికంగా తన నిర్ణయాన్ని వాయిదా వేస్తారు. దీనినే పాకెట్ వీటో అంటారు. ఉదాహరణకు 1986లో రాష్ట్రపతిగా ఉన్న జైల్సింగ్ పోస్టల్ బిల్లు విషయంలో ఈ వీటో అధికారాన్ని ఉపయోగించి 18 నెలలు బిల్లును అట్టిపెట్టారు.

ప్రకరణ 201 ప్రకారం, రాష్ట్రశాసనసభ రూపొందించిన బిల్లులను గవర్నర్ అవసరం అను కుంటే రాష్ట్రపతి ఆమోదంకు పంపవచ్చు. ఈ సందర్భంలో, రాష్ట్రపతి తన ఆమోదాన్ని తెలపవచ్చు, ఆమోదం తెలపకుండా అటి పెట్టవచ్చు, పునఃపరిశీలనకు పంపవచ్చు. రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతికి సంపూర్ణ వీటో అధికారం ఉంటుంది.

### 6.9.3 ఆర్థిక అధికారాలు - విధులు:

రాష్ట్రపతి ఆర్థిక అధికారాల క్రింద పార్లమెంటులో ప్రవేశపెట్టే ద్రవ్యబిల్లులకు పూర్వానుమతి ఇవ్వడం, ప్రతి 5 సంవత్సరాలకు ఒక సారి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్రపతి అనుమతితోనే కేంద్ర సంఘటిత నిధి నుండి ఖర్చు చేయ్యాలి, భారత అగంతక నిధి రాష్ట్రపతి ఆధీనంలోనే ఉంటుంది. పార్లమెంటు ఆమోదం పొందే వరకు వచ్చే అత్యవసర ఖర్చులకు అడ్వాన్సు మంజూరు చేయడం, ఆర్థిక సంవత్సర ప్రారంభంలో వార్షిక బడ్జెట్ను, సప్లిమెంటరీ బడ్జెట్ను తన పేరుపై పార్లమెంటులో ప్రవేశపెట్ట- -డానికి అనుమతినివ్వటం వంటి చర్యలు చేపడతారు.

### 6.9.4 న్యాయాధికారాలు – విధులు :

భారత రాష్ట్రపతి రాజ్యాంగం ప్రకారం, సర్వాధికారాలు కల్గి ఉన్నారు. రాష్ట్రపతి దేశ అధిపతి అవటం వల్ల పౌరుల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ఉంటుంది. ముద్దాయిలు పరివర్తన చెందడానికి కూడా క్షమాబిక్ష అధికారాలు ఉపకరిస్తాయి. రాజ్యాంగేతగా ఉన్నత న్యాయస్థానాలు విధించిన శిక్షలను నిలిపివేయవచ్చు లేదా శిక్ష అమలు వాయిదా వేయవచ్చు లేదా ఒక రకమైన శిక్షను మరొక రకంగా మార్చవచ్చు. దీని ముఖ్య ఉద్దేశ్యం న్యాయస్థానాల పొరపాట్లను సరిదిద్దడం. అయితే ఈ అధికారాలను రాష్ట్రపతి మంత్రిమండలి సలహా మేరకు నిర్వహించవలసి ఉంటుంది. విచక్షణకు ఆస్కారం లేదు. అలాగే క్షమాబిక్ష అధికారాలను వినియోగించే సమయంలో రాష్ట్రపతి ప్రజాభిప్రాయాన్ని, బాధిత కుటుంబాల మనోభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

### 6.9.4.1 క్షమాబిక్ష విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు :

1. కేంద్ర క్యాబినెట్ సలహాల మేరకు రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలి.
2. ముద్దాయికి నేరుగా రాష్ట్రపతికి తమ వాదనను వినిపించే అవకాశం ఉండదు.
3. రాష్ట్రపతి తదుపరి వెలుగులోకి వచ్చిన సాక్ష్యాలను ఆధారాలను రాష్ట్రపతి పరిగణలోకి తీసుకొని కోర్టు ఇచ్చిన తీర్పు కంటే భిన్నమైన అభిప్రాయాన్ని కలిగి ఉండవచ్చు.
4. రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయానికి కారణాలు చెప్పాల్సిన అవసరంలేదు.
5. రాష్ట్రపతి నిర్ణయంలో నిర్హేతుకత, దురుద్దేశం, విచక్షణరాహిత్యం ఉన్నప్పుడు ఆ నిర్ణయాన్ని
6. సుప్రీంకోర్టులో ప్రశ్నించవచ్చు.
7. రాష్ట్రపతి ఏ విధంగా తన అధికారాలను వినియోగించుకోవాలో సూచించే అధికారం ఎవ్వరికి లేదు.

### 6.9.5 సలహా అధికారం :

ప్రకరణ 143 ప్రకారం రాజ్యాంగపరమైన, చట్టపరమైన, ప్రజాసంబంధమైన వ్యవహారాల్లో సుప్రీంకోర్టు సలహాను రాష్ట్రపతి తీసుకోవచ్చు. అయితే ఇది సలహాగా మాత్రమే పరిగణించబడుతుంది. రాష్ట్రపతి ఈ సలహాకు కట్టుబడి ఉండవలసిన అవసరం లేదు.

### 6.9.6 సైనిక అధికారాలు :

ప్రకరణ 53(2) ప్రకారం, రాష్ట్రపతి భారతప్రభుత్వ సర్వసైన్యాధిపతి. రక్షణ శాఖను నిర్వహించే రక్షణ మంత్రిని, రక్షణ మంత్రిత్వశాఖలోని ముఖ్యమైన అధికారులను నియంత్రించడం, యుద్ధం ప్రకటిం- చడానికి, సంధి షరతులు చేసుకోవడానికి రాష్ట్రపతికి అధికారం ఉంది. మిత్రదేశాలకు రాయబారులను నియమించటం, అంతర్జాతీయ వ్యవహారాలను ప్రతినిధిగా వ్యవహరించుట, భారతదేశానికి, ఇతర దేశాలకు మధ్య సంబంధాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయడం, ఐక్యరాజ్య సమితికి భారతదేశ ప్రతినిధులను నియమించడం.

### 6.9.7 రాష్ట్రపతి అత్యవసర అధికారాలు :

దేశంలో ఏర్పడే కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా దేశ భద్రత, సమగ్రత, దేశ ఐక్యతకు ప్రమాదం వాటిల్లుతుందని భావిస్తే, అలాంటి పరిస్థితిని అత్యవసర పరిస్థితిగా పరిగణిస్తారు. అత్యవసర పరిస్థితికి సంబంధించిన అధికారాలను రాజ్యాంగంలో పొందుపరచాలని రాజ్యాంగ పరిషత్లో అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, డా. బి. ఆర్. అంబేద్కర్ మరియు టి.టి. క్రిష్ణమాచారి సమర్థించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా కేంద్రానికి ప్రత్యేక అధికారాలు అవసరం. భారత రాజ్యాంగంలో 18వభాగంలో ప్రకరణ 352 నుండి 360 వరకూ మూడు రకాలైన అత్యవసర పరిస్థితులకు సంబంధించిన అంశాలను పేర్కొన్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కేంద్రానికి సంపూర్ణ అధికారాలు సంక్రమిస్తాయి.

### అత్యవసర పరిస్థితులు – రకాలు :

రాజ్యాంగంలో మూడు అత్యవసర పరిస్థితులను పేర్కొన్నారు.

- జాతీయ అత్యవసర పరిస్థితి.
- రాజ్యాంగ పరమైన అత్యవసర పరిస్థితి లేదా రాష్ట్రపతి పాలన.
- ఆర్థిక అత్యవసర పరిస్థితి.

### 6.9.7.1 జాతీయ అత్యవసర పరిస్థితి :

జాతీయ అత్యవసర పరిస్థితిని రెండు కారణాల వల్ల విధించవచ్చు. అంటే బాహ్యకారణాలు అనగా విదేశీదాడి మరియు యుద్ధం మొదలైన కారణాల వల్ల దేశ సమగ్రతకు భంగం కలిగినప్పుడు లేదా కలుగుతుందని రాష్ట్రపతి భావించినప్పుడు, అలానే అంతర్గత కారణాలు దేశంలో అంతర్గత కల్లోలం ఏర్పడినప్పుడు, తద్వారా దేశ భద్రత, సమగ్రత, ఐక్యతకు భంగం వాటిల్లుతుందని రాష్ట్రపతి భావించిన- -ప్పుడు అత్యవసర పరిస్థితి ప్రకటిస్తారు. జాతీయ అత్యవసర పరిస్థితిని దేశవ్యాప్తంగా కానీ దేశంలో కొన్ని ప్రాంతల్లోకానీ లేదా ఒక రాష్ట్రంలో కానీ లేక ఒక రాష్ట్రంలోని కొంత భాగంలో గానీ విధించవచ్చు. ఈ ఏర్పాటును 1976 లో42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు. 1978లో 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా "అంతర్గత కల్లోలం" అనే పదాన్ని తొలిగించి "సాయుధ తిరుగుబాటు" అనే పదాన్ని చేర్చారు. అలానే ఈ సవరణ ద్వారానే క్యాబినెట్ మరియు లిఖిత పూర్వక అనే పదాలను ప్రకరణ 352 కు చేర్చడం జరిగింది. రాష్ట్రపతి జారీ చేసిన అత్యవసర పరిస్థితిని పార్లమెంటు 30 రోజుల లోపల ప్రత్యేక మెజారిటీలో అనగా 2/3 వంతు హాజరై ఓటు వేయాలి.

రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించే సమయానికి లోక్‌సభ రద్దయి ఉండినా లేదా విధించిన రోజు నుండి 30 రోజుల లోపల అత్యవసర పరిస్థితిని ఆమోదించకుండా రద్దయినా తిరిగి క్రొత్త లోక్-సభ ఏర్పడిన రోజు నుండి 30 రోజుల లోపల రాష్ట్రపతి ఆదేశాన్ని లోక్‌సభ ఆమోదించాల్సి ఉంటుంది. ఈ మధ్యకాలంలో అత్యవసర పరిస్థితి తీర్మానాన్ని రాజ్యసభ ఆమోదించాల్సి ఉంటుంది. లేకపోయినట్లు- -యితే అత్యవసర పరిస్థితి దానంతట అదే రద్దువుతుంది. ఒక్కసారి పార్లమెంటు ఆమోదిస్తే, జాతీయ అత్యవసర పరిస్థితిని ఆరు నెలలపాటు అమలులో ఉంటుంది. పార్లమెంటు అనుమతిలో ఎన్ని పర్యాయాలు అయినా పొడిగించుకోవచ్చు. రాష్ట్రపతి ప్రకరణ 352 (7 & 8) ప్రకారం మరొక ఆదేశం ద్వారా జాతీయ అత్యవసర పరిస్థితిని రద్దు చేయవచ్చు. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి రద్దుకు సంబంధించిన తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించిన తర్వాత అత్యవసర పరిస్థితిని రద్దు చేస్తారు. మన దేశంలో ఇప్పటికి మూడు సార్లు జాతీయ అత్యవసర పరిస్థితిని విధించటం జరిగింది. రెండు సార్లు బాహ్యకారణాల వల్ల మరియు ఒకసారి అంతర్గత కారణాల వల్ల విధించారు. చైనా దురాక్రమణ కారణంగా అక్టోబర్ 26, 1962 నుండి జనవరి 10, 1968 వరకు మరియు పాకిస్తాన్ దాడి కారణంగా డిసెంబర్ 3, 1971 నుంచి మార్చి21, 1977 వరకు విధించటం జరిగింది. అయితే అంతరంగిక కల్లోలం కారణంగా జూన్ 25, 1975 నుంచి మార్చి 21, 1977 వరకు జాతీయ అత్యవసర పరిస్థితిని విధించటం జరిగింది. ఈ జాతీయ అత్యవసర పరిస్థితి కారణంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై, లోక్‌సభ మరియు రాష్ట్రశాసనసభలపైన ప్రాథమిక హక్కులపైన, ఆర్థిక సంభందాల పైన తీవ్ర ప్రభావం చూపటం జరుగుతుంది.

### 6.9.7.2 రాజ్యాంగ పరమైన అత్యవసర పరిస్థితి లేక రాష్ట్రపతి పాలన :

ఈ అంశాన్ని, భారత ప్రభుత్వ చట్టం 1935లోని సెక్షన్ 93 నుండి గ్రహించారు. ప్రకరణ 355 ప్రకారం ప్రతి రాష్ట్రం రాజ్యాంగ పరంగా పరిపాలన కొనసాగించేలా చూడవలసిన భాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. అయితే ఏదైనా ఒక రాష్ట్రంలో రాజ్యాంగ పరమైన సంక్షోభం ఏర్పడినప్పుడు లేదా రాజ్యాంగపరంగా ఆ రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగలేదని రాష్ట్ర గవర్నర్ ప్రకరణ 356(1) ప్రకారం నివేదిక ఇచ్చినప్పుడు లేదా ఇతర కారణాల వల్ల ప్రధానమంత్రి అధ్యక్షతన గల మంత్రిమండలి సలహ మేరకు రాష్ట్రపతి ఆదేశం ద్వారా రాష్ట్రపతి పాలన

విధించబడుతుంది. రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితిని పార్లమెంటు రెండు నెలలలోగా సాధారణ మెజారిటీతో ఆమోదించాలి లేకపోయినట్లయితే రెండు నెలల తర్వాత రాష్ట్రపతి పాలన రద్దవుతుంది.

ప్రకరణ 356(3) ప్రకారం రాష్ట్రపతిపాలన విధించే సమయానికి లోక్‌సభ రద్దయి ఉన్నట్లయితే రాజ్యసభ ఆ ఆదేశాన్ని ఆమోదిస్తే సరిపోతుంది. పార్లమెంటు ఆమోదించిన రోజు నుండి 6 నెలలు వరకు రాష్ట్రపతి పాలన కొనసాగుతుంది. తరువాత రాష్ట్రపతి పాలన కొనసాగాలంటే మళ్ళీ పార్లమెంటు ఆమోదం తప్పనిసరి. అయితే 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా, పార్లమెంటు రాష్ట్రపతి పాలన ఆమోదించిన తరువాత, ఒక సంవత్సరం పాటు కొనసాగేలా రాజ్యాంగ సవరణ చేశారు కానీ 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తిరిగి దీనిని 6 నెలలకే పరిమితం చేశారు.

జనవరి 2021 వరకు దేశవ్యాప్తంగా 128 సార్లు రాష్ట్రపతిపాలన విధించారు మొట్టమొదటిసారిగా రాష్ట్రపతి పాలనను 1951లో పంజాబ్లో విధించారు. 1959 లో కేరళ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేశారు. అత్యధి- -కంగా 10 సార్లు మణిపూర్ విధించారు. ఇప్పటివరకు రాష్ట్రపతి పాలన విధించబడని రాష్ట్రాలు తెలం - -గాణా మరియు చత్తీస్గఢ్. 1975 - 77 మధ్యకాలంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానిగా ఉన్నకాలంలో 21 సార్లు మరియు మొత్తంగా 27 సార్లు విధించారు. 1977 లో జనతా ప్రభుత్వం ఒకేసారి 9 రాష్ట్రాలలో రాష్ట్రప్రభుత్వాలను బర్తరఫ్ చేసింది. అదే మాదిరిగా, 1980లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 9 రాష్ట్రాలలో ప్రభుత్వాలను బర్తరఫ్ చేసింది.

ఆంధ్రప్రదేశ్లో ఇప్పటి వరకు మూడు సార్లు రాష్ట్రపతి పాలన విధించటం జరిగింది. మొదటి సారి, మద్యపాన నిషేదం కారణంగా 15 నవంబర్ 1954 నుండి 29 మార్చి 1955 వరకు, రెండవసారి జైఆంధ్రఉద్యమం కారణంగా జనవరి 11, 1973 నుంచి డిసెంబర్ 10, 1973 వరకు, మూడవ సారి ఆంద్రప్రదేశ్ విభజన చట్టం కారణంగా మార్చి 1, 2014 నుంచి జూన్ 8, 2014 వరకు రాష్ట్రపతి పాలన విధించటం జరిగింది.

### 6.9.7.3 ఆర్థిక అత్యవసర పరిస్థితి :

- ప్రకరణ 360 ప్రకారం దేశ ఆర్థిక పరిస్థితికి ప్రమాదం వాటిల్లుతుందని రాష్ట్రపతి బావించినప్పుడు ఆర్థిక అత్యవసర పరిస్థితిని రాష్ట్రపతి ప్రకటించవచ్చు.
- డా. బి. ఆర్. అంబేద్కర్, దీనిని అమెరికా లోని నేషనల్ రికవరీ యాక్ట్ 1933తో పోల్చవచ్చని పేర్కొన్నారు.
- ప్రధానమంత్రి అధ్యక్షతన గల మంత్రిమండలి సలహ మేరకు, రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తాడు.
- ఆర్థిక అత్యవసర పరిస్థితిని పార్లమెంటు రెండు నెలలలోపు సాధారణ మెజారిటీతో ఆమోదించాలి. ఒకసారి పార్లమెంటు ఆమోదిస్తే, తిరిగి రాష్ట్రపతి రద్దు చేసే వరకు అమలులో ఉంటుంది.
- మిగతా అత్యవసర పరిస్థితులవలే ప్రతి 6నెలలకు ఒక పర్యాయము ఆర్థిక అత్యవసర పరిస్థితిని పొడిగించాల్సిన అవసరంలేదు. ప్రకరణ 360(2) ప్రకారం రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని రద్దు చేయవచ్చు.
- ఆర్థిక అత్యవసర పరిస్థితి వల్ల కేంద్ర రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను నియంత్రిస్తు ఆదేశాలు జారీ చేయవచ్చు.
- రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతభత్యాలను తగ్గించమని ఆదేశించవచ్చు. రాష్ట్ర ద్రవ్య బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపాల్సి ఉంటుంది.
- రాష్ట్రపతి ఒక్క ఆదేశం ద్వారా కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగుల జీతభత్యాలను, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలలో సహ అందరి జీతభత్యాలను తగ్గించవచ్చు.
- అయితే ఇంత వరకు దేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధించలేదు.

### 6.9.8 రాష్ట్రపతి ఇతర అధికారాలు :

రాష్ట్రపతి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్, సభ్యులు, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ సభ్యులును సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సభులను, పరిపాలన ట్రిబ్యునల్ ఛైర్మన్ మరియు ఇతర సభ్యులను, ప్రసార భారతి ఛైర్మన్, ప్రెస్టస్ట్ ఛైర్మన న్ను మొదలగు వారిని నియమిస్తారు. రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులను తొలగిస్తారు.

### 6.9.9 రాష్ట్రపతి విచక్షణాధికారాలు :

రాష్ట్రపతి కొన్ని ప్రత్యేక పరిస్థితులలో విచక్షణాధికారాలను ఉపయోగించటం జరుగుతుంది.

లోక్‌సభ జరిగే ఎన్నికలలో ఏ పార్టీ సంపూర్ణ మెజారిటీని సాధించని సందర్భంలో ప్రధానమంత్రి నియామకంపై రాజ్యాంగంలో ఎలాంటి మార్గదర్శక సూత్రాలను సూచించటం లేదు. ఈ విషయంలో రాష్ట్రపతి తన విచక్షణాధికారాలను వినియోగించి ప్రధానమంత్రిని నియామకం చేయడం జరుగుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం అధికారం కోల్పోయినపుడు ప్రత్యమ్నాయ ప్రభుత్వానికి అవకాశాన్ని కల్పించడం లేక లోక్‌సభ ను రద్దు చేసి ఎన్నికలకు పిలుపునివ్వడం రాష్ట్రపతి విచక్షణ పైనే ఆధారపడి ఉంటుంది. కేంద్ర మంత్రిమండలి లేక పార్లమెంటు ఆమోదించి పంపిన బిల్లుల విషయంలో రాష్ట్రపతి పాకెట్ వీటోను వినియోగించటం.

## 6.10 సారాంశం :

భారతదేశంలో బ్రిటీష్ తరహా పార్లమెంటరీ వ్యవస్థ కొనసాగించడంవల్ల, రాష్ట్రపతి బ్రిటీష్ వ్యవస్థ లోగల రాజు లేదా రాణి స్థానాన్ని పొందారు. ఆయన పరిపాలనలో ఉత్సవవిగ్రహం వంటిది. ఆయన జాతికి ప్రతీక అయినా జాతిని పరిపాలించడు. ఆయన జాతి నిర్ణయాలను తెలియజేసే ఒక రబ్బరు ముద్ర వంటిదని డా.బి.ఆర్. అబేద్కర్ రాజ్యాంగ పరిషత్తు చర్చల్లో పేర్కొన్నారు. అయితే సర్వేపల్లి రాధకృష్ణన్, ఆయన పదవీ విరమణ సందర్భంగా మాట్లాడుతూ "రాష్ట్రపతి జాతి ప్రయోజనానికి, జాతి సమైక్యతకు ప్రతీక. రాష్ట్రపతి పదవి దేశ స్థిరత్వం, ప్రగతిపై చాల ప్రభావం చూపగలదు అని అన్నారు. ఈ అభిప్రాయం ప్రకారం రాష్ట్రపతి స్థానం మరియు అధికారాల ప్రాముఖ్యతను వెల్లడిస్తున్నాయి. అయితే 1976 లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రపతి అధికారాలు నామమాత్రంగా మరియు ప్రధనమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలి ఇచ్చిన సలహా మేరకు రాష్ట్రపతి తనవిధులను నిర్వర్తించాలి. అయితే 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా తనకు సలహా ఇచ్చిన మంత్రిమండలిని పునఃపరిశీలించమని రాష్ట్రపతి కోరవ -చ్చు, అయితే రెండవసారి మంత్రిమండలి సలహా ప్రకారం మాత్రమే చేయవలసి ఉంటుంది. విభిన్న సందర్భాలలో నిష్పాక్షికంగా వ్యవహరించేందుకు రాజ్యాంగాన్ని అనుసరించే లక్షణం రాష్ట్రపతికి ఉండాలి.

## 6.11 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. భారత రాష్ట్రపతి గురించి వివరణాత్మకంగా వివరించుము.
2. భారత రాష్ట్రపతి అధికార విధులను గురించి వివరించుము.
3. భారత రాష్ట్రపతులుగా పనిచేసిన వారి ప్రత్యేకతలను వివరించుము.

## 6.12 ఉపయుక్త గ్రంధాలు :


1. The constitution of India, ministry of law and Justice, Legislative, Department, Government of India, 2009.
2. Dr. B.R. Ambedkar, the constitution of India, Buddham publishers, Jaipur, 2019
3. Dr. B.R. Ambedkar, the constitution of India, Jain Book Agency, Delhi, 2021.
4. Dr. P.K. Agrawal, Dr. K.N. Chaturvedi, commentary on the constitution of India, Prabhat Prakashan, New Delhi, 2017.
5. Lokendra Malik & Anjum Hassan, selected Reflections on Indian constitutional law and Governance, Satyam Law International, Delhi, 2015.
6. Austin Granville, The Indian Constitution: Corner stone of A Nation, Oxford University Press, Oxford, 1999.
7. D. D. Basu, Introduction to the Constitution of India, New York, 2019.

# పాఠం – 7

# పార్లమెంటు కూర్పు, అధికారాలు మరియు విధులు, శాసన సభ సంఘాలు

**లక్ష్యము :**

భారత పార్లమెంటు నిర్మాణం, అధికార - విధుల గురించి వివరించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


7.1 పరిచయం

7.2 భారత రాజ్యాంగం - పార్లమెంటు

7.3 లోక్సభ - నిర్మాణం

7.3.1 లోక్సభ సభ్యుల ఎన్నిక - ప్రాతినిధ్యం

7.3.2 లోక్సభ సభ్యునిగా పోటిచేయటానికి అర్హతలు

7.3.3 పదవీకాలం

7.4 రాజ్యసభ నిర్మాణం - ఎన్నిక

7.4.1 రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావటానికి అర్హతలు

7.4.2 రాజ్యసభ పదవీకాలం

7.4.3 పార్లమెంటు సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారం రాజీనామా

7.5 పార్లమెంటు సభ్యుల జీతభత్యాలు

7.6 పార్లమెంటు సమావేశాలు

7.7 సభాధ్యక్షులు

7.8 పార్లమెంటు సచివాలయం

7.9 పార్లమెంటు సభ్యుల ప్రత్యేక హక్కులు

7.10 పార్లమెంటరీ కమిటీలు

7.10.1 స్థాయి కమీటీలు

7.10.2 తాత్కాలిక కమిటీలు

7.10.3 జాయింట్ పార్లమెంటరీ కమిటీలు

7.11 పార్లమెంటు అధికారాలు - విధులు

7.11.1 శాసన సంబంధమైన అధికారాలు

7.11.2 కార్యనిర్వాహక సంబంధమైన అధికారాలు - విధులు

7.11.3 ఆర్థిక సంబంధమైన అధికారాలు

7.11.4 న్యాయ సంబంధమైన అధికార విధులు

7.11.5 ఎన్నికల అధికార విధులు

7.11.6 రాజ్యాంగ సవరణాధికారం

7.11.6.1 సాధారణ మెజారిటి పద్ధతి

7.11.6.2 ప్రత్యేక మెజారిటి ద్వారా సవరించే అంశాలు

7.11.6.3 ప్రత్యేక మెజారిటి మరియు రాష్ట్రశాసనసభల ఆమోదం ద్వారా సవరించే అంశాలు

7.12 ఇతర అధికారాలు

7.13 సారాంశం

7.14 స్వీయ అంచనా ప్రశ్నలు

7.15 ఉపయుక్త గ్రంధాలు

## 7.1 పరిచయం :

ప్రతిదేశం కూడా చట్టాలను తయారు చేసుకోవటానికి ఒక అత్యున్నత సంస్థను ఏర్పాటు చేసుకోవటం జరుగుతుంది, దానినే పార్లమెంట్ అని పిలుస్తారు. ఈ పార్లమెంటును ఒక్కొక్క దేశంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. ఉదా:. బంగ్లాదేశ్ లో జాతీయసన్సద్ అని, బ్రహ్ఫోన్లో నేషనల్ అసెంబ్లీ అని, మయన్మార్లో అసెంబ్లీ ఆఫ్ యూనియన్ అని, భారతదేశంలో సన్సద్ అని, ఇండోనేషియాలో పిపుల్స్ కన్సలేటివ్ అసెంబ్లీ అని, సౌత్ కొరియాలో నెషనల్ అసెంబ్లీ అని, సింగపూర్, ఆల్జీరియా, ఆస్ట్రేలియా, కాంబోడియా, కజకిస్థాన్, మలేసియాలలో పార్లమెంట్ అని పిలుస్తారు. ఈ పార్లమెంట్ వ్యవస్థ, దేశంలో అభివృద్ధి, శాంతి, రక్షణ, న్యాయ, సంక్షేమం, హక్కులు, బాధ్యతలు, విధులు మరియు అనేక అంశాలను ప్రతిభింబిస్తూ ఉన్నత స్థానాన్ని ఆక్రమిస్తుంది.

## పార్లమెంటు ఆవిర్భావ చరిత్ర:

పార్లమెంటు అనే పదం "Parley" అనే ఫ్రెంచి పదం నుండి వచ్చింది. దీని అర్ధం "సమావేశం" భారతదేశంలో ఋగ్వేదకాలంలో 'సభ' లేదా 'సమితి' అని పిలిచేవారు. అయితే బ్రిటన్ పార్లమెంటరీ వ్యవస్థను, ఆధునిక పార్లమెంటరీ వ్యవస్థకు తల్లిగా వ్యవహరిస్తారు. బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో చార్టర్ చట్టం 1833 ద్వారా మొదటి సారిగా భారతదేశంలో శాసన అధికారాలను కల్పించారు. ఈ చట్టం ద్వారా శాసనాధికారాలు మరియు ప్రభుత్వ కార్యనిర్వహక అధికారాల మధ్య వ్యత్యాసాలను గుర్తించటం జరిగింది. చార్టంచట్టం 1853, 1861 కౌన్సిళ్ళ చట్టం ద్వారా భారత శాసనసభ వ్యవస్థలో ప్రధాన మార్పులను తీసుకువచ్చారు.

1892 చార్టర్ చట్టం ద్వారా ఎన్నికైన సభ్యులకు లెజిస్లేటివ్ కౌన్సిల్లో ప్రాధాన్యతను కల్పించారు. 1909 కౌన్సిల్ చట్టం ద్వారా లెజిస్లేటివ్ కౌన్సిల్లో సభ్యుల సంఖ్యను 60 కి పెంచటం జరిగింది. అయితే 1919 చట్టం ద్వారా మొదటిసారిగా కేంద్ర స్థాయిలో ద్విసభా పద్ధతిని ప్రవేశపెట్టారు. దిగువ సభని లెజి వ్ అసెంబ్లీగా, ఎగువ సభను కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ గా పిలిచేవారు. 1935 చట్టం ద్వారా ద్విసభా పద్ధతిని రాష్ట్రాలలో కూడా ప్రవేశ పెట్టడం జరిగింది.

భారత పార్లమెంటు భావన రూప శిల్పులు సర్ ఎడ్వర్డ్ లుటియన్స్ మరియు సర్ ఎడ్వర్డ్ బేకర్ పార్లమెంటును హిందీలో "సన సద్" అని పిలుస్తారు. గవర్నర్ జనరల్ లార్డ్ చేమ్స్ఫర్డ్ పార్లమెంటు భవనానికి 1921 లో నిర్మణ శంకుస్థాపన చేశారు. ఈ పార్లమెంటు భవనాన్ని 1927 జనవరి 18న గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. ఈ సందర్భంలో, 1946 డిసెంబర్ 9 నుండి జనవరి 1950 వరకు రాజ్యాంగ పరిషత్తు కేంద్ర శాసనసభగా పని చేసింది మరియు 1950 - 52 వరకు తాత్కాలి ్కలిక పార్లమెంటు గా వ్యవహరించింది. ఈ క్రమములో 1952 ఏప్రిల్ 17న మొట్ట మొదటి లోక్సభ మరియు 1952 ఏప్రిల్ 3న రాజ్యసభ ఏర్పాటు అయినది. మొట్ట మొదటి పార్లమెంటు సమావేశం 1952 మే 13 న జరిగింది. 13 మే 2012 నకు 60 సంవత్సరాలు పూర్తి చేసుకొని పార్లమెంటు వజ్రోత్సవాలను జరుపుకుంది.

## 7.2 భారత రాజ్యాంగం – పార్లమెంటు :

భారత రాజ్యాంగం ఐదవ భాగంలో, ప్రకరణలు 79 నుండి 122 వరకు పార్లమెంటు నిర్మాణం, అధికారాలు, విధులు మరియు శాసన ప్రక్రియ మొదలగు అంశాలను స్పష్టంగా నిర్వచించటం జరిగింది. ప్రకరణ 79 ప్రకారం, పార్లమెంటు అనగా రాష్ట్రపతి, లోకసభ, రాజ్యసభ. అయితే రాష్ట్రపతి పార్లమెంటులో అంతర్భాగమే కానీ సభ్యుడు కాదు. శాసన ప్రక్రియలో రాష్ట్రపతి పాత్రవలన, రాష్ట్రపతిని పార్లమెంటులో అంతర్భాగంగా పరిగణిస్తారు. రాష్ట్రపతి పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేయడం, సభను ఉద్దేశించి ప్రసంగించడం, బిల్లులకు ఆమోదం తెలపడం, లోక్సభ రద్దు, మొదలగు అంశాలన్నింటిలో రాష్ట్రపతి పాత్ర ముడిపడి ఉన్నది.

భారత పార్లమెంటులో రెండు సభలు ఉంటాయి.

1. లోక్సభ
2. రాజ్యసభ

### 7.3 లోక్‌సభ – నిర్మాణం :

లోక్‌సభ ఆంగ్లంలో "House of People" లేదా ప్రజల సభ అంటారు. రాజ్యాంగంలో 81వ ప్రకరణ ద్వారా లోక్సభ నిర్మాణము, ఎన్నిక మొదలైన విషయాలను వివరించటం జరిగింది. లోక్సభ గరిష్ఠ సభ్యుల సంఖ్య - 552 మరియు 81(12) ప్రకారం రాష్ట్రాలనుండి 530 సభ్యులకు మించకుండా ఎన్నికవుతారు. ప్రకరణ 81(1b) ప్రకారం కేంద్రపాలిత ప్రాంతాల నుండి 20 సభ్యులకు మించకుండ ఎన్నిక వుతారు. ప్రకరణ 331 ప్రకారం రాష్ట్రపతి ఇద్దరు ఆంగ్లో - ఇండియన్లను నామినేట్ చేస్తారు. అయితే ప్రస్తుతం 543 మంది సభ్యులు మాత్రమే సభలో ఉన్నారు. ఆంగ్లో-ఇండియన్లను నియమించే పద్ధతిని ప్రస్తుత కేంద్రప్రభుత్వం నిలిపివేసింది.

### 7.3.1 లోక్‌సభ సభ్యుల ఎన్నిక ప్రాతినిధ్యం :

లోక్‌సభ సభ్యులు ప్రజలచేత (ఓటర్లచేత) నేరుగా సార్వజనీన వయోజన ఓటుహక్కు ద్వారా నియోజకవర్గాల ప్రాతిపదికన ఎన్నుకోవటం జరుగుతుంది. రాష్ట్రాన్ని జనాభా ప్రాతిపదికన భౌగోళిక నియోజక వర్గంగా విభజిస్తారు. ఒక రాష్ట్రం నుండి ఎంతమంది లోక్సభ సభ్యులు ఎన్నిక కావాలి అన్నది ఆరాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. ఈ క్రమంలో ప్రతి జనాభా లెక్కల తర్వాత లోక్సభ స్థానాలను విభజించడం జరుగుతుంది. ఈ ప్రక్రియకు పార్లమెంటు డి-లిమిటేషన్ చట్టాలను రూపొందిస్తుంది. దీని కోసం డిలిమిటేషన్ కమిషన్ ను కూడా నియమిస్తుంది. ఇప్పటివరకు 1952, 1964, 1972 మరియు 2002 లో డిలిమిటేషన్ కమిషన్లను నియమించడం జరిగింది. అయితే 2003లో 87వ రాజ్యాంగ సవరణచేసి నియోజక వర్గాల పునర్విభజనకు 1991 జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేయాలని నిర్ణయించారు. అయితే నియోజక వర్గాలలోని ఓటర్ల సంఖ్యను హేతుబద్ధీకరించారు కాని నియోజక వర్గాల సంఖ్య పెరగలేదు.

లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ జారీ చేస్తుంది. 18 సంవత్సరాలు నిండిన భారతీయ పౌరులు రహస్య ఓటింగు పద్ధతిలో సభ్యులను ఎన్నుకుంటారు. ఎన్నికల చట్టాల నియమాల గురించి 1950, 1951 ప్రజాప్రాతనిధ్య చట్టాలను పార్లమెంటు రూపొందించింది. 1961లో ఎన్నికల నిర్వహణ చట్టాలను కూడా పార్లమెంటు రూపొందించింది. ప్రకరణ 330 ప్రకారం, లోక్సభలో ఎస్.సి., ఎస్.టి.లకు వారి జనాభా మేరకు కొన్ని స్థానాలు రిజర్వు చేయబడ్డాయి. ఈ ఏర్పాటు ప్రారంభం లో 10 సంవత్సరాలకు మాత్రమే ఉండేది. తరువాత దీనిని పొడిగించుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం లోక్సభలో ఎస్.సి. లకు 84 స్థానాలు మరియు ఎస్.టి. లకు 47 స్థానాలు రిజర్వుడు స్థానాలు ఉన్నాయి. ఈ రిజర్వుడు స్థానాలు ఆ రాష్ట్ర జనాభా ఆధారంగా నిర్ణయిస్తారు. అత్యధిక స్థానాలను కల్గి ఉన్న రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్ -80, మహారాష్ట్ర - 48, పశ్చిమబెంగాల్ - 42 మరియు అతి తక్కువ స్థానాలున్న రాష్ట్రాలు మిజోరాం, నాగాలాండ్ మరియు సిక్కిం ఒక లోక్సభ స్థానాన్ని కల్గి ఉన్నాయి. అత్యధిక లోక్సభ స్థానాల ను కల్గి ఉన్న ప్రాంతాలు ఢిల్లీ మరియు జమ్మూ & కాశ్మీరు మరియు దాద్రానగర్ హవేలి, అండమాన్, డామన్ డయ్యూ, చండీఘర్, పాండిచ్చేరి, లక్షద్వీప్ నుంచి ఒక్కొక్క సభ్యుడు ఎన్నిక అవుతారు.

### 7.3.2 లోక్‌సభ సభ్యునిగా పోటీ చేయటానికి అర్హతలు :

- ❖ భారతీయ పౌరులై ఉండాలి.
- ❖ 25 సంవత్సరాలు నిండి ఉండాలి.
- ❖ నేరారోపణ ఋజువై ఉండరాదు.
- ❖ ఆదాయం వచ్చే ప్రభుత్వ పదవిలో ఉండరాదు.
- ❖ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతుడై ఉండాలి.
- ❖ దివాళా తీసి ఉండరాదు.
- ❖ దేశంలో ఏదో ఒక నియోజక వర్గంలో ఓటరుగా నమోదు చేసుకోవాలి మరియు పోటీ చేసే అభ్యర్థి తన ఆస్తులను, అప్పులను, మరియు నేరచరిత్ర, కుటుంబ, వివాహ వివరాలు అఫిడవిట్ రూపం లో తప్పనిసరిగా తెలియజేయాలి. పోటీచేసే వ్యక్తి తన నామినేషన్ పత్రాలతో పాటు 25,000 రూపాయల ధరావత్తును ప్రభుత్వ ట్రెజరీ లేదా ఆర్.బి.ఐ. లో కాని చెల్లించాలి. ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులు 12,500 రూపాయలు చెల్లించాలి. ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951 ప్రకారం పోటీ చేసిన అభ్యర్థులకు పోలై చెల్లిన ఓట్లలో 1/6వ వంతు ఓట్లు రావాలి లేకపోతే వారు తమ డిపాజిట్లను కోల్పోతారు.

### 7.3.3 పదవీ కాలం :

ప్రకరణ 83(2) ప్రకారము, లోక్సభ సాధారణ కాలవ్యవధి 5 సంవత్సరాలు కల్గి ఉంటుంది. రాజకీయ అనిశ్చితి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రకరణ 85 ప్రకారం, 5 సంవత్సరాలకంటే ముందే లోక్సభను ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి రద్దుచేయవచ్చు. అయితే, జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు పదవీకాలాన్ని ఒక సంవత్సరము వరకు పొడిగించవచ్చు మరియు జాతీయ అత్యవసర పరిస్థితి రద్దయిన తరువాత ఆరు నెలలకంటే ఎక్కువ పొడిగించటానికి వీలులేదు.

### 7.4 రాజ్యసభ నిర్మాణం – ఎన్నిక :

దేశంలో 1919లో మొదటిసారిగా కేంద్ర ఎగువసభను ఏర్పాటు చేశారు. ఇది 1921 నుంచి అమలులోకి వచ్చింది. ఎగువసభకు రాజ్యసభ అని 1954, ఆగష్టు 23వ తేదీన నామకరణం చేశారు. ప్రకరణ ప్రకారం రాజ్యసభ నిర్మాణం ఉంటుంది మరియు గరిష్ఠంగా 250 మంది సభ్యులు ఈ సభలో ఉంటారు.

మొత్తం సభ్యులలో 238 మంది సభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో, రాష్ట్ర విధానసభకు ఎన్నికైన శాసన సభ్యులచేత పరోక్షంగా ఎన్నిక చేయబడతారు. మిగిలిన 12 మంది సభ్యులను రాష్ట్రపతి వివిధ రంగాలలో అనగా కళలు, సాహిత్యం, శాస్త్ర, సాంకేతిక, సంఘసేవలో నిష్ణాతులైన వారిని నామినేట్ చేస్తారు.

ఆయా రాష్ట్రాల జనాభా మేరకు రాజ్యసభ సభ్యుల సంఖ్య నిర్ణయించబడుతుంది. రాజ్యసభ సభ్యులను రాష్ట్ర విధాన సభలకు ఎన్నికైన సభ్యులు ఎన్నుకుంటారు. ఈ ఎన్నిక నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి లో ఒక ఓటు బదలాయింపు పద్ధతిలో ఎన్నిక జరుగుతుంది. ఇది ఒక విశిష్ఠమైన పద్ధతి. రాజ్యసభ సభ్యులు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. నియోజకవర్గాల ప్రాతిపదికన ఎన్నికలు ఉండవు. అందువల్ల, దీనిని రాష్ట్రాల మండలి అంటారు. ప్రస్తుతం రాజ్యసభలో 245 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో 225 మంది సభ్యులు రాష్ట్రాలనుండి, 8 మంది సభ్యులు కేంద్రపాలిత ప్రాంతాలనుండి ఎన్నికవుతారు. అత్యధిక స్థానాలు ఉన్న రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్-31, మహారాష్ట్ర - 19, తమిళనాడు-18, పశ్చిమబెంగాల్-16, బీహార్-16 కర్ణాటక-12, ఆంధ్రప్రదేశ్-11, మధ్యప్రదేశ్-11, గుజరాత్-11, అలాగే ఒకే ఒక్క సభ్యుడు ఉన్న రాష్ట్రాలు - గోవా, మేఘాలయ, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మిజోరాం, నాగాలాండ్, తెలంగాణ, అస్సాం, పంజాబ్లు 7 స్థానాలు ఉన్నాయి. కేంద్రపాలిత ప్రాంతాలైన పాండిచ్చేరి-1, ఢిల్లీ-3, జమ్మూ & కాశ్మీర్-4 స్థానాలు ఉన్నాయి.

### 7.4.1 రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావటానికి అర్హతలు :

- భారతీయ పౌరులై ఉండాలి.
- 30 సంవత్సరాలు నిండినవారై ఉండాలి.
- లోక్సభ సభ్యులతో సమానంగా ఇతర షరతులు ఉంటాయి.
- పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కూడా ఉండాలి.

గతంలో రాజ్యసభకు పోటీచేసే అభ్యర్థి ఏ రాష్ట్రం నుండి పోటీచేస్తున్నాడో ఆ రాష్ట్రములో ఓటరై ఉండాలి అనే షరతు ఉంది. కానీ ప్రజాప్రాతినిధ్య చట్టం-1951ను 2003లో సవరించి దేశంలో ఎక్కడ ఓటరై ఉన్నా పోటీకి అర్హుడుగా పరిగణిస్తూ చట్టం చేశారు.

### 7.4.2 రాజ్యసభ పదవీకాలం :

రాజ్యసభ శాశ్వత సభ మరియు లోక్సభలాగా రద్దుకాదు. ఈ సభ సభ్యుల పదవీకాలం 6 సంవత్సరాలు. అయితే ప్రతి రెండు సంవత్సరాలకు 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు. ఇది నిరంతరము కొనసాగటం వలన దీనిని నిరంతర సభ లేక శాశ్వత సభ అని అంటారు.

### 7.4.3 పార్లమెంటు సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారం-రాజీనామా :

పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైనవారు రాష్ట్రపతి లేదా అతనిచేత నియమించబడిన అధికారి సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం ప్రకరణ 99 ప్రకారం చేయిస్తారు. దీని గురించి మూడో షెడ్యూల్లో ప్రస్తావించారు. పదవీ ప్రమాణ స్వీకారం చేయకుండా సభకార్యక్రమాలలో పాల్గొనలేరు. అలాగే ప్రకరణ 101(3)(b) ప్రకారం పార్లమెంటు సభ్యులు నిర్ణీత ప్రొఫార్మాలో తమ రాజీనామా పత్రాన్ని సమర్పించాలి. సభాధ్యక్షుడ్ని సంబోధిస్తూ రాజీనామా చేయాలి.

సభాధ్యక్షుడు, సభ్యుడు స్వచ్ఛందంగా రాజీనామా చేసి నప్పుడు దానిన్ని దృవీకరించుకున్న తరువాత మాత్రమే ఆమోదించాలి. ఈక్రమాన్ని 1974 లో 33వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.

### 7.5 పార్లమెంటు సభ్యుల జీతభత్యాలు :

పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులకు జీతభత్యాలను 1954 లో మొదటి సారిగా, తిరిగి 2010 ఆగష్టులో కొత్త చట్టం ద్వారా నిర్ణయించింది, 2019లో పార్లమెంటు చేసిన చట్టం ప్రకారం పార్లమెంటు సభ్యుడు నెలకు వేతనంగా 1,00,000 పొందుచున్నారు. నియోజక వర్గ అలవెన్సు నెలకు - 70,000, ఆఫీసుఖర్చులకు - 60,000, సెక్రటేరియట్ అలవెన్సు - 40,000 మరియి దినసరి అలవెన్సు - 2000 పొందుచున్నారు. అంతేకాకుండ, ఉచిత రవాణా మరియు వైద్య ఖర్చులు మరియు ఉచిత నివాసం మొదలగు సౌకర్యాలు కూడా పొందుతున్నారు. పదవీ విరమణ తరువాత నెలకు 25,000 రూపాయల పెన్షన్ లభిస్తుంది. రెండు సార్లు ఎన్నికైతే అదనంగా ప్రతినెలకు 2000 ఇవ్వటం జరుగుతుంది.

### 7.6 పార్లమెంటు సమావేశాలు :

ప్రకరణ 85 ప్రకారం, పార్లమెంటు సంవత్సరానికి రెండు సార్లు సమావేశం కావాలి. సమావేశాల మధ్యకాలం ఆరు నెలలకు మించకూడదు. గరిష్ఠ సమావేశాల పైన పరిమితి లేదు. అవసరం అయినప్పుడు, ప్రత్యేక పరిస్థితుల్లో మరికొన్ని సమావేశాలు నిర్వహించవచ్చు. పార్లమెంటు సమావేశాలు ఢిల్లీతో పాటురాష్ట్రపతి నిర్ణయించిన ఇతర ప్రాంతాలలో కూడా జరపవచ్చు. ప్రస్తుతం పార్లమెంటు అనవాయితీగా మూడుసార్లు సమావేశాలను నిర్వహిస్తుంది. అవి

- బడ్జెట్ సమావేశాలు - ఫిబ్రవరి - ఏప్రిల్
- వర్షాకాల సమావేశాలు - జులై - ఆగష్టు
- శీతాకాల సమావేశాలు - నవంబరు - డిశంబరు

అయితే ప్రతి సమావేశము ఎన్ని రోజులు నిర్వహిస్తారు అనే అంశంపైన నిర్దిష్ట నియమంలేదు. ఈ మూడు

సమావేశాలు కలిపి సుమారుగా 90 రోజుల నుండి 110 రోజుల వరుకు ఉంటుంది.

### 7.7 సభాధ్యక్షులు :

పార్లమెంటు ప్రతి సభలోను, సభాధ్యక్షులు, ఉపసభాధ్యక్షులు ఉంటారు. లోక్సభలో స్పీకరు మరియు డిప్యూటీ స్పీకరు ఉంటారు. రాజ్యసభలో ఛైర్మన్ మరియు డిప్యూటీ ఛైర్మన్ పదవులుంటాయి. వీరు ఆయా సభలకు అధ్యక్షత వహించి, సభ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది.

### 7.8 పార్లమెంటు సచివాలయం :

ప్రకరణ 98 ప్రకారం, పార్లమెంటులో లోక్సభ, రాజ్యసభలకు ప్రత్యేక సచివాలయ సిబ్బంది ఉంటారు. లోక్సభ కార్యదర్శిని లోక్సభ సెక్రటరీ జనరల్ అని, రాజ్యసభ కార్యదర్శిని రాజ్యసభ సెక్రటరీ జనరల్ అని అంటారు. వీరు సభ కార్యక్రమాలను క్రమంగా నడిపించటానికి బాధ్యత వహిస్తారు.

### 7.9 పార్లమెంటు సభ్యుల ప్రత్యేక హక్కులు :

శాసన పరిభాషలో స్వాధికారం అనగా, పార్లమెంటు ఉభయసభలు మరియు దాని కమిటీలు తమ విధులను సమర్థవంతంగా వినియోగించటానికి అవసరమైన ప్రత్యేకహక్కులు మరియు సదుపాయాలు. ఈ హక్కులు అధికార హోదాలో పనిచేస్తున్నప్పుడు మాత్రమే వర్తిస్తాయి. ఈ హక్కుల ప్రధాన ఉద్దేశ్యం సభ్యుల హోదాను, సభ్యుల స్వేచ్ఛను పరిరక్షించడం. భారత రాజ్యాంగంలోని ప్రకరణ 105 పార్లమెంటు సభ్యుల ప్రత్యేక హక్కులను వివరిస్తాయి.

ఈ హక్కులు రెండు రకాలుగా ఉంటాయి.

- సభ్యులు వ్యక్తిగతంగా అనుభవించే విశేషహక్కులు
- సభాముఖంగా ఉమ్మడిగా అనుభవించే విశేష హక్కులు

## 7.10 పార్లమెంటరీ కమిటీలు :

భారత రాజ్యాంగంలో పార్లమెంటు కమిటీలకు సంబంధించి ప్రత్యేక నిబంధనలను ఏర్పరచలేదు.

కానీ ప్రకరణ 88 మరియు 105లో వీటి పరోక్ష ప్రస్తావన ఉంది. శాసనాలను రూపొందించటం, విత్తపాలన పరిపాలనను పర్యవేక్షించడం పార్లమెంటరీ వ్యవస్థలో ముఖ్య విధి. ప్రభుత్వ వ్యయ పరిణామం, సాంకేతికం అవుతున్న పాలనా ప్రక్రియ, ప్రభుత్వ కార్యకలాపాలు మొదలగు అంశాలన్నీ పార్లమెంటు విలువైన కాలముపై వత్తిడి తెస్తున్నాయి. ఈ కమిటీలు సభాధ్యక్షులచేత ఎంపిక చేయబడతాయి లేదా సభచేత ఎన్నుకోబడతాయి. ప్రతి కమిటి ఒక అధ్యక్షుడ్ని కలిగి ఉంటుంది. ఈ కమిటీలు రిపోర్టును ఛైర్మన్ లేదా స్పీకరుకుసమర్పిస్తుంది. లోక్‌సభ లేక రాజ్యసభ సమకూర్చిన కార్యాలయాన్ని వినియోగించుకుంటారు. ఈ కమిటీల కూర్పు ఆయా పార్టీల సంఖ్యా బలానికి అనుగుణంగా నైష్పతిక ప్రాతినిధ్య పద్ధతిలో ఉంటుంది. కమిటీలో మొత్తం సభ్యులలో 1/3 వంతును కోరంగా పరిగణిస్తారు. పార్లమెంటు కమిటీలు తమకు సహాయపడటానికి కొన్ని ఉపకమిటీలను నియమించుకోవచ్చు.

పార్లమెంటు కమిటీలు రెండు రకాలుగా ఉంటాయి.

అవి

- స్థాయి కమిటీలు
- తాత్కాలిక

### 7.10.1 స్థాయి కమిటీలు :

ప్రతి సంవత్సరం లేదా సమయానుకూలంగ ఆయా సభలచేత ఎన్నుకోబడతాయి. ఇవి నిరంతరం పనిచేస్తాయి. కాని సభ్యులు మారుతుంటారు. ఈ కమిటీలో లోక్‌సభ, రాజ్యసభల నిష్పత్తి 2:1 లో ఉంటుంది. ఈ స్థాయీ కమిటీలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

- సాధారణ కమిటీలు
- ఆర్థిక కమిటీలు.

సాధారణ కమిటీలు ఆర్థికేతర విషయాలను పరిశీలిస్తాయి. ఆర్థిక కమిటీలు ఆర్థిక విషయాలను మాత్రమే పరిశీలిస్తాయి. ఆర్థిక కమిటీలకు ఉదాహరణ: ప్రభుత్వ ఖాతాల కమిటీ, అంచనాల కమిటీ మరియు ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ. సాధారణ కమిటీలు అనగా - సభా వ్యవహారాల సలహా కమిటీ, విజ్ఞాపన కమిటీ, సభాహక్కుల కమిటీ, ప్రభుత్వ హామీల కమిటీ, దత్తశాసనాల కమిటీ, ప్రవేటు మెంబరు బిల్లుల కమిటీ, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ సంఘం, జనరల్ పర్పస్ కమిటీ, రూల్స్ కమిటీ, మహిళా సాధికారిక కమిటీ, ఎథిక్స్ కమిటీ సభ్యుల గైర్హాజరు కమిటీ, సభ్యుల జీతభత్యాల పై కమిటీ, లైబ్రరీ కమిటీ, అధికార భాషలపై కమిటీ, లాభదాయక పదవుల కమిటీ, డిపార్ట్మెంటల్ స్టాండింగ్ కమిటీలు మరియు సంప్రదింపుల కమిటీ.

### 7.10.2 తాత్కాలిక కమిటీలు :

పార్లమెంటు తన పనిని సులభతరం చేసుకోవటానికి సమయభావాన్ని ఉపయోగించుకోవటానికి మరియు కొన్ని ప్రత్యేక పరిస్థితులలో తాత్కాలిక కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఇవి వాటి పనిని పూర్తిచేసిన తరువాత రద్దు అవుతాయి. అందువల్ల వీటిని తాత్కాలిక కమిటీలు అంటారు.

### 7.10.3 జాయింట్ పార్లమెంటరీ కమిటీలు :

ప్రభుత్వ అవినీతి, ప్రజా సంబంధమైన సమకాలీన సమస్యలపైన, కుంభకోణాలపైన విచారించేందుకు పార్లమెంటు ఉభయసభ సభ్యులతో కూడిన సంయుక్త కమిటీలను ఏర్పాటుచేస్తుంది. ఈ విచా రణా విషయాల పైన నివేదిక ఇవ్వగానే ఈ కమిటీలు రద్దు అవుతాయి. జాయింట్ పార్లమెంటరీ కమిటీల ప్రస్తావన రాజ్యాంగంలో లేదు. అయితే లోక్‌సభ, రాజ్యసభ ఛైర్మన్ల పరస్పర అవగాహన ద్వారా గానీ, ఉభయసభల తీర్మానాల ద్వారా గాని ఈ కమిటీలను ఏర్పాటు చేయవచ్చు. అధికార పక్ష సభ్యునికి అధ్యక్ష బాధ్యతలను అప్పగించటం ఆనవాయితీ మరియు ఈ కమిటీలలో 15-30 మందిని సభ్యులుగా తీసుకోవచ్చు. ఇప్పటి వరకు వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలకు ఉదాహరణ - బోఫోర్స్ కుంభ కోణం, స్టాక్మర్కెట్ కుంభకోణం, కేతన్ పరేఖ్ కుంభకోణం, శీతల పానీయాల్లో పురుగుమందులు, 2జి స్పెక్ట్రమ్ కుంభకోణం. ఈ పార్లమెంటు కమిటీలు వివిధ ప్రభుత్వ శాఖలు పనిచేసే విధానాన్ని నిరంతరం సమీక్షిస్తూ, పరిపాలన యంత్రాంగము సమర్థవంతంగా పనిచేయడానికి దోహదం చేస్తున్నాయి. ఈ

కమిటీలు భారత రాజకీయ వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈ కమిటీలు తమ విధులను సరిగ్గా నిర్వహించలేకపోతున్నాయనే ఆరోపణ ఉంది. పార్లమెంటుకు తగిన సమయం లేకపోవడం, ఆర్డినెన్సులు పెరగడం, దత్తశాసనాలు, సమర్ధవంతమైన ప్రతిపక్షం లేకపోవడం, బడ్జెట్టులో ఇమిడి ఉన్న క్లిష్టతర ప్రక్రియ, మొదలగు కారణాల వల్ల వీటి పనితీరుపై ప్రభావాన్ని చూపుతున్నాయి.

### 7.11 పార్లమెంటు అధికారాలు – విధులు :

రాజ్యాంగంలోని ప్రకరణలు పార్లమెంటు స్వయంగా గానీ, ఇతర ప్రభుత్వ అంగాలతోగానీ, విస్తృతమైన అధికార విధులను నిర్వహిస్తుంది. అలాగే పార్లమెంటుకు రాజ్యాంగపరంగా విశేషమైన అధికార, విధులు ఉన్నాయి. వీటిని ఈ క్రింద పేర్కొనటం జరిగింది.

### 7.11.1 శాసన సంబంధమైన అధికారాలు :

శాసనాలను రూపొందించటం మరియు సవరించటం పార్లమెంటు యొక్క ముఖ్యమైన శాసన అధికారం. రాజ్యాంగంలోని కేంద్రజాబితాలోని 99 అంశాలు, ఉమ్మడి జాబితాలోని 52 అంశాలు అలాగే అవశిష్ట అంశాల పైన పార్లమెంటు చట్టాలను రూపొందిస్తుంది మరియు చేసిన చట్టాలను కాలానుగుణంగా మార్పులు, చేర్పులు చేస్తూ సవరించటం. అయితే కొన్ని అత్యవసర పరిస్థితులలో లేక ప్రత్యేక పరిస్థితులలో రాష్ట్రజాబితాలోని అంశాలపైన కూడా చట్టాలను చేయవచ్చు. పార్లమెంటు చేసే చట్టాలు దేశం మొత్తానికి వర్తిస్తాయి. దేశ రక్షణ, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చట్టాలను రూపొందించటం జరుగుతుంది. వాటితో పాటుగా అనేక అంశాలపైన చట్టాలను రూపొందించటం జరుగుతుంది. ఉదాహరణకు ప్రకరణ 2-3 ప్రకారం కొత్త రాష్ట్రాలను కలపటం, ఏర్పాటుచేయడం. ప్రకరణ 11 ప్రకారం, పౌరసత్వానికి సంబంధించి, ప్రకరణ 16(3) ప్రకారం కేంద్ర, రాష్ట్రప్రభుత్వంలోని, కేంద్రపాలిత ప్రాంతాలలోని కొన్ని తర గతుల ఉద్యోగాలలో నివాస, అర్హతల విషయాలు, ప్రకరణ 33 ప్రకారం సైనికులు, ప్రభుత్వోద్యోగుల ప్రాథమిక హక్కులపై పరిమితులు, ప్రకరణ 71 ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల నియమాలు, ప్రకరణ 83(2) ప్రకారం లోక్సభ కాలపరిమితి పెంపు, ప్రకరణ 123 ప్రకారం రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సులను శాసన రూపంలో ఆమోదించటం, ప్రకరణ 169(1) ప్రకారం రాష్ట్ర విధానమండలి రద్దు లేదా ఏర్పాటు, ప్రకరణ 280(1) ప్రకారం ఆర్థికసంఘం వ్యవహారాలు, ప్రకరణ 312 ప్రకారం అఖిలభారత సర్వీసులు ఏర్పాటుకు సంబంధించి చట్టాలను రూపొందిస్తుంది. అలాగే కొన్ని ప్రత్యేక పరిస్థితులలో పార్లమెంటు చట్టాలను రూపొందిస్తుంది. ఉదాహరణకు- ప్రకరణ 249 ప్రకారం జాతీయ ప్రాముఖ్యత దృష్ట్యా రాజ్యసభ ఒక ప్రత్యేక తీర్మానం చేసినట్లయితే, దాని ప్రకారం రాష్ట్ర జాబితాలోని అంశాలపై పార్లమెంటు చట్టాలు చేస్తుంది. ప్రకరణ 252 ప్రకారం రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలుకోరినప్పుడు, ప్రకరణ 253 ప్రకారం అంతర్జాతీయ ఒప్పందాల అమలుకోసం, ప్రకరణ 352 ప్రకారం

జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న సందర్భంలో, ప్రకరణ 356 ప్రకారం రాష్ట్రాలలో, రాష్ట్రపతి పాలన అమలులో ఉన్నప్పుడు పార్లమెంటు శాసనాల అధికారాల క్రింద చట్టాలను చేస్తుంది.

### 7.11.2 కార్యనిర్వాహక సంబంధమైన అధికారాలు – విధులు :

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన శాఖ కార్యనిర్వాహక వర్గంపైన ప్రత్యక్ష నియంత్రణ కలిగి ఉంటుంది. సభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు, ప్రవేశపెట్టే వాయిదా తీర్మానాలకు, అవిశ్వాస తీర్మానాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. లోక్సభకు ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి సంయుక్తంగ భాధ్యత వహిస్తారు. లోక్సభ ప్రభుత్వంలో వివిధ రూపాలలో తన ప్రభావాన్ని చూపిస్తుంది. ఉదాహరణకు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని నిరాకరించడం, ద్రవ్యబిల్లులలను తిరస్కరించడం, కోత తీర్మానమును ఆమోదించడం, వాయిదా తీర్మానాన్ని, అభిశంసన తీర్మానాన్ని ఆమోదించటం ద్వారా తన నియంత్రణను కార్యనిర్వహక వర్గంపై పార్లమెంటు కలిగి ఉంటుంది.

### 7.11.3 ఆర్థిక సంబంధమైన అధికారాలు :

దేశ నిర్మాణం, అభివృద్ధి అన్ని అంశాలు ఆర్థిక వనరులపైన ఆధారపడి ఉంటాయి. భారత ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం ప్రకారం శాసనసభ అనుమతిలేనిదే పన్నులు విధించరాదు, మార్చరాదు మరియు తగ్గించరాదు. భారత రాజ్యాంగంలో 12వ భాగంలోని 264 నుండి 300 వరకు గల ప్రకరణలను అనుసరించి కేంద్రంలోని ఆర్థికవనరులపై పార్లమెంటుకు ఆధిపత్యం ఉంటుంది. పార్లమెంటు ఆర్థిక అధికారాలద్వారా బడ్జెట్టు ఆమోదించడం, కేంద్ర ఆగంతుక నిధి ఖర్చులపై నియంత్రణ కలిగి ఉండటం, పన్నులు విధింపు, తగ్గింపు, తొలగింపు

మార్పుచేసే అధికారం, పబ్లిక్ అకౌంట్స్ కమిటి, ఎస్టిమెట్స్ కమిటి రిపోర్టులను పరిశీలించడం మరియు ప్రభుత్వ ఋణాలపై పరిమితిని విధించడం.

### 7.11.4 న్యాయ సంబంధమైన అధికార విధులు :

భారత పార్లమెంటుకు న్యాయసంబంధమైన అధికారాలు కూడా ఉన్నాయి. శాసనసభ హక్కులకు భంగం కల్గించేవారిని శిక్షించే అధికారం, మహాభియోగ తీర్మానం ద్వారా రాష్ట్రపతిని తొలగించడం, ఉపరాష్ట్రపతిని తొలగించటం, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులను, ప్రధాన ఎన్నికల కమీషనరు, రాష్ట్రఎన్నికల కమీషనరు, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ను తొలగించే అధికారం ఉంది.

### 7.11.5 ఎన్నికల అధికార విధులు :

పార్లమెంటు కొన్ని పదవులను ఎన్నికల ద్వారా నియమించటం జరుగుతుంది. పార్లమెంటులోని సభ్యులు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, స్పీకరు, డిప్యూటీ స్పీకరు, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్లను ఎన్నిక ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది.

### 7.11.6 రాజ్యాంగ సవరణాధికారం :

ప్రకరణ 368 ప్రకారం, పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉంది. రాజ్యాంగం ఏ దేశ పరిపాలనకు అయినా మూలస్థంభం మరియు సర్వోన్నతమైనది. ఏ దేశ రాజ్యాంగం అయినా దాన్ని రచించే సమయంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా సమకూర్చుతారు. అయితే కాలక్రమంలో దేశంలో మార్పు చెందుతున్నప్పుడు ఎదురయ్యే సమస్యలు, సవాళ్ళకు అనుగుణంగా దాన్ని సవరించవలసిన అవసరం ఉంది. అందువల్ల, ముందుచూపుతో భారతరాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ సవరణ విధానాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారు. ఈ సవరించే విధానాన్ని దక్షిణాఫ్రికా రాజ్యాంగం నుండి గ్రహించటం జరిగింది. భారత రాజ్యాంగాన్ని పార్లమెంటు మూడు ప్రత్యేక సవరణ పద్ధతుల ద్వారా చేస్తుంది.

అవి:

- ❖ సాధారణ మెజారిటి ద్వారా జరిగే సవరణ పద్ధతి
- ❖ ప్రత్యేక మెజారిటీ ద్వారా జరిగే సవరణ పద్ధతి
- ❖ ప్రత్యేక మెజారిటీ మరియు సగానికంటే ఎక్కువ రాష్ట్ర శాసన సభల ఆమోదం ద్వారా జరిగే సవరణ పద్ధతి.

#### 7.11.6.1 సాధారణ మెజారిటీ పద్ధతి :

సాధారణ మెజారిటీ ద్వారా కొన్ని ప్రకరణలను పార్లమెంటు సవరిస్తుంది. ఈ పద్ధతి ప్రకారం సాధారణ చట్టాన్ని ఏ విధంగా పార్లమెంటు సవరిస్తుందో అదే పద్ధతిలో రాజ్యాంగంలోని కొన్ని ప్రకరణలు సవరించబడ్డతాయి. సాధారణ మెజారిటీ గురించి 368 ప్రకరణలో ప్రస్తావించబడలేదు. సాధారణ మెజారిటీ అనగా, హాజరై ఓటు వేసిన వారిలో సగాని కంటే ఎక్కువ ఉండాలి. ఈ సాధారణ పద్ధతి ద్వారా సవరించే అంశాలు - రాష్ట్ర సరిహద్దులు మార్పు, రాష్ట్రాల పేర్లు మార్పు, కొత్తరాష్ట్రాలు ఏర్పాటు చేయడం, విధాన పరిషత్ ఏర్పాటు మరియు రద్దు, పార్లమెంటులో కోరం, పౌరసత్వంలో మార్పులు, సుప్రీంకోర్టు పరిధికి సంబంధించిన అంశాలు, పార్లమెంటులో ఉపయోగించే భాష, అధికార భాషల వాడకం, పార్లమెంటులో శాసన నిర్మాణ ప్రక్రియలు, శాసన సభ్యుల సాధికారాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలన మరియు రెండవ షెడ్యూల్లో పేర్కొనబడిన రాజ్యాంగ పదవుల జీతభత్యాల వంటివి.

#### 7.11.6.2 ప్రత్యేక మెజారిటీ ద్వారా సవరించే అంశాలు :

ఈ పద్ధతిని ప్రకరణ 368 వివరిస్తుంది. రాజ్యాంగంలో అత్యధిక భాగాలు ఈ పద్ధతి ద్వారానే సవరించబడతాయి. పార్లమెంటు ఉభయ సభలలో హాజరై ఓటువేసిన వారిలో 2/3వ వంతు మెజారిటీ సభ్యులు ఆమోదించాలి. ఇది మొత్తం సభ్యులలో సగానికంటే తగ్గకూడదు. ఈ పద్ధతిలో సవరించే అంశాలు - ప్రాథమిక హక్కులు, నిర్దేశిక నియమాలు, అలాగే మొదటి మరియు మూడవ పద్ధతిలో పేర్కొనబడని అంశాలు.

### 7.11.6.3 ప్రత్యేక మెజారిటీ మరియు రాష్ట్ర శాసన సభల ఆమోదం ద్వారా సవరించే అంశాలు :

ఈ పద్ధతి ప్రకారం, పార్లమెంటు ప్రత్యేక మెజారిటీతో ఆమోదించిన తరువాత, ఆ రాజ్యాంగ సవరణ బిల్లును సగానికి తగ్గకుండా రాష్ట్రశాసన సభలు సాధారణ మెజారిటీతో ఆమోదించాల్సి ఉంటుంది . రాష్ట్రపతి నిర్ణయించిన గడువు లోపల దేశంలోని రాష్ట్రశాసనసభలు తన అభిప్రాయాన్ని చెప్పాలి. ఈ పద్ధతిలో సవరించబడే అంశాలు రాష్ట్రపతి ఎన్నిక విధానం, కేంద్ర కార్యనిర్వాహక పరిధిని విస్తృత పరచటం, రాష్ట్రకార్యనిర్వాహక పరిధి విస్తృతపరచటం, రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం, కేంద్ర -రాష్ట్రాల మధ్య శాసనపరమైన అధికారాల విభజన 7వ షెడ్యూల్లో పేర్కొనబడిన అంశాలు, సుప్రీంకోర్టు, హైకోర్టుకు సంబంధించిన అంశాలు, రాజ్యాంగ సవరణ పద్ధతి వంటి అంశాలు.

### 7.12 ఇతర అధికారాలు :

దేశంలో అత్యున్నతమైన చర్చావేదిక భారత పార్లమెంటు. అంతర్జాతీయ, జాతీయ అంశాలను విశ్లేషించి చర్చిస్తుంది. అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ఆమోదిస్తుంది. కొత్త హైకోర్టులను ఏర్పాటు చేస్తుంది మరియు సుప్రీంకోర్టు, హైకోర్టు యొక్క పరిధులను నియంత్రిస్తుంది.

### 7.13 సారాంశం :

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కల్గిన దేశం భారతదేశం. మనదేశ పార్లమెంటరీ వ్యవస్థకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. దేశ అభివృద్ధికి, సుపరిపాలనకు, కేంద్ర పార్లమెంటు శాసనాలు చాలా ముఖ్యం. దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని కాపాడటంలో పార్లమెంటు పాత్ర ముఖ్యమైనది. మారుతున్న దేశ పరిస్థితులలో, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని అన్ని వర్గాలకు అందించేల కృషిచేయటం జరుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో, పార్లమెంటు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించవలసి ఉన్నది. పార్లమెంటు శాసనాలను రూపొందించటమే కాకుండా, కార్యనిర్వాహక వర్గం సమర్థవంతంగా పని చేసేలా వ్యవహరిస్తుంది. దేశ అత్యున్నత న్యాయస్థానాలను నియంత్రించి సమర్థవంతంగా పనిచేసేలా చేస్తుంది. దేశ అత్యున్నత పదవులైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్లను రాజ్యసభ డిప్యూటీ స్పీకర్లను ఎన్నుకుంటుంది. కాలానుగుణంగా జరిగే మార్పులకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలను చేస్తుంది. జాతీయ, అంతర్జాతీయ విషయాలను చర్చిస్తుంది.

### 7.14 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. భారత పార్లమెంటు గురించి వివరణాత్మకంగా వివరించుము.
2. భారత పార్లమెంటు అధికార, విధులను వివరించుము.

### 7.15 ఉపయుక్త గ్రంథాలు :


1. The constitution of India, ministry of law and Justice, Legislative, Department, Government of India, 2009.
2. Dr. B.R. Ambedkar, the constitution of India, Buddham publishers, Jaipur, 2019
3. Dr. B.R. Ambedkar, the constitution of India, Jain Book Agency, Delhi, 2021.
4. Dr. P.K. Agrawal, Dr. K.N. Chaturvedi, commentary on the constitution of India, Prabhat Prakashan, New Delhi, 2017.
5. Lokendra Malik & Anjum Hassan, selected Reflections on Indian constitutional law and overnance, Satyam Law International, Delhi, 2015.
6. Austin Granville, The Indian Constitution: Corner stone of A Nation, Oxford University Press, Oxford, 1999.
7. D. D. Basu, Introduction to the Constitution of India, New York, 2019.

# పాఠం – 8

# ప్రధాన మంత్రి - మంత్రుల మండలి అధికారాలు మరియు విధులు.

**లక్ష్యము :**

భారత ప్రధానమంత్రి రాజ్యాంగ స్థానాన్ని, అధికార విధులను, ఆధునిక కాలంలో ప్రధాని పదవి ప్రాబల్యాన్ని వివరించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


8.1 పరిచయం

8.2 ప్రధానమంత్రి రాజ్యాంగ ప్రస్థావన

8.3 ప్రధానమంత్రి అర్హతలు

8.4 పదవీ ప్రమాణస్వీకారం

8.5 ప్రధాని పదవీకాలం

8.6 ప్రధాని జీతభత్యాలు

8.7 ప్రధానమంత్రి అధికార – విధులు

8.8 ప్రధానమంత్రి – మంత్రిమండలి

8.9 లోక్‌సభ నాయకుడు

8.10 భారత దేశ పరిపాలన సమన్వయకర్త

8.11 ప్రధానమంత్రి - అంతర్జాతీయ వ్యవహారాలు

8.12 ఇతర అధికారాలు

8.13 ప్రధానమంత్రి పాత్రపైన ప్రముఖుల అభిప్రాయాలు

8.14 ప్రధానమంత్రి ప్రాబల్యం పెరగటానికి కారణాలు

8.15 ప్రధానమంత్రి కార్యాలయం

8.16 ఇప్పటి వరకు భారతదేశ ప్రధానులుగా పనిచేసిన వారు - వారి ప్రత్యేకతలు

8.17 సారాంశం

8.18 స్వీయ అంచనా ప్రశ్నలు

8.19 ఉపయుక్త గ్రంథాలు


## 8.1 పరిచయం :

పార్లమెంటరీ వ్యవస్థ ముఖ్య లక్షణం రెండు రకాలైన అధిపతులు కల్గి ఉండటం. రాజ్యాంగపరంగా రాష్ట్రపతి నామమాత్ర అధికారాన్ని కలిగి ఉంటే, ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలి అన్ని అధికారాలను చెలాయిస్తుంది. భారతదేశంలో బ్రిటీష్ తరహ పార్లమెంటరీ వ్యవస్థ ఉంది. దినినే "వెస్ట్ మినిస్టర్" పద్ధతి అని కూడా అంటారు.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వానికి పుట్టినిల్లు అయిన బ్రిటన్ భారతదేశాన్ని పరిపాలించిన కాలంలో పార్లమెంటరీ తరహా పద్ధతు లను ప్రవేశపెట్టడం జరిగింది. బ్రిటీష్ ప్రభుత్వ పరిపాలనా కాలంలో ప్రవేశ పెట్టిన శాసన, కార్యనిర్వహక చట్టాలు మనదేశంలో బలమైన పార్లమెంటరీ తరహా విధానానికి పునాదులు వేశాయి. భారత జాతీయ నాయకులు మరియు రాజ్యాంగ రూపకల్పన లో కీలక పాత్ర పోషించిన జవహర్లాల్ నెహ్రూ, బాబూ రాజేంద్ర ప్రసాద్, సర్దార్ వల్లభాయి పటేల్, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ మరియు డా. బి. ఆర్. అంబేద్కర్ వంటి నాయకులు మన దేశానికి పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని అనుసరిం -చాలని కోరటంతో భారత రాజ్యాంగ పరిషత్ ఈ విధానాన్ని ఆమోదించింది.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం ప్రకారం, దేశానికి ఇద్దరు అధిపతులను ఏర్పాటు చేసుకోవడం. బ్రిటన్ దేశం లో మాదిరిగానే మన దేశంలో కూడా భారత రాష్ట్రపతి దేశాధిపతిగా డీ-జ్యూరీ సార్వభౌమాధికారి అనగా నామమాత్రమైనా సార్వభౌమాధికారిగా వ్యవహరిస్తుండగా, ప్రధానమంత్రి అధ్యక్షతన ఉండే మంత్రి మండలి డీఫ్యాక్టో అనగా వాస్తవమైన సారభౌమాధికారిగా వ్యవహరించడం జరుగుతుంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన మార్పుల ప్రభావం భారతదేశంపై చూపింది. ఈ సందర్భంలో ఆర్.యస్. క్రాస్మన్ చెప్పినట్లు రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పార్ల మెంటరీ తరహా ప్రభుత్వం ప్రధానమంత్రి తరహా ప్రభుత్వంగా మారినది అనే అంశం వాస్తవికమైన రూపాన్ని పొందింది.

పార్లమెంట్ ద్వారా ఏర్పడే మంత్రిమండలి పరిపాలనలోను అత్యంత కీలకమైన పాత్రను పోషించగా, కాలక్రమంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ నిర్మాణంలోను మరియు నిర్వహణలోను కర్త, కర్మ, క్రియగా వ్యవహరించడం చూస్తున్నాం. భారత రాజ్యాంగం పార్లమెంటరీ లేదా మంత్రివర్గ పాలిత ప్రభుత్వాన్ని నిర్దేశించటం జరిగింది. రాజ్యాంగ రీత్యా దేశాధిపతి రాష్ట్రపతి అయితే ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలి వాస్తవమైన కార్య నిర్వాహక అధికారాలను కలిగి ఉంటుంది. భారత రాజకీయాలలో ప్రభుత్వ నిర్మాణంలో మరియు పరిపాలనలో ప్రధానమంత్రి పదవీ కీలకమైనది. ఇటీవల కాలంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పరిణామ క్రమంలో వచ్చిన మార్పులు, ప్రభుత్వ ఆచరణలో వచ్చిన మార్పులు అలాగే మనదేశంలో గల వ్యక్తి ఆకర్షక రాజకీయాలు అంటే ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించిన వ్యక్తుల యొక్క ప్రాధాన్యత కూడా మనదేశంలో ప్రధానమంత్రి పదవికి అత్యంత ప్రాముఖ్యాన్ని తెచ్చింది. భారతదేశ నాయకుడిగా వ్యవహరించడంలో పరిపాలన నిర్వహనతో, ప్రభుత్వాన్ని నడిపించటంలో ప్రధానమంత్రి వ్యక్తిగత సామర్థ్యంపైననే దేశ సర్వతోముఖాభివృద్ధి ఆధారపడిఉంటుంది.

## 8.2 ప్రధానమంత్రి రాజ్యాంగ ప్రస్థావన :

భారత రాజ్యాంగంలోని 5వ భాగంలో ప్రకరణలు 74,75 మరియు 78లో ప్రధానమంత్రికి సంభందించిన వివరాల ను పేర్కొనటం జరిగింది. ప్రకరణ 74(1) ప్రకారం, రాష్ట్రపతికి తన విధి నిర్వహణలో సహాయ సలహలను అందించడానికి ప్రధానమంత్రి అధ్యక్షతన మంత్రిమండలి ఉంటుంది. వీరి సలహ మేరకు రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించాలి. ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర మంత్రిమండలి ఇచ్చిన సలహాలను రాష్ట్రపతి తప్పని సరిగా పాటించాలనే అంశాన్ని రాజ్యాంగంలో చేర్చారు. అయితే 1978లో జనతా ప్రభుత్వం 44వ సవరణ ద్వారా 42వ సవరణలో మార్పు చేస్తూ కేంద్ర మంత్రిమండలి సలహాను రాష్ట్రపతి తప్పని సరిగా పాటించాల్సిన అవసరం లేదని పునఃపరిశీ లనకు వెనక్కు పంపవచ్చని ఒకవేళ మంత్రిమండలి తీర్మానాన్ని రెండవ సారి పంపితే రాష్ట్రపతి తప్పని సరిగా ఆమోదించాలనే అంశాన్ని చేర్చారు.

రాజ్యాంగంలో 74(2) అధికరణ ప్రకారం కేంద్ర మంత్రిమండలి పరిపాలనా విషయంలో రాష్ట్రపతికి ఇచ్చే సలహాల ను న్యాయస్థానంలో ప్రశ్నించరాదు మరియు మంత్రిమండలి సలహాలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావు.

- ప్రకరణ 75(1) ప్రకారం ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. అలాగే ప్రధాని సలహమేరకు ఇతర మంత్రులు రాష్ట్రపతి చేత నియమించబడతారు. లోక్‌సభ లో ఏ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించని సందర్భంలో రాష్ట్రపతి తన విచక్షణతో ప్రధానిని నియమిస్తారు.

- ప్రకరణ 75(1 A) ప్రకారం, ప్రధానమంత్రితో కల్పి కేంద్ర మంత్రి మండలి సంఖ్య లోక్‌సభ సభ్యుల మొత్తం సంఖ్యలో 15% మించరాదు.

- ఈ 75(1A) క్లాజును 2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.

- 75(1) అధికరణ ప్రకారం ఏ వ్యక్తినైనను పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని అనుసరించి సభాపతి అనర్హుడిగా ప్రకటించిన తర్వాత అదే వ్యక్తిని ఎట్టి పరిస్థితులలోను ఎటువంటి పదవిలో నియామకం చేయరాదు. ఈ అనర్హత ఆ వ్యక్తి తిరిగి పార్లమెంటుకు ఎన్నికయ్యే వరకు వర్తిస్తుంది. ఒకవేళ ఎన్నిక కానిచో ఆ సభ పదవీకాలం ముగిసే వరకూ కూడ అనర్హత వర్తిస్తుంది.

- ప్రకరణ 75(2) ప్రకారం, రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకు మాత్రమే ప్రధానమంత్రి తన పదవిలో కొనసాగు - తారు. అంటే కేంద్ర మంత్రిమండలి లోక్‌సభ లో తన మెజారిటీని కాపాడుకున్నంత వరకు అధికారంలో ఉంటారు. కేంద్ర - మంత్రులు వ్యక్తిగతంగా రాష్ట్రపతికి బాధ్యత వహించాలి. మంత్రిమండలిని రాష్ట్రపతి తొలగించవచ్చు.

- ప్రకరణ 75(3) ప్రకారం ప్రధానమంత్రి, మంత్రులు సంయుక్తంగా లోక్‌సభ కు బాధ్యత వహిస్తారు. లోక్‌సభ లో విశ్వాసం కాపాడుకున్నంత వరకు కేంద్ర మంత్రి మండలి అధికారంలో ఉంటుంది.

- ప్రకరణ 75(4) ప్రకారం ప్రధానమంత్రి తన పదవిలో ప్రవేశించే ముందు రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణం చేయాలి.

- ప్రకరణ 75(5) ప్రకారం ప్రధానమంత్రిగా నియమింపబడిన రోజు నుంచి ఆరు నెలలపాటు పార్లమెంటు సభ్యునిగా లేనిచో తన పదవిని కోల్పోవలసి వస్తుంది.

అయితే ప్రధానమంత్రి నియామకానికి సంబంధించి రాజ్యాంగంలో పూర్తి ప్రక్రియను వివరించలేదు. పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం, లోక్‌సభ ఎన్నికలలో సంపూర్ణ మెజారిటీ సాధించిన రాజకీయ పార్టీ యొక్క నాయకుడిని రాష్ట్రపతి ఆహ్వానించి, ప్రధానమంత్రిగా నియమించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరతాడు. అయితే కొన్ని సందర్భంలలో ఏ రాజకీయ పార్టీకి నిర్దిష్టమైన మెజారిటీ సీట్లు లభించనప్పుడు, రాష్ట్రపతి తన విచక్షణాధికారాన్ని ఉపయోగించి స్థిరమైన ప్రభుత్వాన్ని ఎర్పర్చె క్రమంలో అత్యధిక స్థానాలు సాధించిన రాజకీయ పార్టీ లేదా పార్టీల కూటమి యొక్క నాయకుడిని ప్రధానిగా నియమించి, మెజారిటీ నిరూపించుకోమని కోరతాడు. లోక్ సభ లో సంపూర్ణ మెజారిటి లేకుండా వి.పి.సింగ్ 1989 లో, చంద్రశేఖర్ 1990 లో, పి.వి.నరసింహరావు 1991 లో, ఎ.బి. వాజ్పేయి 1996 లో, దేవగౌడ 1996 లో, ఐ.కె.గుజ్రాల్ 1997 లో, మరలతిరిగి ఎ.బి. వాజ్పేయి 1998 లో, డా మన్మోహన్సింగ్ 2004 మరియు 2009 లో ప్రధానమంత్రులుగా నియమించబడ్డారు.

## 8.3 ప్రధానమంత్రి అర్హతలు :

రాజ్యాంగంలో ప్రధానమంత్రి పదవికి సంబంధించి ఎటువంటి అర్హతలు పేర్కొనలేదు. అయితే పార్లమెంటు లో సభ్యుడై ఉండాలి. నియమించబడే సమయానికి పార్లమెంటులో సభ్యత్వం లేకపోతే, ప్రధానిగా నియమించబడిన 6 నెలలలోపు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నిక కావాలి. సాధారణంగా ప్రధానమంత్రి లోక్‌సభ సభ్యుడై ఉండాలి. రాజ్యసభ సభ్యు లుగా ఉండి ప్రధానమంత్రులు అయినవారు ఇందిరాగాంధీ, దేవగౌడ, ఇందర్ కుమార్ గుజ్రాల్, మన్మోహన్ సింగ్.

## 8.4 పదవీ ప్రమాణ స్వీకారం :

రాష్ట్రపతి ప్రధానమంత్రి చేత పదవీ ప్రమాణస్వీకారం చేయిస్తారు. ప్రధానమంత్రి భారత ఐక్యతను, సమగ్రతను పరిరక్షిస్తామని, నిర్భయంగా, నమ్మకంగా మరియు నిజాయితీగా తన విధులను నిర్వహిస్తానని ప్రమాణం చెయ్యాలి.

## 8.5 ప్రధాని పదవీకాలం :

ప్రధానమంత్రి పదవీకాలం 5 సంవత్సరాలు. లోక్‌సభ లో మెజరిటీ మరియు విశ్వాసంపైన వాస్తవంగా పదవీ కాలం ఆధారపడి ఉంటుంది. ప్రధాని పదవిలో కొనసాగుటకు ఇష్టపడనిచో రాష్ట్రపతికి రాజీనామా పత్రాన్ని సమర్పిస్తారు. ప్రధాని రాజీనామా చేసినప్పుడు మంత్రిమండలి కూడా రద్దు అవుతుంది. ప్రధానమంత్రి ఎప్పుడు తన పదవిని కొల్పోతాడు అంటే లోక్‌సభ లొ విశ్వాస తీర్మానం వీగిపోయినప్పుడు, లోక్‌సభ లో మంత్రిమండలిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినప్పుడు లోక్‌సభ ద్రవ్య బిల్లును తిరస్కరించినప్పుడు, రాష్ట్రపతి ప్రసంగానికి సంబంధించిన ధన్యవాద తీర్మానం వీగిపోవడం లేదా ప్రతిపక్షం ప్రతిపాదించిన సవరణలు నెగ్గటం లేదా బడ్జెట్పై కోత తీర్మానం నెగ్గినప్పుడు పదవి పోతుంది. లోక్‌సభ లో ప్రధానిపట్ల విశ్వాసం చెక్కుచెదరనంత వరకు అతనిని పదవి నుంచి తొలగించడం సాధ్యపడకపోవచ్చు.

## 8.6 ప్రధాని జీతభత్యాలు :

ప్రధానమంత్రి జీతభత్యాలు పార్లమెంటు ఒక చట్టం ద్వారా నిర్ణయిస్తుంది. పార్లమెంటు సభ్యుల కిచ్చే జీతభత్యాలు మరియు ఇతర సౌకార్యాలు కలిగి ఉంటారు. ప్రస్తుతం 1,60,000 జీతం పొందుతున్నారు.

## 8.7 ప్రధానమంత్రి అధికార – విధులు :

దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించటంలో ప్రధానమంత్రి పాత్ర అతి ముఖ్యమైనది. ప్రకరణం 78 ప్రకారం, రాష్ట్రపతికి ప్రభుత్వానికి సంభందించిన సమాచారాన్ని తెలియజేయట ప్రధానంత్రి ముఖ్యవిధి. ప్రకరణ 78 (2) ప్రకారం, ప్రధానమంత్రి మంత్రిమండలి నిర్ణయాన్ని రాష్ట్రపతికి తెలియజేస్తారు. ప్రకరణ 78 (b) ప్రకారం, రాష్ట్రపతి

ప్రభుత్వనికి సంభంధించిన ఇతర సమాచారాన్ని ప్రధానమంత్రి ద్వారా తెలుసుకోవచ్చు. ప్రకరణ 78 (C) ప్రకారం, సమర్పించిన సమాచారం ప్రకారం మంత్రిమండలి లేదా మంత్రి చేసిన నిర్ణయాన్ని, మరలా పునఃపరిశీలించమని ప్రధానమంత్రిని రాష్ట్రపతి కోరవచ్చును, ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వాధినేత, కేంద్రమంత్రి మండలికి అధ్యక్షుడు. ఇతనికి విశేషమైన అధికారాలు మరియు విస్తృతమైన విధులు ఉన్నాయి.

### 8.8 ప్రధానమంత్రి – మంత్రిమండలి :

ప్రధానమంత్రిదే కీలకమైన పాత్రగా మంత్రిమండలి ఎంపిక జరుగుతుంది. మంత్రిమండలిలో మార్పులు, చే - ర్పులు ప్రధాని ఇష్టయిష్టాలపై, ప్రాధాన్యతలపై ఆధారపడి ఉంటాయి. మంత్రులకు, సహయ మంత్రులకు శాఖలను కేటాయించటం జరుగుతుంది. మంత్రిమండలికి అద్యక్షత వహిస్తారు. సక్రమంగా, సమర్థవంతంగా పనిచేయని మంత్రులను రాజీ -నామాచేయ మని కోరతాడు. అలాగే ఆ మంత్రులను తొలగించమని రాష్ట్రపతికి సలహ ఇస్తారు. మంత్రిమండలి సంయుక్త బాధ్యతతో పనిచేసేల చూడవలసిన బాధ్యత కూడా ప్రధానమంత్రిదే. ఈ కారణాల చేత రాష్ట్రపతికి మరియు మంత్రిమండలికి ప్రధానమంత్రి అనుసంధానకర్తగా వ్యవహరిస్తారు. దేశంలో అన్ని ముఖ్య నియామకాలు ప్రధాని నిర్ణయం మేరకే జరుగుతాయి

### 8.9 లోక్‌సభ నాయకుడు :

ప్రధానమంత్రి లోక్‌సభ లో సభ్యుడైతే, లోక్‌సభ కు నాయకుడిగా వ్యవహర్తిస్తారు. పార్లమెంటు సమావేశాలు, దీర్ఘకాలిక వాయిదా వంటి అంశాలపైన రాష్ట్రపతికి సలహాలిస్తాడు. లోక్‌సభ లో ప్రధాన వక్తగా ఉంటారు. ప్రధాని సలహ మేరకు రాష్ట్రపతి లోక్‌సభ ను రద్దు చేస్తాడు. లోక్‌సభ కు నాయకత్వం వహించి దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించటంతో పాటు దేశాన్నిశత్రు దాడుల నుండి కూడా రక్షించటం జరుగుతుంది.

### 8.10 భారతదేశ పరిపాలన సమన్వయ కర్త :

దేశ పరిపాలనను సమన్వయ పరచటంలో ప్రధానమంత్రి కీలక పాత్ర పోషించటం జరుగుతుంది. దేశంఎదుర్కొనే అనేక రకాలైన సమస్యలపై అధ్యయనానికి అనేక కమిటీలను నియమించటంలో కీలక పాత్ర పోషిస్తారు. కేంద్ర విజిలెన్స్ కమీషన్, జాతీయ మానవ హక్కుల కమీషన్, పరిపాలనా ట్రిబ్యునళ్ల ఛైర్మన్లను మరియు సమాచార హక్కు చట్టం కమీషనర్ల పేర్లను సూచించే స్క్రీనింగ్ కమిటీలకు నేతృత్వం వహిస్తారు.

### 8.11 ప్రధానమంత్రి - అంతర్జాతీయ వ్యవహారాలు :

అంతర్జాతీయ రాజకీయ వ్యవహారాలలో ప్రధానమంత్రిదే కీలకపాత్ర. ప్రధానమంత్రి జాతికి నాయకుడు, కేంద్ర ప్రభుత్వానికి అధికార ప్రతినిధి మరియు సంక్షోబాల నివారణా నిర్వహకుడు. దేశాల మధ్య శాంతియుత వాతవరణం కల్పించే రధసారధి.

### 8.12 ఇతర అధికారాలు :

క్యాబినెట్ ముఖ్య కమిటీలు అయిన రాజకీయ వ్యవహారాల కమిటి, నియామకాల కమిటీ, అంతర్జాతీయ వ్యవహారాల కమిటీకి ఛైర్మన్ గా ఉంటారు. జాతీయాభివృద్ధి మండలి, జాతీయ సమగ్రతా మండలి, నీతి ఆయోగ్, అంతర్రాష్ట్ర మండలి, జాతీయ భద్రతా మండలి, జాతీయ జలవనరుల మండలి, విపత్తు నిర్వహణ మండలి, జాతీయ నైపుణ్యత అభివృద్ధి మండలి వంటి వాటికి ఛైర్మన్ గా వ్యవహరిస్తారు.

### 8.13 ప్రధానమంత్రి పాత్రపైన ప్రముఖుల అభిప్రాయాలు :

ప్రధానమంత్రి పదవిని గురించి వివిధ సంధర్భంములలో అనేక మంది ప్రముఖులు తమ అభిప్రాయాలను తెలియజేయటం జరిగింది. లార్డ్‌లే ప్రధాని సమానుల్లో ప్రధమడు అని మరియు క్యాబినెట్ సౌధానసికి మూలస్తంభం లాంటివాడు అని పేర్కొన్నాడు. హెర్బర్ట్ మారిసన్, మొదట్లో ప్రధానమంత్రి సమానులలో ప్రధముడైనా ప్రస్తుతము మాత్రం చుక్కల్లోచంద్రుడు అని, రామ్సే మ్యూర్, రాజ్యమనే నౌకకు ప్రధానమంత్రి చోదక చక్రం వంటివాడు అని, హెచ్. జె. లాస్కీ, ప్రధానమంత్రి మంత్రిమండలిలో కేంద్రకం, జీవం మరియు మరణకారం కనుక ఇతడు ప్రభుత్వ యంత్రాంగానికి ఇరుసు వంటివాడుఅని, మన్రో, రాజ్యమనే నౌకకు ప్రధానమంత్రి కేఫ్టన్ అని, హెచ్. ఆర్.జి. గ్రీవ్స్, ప్రభుత్వం దేశానికి యజమాని అయితే ప్రధానమంత్రి ప్రభుత్వానికి యజమాని అని, ఐవర్ జెన్నింగ్స్, ప్రధానమంత్రి సూర్యుడైతే, సూర్యుని చుట్టు తిరిగే గ్రహాలే మంత్రులు అని డా బి.ఆర్.అంబేద్కర్, భారత ప్రధానమంత్రిని అమెరికా అద్యక్షునితో పోలిస్తే, ప్రధానమంత్రి సరియైన పోలికవుతుంది కాని రాష్ట్రపతి కాదు అని పేర్కోన్నారు.

### 8.14 ప్రధానమంత్రి ప్రాబల్యం పెరగటానికి కారణాలు :

భారత రాజ్యాంగపరంగా ప్రధానమంత్రికి ప్రత్యేక హోదా లేనప్పటికి, దేశ రాజకీయంగా ప్రధానపాత్ర పోషిస్తారు. నేటి ఆధునిక రాజకీయ వ్యవస్థలో ప్రధానమంత్రి పదవికి ప్రాబల్యం పెరగడానికి అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. అనగా జనాకర్షక విధానాలు, పార్లమెంటు సభ్యుల ప్రభావం తగ్గడం, పార్టీ యంత్రంగ గతిశీలక విధానాలు, ఆకర్షణీయమైన, సమ్మోహక నాయకత్వం విదేశీ విధానాల రూపకల్పనలో పాత్ర, పార్టీలో, ప్రభుత్వంలో అధికార కేంద్రికరణ మరియి ప్రసార సాధనాల పాత్ర వల్ల ప్రధానమంత్రి ప్రాభల్యం పెరగటానికి కారణమైనది.

### 8.15 ప్రధానమంత్రి కార్యాలయం :

ప్రధానమంత్రి ప్రభుత్వాధిపతిగా కార్యనిర్వాహక అధికారాలలో కీలకపాత్ర పోషిస్తారు. ప్రధానమంత్రికి పనిలో సహాయ పడటానికి ప్రధానమంత్రి కార్యలయం లేదా సచివాలయం ఉంటుంది. ఇది రాజ్యాంగేతర సంస్థ మరియు స్టాఫ్ ఏజెన్సీ. దీనిని 1947 లో ఏర్పాటు చేయటం జరిగింది. దీనికి డిపార్టుమెంటు హోదా ఉంది. అప్పటి బ్రిటిష్ పరిపాలనలో గవర్నర్ జనరల్కు వ్యక్తిగత కార్యదర్శి హోదాలో ఇది పనిచేసింది. అయితే 1977వ సంవత్సరము నుండి దినిని ప్రధానమంత్రి సచివాలయంగా పిలుస్తున్నారు. పరిపాలనాపరంగా ప్రిన్సిపల్ కార్యదర్శి ఉంటారు. ప్రధానమంత్రి దీనికి అధిపతిగా ఉంటారు.ఒకరు లేక ఇద్దరు అదనపు కార్యదర్శులు అలాగే మూడు లేదా ఐదుమంది సంయుక్త కార్యదర్శులు మరియు డైరెక్టర్లు, సహాయ కార్యదర్శులు మరియు ఇతర సిబ్బంధి ప్రధాని విధి నిర్వహణలో సహాయ సహకారాలను అందించటం జరుగుతుంది. ముఖ్యంగా ఈ కార్యలయం నిర్వహించే విధులు ప్రధానమంత్రికి అవసరమైన సెక్రటేరియల్ సర్వీసులు అందిస్తుంది. ప్రధానమంత్రికి వ్యూహకర్తగావ్యవహరిస్తుంది. ఇతర మంత్రిత్వ శాఖలు, విభాగాల మధ్య సమన్వయాన్ని చేకురుస్తుంది. ఇతర శాఖాలకు కేటాయించని అంశాలను పర్యవేక్షిస్తుంది.

ప్రధానమంత్రి కార్యాలయం ప్రస్తుత పరిస్థితులలో అనూహ్య ప్రాధాన్యం సంతరించుకుంది. అందువల్ల దీనిని సూపర్ క్యాబినెట్ లేదా మైక్రో క్యాబినెట్, సూపర్ మినిస్ట్రి, సూపర్ సెక్రటేరియట్ అని పిలుస్తారు. అలాగే, దీనిని ప్రభుత్వం పైన ప్రభుత్వంగా అభివర్ణిస్తారు.

### 8.16 ఇప్పటి వరకు భారతదేశ ప్రధానులుగా పనిచేసిన వారు: వారి ప్రత్యేకతలు :

#### 1. జవహార్లాల్ నెహ్రూ1947 – 1964 :

భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి నెహ్రూ గారు ఉత్తర ప్రదేశ్లో జన్మించారు. నాలుగు పర్యాయాలు ప్రధాన - మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసి, భారతదేశానికి అత్యధిక కాలము అనగా 16 సంవత్సరాల 286 రోజులు ప్రధానమంత్రి గా పనిచేశారు. భారత విదేశాంగ విధాన రూపకర్త, పంచశీల సిద్ధాంతకర్త, పంచశీల ఒప్పందంపై చైనాతో 1954లో సంతకం చేశారు. ప్రజాస్వామ్య సామ్యవాదాన్ని మనదేశంలో ప్రవేశపెట్టినారు, లౌకిక వాద సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా నిరూపించారు. ఆధునిక నవభారత నిర్మాతగా పిలవబడ్డారు. అలీన ఉద్యమ నిర్మాణంలో ఒకరిగా పేరొందినారు. 1953 సంవత్సరంలో కాకాసాహెబ్ కేల్కర్ నేతృత్వంలో మొదటి వెనుకబడిన తరగతుల కమీషను ఏర్పాటు చేశారు. భారత రత్న అవార్డు పొందిన తొలి ప్రధానమంత్రి. ఎర్రకోటపై ఎక్కువ పర్యాయాలు జెండాను ఎగురవేసిన ప్రధానమంత్రి. ప్రణాళికాబద్ధమైన ఆర్థికవ్యవస్థకు శ్రీకారం చుట్టారు. భారతదేశ పారిశ్రామిక రాజ్యంగంగా పేర్కొనే 1956 పారిశ్రామిక తీర్మానమును ప్రవేశపెట్టారు. వీరి కాలంలో అత్యధిక ఆర్డినెన్సులు జారీ చేయబడ్డాయి. ప్రధానమంత్రి పదవిలో ఉండగా మరణించిన మొదటివ్యక్తి.

#### 2. గుల్జారీలాల్ నందా – 1964 :

నందా గారు సియాల్కోట్, పంజాబ్ రాష్ట్రం (ప్రస్తుతం పాకిస్థాన్లో ఉంది) జన్మించారు. నెహ్రూ మరణం తర్వాత 1964 లోనే తాత్కాలిక ప్రధానిగా 16 రోజులు పనిచేశారు. దేశంలో రెండు సార్లు తాత్కాలిక ప్రధానిగా పనిచేసిన ఏకైక వ్యక్తి. కేంద్రమంత్రిగా పనిచేసి ప్రధాని అయిన మొదటి వ్యక్తి 1997లో భారత రత్న అవార్డును పొందినారు. (మరణానంతరం).

#### 3. లాల్ బహదూర్ శాస్త్రి 1964 – 1966 :

శాస్త్రిగారు ఉత్తర ప్రదేశ్ జన్మించారు. జై జవాన్, జై కిసాన్ నినాదాన్ని ఇచ్చారు. 1965లో పాకిస్థాన్తో జరిగిన యుద్ధాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. 1966లో పాకిస్థాన్లో అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్తో తాష్కెంట్ ఒప్పందపై సంతకాలు చేసినారు. రైల్వే మంత్రిగా కర్ణాటకలో జరిగిన రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ నెహ్రూ ప్రభుత్వం నుండి రాజీనామా చేసినారు. విదేశీ పర్యటనలో మరణించిన ప్రధానమంత్రి మరియు పదవిలో ఉండగా మరణించిన రెండవ ప్రధానమంత్రి. 1966లో భారతరత్న అవార్డు పొందినారు (మరణానంతరం అవార్డు పొందిన మొదటి వ్యక్తి).

#### 4. గుల్జారీలాల్ నందా 1966 :

తాత్కాలిక ప్రధానిగా పనిచేశారు.

**5. శ్రీమతి ఇందిరా గాంధీ 1966-1977 :**

ఇందిరా గాంధీ గారు ఉత్తరప్రదేశ్లో జన్మించారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి. 1964 నుండి 1966 వరకు సమాచార మంత్రిత్వశాఖ మంత్రిగా పనిచేశారు. 1967 నుండి 1969లో విదేశాంగశాఖ మంత్రిగా, ప్రధానమంత్రి హోదాలో ఆర్థిక మంత్రిత్వ శాఖను మరియు రక్షణ మంత్రిత్వ శాఖను నిర్వహించిన తొలి మహిళ. భారత దేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన రెండవ వ్యక్తి. మొదటి మధ్యంతర ఎన్నికలను నిర్వహించిన ప్రధాని (1971). మొదట సారిగా 14 బ్యాంకులను 1969లో జాతీయం చేయటం జరిగింది. ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ విప్లవాత్మక మార్పులను తీసుకు రావటం జరిగింది. 1970లో రాజభరణాలను రద్దు చేయటం జరిగింది.

20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు. గరీబీ హఠావో అను నినాదాన్ని 1971లో ఇచ్చారు. మన దేశంలో అత్యధిక సార్లు అత్యవసర పరిస్థితులను వీరి కాలంలోనే విధించారు. భార తరాజ్యాంగంలో అధిక సవరణలు వీరి కాలంలోనే జరిగినాయి. 1974లో మొదటి సారిగా పోఖ్రాన్లో అణుపరీక్షలు నిర్వహించారు. 1975లో జాతీయ అంతరంగిక అత్యవసర పరిస్థితి విధించటం జరిగింది. జాతీయ ఎమర్జెన్సీ కాలంలో జరిగిన అవకత -వకల పై అరెస్టు గావింపబడిన ప్రధానమంత్రి. ప్రధాని పదవిలో ఉండగా ఓడి పోయిన మొదటి పార్లమెంటు సభ్యురాలు.

1971 లో నాటి అగ్రరాజ్యమైన రష్యాతో 20 సంవత్సరాలు శాంతి ఒప్పందాన్ని కుదుర్చు కోవటం జరిగింది. 1972లో చారిత్రాత్మకమైన సిమ్లా ఒప్పందాన్ని పాకిస్థాన్ ప్రధానిఅయిన జుల్ఫీకర్ అలీ భుట్టోతో కుదుర్చుకున్నారు. 1975లో అలహాబాద్ హైకోర్టు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చింది. రాజ్యసభ సభ్యురాలిగా ఉండి ప్రధాని అయిన మొదటి మహిళ. బ్లూస్టార్ ఆపరేషన్ వీరికాలంలోనే జరిగింది.

1982లో 9వ ఆసియా క్రీడలు ఇందిరా గాంధీ నేతృత్వంలో జరిగాయి. ఎంఐఎస్ఎ (MISA) యాక్ట్, ఎన్ఎస్ఏ (NASA) యాక్ట్ వీరి కాలంలో ప్రవేశపెట్టారు. 7వ అలీన శిఖరాగ్ర సదస్సుకు ఛైర్మన్ వ్యవహరించింది. అత్యధిక సార్లు అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్న ప్రధానమంత్రి. భారతదేశంలో అత్యధిక కాలం మూడవ ప్రధానమంత్రి. మరియు హత్యకు గురైన మొదటి ప్రధానమంత్రి. 1971 భారతరత్న అవార్డును పొందిన మొదటి మహిళ ప్రధానమంత్రి.

**6. మొరార్జీ దేశాయ్ - 1977 – 1979 :**

ఈయన గుజరాత్ రాష్ట్రంలో జన్మించారు. దేశంలో తొలి సంకీర్ణ ప్రభుత్వం అయిన జనతా ప్రభుత్వంకు నేతృత్వం వహించారు. తొలి కాంగ్రేసేతర ప్రధానమంత్రి మరియు రాజీనామా చేసిన మొదటి ప్రధానమంత్రి. ముఖ్యమంత్రిగా పదవి నిర్వహించి ప్రధానియైన మొదటి వ్యక్తి. పార్లమెంట్లో అత్యధిక సార్లు (9 సార్లు సాధారణ, 2 సార్లు ఓటాన్ అకౌంట్) బడ్జెట్ ప్రవేశ పెట్టారు. నిరంతర ప్రణాళికను ప్రవేశ పెట్టారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థను, స్థానిక సంస్థల్ని పునర్నించటానికి అశోక్ మెహతా కమిటీని నియమించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల యందు ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశం తోమండల్ కమీషన్లను నియమించారు. ఏక కాలంలో ఇద్దరు ఉప ప్రధానులను (చరణ్ సింగ్, జగ్జీవన్ రామ్) కలిగియున్న ప్రధానమంత్రి. వాస్తవిక అలీన విధానాన్ని అనుసరించాలని తీర్మానించారు. ఉప ప్రధానిగా పనిచేసి ప్రధాని అయిన మొదటి వ్యక్తి. పాకిస్తాన్ ఇచ్చే పురస్కారం నిషాన్-ఇ-పాకిస్తాన్ పొందిన తొలి భారతీయుడు 1991లో భారతరత్న అవార్డు గ్రహించారు.

**7. చరణ్ సింగ్ - 1979 - 1980**

ఈయన ఉత్తరప్రదేశ్లో జన్మించారు. ఉపప్రధానిగా పనిచేసి ప్రధానమంత్రి అయిన రెండవ వ్యక్తి. పార్లమెంట్ను ఎదుర్కోకుండానే రాజీనామా చేసిన ప్రధానమంత్రి. రైతు బాంధవుడిగా పేరుగాంచారు. భారతీయ క్రాంతిదళ్, సంయుక్త విదాయక్ళ సంస్థలను నడిపించారు. ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రధానియైన రెండవ వ్యక్తి. కేంద్రమంత్రిగా పనిచేసి ప్రధాని అయిన 5వ వ్యక్తి.

**8. శ్రీమతి ఇందిరా గాంధీ - 1980 – 1984 :**

1980 - 1984 మధ్య కాలంలో ప్రధానమంత్రిగా పనిచేశారు.

**9. రాజీవ్ గాంధీ - 1984 – 1989 :**

రాజీవ్ గాంధీ గారు బొంబాయిలో జన్మించారు. అతి చిన్న వయస్సులో (42) ప్రధానమంత్రిగా పదవి చేపట్టిన వ్యక్తి. లోక్సభ లో అత్యధికంగా 414 స్థానాలను గెలుపొందిన ప్రధానమంత్రి. కేంద్ర మంత్రిమండలిని అత్యధిక సార్లు పునర్ వ్యవస్థీకరించారు. భారతదేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేశారు. నూతన విద్యా విధానాన్ని 1986లో ప్రవేశ పెట్టారు. 1985 లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం తీసుకువచ్చారు.

1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు యొక్క వయో పరిమితి 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు. బికారీ హఠావో అను నినాదాన్ని ఇచ్చారు. ఆఫ్రికా ఫండ్ను ఏర్పాటు చేశారు. ముస్లిం మహిళ వివాహం, విడాకులు, హక్కుల బిల్లు 1986లో ప్రవేశపెట్టబడింది. వివాదాస్పద పోస్టల్ బిల్లు ఆమోదంచబడింది. పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడం కోసం ఉద్దేశింపబడిన 64వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టగా లోక్సభ ఆమోదించి రాజ్యసభ 4ఓట్ల తేడాతో తిరస్కరించడం జరిగింది.

అస్సాం ఒప్పదం కుదిరింది. మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్, గోవా, రాష్ట్రాలుగా ఆవిర్భవించాయి. 1991లో భారతరత్న అవార్డును పొందారు (మరణానంతరం).

**10. వి.పి.సింగ్ - 1989 – 1990 :**

వి.పి. సింగ్ గారు ఉత్తరప్రదేశ్లో జన్మించారు. ముఖ్యమంత్రిగా పని చేసి ప్రధానమంత్రి అయిన 3వ వ్యక్తి. కేంద్రమంత్రిగా పని చేసి ప్రధాని అయిన 6వ వ్యక్తి. అవినీతికి వ్యతిరేకంగా ఓనమోర్చా అనే సంస్థను స్థాపించారు. మనదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలకు శ్రీకారం చుట్టారు. మండల్ కమీషన్ సిఫార్సుల అమలుకు శ్రీకారం చుట్టారు.

1990లో అంతర్ రాష్ట్ర కౌన్సిల్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంస్కరణల కోసం దినేష్ గోస్వామి కమిటీని నియమించారు. 1989లో ఎస్. సి. ఎస్. టి అట్రాసిటీ చట్టం ప్రవేశపెట్టబడింది. అయోధ్య వివాదంలో బి.జె.పి. తన మద్దతును ఉపసంహరించుకోవడం వల్ల అధికారాన్ని కోల్పోయారు. విశ్వాస తీర్మానాలు ద్వారా అధికారాన్ని కోల్పోయిన మొదటి ప్రధానమంత్రి.

**11. చంద్రశేఖర్ - 1990 – 1991 :**

ఈయన ఉత్తర ప్రదేశ్లో జన్మించారు. భోండ్సీ బాబాగా పేరొందారు. భారతదేశంలో రాజకీయ పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొదటి వ్యక్తి. ఇతన్ని యంగ్ టర్క్ అని కూడా అంటారు.

1991లో జరిగిన గల్ఫ్ యుద్ధ కాలంలో అమెరికన్ యుద్ధ విమానాలకు ఇంధనం సరఫరా చేయడం వివాదాస్పదం అయ్యింది.

**12. పి.వి నరసింహరావు - 1991 – 1996 :**

ఈయన కరీంనగర్ (తెలంగాణా) లో జన్మించారు. తొలి తెలుగు మరియు తొలి దక్షిణాది ప్రధానమంత్రి. ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రధాని అయిన వ్యక్తుల్లో నాల్గవ వ్యక్తి. పార్లమెంటులో ఏ సభలోనూ సభ్యత్వం లేకుండానే ప్రధాని అయిన మొదటి వ్యక్తి. తర్వాత నంద్యాల నుండి లోక్సభ కు ఎన్నికయ్యారు. అత్యధిక మెజారిటీతో గెలిచిన ప్రధానమంత్రి.

మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి పదవీకాలం నిర్వహించారు. "లుక్ ఈస్ట్" అను విదేశాంగ విధానాన్ని ప్రవేశపెట్టారు. భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు వీరి కాలంలోనే ప్రవేశ పెట్టబడ్డాయి. విశ్వనాథ సత్యనారాయణ రచించిన వేయిపడగలు నవలను "సహస్రఫణ్" అనే పేరుతో హిందీలోకి తర్జుమా చేశారు. "ద ఇన్సైడర్" అనే ఆత్మ కథను రాశారు. దేశ్ బచావో, దేశ్ బనావో అనే నినాదాన్ని ఇచ్చారు.

బాబ్రీ మసీదు విధ్వంసం వీరి కాలంలోనే జరిగింది. పదవిలో ఉండి, మోసపూరిత కేసులో (జార్ఖండ్ ముక్తి మోర్చా ఎం.పి అవినీతి కేసు) 3 సంవత్సరముల శిక్ష విధింపబడిన తొలి ప్రధానమంత్రి. అయితే, తర్వాత హైకోర్టు దీనిని తోసిపుచ్చింది.

**13. ఎ.బి. వాజపేయి – 1996 :**

ఈయన మధ్య ప్రదేశ్ జన్మించారు. జై విజ్ఞాన్ అను నినాదాన్ని ఇచ్చారు. నూతన ఆర్థిక విధానాలను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అత్యధిక పార్టీల ఫ్రంట్ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు.

కార్గిల్ యుద్ధాన్ని విజయవంతంగా ఎదుర్కొన్న ప్రధానమంత్రి. ఫ్రోఖ్రాన్లో 2వ సారి అణు పరీక్షలు 1998లో వీరి కాలంలోనే జరిగినాయి. అమెరికా లో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నించాడు. పాక్తో స్నేహ సంబంధాలు నెలకొల్పుటకు లాహోర్ 'బస్సు దౌత్యం' ప్రారంభించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీని ఉద్దేశించి హిందీలో ప్రసంగించిన మొదటి వ్యక్తి. అత్యధిక కాలం ప్రధాని పదవిలో కొనసాగిన కాంగ్రెసేతర ప్రధాని. 2002లో వివాదాస్పదమైన పోటా చట్టం ఆమోదించబడింది.

2002లో జస్టిస్ వెంకటాచలయ్య నేతృత్వంలో రాజ్యాంగ పునఃసమీక్ష కమీషన్ ఏర్పాటు చేయటం జరిగింది. మైనార్టీల సంక్షేమంపై రంగనాథ్ మిశ్రా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. 2003లో 89వ రాజ్యాంగ సవరణ ద్వారా

జతీయ ఎస్.టి కమిషన్ను ప్రత్యేకంగా వేరు చేసి రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. 2002లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును పొందారు. 2014లో భారతరత్న బిరుదును పొందారు.

**14. హెచ్. డి దేవగౌడ - 1996 1997 :**

ఈయన కర్ణాటక రాష్ట్రంలో జన్మించారు. దక్షిణ భారతదేశం నుండి ప్రధాని అయిన రెండవ వ్యక్తి. ముఖ్యమంత్రిగా పని చేసి ప్రధాని అయిన ఐదవ వ్యక్తి. పార్లమెంటులో ఏ సభలో సభ్యుడు కాకుండా ప్రధానమంత్రి పదవి చేపట్టిన రెండవ వ్యక్తి. 13 పార్టీలతో కూడుకున్న యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు.

రాజ్యసభ సభ్యుడిగా ఉండి ప్రధాని పదవిచేపట్టిన రెండవ వ్యక్తి. కేవలం 44 మంది లోక్ సభ సభ్యులను కలిగియుండి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వారు. కాంగ్రెస్ మద్ధతుతో ప్రభుత్వాన్ని నిర్వహించారు. విశాస తీర్మానం ద్వారా ఓడిపోయి అధికారం కోల్పోయిన రెండవ ప్రధాని. మహిళా రిజర్వేషన్ బిల్లును మొదటి సారిగా పార్లమెంటులో ప్రవేశపెట్టింది వీరికాలంలోనే.

**15. ఐ.కె. గుజ్రాల్ - 1997 – 1998 :**

ఈయన జీలం (పంజాబ్) పాకిస్థాన్లో ఉంది. దేవెగౌడ్ ప్రభుత్వ పతనానంతరం యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు.

రాజ్యసభ సభ్యుడిగా ప్రధానమంత్రి పదవిని నిర్వహించిన మూడవ వ్యక్తి. కేంద్ర మంత్రిగా పనిచేసి ప్రధానమంత్రి అయిన ఏడవ వ్యక్తి. "గుజ్రాల్ డాక్టిన్" పేరుతో మన దేశ విదేశాంగ విధానానికి నూతన దృక్పథాన్ని ఏర్పరచిన ప్రధానమంత్రి. కాంగ్రెస్ మద్ధతు ఉపసంహరణతో ప్రధాని పదవికి రాజీనామా చేశారు.

**16. ఎ.బి. వాజపేయి - 1998 - 2004**

1998 నుండి 2004 వరకు ప్రధానమంత్రిగా పనిచేశారు.

**17. డా. మన్మోహన్ సింగ్ - 2004 – 2014 :**

ఈయన గాహ్ (పశ్చిమ పంజాబ్) ప్రస్తుతం పాకిస్థాన్లో ఉంది. మనదేశంలో కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన తొలి సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ కూటమి ద్వారా ప్రధానమంత్రి పదవిని చేపట్టారు.

నెహ్రూ తర్వాత పూర్తి పదవీ కాలం నిర్వహించిన వరుసగా 2వ సారి అధికారం చేపట్టిన ప్రధానులలో మొదటి వ్యక్తి. రాజ్య సభ్యుడిగా ఉండి ప్రధానమంత్రి పదవిని చేపట్టిన నాల్గవ వ్యక్తి. 17 పార్టీలతో కూడిన యూపిఏ కూటమికి 2004 - 09 వరకు మొదటిసారి, 13 పార్టీలతో కూడిన యూపిఏ కూటమికి 2009-14 వరకు 2వ సారి నేతృత్వం వహించారు. 2005లో సమాచార హక్కు చట్టాన్ని, జాతీయ బాలల హక్కుల చట్టాన్ని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను, గృహ హింస నిరోధ చట్టాన్ని ప్రవేశ పెట్టారు.

2007లో జాతీయ బాలల హక్కుల కమీషన్ ఏర్పాటుచేశారు, 2007లోనే ఆదివాసీ హక్కుల చట్టాన్ని ప్రవేశ పెట్టారు. 2009లో వృద్ధుల సంరక్షణా చట్టాన్ని మరియు జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ప్రవేశపెట్టారు. 2006 లో మైనార్టీల సంక్షేమంపై రాజేంద్ర సచార్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. 2007లో కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిశీలనకు మదన్మోహన్ పూంచీ కమీషన్ ఏర్పాటు చేశారు.

శివరాజ్ పాటిల్ నేతృత్వంలో అంతర్ రాష్ట్ర మండలి నుండి ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసి శాంతి భద్రతల పరిరక్షణపై కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై తగిన సూచనలు కోరటం జరిగింది. 2012లో 97వ రాజ్యాంగ సవరణ ద్వారా సహకార సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.

2013లో నిర్భయ చట్టాన్ని ప్రవేశ పెట్టారు. 2013లో లోక్పాల్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పి.వి. నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా తొలి ఆర్థిక సంస్కరణలను, ప్రధానమంత్రిగా 2వ ఆర్థిక సంస్కరణలను ప్రవేశ పెట్టారు. మైనార్టీల సంక్షేమానికి 15 సూత్రాల పథకం ప్రవేశ పెట్టారు. ఒక పదవీ కాలంలో రెండు సార్లు విశ్వాస పరీక్ష ఎదుర్కొన్నారు. ఐతే, అమెరికాతో 123 అణు ఒప్పందాన్ని కుదుర్చుకున్న వ్యక్తి.

**18. నరేంద్ర దామోదర్ దాస్ మోడీ - 2014 నుండి భారతదేశ ప్రధానిగా పని చేయుచున్నారు :**

ఈయన వాద్ నగర్, మహసన్ జిల్లా, బొంబాయి రాష్ట్రం అంటే ప్రస్తుత గుజరాత్లో జన్మించారు. ప్రధానమంత్రి పదవి చేపట్టిన 15వ వ్యక్తి. కాంగ్రెసేతర ప్రధానమంత్రులలో 8వ వ్యక్తి, ముఖ్యమంత్రిగా పని చేసి ప్రధాని అయిన అరవవ్యక్తి.

జాతీయ ప్రణాళిక సంఘం యొక్క పేరును నీతి ఆయోగ్ గా మార్చడం జరిగింది బేటి పడావో బేటి బచావో నినాదం ఇచ్చారు. పరిశుభ్రతపై స్వచ్ఛభారత్ నినాదం ఇచ్చారు. ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన రెండవ ప్రధానమంత్రి. బ్రిటన్ పార్లమెంట్ (వెస్ట్ మినిస్టర్) ప్రసంగించిన మొదటి ప్రధానమంత్రి.

ఇదే ప్రాంతం నుండి మొదట ప్రసంగించిన భారతీయుడు మహాత్మాగాంధీ. ప్రస్తుతం కరోనాతో దేశంలో ప్రజలు భయాందోళనలు చెందుతున్న వేళ, అందరికీ ఉచిత వ్యాక్సిన్ ద్వారా ధైర్యం నింపుతున్నారు.

## 8.17 సారాంశం :

కాలక్రమంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వం యొక్క పరిణామ క్రమంలోను, మరియు ఆచరణలోను సంభవించిన మార్పుల రీత్యా దేశపరిపాలనా నిర్వహణలో ప్రధానిమంత్రి అత్యంత కరికమైన మరియు ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. డి.కె. బారువా అనే పార్లమెంట్ సభ్యుడు 1975లో భారత పార్లమెంట్లో 'ఇండియన్ ఇందిర' అదేవిధంగా 'ఇందిరన్ ఇండియా'గా వర్ణించబడగా ప్రధానమంత్రి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తున్నది.

అయితే 1989 తర్వాత మనదేశంలో సంకీర్ణ ప్రభుత్వాల యుగం ప్రారంభమైన తర్వాత మాత్రమే ప్రధానమంత్రులు మంత్రిమండలిలోని సభ్యుల యొక్క సలహాను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది. కేంద్రంలో ఏకపార్టీ ఆధిపత్యం రాజకీయ వ్యవస్థ నశించడం ఇతర పార్టీల పద్ధతి లోప్రభుత్వాలను ఏర్పాటు చేయడం వలన వారి యొక్క అభిప్రాయాలను ఆలోచనలను కూడా పరిగణనలోనికి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంటే, కేంద్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య బద్ధంగా అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

ప్రధానపంత్రి భారతదేశ వాస్తవ రాజకీయ అధిపతి, ప్రభుత్వదినేతగా దేశ రాజకీయాలలో కీలకమైన పాత్రను పోషించటం జరుగుతుంది. జాతికి నాయకత్వం వహించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించటంలో ప్రధానిపాత్ర అద్వితీయమైనది. రాజకీయంగా దేశాన్ని ఏకీకృతం చేయటానికి ప్రధాని పదవి ప్రజలపైన అత్యంత ప్రభావాన్ని చూపించటం జరుగుతుంది.

తన తోటి మంత్రులను సమన్వయం చేసుకుంటు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించటానికి నిరంతరం కృషి చేస్తునే ఉంటాడు. లోకసభకు నాయకుడిగా వ్యవహరిస్తాడు. మంత్రులతోపాటు ప్రధాని కూడా పార్లమెంటుకు సమిష్టి బాధ్యతను వ్యవహరించటం జరుగుతుంది. మంత్రిమండలికి రాష్ట్రపతికి మధ్య వారధిలా వ్యవహరించటం జరుగుతుంది. ఇరుగుపొరుగు దేశాల మధ్య స్నేహపూర్వక సంభంధాలను ఏర్పర్చి మంచి వాణిజ్య సంభంధాలను ఏర్పర్చటంలో ప్రధానమంత్రి పాత్ర కీలకమైనది, దేశంలోని వివిధ రాష్ట్రాలను సమన్వయం చేసుకుంటూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అత్యున్నతమైన స్థానమే ప్రధానమంత్రి పదవి.

## 8.18 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. ప్రధానమంత్రి అధికార విధులను గురించి వివరించుము
2. ప్రధానమంత్రి స్థానాన్ని విపులంగా వివరించుము.
3. భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారి ప్రత్యేకతలను వివరించుము.

## 8.19 ఉపయుక్త గ్రంధాలు :

1. The constitution of India, ministry of law and Justice, Legislative, Department, Government of India, 2009.
2. Dr. B.R. Ambedkar, the constitution of India, Buddham publishers, Jaipur, 2019
3. Dr. B.R. Ambedkar, the constitution of India, Jain Book Agency, Delhi, 2021.
4. Dr. P.K. Agrawal, Dr. K.N. Chaturvedi, commentary on the constitution of India, Prabhat Prakashan, New Delhi, 2017.
5. Lokendra Malik & Anjum Hassan, selected Reflections on Indian constitutional law and Governance, Satyam Law International, Delhi, 2015.
6. Austin Granville, The Indian Constitution: Corner stone of A Nation, Oxford University Press, Oxford, 1999.
7. D. D. Basu, Introduction to the Constitution of India, New York, 2019.

# పాఠం-9
# సంకీర్ణ రాజకీయాల పాత్ర

**లక్ష్యము :**

- భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలు, రాజకీయాలను అర్థం చేసుకోగలరు.
- సంకీర్ణ ప్రభుత్వాల ముఖ్య లక్షణాలను తెలుసుకోగలరు.
- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 2019 వరకు వివిధ సంకీర్ణ ప్రభుత్వాలపై పరిశీలన చేయగలరు తృతీయ కూటమి దిశగా పోకడలు.
- భారతదేశంలోని సంకీర్ణ రాజకీయాలు, ప్రభుత్వాలపై విమర్శ.
- సంకీర్ణ ప్రభుత్వాల ప్రభావం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


9.1 పరిచయం

9.2 సంకీర్ణ రాజకీయాలు-అర్థము

9.3 సంకీర్ణ రాజకీయ లక్షణాలు

9.4 భారత రాజకీయ పార్టీలు

9.5 భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాల కాలగమనం

9.6 మిశ్రమ రాజకీయ సంస్కృతి

9.7 13వ లోక్‌సభ ఎన్నికలు

9.8 14వ లోక్‌సభ ఎన్నికలు

9.9 15వ లోక్‌సభ ఎన్నికలు

9.10 సంకీర్ణ సాధన యొక్క ప్రధాన లోపాలు

9.10.1 జాతీయవాద భావన లేకపోవడం మరియు ప్రాంతీయ వాదం పెరగడం

9.10.2 అవినీతి పెరుగుతుంది

9.10.3 విధానాలను మార్చడానికి నిరంతరం ఒత్తిడి ఉంటుంది.

9.10.4 వివిధ పార్టీలలో సైద్ధాంతిక ఆదర్శాలలో తేడాలు

9.10.5 ప్రధానమంత్రి అధికారాల ఉల్లంఘన

9.11 సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు దోహదపడే అంశాలు

9.12 భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు

9.13 సంకీర్ణ ప్రభుత్వం యొక్క ప్రయోజనాల

9.14 సంకీర్ణ ప్రభుత్వ లోపాలు

9.15 2014 నుండి వివిధ రాష్ట్రాలలో సంకీర్ల ప్రభావంతో ప్రభుత్వాలు ఏర్పాటుకు జరిగిన పరిణామాలు

9.16 సారాంశం

9.17 స్వీయ అంచనా ప్రశ్నలు

9.18 ఉపయుక్త గ్రంథాలు


**9.1 పరిచయం :**

బహుళ పార్టీ వ్యవస్థ గత భారతదేశంలోని ప్రజాస్వామ్యబద్ధమైన వివిధ జాతీయ, ప్రాంతీయ రాజకీయ భారత రాజకీయాలలో కీలక పాత్రను కొనసాగిస్తున్నాయి. భారత రాజకీయ విధానాన్ని పరిశీలించినట్లయి స్థాయిలోను, వివిధ

రాష్ట్రాలలోను ప్రభుత్వాల ఏర్పాటు సంకీర్ణ వ్యవస్థలపై ఆధారపడి ఉన్నదని పేర్కొనవచ్చు. రోజురోజుకు మరింత బలపడి, విస్తృతమైనది. ప్రతి రాజకీయ పార్టీ, జాతీయ పార్టీ అయినా,యితర పార్టీలతో కూటమిని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం, ఆయా అంశాలపై దృష్టి పెట్టవలసిన పరిస్థితి ఆవశ్యకం ఏర్పడినది.

భారత రాజకీయాలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన రోజులు పోయాయి. జాతీయ కాంగ్రెస్ పార్టీ యితర పార్టీలతో ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలతో కూటమిని ఏర్పాటు చేసుకోకుండా ప్రస్తుత పరిస్థితులలో ఒంటరిగా పోటీ చేయలేకపోతుంది. ఈ సంకీర్ణ యుగంలో కేంద్ర స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో, ప్రభుత్వాన్ని దించివేయడంలో ప్రాంతీయ పార్టీలు బలమైన శక్తిగా ఆవిర్భవించాయి.

ప్రాచుర్యం పొందిన జాతీయ పార్టీలు ప్రజాదరణను కోల్పోవడంతోనే తృతీయ ఫ్రంట్ లేదా ఫెడరల్ ఫ్రంట్ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నాయి. భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలు, రాజకీయాలకు సంబంధించిన వివిధ కోణాలను అధ్యయనం చేయవలసిన అవసరం ఈ సందర్భంలో ఎంతైనా ఉంది.

## 9.2 సంకీర్ణ రాజకీయాలు-అర్థము :

కోయిలిషన్ అనే పదం కొయిలిషియో అనే పదం నుండి గ్రహింపబడినది. కోయిలిషియో అనగా "కలిసి పయనించడం" అని అర్థము. వివిధ రాజకీయ పార్టీల ద్వారా ఏర్పడి కొనసాగుతున్న సంకీర్ణ ప్రభుత్వము సంకీర్ణ రాజకీయాలను కలిగి ఉంటుంది. "వివిధ పార్టీలు తమ గుర్తింపును కాపాడుకొంటూ కలిసి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వమే సంకీర్ణ ప్రభుత్వం

అనేక రాజకీయ పరిస్థితులు, పార్టీల బలాబలాలు ఈ విధానానికి దోహదపడతాయి. సంకీర్ణ ప్రభుత్వాలను ఐరోపా, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని అనేక దేశాలలో మనం గమనించవచ్చు. ఈ విధమైన ప్రభుత్వాలను ఫ్రాన్స్, ఇటలీ, నేపాల్, జపాన్, బహుళ పార్టీ వ్యవస్థ కలిగిన భారతదేశంలో కూడా చూడవచ్చు.

ప్రజాభిప్రాయం ఏకీకృత పద్ధతిలో వ్యక్తం కానప్పుడు, రూపొందనప్పుడు, సంకీర్ణ ప్రభుత్వాలు ఉత్పన్నమవుతాయి. స్వాతంత్ర్యంనకు ముందే భారతదేశంలో సంకీర్ణ రాజకీయాలకు బీజాలు పడినప్పటికీ, 1996 తరువాత సంకీర్ణయుగం వ్యాప్తిలోకి వచ్చింది.

## 9.3 సంకీర్ణ రాజకీయ లక్షణాలు :

- సంకీర్ణ రాజకీయాలు కొన్ని లక్షణాలకు కలిగి ఉంటాయి.
- సంకీర్ణంలోని భాగస్వామ్య పార్టీలు ఎన్నికలకు ముందుకాని, ఎన్నికల అనంతరం కాని పొత్తు కుదుర్చుకోవచ్చు.
- అన్ని పార్టీలకు ఆమోదయోగ్యమైన కొన్ని ఉమ్మడి ప్రణాళికను, ఉమ్మడి కార్యక్రమాలను చేపట్టవచ్చు.
- సంకీర్ణ ప్రభుత్వం ఒకే పార్టీ ప్రభుత్వం కాదు, 2 లేదా అంతకంటే ఎక్కువ పార్టీలచే ఏర్పాటు అవుతుంది.
- సంకీర్ణంలోని రాజకీయ పార్టీలు కొన్ని పరిస్థితుల మూలంగా కూటమిగా
- పరిస్థితులు అనుకూలించకపోతే ఉనికిలో లేకుండా పోతాయి.
- సంకీర్ణంలోని భాగస్వామ్య పార్టీలు కొంత రాజీ విధానాన్ని అవలంభించక తప్పదు.
- కొన్ని సందర్భాలలో సంకీర్ణ ప్రభుత్వం తనకు అవసరమైన మద్ధతును యితర రాజకీయ పార్టీలచే
- వెలుపల నుండి పొందవచ్చు.
- సంకీర్ణంలోని పార్టీలు కలిసి ఉండాలనే నిర్బంధం ఉండదు.
- సంకీర్ణ ప్రభుత్వం పెద్ద పరిమాణంలో ఉంటుంది.
- ప్రాంతీయ పార్టీల ఎదుగుదలకు సంకీర్ణ రాజకీయాలే మూలం.

## 9.4 భారత రాజకీయ పార్టీలు :

భారతదేశం పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని రాజ్యాంగం ద్వారా రూపొందించుకుంది. ఈ విధానంలో రాజకీయ పార్టీలు ముఖ్య పాత్ర వహిస్తాయి. ఒకేవిధమైన రాజకీయ ఆశయాలు, ఉద్దేశ్యాలు కలిగిన వ్యక్తుల

సముదాయమే రాజకీయ పార్టీ. నిర్దిష్టమైన రాజకీయ అభిప్రాయాలను పంచుకుంటూ ప్రాతినిధ్యం ద్వారా ప్రభుత్వ అధికారాన్ని సాధించడానికి కృషి చేసే వ్యక్తుల, స్వచ్ఛంద సంస్థను కూడా రాజకీయ పార్టీగా నిర్వచించవచ్చు.

భారతదేశం బహుళత్వం గల సమాజం. అనేక పార్టీలు కలవు. ఈ పార్టీలన్ని భారతదేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకపాత్రను పోషిస్తున్నాయి. భారత ఎన్నికల సంఘం రికార్డుల ప్రక్రియ ప్రకారం 7 జాతీయ పార్టీలు, 36 రాష్ట్ర స్థాయి పార్టీలు, 329 ప్రాంతీయ పార్టీలు, 2044 ఉప ప్రాంతీయ పార్టీలున్నాయి. భారతదేశ పార్టీ వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసినట్లయితే ఏక పార్టీ ఆధిపత్యం, జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీల ఎదుగుదల, సంకీర్ణ రాజకీయాలు, ద్విధ్రువత్వ ఆవిర్భావం, ఫెడరల్ ఫ్రంట్, తృతీయ కూటమి అనే నూతన పోకడలను మనం గమనించవచ్చు.

భారతదేశంలో చాలా ప్రాంతీయ పార్టీలున్నాయి. కుల, మత, జాతి, భాష, ప్రాంతం తదితర అంశాలు భారత రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేస్తున్నాయి. జాతీయ పార్టీల వైఫల్యం, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, కొంతమంది ప్రాంతీయ నాయకుల సమ్మోహన శక్తి, కుల, మత, ప్రాంత, సంస్కృతి, ప్రాంతీయ అసమానతలు, ఆర్థిక అసమానతలు, రాష్ట్రాల పట్ల కేంద్రం ప్రభుత్వం నిర్లక్ష వైఖరి, మొదలగునవి సంకీర్ణ రాజకీయ కూటమికి దోహదపడ్డాయి.

సంకీర్ణ రాజకీయాలకు సంబంధించి భారతదేశంలో కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలు, భారతీయ జనతా పార్టీ వ్యతిరేక పార్టీలు అని రెండు వర్గాలుగా విడిపోయాయి. నిర్దిష్టమైన సైద్ధాంతికంగా అంటే కాంగ్రెస్ వ్యతిరేకవాదం, బి.జె.పి. వ్యతిరేకవాదంగా విడిపోయాయి. ఈ విధానం ద్వారానే సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. బి.జె.పి. కూటమిని NDA కాంగ్రెస్ కూటమిని UPA గా పేర్కొంటున్నాయి. జాతీయ వాదం, లౌకికవాదం అనే రెండు సిద్ధాంతాలను భారత రాజకీయ వ్యవస్థలో కనబడతాయి.

## 9.5 భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాల కాలగమనం :

సంకీర్ణ రాజకీయాలు జాతీయ, రాష్ట్ర స్థాయిలలోను జరగడాన్ని మనం చూస్తున్నాం. ఇటీవల సంవత్సరాలలో సంకీర్ణ ప్రభుత్వాలు అనివార్యమైనాయి. సంకీర్ణ రాజకీయాల పోకడ స్వాతంత్ర్య పూర్వ కాలం నుండే ఉన్నట్లు గోచరిస్తుంది. 1937లో పంజాబులో ఒక విధమైన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. బ్రిటీష్ కేబినేట్ మిషన్ ప్రతిపాదనలు మేరకు 1946లో భారత జాతీయ కాంగ్రెస్ నేతృత్యంలో ముస్లింలీగ్, అకాళీదళ్ మొదలైన పార్టీల మద్ధతుతో జవహర్లాల్ నెహ్రూ ఒక విధమైన సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 1947 నుండి 1967 వరకు కేరళ వంటి కొన్ని రాష్ట్రాలు మినహా అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రాలలోను ఒకే పార్టీ ఆధిపత్యాన్ని కొనసాగించింది.

1967 నుండి సంకీర్ణ రాజకీయాలకు మార్గం ఏర్పడడంతో పాటు అనేక రాష్ట్రాలలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు. ఏర్పడినాయి. బీహార్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, కేరళ, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలలో ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పట్ల ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. నెహ్రూ మరణానంతరం కేంద్రంలో సైతం కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. మునుపటి ఎన్నికలవలే సంపూర్ణ మెజారిటీ పొందలేకపోయింది. 520 లోక్‌సభ స్థానాలకు గాను కేవలం 283 మాత్రమే గెలుచుకోగలిగింది. కాంగ్రెస్ (ఆర్), కాంగ్రెస్ (ఒ) అని రెండు వర్గాలుగా చీలిపోవడంతో 1969 నాటికి బాగా బలహీనపడింది. పలు ప్రాంతీయ పార్టీలు 1967 ఎన్నికలలో అద్భుతమైన విజయాన్ని సాధించి, కేంద్రంలోను, రాష్ట్రాలలో చాలా వరకు సంకీర్ణ రాజకీయాలు భారత రాజకీయ దృశ్యం పై గోచరించాయి.

1977లో కేంద్రంలో జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. భారతీయ లోక్ దళ్ (BLD) కాంగ్రెస్ (డి) సోషలిస్ట్, జనసంఘ్ వంటి కొన్ని పార్టీలు కలిసి, వారితో మమేకమై జనతా పార్టీ అనబడే ఒకే పార్టీని ఏర్పాటు చేసుకున్నాయి. ఒకే పార్టీగా చెప్పుకొన్నప్పటికీ అవి తమ పాత పార్టీ పట్ల విధేయతను చూపుతూ అంతర్లీనంగా సంకీర్ణ ప్రభుత్వంలానే కొనసాగాయి, దీనిని కేంద్రంలో ప్రధమ సంకీర్ణ ప్రభుత్వంగా పరిగణించవచ్చును.

1989 నుండి 1996 వరకు కొన్ని సంకీర్ణ రాజకీయ ప్రయోగాలు జరిగాయి. 1989లో జనతాపార్టీ, లోక్ దళ్ వంటి కొన్ని పార్టీలు కలిసి నేషనల్ ఫ్రంటు ఏర్పాటు చేశాయి. V.P. సింగ్ నాయకత్వంలో నేషనల్ ఫ్రంట్ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగింది. బి.జె.పి. తో పాటు వామపక్ష పార్టీలు బయట నుండి (ప్రభుత్వంలో చేరకుండా) నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్ధతునిచ్చాయి. దాదాపు 18 నెలల పాటు అధికారంలో కొనసాగింది. బి.జె.పి. మద్ధతు ఉపసంహరించుకోవడంతో ప్రభుత్వం అధికారాన్ని కోల్పోవలసి వచ్చింది. కాంగ్రెస్ మద్ధతుతో చంద్రశేఖర్ నాయకత్వంలో జనతాదళ్ ప్రభుత్వం ఏర్పడింది. అయితే కాంగ్రెస్ పార్టీ కూడా ఆరు నెలలోనే తన మద్ధతును ఉపసంహరించుకొంది.

1991లో లోక్‌సభ కు జరిగిన ఎన్నికలలో ఏ ఒక్క పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావలసిన సంఖ్యాబలు బి.జె.పి. రెండవ స్థానంలో నిలిచింది. శ్రీ పి.వి. నరసింహారావు నేతృత్వంలో భారతీయ జాతీయ కాంగ్రెస్, యితర పార్టీలం మద్ధతుతో మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

1996 నుండి సంకీర్ణ రాజకీయాలలో ప్రాచుర్యతను సంతరించుకొంది. యితర పార్టీల మద్ధతు లేకుండా అటు కాంగ్రెస్ గాని, ఇటు బి.జె.పి. గాని పూర్తి మెజారిటీ సంపాదించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయాయి. ఐక్య ప్రగత శీల కూటమి (UPA) లోని భాగస్వామ్య పార్టీలన్ని లెఫ్ట్ పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడి, బి.జె.పి. కి వ్యతిరేకంగా భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఈ దశలో ప్రతికూల అంశాలు కీల పాత్రను పోషించాయి. ఒకటి, కాంగ్రెస్ వ్యతిరేకవాదం, రెండు బి.జె.పి., వ్యతిరేకవాదం. 1999 నాటి ఎన్నికలకు ముందు 23 రాజకీయ పార్టీలను కలుపుకొని భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రజాతంత్ర కూటమి (NDA) ను ఏర్పాటు చేసింది. ఫలితంగా NDA కూటమికి 295 సీట్లను సంపాదించి, మరికొన్ని యితర పార్టీల మద్ధతులో తన బలాన్ని మరించు పెంచుకొని 1999 నుండి 2004 వరకు NDA ప్రభుత్వం కొనసాగింది.

2004 నుండి 2019 వరకు సంకీర్ణ ప్రభుత్వాలు విజయవంతంగా పనిచేసిన ముఖ్యమైన కాలం. కాంగ్రెస్ నేతృత్వంలోని UPA డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా రెండు పర్యాయాలు 2004-2009, 2009-2014 వరకు విజయవంతంగా ప్రధమ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం పనిచేసింది.

2014లో బి.జె.పి. నాయకత్వంలోని NDA సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టింది. సంపూర్ణ మెజారిటీ సాధించినప్పటికి బి.జె.పి. తన NDA కూటమి ద్వారానే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రిగా నరేంద్రమోడి నాయకత్వంలో NDA ప్రభుత్వం కేంద్రంలోను, అనేక రాష్ట్రాలలోను విజయవంతంగా పనిచేసింది. యితర పార్టీలతో పొత్తు లేకుండా కూడా బి.జె.పి. సొంతంగా గెలవగలను అనే పరిస్థితి ఏర్పడింది. 2019 సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించింది.

దేశంలోని అనేక ప్రాంతీయ పార్టీలు, ఆమ్లుద్కి, టి.ఆర్.ఎస్. కాంగ్రెస్ ఆధ్వర్యంలో థర్డ్ ఫ్రంట్ ఆవిర్భాని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెసేతర, బి.జె.పి. యేతర ఫెడరల్ ఫ్రంట్ ప్రభుత్వంను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ త్వరలోనే నూతన కూటమి ఆవిర్భావం జరగవచ్చు.

### 9.6 మిశ్రమ రాజకీయ సంస్కృతి :

మిశ్రమ రాజకీయ సంస్కృతి అనేది భారత రాజకీయ పార్టీ వ్యవస్థకు గల మరొక లక్షణం. కుల, మత, వర్గాలతో ఒక ప్రక్క, లౌకిక వర్గాలతో మరొక ప్రక్క రాజీ చేసుకోవడంలో అన్ని పార్టీలు సంకీర్ణ రాజకీయాలకు నాంది పలికాయి.

ఉపయోగితా రాజకీయాల దృష్ట్యా పార్టీలు ఆ వర్గాలైతో ఎన్నికల పొత్తును ఏర్పరచుకుంటున్నాయి. ముస్లిం లీగ్ కేరళ, అస్సాం, తమిళనాడు, తెలంగాణలో తెలుగుదేశంతో ఇటీవల కాంగ్రెస్ ఏర్పరచుకున్న ఎన్నికల పొత్తును ఉదాహరణగా పేర్కొనవచ్చు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా తమ సైద్ధాంతిక విధానలకు విరుద్ధంగా పార్టీలు మిశ్రమ రాజకీయ సంస్కృతిని వ్యాప్తి చేస్తున్నాయి. నేషనల్ ఫ్రంట్, తృతీయ ఫ్రంట్ ఆవిర్భావంచకు దారితీశాయి.

1901లో ప్రతి పక్షాలు ఏర్పరచుకున్న గ్రాంట్ అలయన్స్ లక్ష్మ సాధనలో విఫలమయింది. "పాలిటిక్స్ ఆఫ్ స్కేర్సిటీ" అనే గ్రంధంలో ప్రొఫెసర్ మైరన్ వీనర్ భారతదేశంలోని రాజకీయ పార్టీల మీద ఒత్తిడి వర్గాల ప్రాబల్యం పాత్రను వివరించారు. ఆసక్తి వర్గాలు అభివృద్ధి క్రమంలో అనైక్యత, అసంఘటిత్వం, అసత్యం మొదలగు అంశాలచే ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేజిక్కించుకునేందకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

సంకీర్ణ రాజకీయాలకు ప్రధానం కారణం జాతీయ స్థాయిలో ప్రధాన రాజకీయ పార్టీలు బలహీనం కావడం మరియు ఎన్నికలలో గెలుపొందిన, ఓడిపోయిన పార్టీల మధ్య ఓట్ల వ్యత్యాసం కేవలం 2 నుండి 5 శాతం మాత్రమే. ఈ 2 శాతం నుండి 5 శాతం ఓట్లు ప్రాంతీయ లేదా ఉప ప్రాంతీయ పార్టీల ఆధీనంలో ఉంటున్నాయి. అందువల్ల గెలవాలంటే దేశంలోని ప్రధాన పార్టీలన్నింటికి ప్రాంతీయ పార్టీలతో సంబంధాలు ఏర్పరచుకోవడం తప్పనిసరిగా మారింది.

### 9.7 13వ లోక్‌సభ ఎన్నికలు :

1998 ఎన్నికల అనంతరం జరిగిన పరిణామాల నుండి పాఠాలు నేర్చుకున్న బి.జె.పి. ఎన్నికల ముందే (1999) జాతీయ ప్రజాస్వామ్య కూటమి (NDA) ను ఏర్పాటు చేసింది. అణు పరీక్షలు, కార్గిల్ యుద్ధం వంటి

సంఘటనలు, బి.జె.పి. కి లభించింది. 1999 ఎన్నికలలో బి.జె.పి. 182 స్థానాలు పొందగా, కాంగ్రెస్ 114, లెఫ్ట్ పార్టీలు 37, AIDMK 10, DMK 12, శివసేన 15 టిడిపి 29, SP 26 స్థానాలు పొందాయి. NDA కూటమికి స్పష్టమైన మెజారిటీ సంపాదించడంతో వాజ్ పేయి ప్రభుత్వం ఏర్పడిందే. తమ ప్రభుత్వ హయాంలో ఆర్థిక అభివృద్ధి రేటు పెరిగిందని ప్రకటిస్తూ, "భారతదేశం వెలిగిపోతుంది", "అంతా బాగుంది" అనే నినాదంతో 2004 సాధారణ ఎన్నికలకు ముందే లోక్ సభ ను రద్దు చేసి ఎన్నికలకు సిద్ధమైంది NDA

## 9.8 14 వ లోక్‌సభ ఎన్నికలు :

సంకీర్ణ రాజకీయాల యుగం అనివార్యమైందనే వాస్తవాన్ని గుర్తించిన కాంగ్రెస్ యితర ప్రాంతీయ పార్టీలతో ఇతకట్టి "ప్రగతిశీల ప్రజాస్వామ్య కూటమి" (UPA) ని ఏర్పాటు చేసుకుని NDA వ్యూహాన్ని తిప్పికొట్టే ప్రయత్నం చేసింది. 2004 మే లో జరిగిన ఎన్నికల్లో సోనియాగాంధీ నాయకత్వం, ఆకర్షణ కీలక పాత్ర పోషించింది. ఈ ఎన్నికల్లో 6 జాతీయ పార్టీలు, 51 ప్రాంతీయ పార్టీలు, గుర్తింపు పొందని రిజిష్టర్డ్ పార్టీలు 173 పాల్గొన్నాయి. మిశ్రమ రాజకీయ సంస్కృతికి 14వ లోక్ సభ ఎన్నికలు కొనసాగింపుగా పేర్కొనవచ్చు.

కాంగ్రెస్ 145 స్థానాలు, బి.జె.పి. 138, లెఫ్ట్ పార్టీ 53, 85P 19.. DMK 16 RJD 24. S. P. 36, శివసేన 12, NSP 9 సీట్లు సాధించాయి. UPA కూటమికి స్పష్టమైన మెజారిటీ రావడంతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకురాలిగా సోనియగాంధీ ఎంపిక కావడం జరిగింది. అయితే ఒక విదేశీ వనిత ప్రధానమంత్రి పదవికి అర్హురాలు కాదని బి.జె.పి. ప్రకటించడంతో సోనియగాంధీ తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొని, డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఎంపిక చేయటం జరిగింది. ఈ దశలో ఉమ్మడి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని సంకీర్ణ ప్రభుత్వాన్ని కొనసాగించారు. NDA ప్రభుత్వానికి లెఫ్ట్ పార్టీలు వెలుపలి నుండి మద్ధతునిచ్చాయి.

## 9.9 15 వ లోక్‌సభ ఎన్నికలు :

15వ లోక్‌సభ ఎన్నికలలోను UPA కూటమి విజయం సాధించి, సంకీర్ణ ప్రభుత్వాన్ని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో కొనసాగించారు. దేశ చరిత్రలో అత్యంత విఫలమైనట్లుగా ఈ కాలాన్ని గమనించవచ్చు. UPA 206 సీట్లు, తృతీయ ఫ్రంట్ 15, ఫోర్త్ ఫ్రంట్కు 22 స్థానాలు దక్కించుకున్నాయి. ఉమ్మడి ఎజెండా అంశాలతో ప్రభుత్వాన్ని ఏర్పరచి సంకీర్ణ వ్యవస్థకు, రెండవ సారి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం 222 బిల్లును ప్రవేశపెట్టి, 165 బిల్లును మాత్రమే ఆమోదించగలిగారు. ఈ దశలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

16వ లోక్‌సభ ఎన్నికలలో NDA 543లో 282 సీట్లతో సంపూర్ణ మెజారిటీ సాధించింది. 15వ లోక్‌సభ కంటే 166 సీట్లు ఎక్కువ. ప్రధాని అభ్యర్థి నరేంద్రమోడి 2014 మే 26 న భారతప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ లో ఒక పార్టీ ప్రతిపక్ష పార్టీగా పరిగణించాలంటే మొత్తం (545) కనీసం 10% ఉండాలి. కాని 16వ లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు లేరు. INC కి 44 సీట్లు మాత్రము వచ్చాయి.

## లోక్‌సభ ఎన్నికల ఫలితాలు :

భారతదేశంలో 16వ లోక్‌సభ ఎన్నికలు 2014లో 9 విడతలుగా జరిగినవి. కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు UPA గా ఒకవైపు, BJP దాని మిత్ర పక్షాలు NDA గా ఒకవైపు పోరాడినవి. కాంగ్రెస్ తరుపున శ్రీమతి సోనియాగాంధీ, BJP తరుపున శ్రీ నరేంద్రమోడీ సంకీర్ణ కూటములుగా ఎన్నికల ప్రచారం చేశారు. NDA 29 పార్టీల కలయిక. రెండు కూటములు తమ ఎన్నికల ప్రణాళికలను విడుదల చేశాయి. అయితే లోక్‌సభ లో NDA కూటమికి నాయకత్వం వహించిన BJP పార్టీ స్వంతంగా 282 స్థానాలు సాధించి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ సాధించినప్పటికీ సంకీర్ణ భాగస్వామిగానే ప్రభుత్వ ఏర్పాటు జరిగింది.

BJP 39% ఓట్లు సంపాదించినది. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ ఎన్నికలలో తొలిసారిగా "పై ఉన్న అభ్యర్థులు ఎవ్వరూ కాదు" నోటా మీటను ఈవియమ్ లో ఏర్పాటు చేశారు. ఎన్నికలలో నీ చేస్తున్న వారిలో ఎవ్వరు నచ్చని పక్షంలో తిరస్కరణ ఓటును అవకాశం కల్పించారు.

సాధారణంగా ఎన్నికల ముందు కూటమిగా ఏర్పడి, ఎన్నికల అనంతరం విచ్ఛిన్నం అయ్యే కూటములు కూడా భారత రాజకీయ వ్యవస్థలో కనబడుతుంది. అనేక పార్టీలు తమ యొక్క విస్తృత అభివృద్ధి మనుగడను దృష్టిలో ఉంచుకొని పొత్తులకు ప్రాధాన్యత యిస్తాయి. ఫలితంగా సంకీర్ణ రాజకీయ వ్యవస్థ సక్రమంగా కొనసాగడానికి అనేక ఆటంకాలు . అందుకు భారతదేశంలో ఉన్న సంకీర్ణ కూటములు, వాటి నిర్మాణం, కార్యకలాపాలను మనం

గమనించవచ్చు. బహుళ పార్టీ వ్యవస్థలో రాజకీయ సుస్థిరత అనేది చాలా కష్టం. రాజకీయ అస్థిరత్వం అనేది ముఖ్యంగా బహుపార్టీల వలన కలుగుతుంది.

సుస్థిర పాలన, దేశాభివృద్ధి ముఖ్యమనుకున్న సామాన్య ప్రజలు విజ్ఞతతో పటిష్టమైన ప్రభుత్వ వ్యవస్థ ఏర్పాటుకు అనుకూలంగా ప్రాంతీయతత్వంను విడనాడి, జాతీయ సమైఖ్యత అనుకూలంగా ఓటర్లు తమ తీర్పును ఇవ్వవలసి ఉంటుంది.

2019 సార్వత్రిక ఎన్నికల ద్వారా 17న లోకసభ ఏర్పడింది. నరేంద్రమోడి NDA భాగస్వామ్యం రెండోసారి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్వహణ భాద్యతను తీసుకున్నారు.

## 9.10 సంకీర్ణ సాధన యొక్క ప్రధాన లోపాలు :

- జాతీయవాద భావన లేకపోవడం మరియు ప్రాంతీయ వాదం పెరగడం.
- అవినీతి పెరుగుతుంది.
- విధానాలను మార్చడానికి నిరంతరం ఒత్తిడి ఉంటుంది.
- వివిధ పార్టీలలో సైద్ధాంతిక ఆదర్శాలలో తేడాలు.
- ప్రధానమంత్రి అధికారాల ఉల్లంఘన.

### 9.10.1 జాతీయవాద భావన లేకపోవడం మరియు ప్రాంతీయ వాదం పెరగడం :

జాతి సమగ్రత, ఉమ్మడి లక్ష్యం, జాతీయ స్పూర్తి, జాతీయ నాయకుల స్వాతంత్ర్య లక్షణాలను విస్మరించి, రాజకీయ పార్టీలు, నాయకులు ప్రజలలో ప్రాంతీయ భావాలను వ్యాప్తి చెందించి పార్లమెంట్లో తమ సంఖ్యా బలంను పెంచుకుంటున్నాయి. వివిధ రకాలైన ఆర్థిక, సామాజికపరమైన అసమానతలను బహిరంగ పరచి, ప్రజలలో వాటి పట్ల ఉండే అభిప్రాయాలను దురభిప్రాయాలుగా మారి ప్రాంతీయ వైషమ్యాలను, విద్వేషాలను ప్రేరేపిస్తున్నాయి. ఫలితంగా జాతీయ స్థాయిలో ఓటర్లు ప్రాంతీయ పార్టీలకు పట్టము కట్టపెడుతున్నారు. చిన్న, చిన్న రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రణాళికలను విధానాలను, కొన్ని సందర్భాలలో విస్మరించి, మిగిలిన పార్టీలతో పొత్తు పెట్టుకొని అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. విభిన్నమైన వాదనలు, విధానాలు జాతీయ స్థాయిలో రాజకీయ నాయకులను కలవరపెడుతున్నాయి. పన్నుల సేకరణ, ఆదాయ వనరుల పంపిణి, నదీ జలాలు, యితర రాష్ట్రాల పట్ల వివక్షత ప్రాంతీయవాదం పెరగడానికి కారణం అవుతున్నాయి.

### 9.10.2 అవినీతి పెరుగుతుంది :

సంకీర్ణ ప్రభుత్వ విధానంలో ప్రభుత్వ మనుగడ దినదినగండంగా మారుతుంది. పాలకులు ప్రభుత్వ విధానాలపై, కార్యక్రమాల అమలు పై అంతగా శ్రద్ధ పెట్టలేకపోతారు. ఫలితంగా అధికారులలో అలసత్వం పెరుగుతుంది. అవినీతికి, లంచగొండితనానికి, భానిసలై ప్రభుత్వం పట్ల అగౌరవ భావం ఏర్పడుతుంది. వివిధ పార్టీలు సంకీర్ణ వ్యవస్థలో తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి అధికార దుర్వినియోగానికి పాల్పడతారు. ఫలితంగా వివిధ రకాలైన స్కామ్లు చేయడానికి అవకాశం ఉంటుంది.

రాష్ట్రాలు తమ వాటాలను పెంచుకోవడానికి, ప్రాంతీయ అసమానతలు రెచ్చగొట్టి, విద్వేషాలను పెంపొందించడానికి అవకాశం అవుతుంది. ఫిరాయింపులు లేక పార్టీల మార్పిడి భారత రాజకీయ వ్యవస్థ అవినీతికి దోహదపడుతుంది. ఫిరాయింపుల సమస్య 4 వ సాధారణ ఎన్నికల తరువాత ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నప్పటికి ఈ సమస్య స్వాతంత్ర్యం లభించిన నాటి నుండి ఉంది. కాంగ్రెస్ పార్టీ తమ ప్రాబల్యాన్ని కోల్పోడంతో, రాజకీయ పార్టీలు, వాటి ఆదర్శాలతో సంబంధం లేకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఒప్పందాలు చేసుకోవడంతో విభిన్న పార్టీలకు చెందినవారు రాజకీయ లబ్ధికొరకు తమ స్వంతపార్టీలను వదలి, మరొక వర్గంలో చేరిపోవడానికి బేరసారాలు కొనసాగిస్తున్నారు.

### 9.10.3 విధానాలను మార్చడానికి నిరంతరం ఒత్తిడి ఉంటుంది :

సంకీర్ణ ప్రభుత్వంలో వివిధ పార్టీల కలయిక. ప్రధానమైన ఎన్నికల ఎజెండాను ప్రక్కన పెట్టి, పొత్తుకు అంగీకరించిన పార్టీల ఒత్తిడి మేరకు ప్రభుత్వం విధానాలను రూపొందించుకోవలసి ఉంటుంది. శాశ్వత ప్రాతిపదికపైన తయారు చేయవలసిన విధానాలకు, తాత్కాలిక ప్రయోజనాలకు, ఒత్తిడిలకు గురిఅవుతున్నాయి.

అమలు చేస్తున్న వివిధ ప్రాజెక్టులను ప్రక్కన పెట్టి. జాతీయ ప్రయోజనాలను ప్రక్కన పెట్టి చిన్న రాష్ట్రాలు, ప్రాంతీయ రాజకీయ ఒత్తిడిలకు లోనై, తమ విధానాలను మార్చుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఫలితంగా వాటి నిర్మాణం, నిర్వహణ, భారం ఎక్కువై, వాటిని కొనసాగించడం కష్టం అవుతుంది. సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్య పార్టీలు, కూటముల మధ్య విభేదాలు రావడానికి అవకాశం ఉంటుంది.

పార్టీలలోని అంతర్గత, ముఠాపరమైన కీచులాటలు పార్టీ విచ్ఛిన్నత దారితీస్తుంది. ప్రభుత్వం పూర్తి కాలం అధికారంలో కొనసాగించుకోవడానికి పార్టీలను, వ్యక్తులను, ప్రాంతాలను మచ్చిక చేసుకోవలసి ఉంటుంది. ఈ విధానం వల్ల ప్రాంతాల మధ్య వైవిధ్యం పెరిగి, అంతర్గత భేధాలు, ప్రాంతీయతత్వం పెంపొందుతుంది.

### 9.10.4 వివిధ పార్టీలలో సైద్ధాంతిక ఆదర్శాలలో తేడాలు :

సంకీర్ణ వ్యవస్థలో ఎన్నికల ముందు గాని, పార్టీ ఆవిర్భావ సమయంలో గాని వివిధ పార్టీలు రూపొందించుకున్న విధానాలను, సిద్ధాంతాలను విస్మరించి, తమ ఆదర్శాలకు దగ్గరగా ఉన్న, భావజాలం కలిగి ఉన్న పార్టీలతో పొత్తుపెట్టు కోవడానికి అధిక ప్రాధాన్యతను ఇస్తాయి. బహుళ పార్టీ వ్యవస్థలో రాజకీయ సుస్థిరత చాలా కష్టం. ఇది తిరుగు లేని యదార్థం, జాతీయ పార్టీలు, వామపక్ష పార్టీలు, మతతత్వ పార్టీలు మరియు ప్రాంతీయ పార్టీలు విభిన్న సైద్ధాంతికపరమైన ఆదర్శాలను కలిగి ఉంటాయి.

కాని సంకీర్ణ విధానంలో వాటిని ప్రక్కన పెట్టి, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా పొత్తుకు అంగీకరిస్తున్నామని ప్రకటిస్తాయి. సాధారణంగా రాజకీయ పార్టీలు ఒక ప్రాతిపదికపై సభ్యులను చేర్చుకొని పటిష్ఠమైన సంస్థ నిర్మాణం కలిగి సుశిక్షితులైన కార్యకర్తలతో పనిచేస్తాయి. అయితే మన దేశంలో కార్యకర్తలు కలిగిన పార్టీలు బహు తక్కువ. ఒక CPI మరియు BJP లను మినహాయిస్తే సుశిక్షితులైన కార్యకర్తలు యితర రాజకీయ పార్టీలలో లేరు, అందుచేత వివిధ పార్టీలు తమ ఆదర్శాలను, ఆశయాలను తాత్కాలికంగా ప్రక్కనపెట్టి సంకీర్ణంలో కీలకపాత్ర వహిస్తున్నాయి.

### 9.10.5 ప్రధానమంత్రి అధికారాల ఉల్లంఘన :

సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఎంపిక చాలా క్లిష్టమైనది. ఎన్నికలందు ఉమ్మడి అభ్యర్థిగా ప్రచారము చేయటం. వలన తప్పనిసరిగా ఆ అభ్యర్థినే ప్రధానిగా ఎంపిక చేయాలి. ఫలితంగా అధికార విధుల నిర్వహణలో ప్రధానమంత్రి సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. ఉమ్మడి భాగస్వామ్య పక్షాల ఆశలను, విధానాలను చక్కదిద్దటానికి, అధికార దుర్వినియోగానికి తలవంచవలసి వస్తుంది.

సంపూర్ణ మెజారిటీ ఉన్న ఎడల ప్రధానమంత్రి తమ కార్యకలాపాలను యదేచ్ఛగా వినియోగించుకోవచ్చు. జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ విషయాలలో అనేక పార్టీలను సంప్రదించి తమ విధానాలను బహిర్గతం చేయవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బిల్లులను ఆమోదింపజేయడంలో విఫలం అవటానికి అవకాశం ఉంటుంది. మంత్రివర్గ ఎంపిక, మార్పులు చేర్పులు, అధికార వినియోగంలో స్వంత నిర్ణయాలకు అవకాశం తక్కువగా ఉంటుంది. దౌత్యపరమైన, వాణిజ్యపరమైన, వివిధ దేశాలతో ఒప్పందాలు మొదలగు విషయాలలో ప్రధానమంత్రికి ప్రాముఖ్యత ఉండదు.

## 9.11 సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు దోహదపడే అంశాలు :

- సంకీర్ణ ప్రభుత్వం అనేది బహుమానం, పదార్థం లేదా మానసిక ప్రయోజనం కోసం ఏర్పడుతుంది.
- సంకీర్ణం కనీసం ఇద్దరు భాగస్వాముల ఉనికిని సూచిస్తుంది.
- సంకీర్ణం వ్యవస్థ యొక్క అంతర్లీన సూత్రం. నిర్దిష్ట ఆసక్తి యొక్క తాత్కాలిక సంయోగం యొక్క సాధారణ వాస్తవం పై నిలుస్తుంది.
- సంకీర్ణ రాజకీయాలు స్థిరంగా ఉండవు. కానీ సంకీర్ణ ఆగడాలు మరియు సమూహాలు కరిగిపోయి కొత్తవాటిని ఏర్పరచవచ్చు. కాబట్టి ఇది డైనమిక్ వ్యవహారం.
- సంకీర్ణ రాజకీయాల కీలకాంశం రాజీ, ధృఢమైన సిద్ధాంతానికి అందులో స్థానం లేదు.
- సంకీర్ణం కనీస కార్యక్రమం ఆధారంగా పనిచేస్తుంది. ఇది సంకీర్ణంలోని ప్రతి భాగస్వామికి అనువైనది కాకపోవచ్చు.
- సంకీర్ణ రాజకీయాలకు భావజాలం కాదు, వ్యావహారిక సత్తావాదం ప్రధాన లక్షణం.

- రాజకీయంగా సర్దుబాట్లు చేసుకోవడంలో సత్రాలను ప్రక్కన పెట్టాల్సి రావచ్చు. కూటమి సర్దుబాటు లక్ష్యం అధికారాన్ని చేజిక్కించుకోవడమే.
- ఉమ్మడి మేనిఫెస్టో ఆధారంగా ఓటర్లను ప్రలోభపెట్టెందుకు అన్ని పార్టీలకు ఉమ్మడి వేదిక కల్పిస్తున్నందున ముందస్తు ఎన్నికల కూటమిగా పరిగణించబడుతుంది. ఎన్నికల అనంతరం ప్రభుత్వాన్ని నడపడానికి వీలు కల్పించే ఉద్దేశించబడింది.

## 9.12 భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు :

| కాలం | సంకీర్ణ ప్రధానమంత్రి | పార్టీ |
|---|---|---|
| 1977-1979 | జనతాపార్టీ మొరార్జీ దేశాయ్ | కాంగ్రెస్ (O) |
| 1979-1980 | చరణ్ సింగ్ | జనతా పార్టీ (సెక్యులర్) |
| 1989-1990 | వి.పి. సింగ్ | నేషనల్ ఫ్రంట్ (జనతాదళ్) |
| 1990-1991 | చంద్రశేఖర్ | సమాజ్వాది జనతాపార్టీ |
| 1996-1997 | H.D. దేవెగౌడ | జనతాదళ్ |
| 1997-1998 | I.K గుజ్రాల్ | జనతాదళ్ |
| 1997-1998 | A.B. వాజ్పాయ్ | భారతీయ జనతా పార్టీ |
| 1999-2004 | A.B. వాజ్పేయ్ | NDA (భారతీయ జనతా పార్టీ) |
| 2004-2009 | మన్మోహన్ సింగ్ | UPA (కాంగ్రెస్) |
| 2009-2014 | మన్మోహన్ సింగ్ | UPA (కాంగ్రెస్) |
| 2014-2019 | నరేంద్రమోడి | NDA (భారతీయ జనతా పార్టీ) |
| 2019- | నరేంద్రమోడి | NDA (భారతీయ జనతా పార్టీ) |

సంకీర్ణ ప్రభుత్వాలు కొనసాగినాయి.

## 9.13 సంకీర్ణ ప్రభుత్వం యొక్క ప్రయోజనాలు :

- ప్రభుత్వ పనితీరులో విభిన్న ప్రయోజనాల వసతి ఉంది.
- సంకీర్ణ ప్రభుత్వం అంచనాలను అందుకోవడానికి మరియు వివిధ సమూహాల మనోవేదనలను పరిష్కరించడానికి ఒక ఛానెల్గా పనిచేస్తుంది.
- భారతదేశం చాలా విభిన్నమైన దేశం. విభిన్న సంస్కృతులు, భాషలు, కులాలు మరియు జాతులు ఉన్నాయి. దీని వలన సంకీర్ణ ప్రభుత్వానికి ఎక్కువ ప్రాతినిధ్య స్వభావం మరియు ఓటర్ల ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది.
- సంకీర్ణ ప్రభుత్వంలో వివిధ రాజకీయ పార్టీలు తమ సొంత సిద్ధాంతాలు లేదా అజెండాలను కలిగి ఉంటాయి. అయితే ప్రభుత్వ విధానానికి సంకీర్ణ భాగస్వాములందరి సమ్మతి అవసరం. అందువల్ల సంకీర్ణ ప్రభుత్వం ఏకాభిప్రాయ ఆధారిత రాజకీయాలకు దారితీస్తుంది.

- సంకీర్ణ రాజకీయాలు భారత రాజకీయ వ్యవస్థ యొక్క సమాఖ్య నిర్మాణాన్ని బలపరుస్తాయి. సంకీర్ణ ప్రభుత్వం
- ప్రాంతీయ డిమాండ్లకు మరింత సున్నితంగా ప్రతిస్పందిస్తుంది.
- సంకీర్ణ ప్రభుత్వం నిరంకుశ పాలన అవకాశాలను తగ్గిస్తుంది. ప్రభుత్వ పనితీరులో ఒకే రాజకీయ పార్టీ ఆధిపత్యం తగ్గడమే యిందుకు కారణం. సంకీర్ణ సభ్యులందరూ నిర్ణయం తీసుకోవడంలో పాల్గొంటారు.

### 9.14 సంకీర్ణ ప్రభుత్వ లోపాలు :

- సాధారణంగా సంకీర్ణ ప్రభుత్వం అస్థిరతకు గురవుతాయి.
- కూటమి సభ్యుల మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాలు ప్రభుత్వ పతనానికి దారి తీస్తున్నాయి.
- ప్రధానమంత్రి ఏదైనా ప్రధాన నిర్ణయాలు తీసుకునే ముందు సంకీర్ణ భాగస్వాములను సంప్రదించవలసి ఉంటుంది.
- స్టీరింగ్ కమిటీ లేదా సంకీర్ణ భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ సూపర్ క్యాబినెట్ గా వ్యవహరిస్తుంది.
- మంత్రి వర్గం యొక్క ప్రాముఖ్యత, పనితీరులో బలహీనపరచబడుతుంది.
- సంకీర్ణ ప్రభుత్వంలోని చిన్నాచితకా వర్గాలు "కింగ్ మేకర్" పాత్ర పోషించే అవకాశం ఉంటుంది. వారు పార్లమెంట్లో బలం కలంటే ఎక్కువ డిమాండ్ చేస్తారు.
- ప్రాంతీయ పార్టీల నాయకులు జాతీయ నిర్ణయాధికారంలో ప్రాంతీయ వాస్తవాలను ప్రవేశపెడతారు. కేంద్ర కార్యనిర్వాహక అధికారాన్ని తమ మార్గాలలో పనిచేయాలని ఒత్తిడి తెస్తారు. లేకుంటే కూటమి నుండి తప్పుకుంటామని బెదిరిస్తారు.
- సంకీర్ణ ప్రభుత్వాల సభ్యులు పరిపాలనా వైఫల్యాలకు మరియు లోపాలకు భాద్యత వహించరు. వారు సామూహిక మరియు వ్యక్తిత భాద్యతల నుండి తప్పించుకోవడం ద్వారా మిమ్ము ఆడవచ్చు.

### 9.15 2014 నుండి వివిధ రాష్ట్రాలలో సంకీర్ల ప్రభావంతో ప్రభుత్వాలు ఏర్పాటుకు జరిగిన పరిణామాలు :

2014 నుండి పలు రాష్ట్రాలలో పిరాయింపు యమ్.ఎల్.ఏ. ల మద్ధతుతో చాలా ? ఏర్పడ్డాయి. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల మధ్య అధికార మార్పులు జరిగినాయి.

ఉదాహరణ:

అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 2014 శాసన సభా ఎన్నికలలో మొత్తం 60 సీట్లకు గాను కాంగ్రెగ్రెస్ పార్టీ 42 స్థానాలలో గెలుపొంది అతి పెద్ద పార్టీగా అవతరించింది. అప్పుడు కేవలం 11 స్థానాలలోనే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 2016లో ముఖ్యమంత్రి పెమాఖండూ సహా మొత్తం 41 మంది కాంగ్రెస్ యమ్.ఎల్.ఏ. లు ఆ పార్టీ నుండి పిరాయించి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నార్త్ ఈస్ట్ డెమోక్రెటిక్ అలయెన్స్కు చెందిన పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ ప్రదేశ్లో చేరి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది.

2014 జమ్ము కాశ్మీర్లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ లభించలేదు. పీడిపి 28 సీట్లను సాధించగా భారతీయ జనతా పార్టీ 25 స్థానాలు సాధించింది. పార్టీల మధ్య సయోధ్య కుదరక ప్రభుత్వం ఏర్పాటు కాలేదు. ఎట్టకేలకు పీడిపితో కలిసి అధికారం పంచుకునేందుకు భారతీయ జనతా పార్టీ ముందుకొచ్చింది. పీడిపి అధ్యక్షరాలు మెహబూబా ముఫ్తి నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. 2018లో కాషాయ పార్టీ మద్ధతు ఉపసంహరించుకోవడంతో ముఫ్తీ సర్కారు కప్పకూలింది.

బీహార్లో 2015 శాసనసభ ఎన్నికల అనంతరం నితీష్ కుమార్ నేతృత్వంలో జేడీ(యూ), ఆర్జేడీ, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ కూటమిలో చీలికలు తెచ్చేందుకు కాషాయ పార్టీ గట్టిగానే కృషి చేసింది. ఫలితంగా 2017లో జేడీ(యూ) భాజపా సర్కారు ఇక్కడ కొలువుదీరింది.

ఉత్తరాఖండ్ రాష్ట్రం 2016 మార్చిలో 9 మంది శాసనసభ్యులు ప్రభుత్వానికి మద్ధతు ఉపసంహరించుకోవడంతో నాడు హరీశ్ రావత్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు సంక్షోభంలో పడింది. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ప్రభుత్వాన్ని పునః స్థాపించింది.

గోవా రాష్ట్రంలో 2017 ఎన్నికల్లో 40 సీట్లకు గాను కాంగ్రెస్ 17 స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించింది. భాజపా 13 స్థానాలకు పరిమితమైంది. అయినప్పటికి ఇతర పార్టీలకు చెందిన 10 మంది సభ్యులు ఓ కాంగ్రెస్ సభ్యుని మద్ధతుతో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే 2019లో కాంగ్రెస్ నుండి మరో 15 మంది శాసన సభ్యులు భాజపా తీర్థం పుచుకున్నారు.

మణిపూర్ రాష్ట్రంలో 2017లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గాను కాంగ్రెస్ 20 చోట్ల విజయం సాధించి అతి పెద్ద పార్టీగా అవతరించింది. 21 స్థానాల్లో మాత్రమే గెలుపొందిన భాజపాకు ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్ నుండి పిలుపు వచ్చింది. 9 మంది కాంగ్రెస్ సభ్యుల మద్ధతుతో భాజపా నాడు అధికారం చేపట్టింది.

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 2018 అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ కమలానాథ్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పార్టీ సమ్యత్యులు, స్వతంత్రులు కలిపి మొత్తం 121 మంది సభ్యుల మద్దతుతో ఆయన కూడగట్టారు. అయితే, జ్యోతిరాదిత్య సింధియా సహాయ మొత్తం 26 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు తిరుగుబాటు ప్రకటించారు. సెలతో 2020 మార్చిలో కాంగ్రెస్ సర్కార్ కుప్పకూలి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని భాజపా సర్కారు కొలువుదీరింది.

## 9.16 సారాంశం :

సాధారణ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రానప్పుడు, పార్టీలు పార్లమెంటులోని మెజారిటీ పార్టీల మద్దతుతో సంకీర్ణ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేస్తాయి. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పార్టీలను కలిగి ఉండే మైనారిటీ క్యాబినెట్ ను ఏర్పాటు చేస్తాయి. సాధారణ ఎన్నికల్లో ఒక పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు పార్టీలు సంకీర్ణ క్యాబినెట్లను ఏర్పాటు చేస్తాయి. ఒకే పార్టీపై ఆధారపడిన చాలా ప్రభుత్వాలు సాధారణంగా తమ మెజారిటీని కొనసాగించ గలిగినంత మేరకు మరింత స్థిరంగా ఉంటాయి.

## 9.17 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. సంకీర్ణ రాజకీయాల అర్థము మరియు లక్షణాలను పేర్కొనము ?
2. భారతదేశంలో సంకీర్ణ రాజకీయాల కాలగమనాన్ని వివరించండి ?
3. సంకీర్ణ ప్రభుత్వం యొక్క లోపాలను పేర్కొనము ?
4. ఏ పరిస్థితుల్లో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు ?
5. సంకీర్ణ ప్రభుత్వంలో జాతీయ ఇబ్బందులు లేదా సంక్షోభ సమయంలో సృష్టించబడతాయి ?
6. రాజకీయ కలహాలు సంకీర్ణ ప్రభుత్వానికి అనుకూల, ప్రతికూల అంశాలు ఏమిటి?

## 9.18 ఉపయుక్త గ్రంథాలు :


1. Telugu Academe.
2. UPSC Civil Service Exmas.
3. The Era of Coalition politics.
4. Federalism and Coalition Government in India.


**శ్రీ పసుమర్తి అప్పారావు.**

# పాఠం-10
# గవర్నర్ - నియామకం అధికారాలు మరియు విధులు

**లక్ష్యము :**

భారత రాజకీయ చరిత్రలో గవర్నరు వ్యవస్థకు ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. రాష్ట్ర పాలనా ప్రక్రియలో ముఖ్యమంత్రి ముందు గవర్నరు పదవి ఆవిర్భవించింది అనే విషయం గమనించాలి.

బ్రిటీష్ - భారత రాజ్యాంగ చరిత్రలో రాష్ట్ర పరిపాలన గవర్నరు నిర్వహించేవారు. అటువంటి గవర్నరు పదవికి సంబంధించిన సమాచారాన్ని వివరించటమే ఈ పాఠం లక్ష్యము.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

10.1 పరిచయం

10.2 గవర్నరు నియామకము

10.2.1 అర్హతలు

10.2.2 జీత భత్యాలు

10.3 పదవీకాలం గవర్నరు అధికారము

10.3.1 రాజ్యాంగాధికారములు

10.3.2 విచక్షణాధికారములు

10.4 సర్కారియా కమిషన్ సిఫారసులు

10.4.1 గవర్నరుగా నియమించబడే వ్యక్తికి ఉండవలసిన అర్హతలు

10.4.2 ముఖ్యమంత్రి నియామకానికి, తొలగింపుకు సంబంధించినవి

10.5 బొమ్మై - కేసు : సుప్రీమ్ కోర్టు తీర్పు

10.6 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నరుగా పనిచేసినవారి జాబిత

10.7 సారాంశము

10.8 స్వీయ అంచనా ప్రశ్నలు

10.9 ఉపయుక్త గ్రంధాలు

## 10.1 పరిచయం :

భారతదేశాన్ని బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలించిన తొలి రోజుల్లో ప్రభుత్వ నిర్వహణ కోసం గవర్నరు పదవి చేయబడింది. ఆ రోజుల్లో గవర్నరు చాలా శక్తివంతమైన అధికారి. కాని ఈ రోజుల్లో గవర్నరు పదవికి చెప్పుకోదగిన ప్రాధాన్యత లేదు. దానికి కారణం ప్రస్తుత గవర్నరుకు పెద్దగా వాస్తవ అధికారములు లేకపోవుటయే. 1773లో బ్రిటీష్ పార్లమెంటు జారీచేసిన రెగ్యులేటింగ్ చట్టం గవర్నరు అధికారాలను చట్టబద్ధంగా క్రమబద్ధీకరించింది. 1858లో జారీచేసిన పార్లమెంటు చట్టం, భారత దేశంలో, ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దు చేసింది. పార్లమెంటు ప్రత్యక్షముగా పరిపాలన చేపట్టింది.

అటు కేంద్రంలోను, ఇటు ప్రెసిడెన్సీలలోను పరిపాలన సమర్ధవంతంగా నిర్వహించడానికి కేంద్రస్థాయిలో గవర్నరు ఆవర ప్రెసిడెన్సీ స్థాయిలో గవర్నరుకు పటిష్టమైన అధికారాలు కల్పించబడ్డాయి. 1858 నుండి 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేవరకు, గవర్నర్లు రాష్ట్రపరిపాలనలో కీలకమైన భూమికను పోషించారు. భారతదేశంలో గవర్నరు పదవి, ఆంగ్లేయుల పాలనలో ఆంగ్లేయుల ద్వారా ఏర్పాటు చేయబడిందనే విషయం మరువరాదు.

1946లో భారతదేశానికి రాజ్యాంగం రచించుటకు రాజ్యాంగ చట్టసభ ఏర్పాటయింది. రాజ్యాంగ చట్టసభలో . గవర్నరు పదవి ఏర్పాటుపై విస్తృతమైన, ఆశక్తికరమైన చర్చ జరిగింది. అనేక సూచనలు, సలహాలు ఇవ్వబడ్డాయి.

నాట్యంల నిర్ణయించడమైనది. భారతదేశంలో ఏర్పడబోయే సమాఖ్యప్రభుత్వ విధానంలో రాష్ట్ర గవర్నరు అటు కేంద్రానికి, క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మట గవర్నరు పదవిని రద్దు చేయకుండా, కొన్ని మార్పులతో గవర్నరు పదవిని కొనసాగించాలను ఇటు రాష్ట్రం మధ్య సంధానకర్తగా నామమాత్రపు అధికారిగా కొనసాగుతాడని భావించారు రాజ్యాంగ నిర్మాతలు. అందుకే గవర్నరు ఎన్నుకోబడకుండా భారత రాష్ట్రపతి ద్వారా నియమమించబడే విధంగా ఏర్పాటు చేసారు. గవర్నరు పదవి రాజకీయాలఅతీతంగా ఉండాలని వారు భావించారు.

## 10.2 గవర్నరు నియామకము :

- రాజ్యాంగ నిబంధన 153 ప్రకారము భారత సమాఖ్యలో సభ్యత్వం కల ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నరు ఉంటాడు

- నిబంధన 154 ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము యొక్క కార్యనిర్వాహక అధికారాలను గవర్నరే నిర్వహిస్తాడు. ఆ త రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం గవర్నరు, ప్రత్యక్షముగా లేదా తన క్రింది అధికారుల ద్వారా నిర్వహించాలి. ఆ గవర్నరు రాష్ట్రానికి ముఖ్యకార్యనిర్వాహక అధికారి.

- నిబంధన 154 ప్రకారము భారత రాష్ట్రపతి గవర్నరును నియమిస్తాడు.

### 10.2.1 అర్హతలు :

1) భారత పౌరుడై ఉండాలి.
2) 35 సంవత్సరములు నిండినవాడై ఉండాలి.
3) పార్లమెంటులో కాని, రాష్ట్ర శాసనసభలో కాని సభ్యుడై ఉండరాదు.
4) ఆదాయం సమకూర్చే ఏ ఇతర పదవిని కలిగి ఉండరాదు.

### 10.2.2 జీత భత్యాలు :

రాజ్యాంగం ప్రకారం గవర్నరు జీతభత్యాలను భారత పార్లమెంటు నిర్ణయిస్తుంది. ఆయన పదవిలో కొనసాగినంతకాల జీతభత్యాలలో కోతవిధించరాదు.

ప్రస్తుతం గవర్నరు జీతం నెలకు రూ. 36,000. చట్టప్రకారము ఆయనకు ఇతర సౌకర్యములు లభిస్తాయి. రాజభవన్ సకల సౌకర్యములతో ఉచిత నివాసం కల్పించబడుతుంది. ఈ ఖర్చులన్నీ రాష్ట్ర సంఘటిత నిధి నుంచి ఖర్చు పెడతా కాబట్టి ఈ ఖర్చులకు రాష్ట్ర శాసనసభ ఆమోదం అవసరంలేరు.

### 10.2.3 పదవీకాలం :

1) రాజ్యాంగం 156(1) ప్రకారము రాష్ట్రపతికి ఇష్టం ఉన్నంతకాలం గవర్నరు పదవిలో కొనసాగుతారు. గవర్నరు పని నచ్చకపోతే పదవీకాలం పూర్తి కాకుండానే తొలగించవచ్చును. ఉదాహరణకు 2003 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరుగా నియమించబడి, గవర్నరు పదవిలో కొనసాగుతున్న సూర్జిత్ సింగ్ బర్నాలాను 2-11-2004న తమిళనాడు గవర్నరుగా బదిలీ చేసారు. కేంద్రంలో N.D.A సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియమించబడిన చాలా మంది గవర్నర్లను 22-5-2004న ఏర్పాటైన U.P.A సంకీర్ణ ప్రభుత్వం తొలగించి కొత్త వారిని నియమించింది. 1984లో N.T. రామారావును ముఖ్యమంత్రి పదవినుండి అప్రజాస్వామికంగా తొలగించిన గవర్నర్ రామోల్ పదవికి రాజీనామా చేయక తప్పలేదు.

2) రాజ్యాంగం 156(3) నిబంధన ప్రకారము గవర్నర్ పదవీ కాలం 5 సంవత్సరములు.

3) రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో గవర్నర్ పదవీ ప్రమాణం చేస్తారు.

## 10.3 గవర్నరు – అధికారాలు :

గవర్నరు అధికారాలను 2 రకాలుగా వర్గీకరించవచ్చు.

అవి

1) రాజ్యాంగాధికారాలు
2) విచక్షణాధికారములు.

### 10.3.1 రాజ్యాంగాధికారములు :

రాజ్యాంగాధికారములు అనగా రాజ్యాంగ బద్ధంగా నిర్వహించే అధికారములు, రాజ్యాంగం 163(1) ప్రకారము రాష్ట్ర గవర్నరు విధుల నిర్వహణలో సూచనలు, సలహాలు అందించటానికి ముఖ్యమంత్రి నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది. ' రాజ్యాంగం నిర్దేశించిన విచక్షణాధికారాల నిర్వహణలో మాత్రం మంత్రిమండలి సూచనలు, సలహాలు పాటించనవసరంలేదు. కనుక రాజ్యాంగం ప్రకారం మంత్రి మండలి సూచనలు, సలహాపై నిర్వహించే అధికారాలేమిటి? రాజ్యాంగాధికారాల నిర్వహణలో గవర్నరు అధికారాలు నామమాత్రమైనవి.

అవి మంత్రి మండలి నిర్ణయాలే తప్ప గవర్నరు స్వంత నిర్ణయాలు కావని గుర్తుంచుకోవాలి. గవర్నరు రాజ్యాంగాధికారాలను 4 రకాలుగా విభజింప వచ్చును.

అవి,

i. కార్యనిర్వాహక అధికారములు (Executive Powers)
ii. శాసన అధికారములు (Legislative Powers)
iii. ఆర్థిక అధికారములు (Financial Powrs)
iv. న్యాయాధికారములు (Judicial Powers)

#### i. కార్యనిర్వాహక అధికారములు :

1. రాజ్యాంగం 154(1) ప్రకారము రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారములను గవర్నరు నిర్వహిస్తారు.
2. 164(1) నిబంధన ప్రకారము గవర్నరు ముందుగా ముఖ్యమంత్రిని నియమించును.
3. ముఖ్యమంత్రి నియామకం జరిగిన తర్వాత ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులతో ప్రమాణము చేయించును.
4. గవర్నరుకు, ముఖ్యమంత్రిని, ఇతర మంత్రులను మంత్రి పదవులనుండి తొలగించే అధికారము కలదు.
5. గవర్నరు. రాష్ట్ర హైకోర్టుకు న్యాయమూర్తులుగా నియమించబడే వారి పేర్లను రాష్ట్రపతికి సిఫారసు చేయును.
6. రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి జిల్లా జడ్జీలను నియమించును.
7. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషను, చైర్మన్ మరియు ఇతర సభ్యులను నియమించును.
8. రాష్ట్ర ప్రభుత్వ న్యాయసలహాదారును నియమించును.
9. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు వైస్-ఛాన్సల్లర్లను నియమించును.
10. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్గా పనిచేయును.

పైన పేర్కొన్న కార్యనిర్వాహక అధికారాల నిర్వహణలో, ముఖ్యమంత్రి నియామకం, తొలగింపు విషయంలో విస్తు మిగిలిన అధికారాల విషయంలో ముఖ్యమంత్రి మరియు ప్రతిబంధను చేసిన వారిని కాలకూ ప్రకారమే పనిచేస్తారు. వైస్ ఛాన్స నియానుకం విషయంలో మాత్రం అప్పుడప్పుడూ ముఖ్యమంత్రి సిఫారసు చేసిన వారిని కాకుండా తనకు నచ్చినవారిని నియమించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

#### ii. శాసన అధికారాలు :

రాష్ట్ర గవర్నరు. శాసననిర్మాణ ప్రక్రియలో చాలా ముఖ్యమైన భూమికను నిర్వహిస్తాడు. రాష్ట్ర శాసనసభలో కవు అంతర్భాగం. రాష్ట్ర శాసనసభ ద్విసభావిధానం కలిగి ఉన్నప్పుడు అది గవర్నరు, విధాన పరిషత్ మరియు విధానసభలను కలిగి ఉంటుంది. ఏక సభావిధానంగా ఉంటే అది గవర్నరు మరియు విధాన సభలతో కూడి ఉన్నాయి.

1. రాజ్యాంగం 174(1) ప్రకారం రాష్ట్ర గవర్నరుకు, విధానసభను (Assembly) మరియు విధాన పరిషత్తును (Legislative council ) సమావేశపరిచే (To Summon) మరియు దీర్ఘకాలం వాయిదా (To Prorogue) వేసే అధికారం కలదు.

2. విధాన సభను రద్దుచేసే అధికారం కూడా కలదు. విధానపరిషత్తు శాశ్వతసభ కనుక రద్దుచేసే అధికారంలేదు.
3. సాధారణ ఎన్నికల అనంతరం జరిగే శాసనసభ సమావేశాలను గవర్నరు ప్రారంభిస్తాడు. ఆ సమావేశంలో గవర్నరు ప్రసంగించి నూతన ప్రభుత్వం యొక్క విధానాల గురించి తెలియ చేయును.
4. వార్షిక బడ్జెట్ సమావేశాన్ని గవర్నరు ప్రారంభించును.
5. రాజ్యాంగం 200 నిభంధన ప్రకారము శాసనసభ (ఉభయసభలు) ఆమోదించిన ప్రతీ బిల్లు విధిగా, గవర్నరు ఆమోదం పొందాలి. గవర్నరు ఆమోదం పొందిన తర్వాత మాత్రమే అది చట్టం (ACT) అవుతుంది. గవర్నరుకు పంపిన బిల్లును. ఆయన ఆమోదించవచ్చు, తిరస్కరించవచ్చు. లేదా పునఃపరిశీలనకై పంపించవచ్చు లేదా భారత రాష్ట్రపతి పరిశీలనకై రిజర్వ్ చేయవచ్చును.
6. బిల్లును రాష్ట్ర గవర్నరు, శాసనసభ పునఃపరిశీలనకై కొన్ని సూచనలతో కూడిన సందేశాన్ని జతపరచి పంపినపుడు, దానిని, శాసనసభ సమీక్షించి, 2వ సారి బిల్లును ఆమోదించి పంపినపుడు, గవర్నరు బిల్లును తప్పక ఆమోదించాలి. తిరస్కరించ వీలులేదు.
7. రాజ్యాంగం 213(1) ప్రకారం, శాసనసభ సమావేశాలు వాయిదా పడినపుడు, రాష్ట్రమంత్రివర్గం, అత్యవసర పరిపాలన విధుల నిర్వహణ కొరకు అవసరమని భావించిన ఎడల అందుకు అనుగుణంగా గవర్నరు ఆర్డినెన్సు జారీ చేయవచ్చు. ఈ ఆర్డినెన్సుల చట్టబద్ధతను దేశంలోని ఏ న్యాయస్థానంలోను, ఏ కారణంపైనా సవాలు చేయరాదు.
8. గవర్నరు ద్వారా జారీచేయబడిన ఆర్డినెన్సు, శాసనసభ సమావేశమైన 6 వారాలలోపు సభామోదం పొందాలి. లేని ఎడల ఆర్డినెన్సు రద్దు అవుతుంది.
9. రాజ్యాంగం 333(1) ప్రకారం, ఆంగ్లో-ఇండియన్లకు రాష్ట్ర శాసనసభలో తగినంత ప్రాతినిధ్యం లేదని భావిస్తే, వారినుంచి ఒకరిని శాసనసభకు నియమించవచ్చును.
10. రాజ్యాంగం 171(5) నిబంధన ప్రకారం, సాహిత్యము, విజ్ఞాన శాస్త్రం, కళలు సహకారోద్యమం, సంఘసేవలో లబ్ధప్రతిష్ఠులైన కొంతమందిని గవర్నరు, విధాన పరిషత్కు నామినేట్ చేయవచ్చును.

**iii. ఆర్ధిక అధికారములు :**

1. రాష్ట్ర ఆర్ధికమంత్రి, ఆర్ధిక బిల్లును (Money Bill) గవర్నరు అనుమతితో శాసనసభలో ప్రవేశపెట్టాలి.
2. రాష్ట్ర సంఘటిత నిధులనుండి చేసే ఖర్చులకు సంబంధించిన బిల్లులను గవర్నరు సిఫారసుతో మాత్రమే శాసనసభ పరిశీలిస్తుంది.
3. రాష్ట్రంలో అనుకోకుండా ఎదురయ్యే విపత్కర సంక్షోభాలను ఎదుర్కోవటానికి రాష్ట్ర ప్రభుత్వం చేసే ఖర్చుల కోసం రాష్ట్ర : గవర్నరు ఆధీనంలో రాష్ట్ర సంకీర్ణనిధి (Contingency Fund) ఉంటుంది.

**iv వ్యాయాధికారములు :**

1. రాజ్యాంగం 161 వ నిబంధన ప్రకారం, న్యాయస్థానం విధించిన శిక్షలపై నేరస్థులు పెట్టుకొన్న విజ్ఞాపనలపై గవర్నరు. పరిశీలన జరిపి, నేరస్తులకు క్షమాభిక్ష పెట్టవచ్చు, లేదా శిక్షాకాలాన్ని తగ్గించవచ్చు. కోర్టు విధించిన శిక్షను వేరే శిక్షగా మార్చవచ్చు, శిక్షను తాత్కాలికంగా వాయిదా వేయవచ్చు. అనేకరకాల శిక్షలను ఒకే శిక్షగా మార్చవచ్చు.

2. రాజ్యాంగం 217(1) ప్రకారం, రాష్ట్రపతి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను నియమించే ముందు గవర్నరు సలహా కోరతారు.

3. రాజ్యాంగం 233 (1) ప్రకారం గవర్నరు, రాష్ట్ర హైకోర్టును సంప్రదించి జిల్లాజడ్జీల నియామకం, పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తారు.

### 10.3.2 విచక్షణాధికారములు :

రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం సలహా ప్రకారం నిర్వహించే అధికారాలను రాజ్యాంగాధికారములు అంటారు, వారి సలహాతో ప్రమేయం లేకుండా తాను వ్యక్తిగతంగా, విచక్షణతో తీసుకొనే నిర్ణయాలను విచక్షణాధికారములు అంటారు.

రాజ్యాంగం 163(1) నిబంధన గవర్నరుకు విచక్షణాధికారాలను ఇచ్చింది. గవర్నరు విచక్షణాధికారముల నిర్వహణలో అప్పుడప్పుడూ వివాదాలు, విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. గవర్నరు విచక్షణాధికారములకు అవకాశమున్న అంశాలేమిటి?

అవి

a) ముఖ్యమంత్రి నియామకం
b) ముఖ్యమంత్రి తొలగింపు మరియు మంత్రిమండలి రద్దు
c) 356(1) ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధింపు
d) రాష్ట్ర అసెంబ్లీని రద్దు పరచుట

**a. ముఖ్యమంత్రి నియామకము :**

రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఏదో ఒక రాజకీయపార్టీకి సంపూర్ణమైన మెజారిటీ లభించినప్పుడు, గవర్నరు ఆ పార్టీ ఎన్నుకొన్న శాసనసభాపక్ష నాయకుని ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానిస్తాడు. ఇక్కడ ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండదు. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోతేనే సమస్య ఉత్పన్నమౌతుంది. ఇక్కడ గవర్నరు విచక్షణకు అవకాశం ఏర్పడుతుంది. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జరిగిన ముఖ్యమంత్రి నియామకం, గవర్నరు విచక్షణాధికారానికి సంబంధించి ఒక సాంప్రదాయాన్ని నెలకొల్పింది.

1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి జరిగిన ఎన్నికలలో అటు కాంగ్రెస్ పార్టీకి కాని, ఇటు టంగుటూరి ప్రకాశం పంతులు నేతృత్వంలోని సంకీర్ణ కూటమికి కాని సంపూర్ణమెజారిటీ బాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరిని ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానించాలి? రాజ్యాంగంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి అనేది తెలియచేయలేదు. అప్పట్లో ఆ రాష్ట్రానికి గవర్నరు శ్రీప్రకాష్, గవర్నరు శ్రీప్రకాష్ కాంగ్రెసు పార్టీ శాసనసభా పక్షనాయకుడైన చక్రవర్తుల రాజగోపాలాచారిని ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానించాడు.

ఏ పార్టీకీ, సంపూర్ణ మెజారిటీ రాకపోతే, ఏకైక పెద్ద పార్టీని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరవచ్చును అంటూ తన నిర్ణయాన్ని సమర్ధించుకున్నాడు. శ్రీప్రకాష్ అప్పటినుండి ఈ సాంప్రదాయాన్ని, శ్రీప్రకాష్ డాక్ట్రిన్ లేదా శ్రీప్రకాష్ ఫార్ములాగా పిలవడం, పాటించడం మొదలైనది. అంటే ఏ పార్టీకి ఎన్నికలలో స్పష్టమైన మెజారిటీ లభించనపుడు ఏకైక పెద్ద పార్టీకి (Single Largest, Party) ముందుగా ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలి. అయితే ఈ సాంప్రదాయాన్ని ఆ తర్వాత కొన్ని సందర్భాలలో పాటించడం, కొన్ని సందర్భాలలో ఉల్లంఘించటం కూడా జరిగింది. ఈ రెండు సందర్భాలలోను గవర్నర్ల నిర్ణయాలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా జరిగినవేనని విమర్శకులంటారు.

**b. ముఖ్యమంత్రి తొలగింపు :**

ముఖ్యమంత్రిని నియమించే అధికారం మరియు తొలగించే అధికారం గవర్నరుకే ఉంది అనే విషయం మరువకూడదు. ఈ రెండూ గవర్నరు విచక్షణాధికారం పరిధిలోనికే వస్తాయి. అయితే ఈ నిర్ణయాలు ఒక్కో సారి వివాదాస్పదంగా మారుతున్నాయి. భారతావనిలో త్యాగాలకు, విలువలకు, సిద్ధాంతాలకు, ప్రజాసేవకు పేరుగాంచిన రాజకీయతరం కాలం పోయింది, ప్రస్తుత తరం సంపాదనే లక్ష్యంగా రాజకీయాలలోనికి ప్రవేశిస్తున్నారు. ముఠాకొట్లాటలు, పార్టీ ఫిరాయింపులు, వెన్నుపోట్లు రాజకీయాల విలువలను దిగజారుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో గవర్నరు పాత్ర మందు నుయ్యి. వెనక గొయ్యిలా తయారయ్యింది. అధికార పార్టీలో ముఖ్యమంత్రి నాయకత్వానికి అసమ్మతి వైరస్ సోకి, పార్టీలో వివాదం తలెత్తి, ముఖ్యమంత్రికి మెజారిటీ లేదని వార్తలు వస్తే గవర్నరు ఏమి చెయ్యాలి ? దీనికి రాజ్యాంగంలో ఉన్న పరిష్కారమేమిటి ?

నిజానికి పైన చెప్పిన రాజకీయ సమస్యకు రాజ్యాంగంలో ఎలాంటి పరిష్కారమూ లేదు. సమయానుకూలంగా గవర్నరు. తన విచక్షణను ఉపయోగించి మంచి నిర్ణయం తీసుకోవాలి. కొన్ని కొన్ని రాష్ట్రాలలో గవర్నర్లు కొనినతీసుకొన్న కొన్ని నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి.

సాధారణంగా ఏ గవర్నరు కావాలని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలద్వారా ఎన్నికైన, అధికారపార్టీ ఎన్నుకొన్న ముఖ్యమంత్రిని స తనంతట తానుగా తొలగించి వివాదాన్ని సృష్టించుకోడు. అధికార పార్టీలో విభేదాలు వచ్చి అసమ్మతి లేదా పార్టీ ఫిరాయింపుల వలన, ప్రభుత్వం మైనారిటీలో పడినపుడు మాత్రమే గవర్నరు. ముఖ్యమంత్రిని తొలగించే అంశానికి అవకాశం ఏర్పడుతుంది.

అసమ్మతి కార్యకలాపాల వలన లేదా పార్టీ ఫిరాయింపుల వలన ముఖ్యమంత్రికి మెజారిటీ లేదు అనే విషయ తెలుసుకోవటం ఎలా? ఈ అంశానికి సంబంధించి గవర్నర్ల నిర్ణయాలు వేరువేరుగా ఉంటున్నాయి. పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి మెజారిటీ ఉందా లేదా అనే వాస్తవం వివాదాలకు అతీతంగా నిరూపణ కావాలి అంటే అది దిగువ సభలో బలపరీక్ష ద్వారా నిరూపిస్తే ఏ సమస్యా ఉండదు. కాని కొన్ని సందర్భాలలో అలా జరగటంలేదు. అసమ్మతి నాయకుడో, లేదా పార్టీ ఫిరాయింపులకు నాయకత్వం వహించే వ్యక్తి, గవర్నరుకు ముఖ్యమంత్రి పై ఫిర్యాదు చేసి, ఒక సంతకాల విజ్ఞాపన పత్రాన్ని సమర్పించిన వెంటనే, గవర్నరు ఆ విషయాన్ని నిర్ధారించుకోకుండానే ముఖ్యమంత్రిని రాజీనామా చేయమని కోరటం. లేదా మఖ్యమంత్రిని పదవినుండి డిస్మిస్ చేయటం జరుగుచున్నది. ఇది చాలా అన్యాయం, దుస్సాంప్రదాయం, అప్రజాస్వామికం.

ఇక్కడే వివాదాలు తలెత్తుతున్నాయి. అందువలన ముఖ్యమంత్రిని తొలగించే విషయంలో గవర్నర్లు ఈ మధ్య వారిలో ఈ దిగువ పేర్కొన్న పద్ధతిలో ఏదో ఒక పద్ధతిని అనుసరిస్తూ ముఖ్యమంత్రికి మెజారిటీ ఉందా లేదా అనే విషయాన్ని వ్యి వస్తున్నారు. ఆ పద్ధతులు ఏమనగా

1. జాబితా పద్ధతి (List System)
2. హాజరు పద్ధతి (Parade or Role Call System)
3. జాబితా నిరూపణ పద్ధతి (List Verification System)

**1. జాబితా పద్ధతి:**

ఈ పద్ధతి ప్రకారం గవర్నరు అసమ్మతివర్గం నాయకుడు లేదా పార్టీ ఫిరాయింపుదారుల నాయకుడు సమర్పించిన జాబితాలోని సభ్యుల సంతకాలను ప్రత్యక్షంగా నిరూపణ చేయకుండానే, ముఖ్యమంత్రికి మెజారిటీ లేదని భావించి, ముఖ్యమంత్రిని శాసనసభలో బలనిరూపణ చేసుకోమని కోరకుండా, అతని ప్రభుత్వాన్ని రద్దుచేసి ముఖ్యమంత్రికి వ్యతిరేక వర్గం ఎన్నుకొన్న నాయకుని ముఖ్యమంత్రిగా నియమించటం జరుగుతోంది.

ఉదాహరణకు 1984 ఆగష్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నరుగా పని చేస్తున్న రాప్రల్, ముఖ్యమంత్రి శ్రీ.N. T. రామారావుకి వ్యతిరేకంగా మంత్రి మండలి సభ్యుడైన నాదెండ్ల భాస్కరరావు చేసిన ఫిర్యాదుపై స్పందించి, భాస్కరరావు సమర్పించిన జాబితాను పరిగణనలోనికి తీసుకుని వెంటనే N.T రామారావును 16-8-1984న ముఖ్యమంత్రి పదివి నుండి డిస్మిస్ చేసి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియమించారు. గవర్నరు రామ్లాల్, N.T రామారావును మెజారిటీ నిరూపించుకోమని కోరకపోవటం విడ్డూరం, 24గంటలలో తన మెజారిటీని నిరూపించుకుంటానని N.T రామారావు ఎంత ప్రాధేయపడినా గవర్నరు. వివలేదు. అయితే ఆ తర్వాత తన అప్రజాస్వామిక తొందరపాటు నిర్ణయానికి తగిన మూల్యం చెల్లించుకున్నాడు.

**2. హాజరు పద్ధతి:**

గవర్నరు రామాల్ తీసుకున్న అప్రజాస్వామిక నిర్ణయాన్ని తిప్పికొట్టడానికి, ప్రజానాయకుడు: N.T రామారావు నిశ్చయించుకున్నాడు. తనకు మెజారిటీ ఉన్నప్పటికీ, రామాబ్, నాదెండ్ల భాస్కరరావులు కుట్రవల్ల తానెలా పదవి కోల్పోయింది కేంద్రప్రభుత్వానికీ మరియు లోకానికీ తెలియచెప్పటానికి, తనను సమర్ధించే 160 మంది M.L. A. లతో రాజభవన్ నుండి రాష్ట్రపతి భవన్కు వెళ్ళి, రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ ముందు తన మద్దతుదారులను హాజరు పరిచి బలప్రదర్శన నిర్వహించాడు. ఆ ప్రదర్శనలో మెజారిటీ సభ్యులను స్వయంగా పరిశీలించిన రాష్ట్రపతి జైల్ సింగ్. NT రామారావుకే మెజారిటీ ఉందని సంతృప్తి చెంది, వెంటనే ప్రధాని ఇందిరాగాంధీతో చర్చించి, N.T రామారావును తిరిగి ముఖ్యమంత్రిగా నియమించమని సూచించటం జరిగింది. తత్పలితంగా N.T రామారావు సెప్టెంబరు 16, 1984న (అంటే పదవి పోగొట్టుకున్న నెలరోజులు. తర్వాత) తిరిగి ముఖ్యమంత్రిగా నియమించబడ్డాడు.

**3. జాబితా నిరూపణ పద్ధతి :**

ఇ అనుసరించడానికి అవకాశం ఏర్పడిన సందర్భం కూడా ఆంధ్రప్రదేశ్ మరియు తెలుగు దేశం హయం లో జరగడం విశేషం. 1995లో ఆంధ్రప్రదేశ్ లో N.T రామారావు ముఖ్యమంత్రి. రామారావు 2 వ భార్య లక్ష్మీపార్వతికి, చంద్ర

బాబు నాయుడు మధ్య పార్టీలో ఆధిపత్యపోరు ప్రారంభమై, చివరకు తెలుగుదేశం పార్టీ చీలికకు దారి తీసింది. అసమ్మతి వర్గానికి నాయకుడైన చంద్రబాబు నాయుడు తనకు మామ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ముఖ్యమంత్రి N. T రామారావుపైనే తిరుగుబాటు ప్రకటించాడు. రామారావుకు మెజారిటీ లేదని తనకే మెజారిటీ ఉందని గవర్నరు క్రిష్ణకాంతకు ఒక జాబితా సమర్పించాడు. ఆ జాబితాలోని పేర్లు, సంతకాలు సరైనవో, కాదో సరిచూడమని 1 గవర్నరు, అసెంబ్లీ స్పీకర్ యనమలరామకృష్ణుడిని ఆదేశించాడు. జాబితాను పరిశీలించిన స్పీకర్ సంతకాలన్ని సరైనవేనని రామారావు తన మెజారిటీని నిరూపించకోలేక రాజీనామా సమర్పిస్తూ, అసెంబ్లీని రద్దుచేసి, తాజాగా ఎన్నికలు నిర్వహించమని తరువాత గవర్నరు N.T రామారావును మెజారిటీ నిరూపించుకోమని కొంత గడువు కూడా ఇచ్చాడు.

గవర్నిమ రాజీనామా ఆమోదించాడు కాని, అసెంబ్లీని రద్దుచేయలేదు ఎన్నికలు జరిపించలేదు. ఆ తర్వాత గవర్నరు చంద్రబాబు నాయుడిని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరాడు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టి -మంత్రి మండలి ఏర్పాటుచేసి కొద్దిరోజులలోనే. అసెంబ్లీలో బలపరీక్ష నెగ్గి ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఈ విధముగా జాబితా నిరూపణ పద్ధతి ద్వారా గవర్నరు, ముఖ్యమంత్రిని తొలగించడం జరుగుతుంది.

**C. 356వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి పాలన విధింపు :**

గవర్నరు కేంద్రానికి రాష్ట్రానికి మధ్య సంధానకర్తగా పనిచేయాలి. ఒక వేళ రాష్ట్రంలో అధికార పార్టీలో విభేదాలు ఏర్పడి, ప్రభుత్వం మైనారిటీలో పడి రాజ్యాంగ సంక్షోభం ఏర్పడితే, ఆ విషయాన్ని తెలియ పరుస్తూ గవర్నరు కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక పంపాలి. ఆ నివేదిక ఆధారంగా అనివార్యము అని భావిస్తే, కేంద్రం 356(1) నిబంధన ప్రకారం రాష్ట్రమంత్రి వర్గాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలనను విధిస్తుంది. రాష్ట్రపతిపాలనను గవర్నరు, ఆయన సలహాదారులు నిర్వహిస్తారు. అయితే రాష్ట్రపతిపాలన విధింపుపై గవర్నర్ల నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి.

**D. రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయుట:**

రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత గవర్నరు రాష్ట్ర అసంబ్లీని రద్దు చేయమని సిఫారసు చేయవచ్చు. కొన్ని రాష్ట్రాలలో అసంబ్లీని రద్దుచేసి ఎన్నికలు నిర్వహించారు. కొన్నిరాష్ట్రాలలో మాత్రం అసెంబ్లీని రద్దుచేయకుండా సుప్తచేతనావస్థలో ఉంచి, పరిస్థితి చక్కబడిన తర్వాత తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసారు. 1972లో ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకాంధ్ర ఉద్యమం ప్రారంభమై తీవ్రరూపం దాల్చింది.

పరిస్థితిని చక్కదిద్దటానికి రాష్ట్రంలో 18-01-1973న రాష్ట్రపతి పాలన విధించారు. అయితే అసెంబ్లీని రద్దుచేయలేదు. 1973లో పరిస్థితి చక్కబడిన తర్వాత 10-12-1973న జలగం వెంగళరావు ముఖ్యంత్రిగా మంత్రి మండలి ఏర్పడింది. ఇటీవల బీహార్లో 7-05-2005న రాష్ట్రపతి పాలన విధించి, 23-05-2005న అసెంబ్లీని రద్దుచేసారు.

## 10.4 సర్కారియా కమిషన్ సిఫారసులు :

గవర్నర్ల పని తీరుపై దేశంలోని రాజకీయ వర్గాలలో సదాభిప్రాయం లేదు. గవర్నర్లు కేంద్రప్రభుత్వ ఏజెంట్లుగా పని చేస్తున్నారని తీవ్రవిమర్శలు బయలు దేరాయి. గవర్నర్ల పనితీరును చక్కదిద్దటానికి అప్పుడప్పుడు కొన్ని సదస్సులు, కమిటీలు ఏర్పాటు చేయటం, అవి కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించటం జరుగుతూనే వుంది.

అయినప్పటికీ గవర్నర్ల పనితీరులో మాత్రం ఆశించిన మేరకు మార్పురావటంలేదు. 1983 మార్చినెలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రంజిత్సింగ్ సర్కారియాతో ఒక కమిషన్ను ఏర్పాటు చేసింది.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలను సమీక్షించి అర్థవంతమైన సిఫారసులను చేయవలసిందిగా కమిషన్ ను కోరటం జరిగింది, సర్కారియా దేశంలో పర్యటించి కేంద్ర రాష్ట్ర సంబంధాలపై ఒక నివేదికను కూడా కేంద్రానికి సమర్పించాడు. గవర్నరు పదవికి సంబంధించి కమిషన్ చేసిన సిఫారసులలో ముఖ్యమైనవి:

### 10.4.1 గవర్నరుగా నియమించబడే వ్యక్తికి ఉండవలసిన అర్హతలు :

1) రాజకీయ రంగానికి అతీతంగా ఉండాలి. సామాజిక సేవలో పాల్గొని ప్రసిద్ధి చెంది ఉండాలి.
2) సంబంధిత రాష్ట్రానికి చెందకూడదు.
3) గవర్నరును నియమించేముందు సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించుట శ్రేయస్కరము.

4) బలమైన కారణం ఉంటే తప్ప గవర్నరు పదవీకాలాన్ని తగ్గించరాదు.

### 10.4.2 ముఖ్యమంత్రి నియామకానికి, తొలగింపుకు సంబంధించినవి :

1) శాసనసభలో మెజారిటీ పార్టీ నాయకుని ముఖ్యమంత్రిగా నియమించాలి.
2) ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించనప్పుడు,ఏకైక పెద్దపార్టీకి, ఆ తర్వాత సంకీర్ణానికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలి.
3) శాసనసభలో మెజారిటీ ఉన్న ముఖ్యమంత్రిని ఎట్టి పరిస్థితిలోను పదవి నుంచి తొలగించరాదు.
4) ముఖ్యమంత్రికి మెజారిటీ ఉందా? లేదా? అనేది శాసనసభలోనే తేలాలి. అవసరమైతే బలనిరూపణకు తగిన సమయం ఇవ్వాలి.

### 10.5 బొమ్మైకేసు సుప్రీమ్ కోర్టు తీర్పు :

1994లో కేంద్ర ప్రభుత్వం VS బొమ్మై కేసులో సుప్రీంకోర్టు 356 నిబంధన ప్రకారం రాష్ట్రపతి పాలన విధింపుపై ఇచ్చిన తీర్పులోని వివరాలు,

1. న్యాయస్థానానికి రాష్ట్రపతి పాలనను సమీక్షచేసే అధికారం కలదు.
2. రాష్ట్రపతి, రాష్ట్ర పరిపాలనను చక్కదిద్దే చర్యలు, రాష్ట్రపతి పాలన విధింపు తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించిన తర్వాతనే చేపట్టాలి.
3. పార్లమెంటు రాష్ట్రపతి పాలన విధింపును ఆమోదించిన తర్వాత మాత్రమే రాష్ట్ర అసెంబ్లీని రద్దుపరచాలి.
4. రాష్ట్రపతి పాలన విధింపు చెల్లదని కోర్టు భావిస్తే పార్లమెంటు ఆమోదం లభించినప్పటికీ, కోర్టుకు యధాతథస్థితిని ఏర్పాటు చేసే అధికారం కలదు. రద్దయిన మంత్రి మండలిని, అసెంబ్లీని పునరుద్ధరిస్తుంది.

### 10.6 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్లుగా పనిచేసినవారి జాబితా :

| వరుస నెం : | పేరు | From Year | To |
|---|---|---|---|
| 1 | సర్వశ్రీ సి.యం.త్రివేది | 1956 | 1957 |
| 2 | సర్వశ్రీ భీమ్ సేన్ సచార్ | 1957 | 1962 |
| 3 | సర్వశ్రీ జనరల్ యస్.యమ్. నగేష్ | 1962 | 1964 |
| 4 | సర్వశ్రీ పట్టం, ధాను పిళ్ళై | 1964 | 1968 |
| 5 | సర్వశ్రీ ఖండూభాయి దేశాయ్ | 1968 | 1975 |
| 6 | సర్వశ్రీ జస్టిస్ యస్. ఓబులరెడ్డి | 1975 | 1976 (Incharge) |
| 7 | సర్వశ్రీ మోహన్ లాల్ సుఖాడియా | 1976(Jan To June) | Incharge |
| 8 | సర్వశ్రీ ఆర్. డి. భండారి | 1976 | 1977 |
| 9 | సర్వశ్రీ జస్టిస్, బి.డి. దివాన్ | 1977 | (Incharge) |
| 10 | శ్రీమతి శారదా ముఖర్జీ | 1977 | 1978 |
| 11 | సర్వశ్రీ కె.పి. అబ్రహాం | 1978 | 1983 |

| | | | |
|---|---|---|---|
| 12 | సర్వశ్రీ రామాల్ | 1983 | 1984 |
| 13 | పర్వశ్రీ డా ॥ శంకర్ దయాళ్ శర్మ | 1984 | 1985 |
| 14 | శ్రీమతి కుముద్ బిన్ జోషి | 1985 | 1990 |
| 15 | సర్వశ్రీ కె. కృష్ణకాంత్ | 1990 | 1997 |
| 16 | సర్వశ్రీ జి. రామానుజం | 1997 (August to Nov, Incharge) | |
| 17 | సర్వశ్రీ సి. రంగరాజన్ | 1997 | 2003 |
| 18 | సర్వశ్రీ సూర్జిత్ సింగ్ బర్నాలా | 2003 | 2004 |
| 19 | సర్వశ్రీ సుశీల్ కుమార్ షిండే | 2004 | 2006 |
| 20 | రామేశ్వర్ ఠాకూర్ | 2006 | 2007 |
| 21 | నారాయణ్ దత్ తివారి | 2007 | 2009 |
| 22 | ఈ. స్. ల. నరసింహన్ | 2009 | 2019 |
| 23 | బిశ్వభూషణ్ హరిచందన్ | 2019 | until |

## 10.7 సారాంశము :

గవర్నరు రాష్ట్రానికి రాజ్యాంగాధినేత. నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి. ముఖ్యమంత్రి మరియు మంత్రిమండలి వాస్తవ కార్యనిర్వాహక అధికారములు నిర్వహించును. ముఖమంత్రిని, ఇతర మంత్రులను నియమించే అధికారము, తొలగించే అధికారము గవర్నరుకు కలదు. గవర్నరుకు రాజ్యాంగాధికారములు విచక్షణాధికారములు కలవు. గవర్నర్ల నిర్ణయాలు అప్పుడప్పుడు వివాదాస్పదంగా మారుతున్నాయి. గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా పనిచేస్తునారని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం ఆదేశం మేరకు రద్దుచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. గవర్నర్ల పనితీరును చక్కదిద్దటానికి సర్కారియా కమిషన్ అమూల్యమైన సలహాలను నివేదికలో పేర్కొన్నది. గవర్నర్లు రాజకీయాలకు అతీతంగా పని చేస్తే మంచి పేరు తెచ్చుకోగలుగుతారు.

## 10.8 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. రాష్ట్ర గవర్నరు అధికారములను వివరింపుము?
2. రాష్ట్ర గవర్నరు పాత్రను విమర్శనాత్మకంగా తెలియచేయుము
3. గవర్నరు నియామకానికి సంబంధించిన అర్హతలు ఏమిటి?
4. గవర్నరు విచక్షణాధికారములను వివరింపుము
5. సర్కారియా కమిషన్ గవర్నరుకు సంబంధించి తెలియచేసిన సూచనలు ఏమి?

## 10.9 ఉపయుక్త గ్రంధాలు :

Text of the Indian Constitution
Dr. Durga Das Basu : Introduction to the Constitution of India
G.Ram Reddy & B.A.V. Sharma : Government and Politics of Andhra Pradesh.
Prof: A.Prasanna Kumar, K. Ravi., Lingamurthy : Government and Politics in Andhra Pradesh.
S.R. Maheswari : భారతీయ పాలనా శాస్త్రము
K. Pandu Rangam., Dr. V. Krishna Rao : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - రాజకీయాలు.
Edited by Prof. K.R. Acharya

**డా॥ఎ. వెంకటరావు.**

# పాఠం – 11

# శాసనసభ కూర్పు అధికారాలు మరియు విధులు

**లక్ష్యము :**

పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశంలో శాసనశాఖకు అతి ముఖ్యమైన స్థానం ఉన్నది. శాసనశాఖకు కార్యనిర్వాహక శాఖ బాధ్యత వహిస్తుంది. శాసనసభ ప్రజల కోర్కెలకు ప్రతిబింబంగా నిలిచి ప్రజల సభగా గణతికెక్కింది. ప్రజల ప్రగతికి తగు శాసనాలు, విధానాలు రూపొందించడం, రాష్ట్రానికి చైతన్యవంతమైన నాయకత్వాన్ని అందించడం దీని ప్రధాన కర్తవ్యం.

కేంద్రంలో పార్లమెంటులో గత లోక్సభను దిగువ సభగా వ్యవహరించిన రీతిలో రాష్ట్రంలో విధానసభ లేక అసెంబ్లీని దిగువ సభగా గుర్తించడమైనది. కార్యక్రమ నిర్వహణలో, శాసన నిర్మాణంలో, ఆర్థిక వ్యవహారాల్లో, హక్కుల అధికారాలు, విధులు, పార్లమెంటు అధికారాలు, విధులను పోలి ఉంటాయి. కొన్ని విషయాలలో భారత పార్లమెంటుకు రాష్ట్ర శాసనసభలకు వ్యత్యాసం కూడా ఉన్నది. విధానసభ నిర్మాణం, అధికారాలు, శాసన ప్రక్రియ, శాసన నిర్మాణంలో దశలు, స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్ ఎంపిక, అధికారాలు ఉభయ సభల సంబంధాలు మరియు మారుతున్న శాసన సభల పాత్ర గురించి

వివరించడం ఈ పాఠం యొక్క ప్రధాన లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


11.1 పరిచయం

11.2 విధానసభ నిర్మాణం

11.3 విధానసభ అధికారాలు

- 11.3.1 శాసన నిర్మాణాధికారం
- 11.3.2 ఆర్థికాధికారాలు
- 11.3.3 కార్యనిర్వాహక శాఖపై నియంత్రణాధికారం
- 11.3.4 ఎన్నిక సంబంధమైన అధికారాలు
- 11.3.5 రాజ్యాంగ సవరణ సంబంధమైన విధులు

11.4 శాసన నిర్మాణ ప్రక్రియ

- 11.4.1 సాధారణ బిల్లు
- 11.4.2 ఆర్థిక బిల్లు

11.5 శాసన నిర్మాణంలో దశలు

- 11.5.1 బిల్లు ప్రవేశపెట్టడం
- 11.5.2 ప్రథమ పఠనం
- 11.5.3 ద్వితీయ పఠనం
- 11.5.4 కమిటీ దశ
- 11.5.5 నివేదిక దశ
- 11.5.6 తృతీయ పఠన దశ
- 11.5.7 గవర్నర్ ఆమోదం
- 11.5.8 రాష్ట్రపతి ఆమోదం

11.6 స్పీకర్ డిప్యూటీ స్పీకర్

11.7 స్పీకర్ - అధికారాలు

11.8 ఉభయ సభల సంబంధాలు

11.9 మారుతున్న శాసనసభ పాత్ర

11.10 సారాంశము

11.11 స్వీయ అంచనా ప్రశ్నలు

11.12 ఉపయుక్త గ్రంధాలు

## 11.1 విధాన సభ - పరిచయం :

కేంద్రంలోని పార్లమెంటులో 'లోక్‌సభ' ను దిగువ సభగా, రాష్ట్ర శాసనశాఖలో "విధానసభ"ను దిగువ సభ గుర్తించడమైనది. ఇది రాష్ట్ర ప్రజలకు ప్రత్యక్ష ప్రాతినిధ్యం వహించే సభ. రాజ్యాంగ ప్రకరణం 170 ప్రకారం విధాన సభ

60కి తక్కువ కాకుండా, 500కు మించకుండా ఉండాలి. ప్రతి పది సంవత్సరాలకు సేకరించే జనాభా లెక్కల ఆధారంగా ప్రతి రాష్ట్ర విధాన సభ స్థానాల సంఖ్యను నిర్ణయించడం జరుగుతుంది. అందుచేతనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు నుండి : స్థానాల సంఖ్య మారుతూ వస్తున్నది. మొదటి విధాన సభలో 293, రెండో విధాన సభలో 301, మూడో విధానసభలో 300 నాలుగు, అయిదు సభల్లో 287, ఆ తర్వాత ఆరవ విధానసభ మొదలుకొని నేటి వరకూ విధాన సభ స్థానాల సంఖ్య 294 ఉన్నది. 1973లో జరిగిన 31వ రాజ్యాంగ సవరణను అనుపరించి జనాభా పెరుగుదలతో నిమిత్తం లేకుండా శాసనసభ స్థానాల సంఖ్య 294గా కొనసాగుతున్నది.

## 11.2 విధానసభ నిర్మాణం :

విధానసభలో 60కి తగ్గకుండా 500కు మించకుండా జనాభాను బట్టి సభ్యులు ఉంటారు. వయోజన ఓటింగు ప్రాతిపదికమీద, ప్రాదేశిక నియోజక వర్గాల నుంచి ప్రత్యక్షంగా సభ్యులు ఎన్నిక అవుతారు. ఓటర్ల ప్రాతిపదికన మొత్తం రాష్ట్రాన్ని నియోజక వర్గాలుగా విభజిస్తారు. ఒక నియోజక వర్గం నుండి ఒక ప్రతినిధి చొప్పున ఎన్నికవుతారు.

నియమిత కాలంలో జరిగే సాధారణ ఎన్నికల్లో 18 సం॥లు వయసు నిండిన వయోజన ఓటర్లు ఓటింగ్లో పాల్గొని తమతమ నియోజక వర్గాల నుండి ప్రతినిధులను ఎన్నుకుంటారు. శాసనసభ పదవీ కాలం 5 సంవత్సరాలు. 42వ రాజ్యాంగ సవరణ ఈ పదవీ కాలాన్ని 6 సంవత్సరాలకు పొడిగించింది. కాని 44వ రాజ్యాంగ సవరణ తిరిగి శాసనసభ కాలపరిమితిని 5 సంవత్సరాలుగా మార్చింది. పదవీ కాలానికి ముందే శాసనసభను గవర్నర్ రద్దు చేయవచ్చు. షెడ్యూల్డు కులాలు, తెగల ప్రయోజనాలను పరిరక్షించే నిమిత్తం నియోజక వర్గాలలో కొన్ని S.C., S.T. కులాలకు ప్రత్యేకంగా కేటాయించడం జరుగుతుంది. 333 రాజ్యాంగ నిబంధనను అనుసరించి ఆంగ్లో ఇండియన్లకు తగిన ప్రాతినిధ్యం లభించలేదని గవర్నర్ భావిస్తే వారి ప్రతినిధిగా ఒక ఆంగ్లో-ఇండియన్ను విధానసభకు నామినేట్ చెయ్యవచ్చు.

1971వ రాజ్యాంగ నిబంధనమసరించి విధాన సభ సభ్యుడిగా పోటీ చేసే వ్యక్తి భారతీయుడై ఉండాలి. 25 సం॥ల వయసు ఆప్ నిర్ణయించే ఇతర అర్హతలు కలిగి ఉండవలెను. 52వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పార్టీ ఫిరాయింపు నివే ం అమలులోకి వచ్చింది. దాని ప్రకారం ఒక రాజకీయ పక్షాన ఎన్నికైన అభ్యర్థి ఆ తర్వాత వేరొక రాజకీయ పార్టీలో నట్లయితే అది పార్టీ ఫిరాయించినట్లయితే అతడు తన శాసనసభ్యత్వాన్ని కోల్పోతాడు. రాజ్యాంగ నిబంధన 192 ప్రకారం శాసన సభ్య రాష్ట్ర గవర్నర్దే. గవర్నర్ నిర్ణయం అంతిమ నిర్ణయం. దానిని న్యాయస్థానంలో సవాలు చేయడానికి వీలులేదు.

174వ "నసాగడానికి ఒక సభ్యుడు అర్హత కోల్పోయాడా లేదా? అనే అంశాన్ని నిర్ణయించే అధికారం నిబంధన ప్రకారం శాసనసభ ప్రతి సంవత్సరం రెండు పర్యాయములు సమావేశం కావాలి. అయితే ఒక సమావేశం చివరి రోజుకూ, రెండో సమావేశం మొదటి రోజుకూ మధ్య ఆరు నెలల కాలపరిమితి మించరాదు. మొత్తం సభ్యులలో 1/10 వ వంతు రాజ్యాంగ సమావేశానికి హాజరైనట్లయితే "కోరం" ఉన్నట్లుగా భావించి సమావేశాలను నిర్వహించడం జరుగుతుంది.

## 11.3 విధానసభ – అధికారాలు :

విధానసభ రాష్ట్రంలోని శాసన శాఖలో దిగువ సభగా ప్రజా ప్రతినిధులతో నిండి ఉండి ప్రజాసభగా ప్రాముఖ్యత సంతరించుకున్నది. కార్యక్రమాల నిర్వహణలో, ఆర్థిక వ్యవహారాల్లో, శాసన నిర్మాణంలో రాష్ట్ర శాసనసభ

విధానమండలి కంటే అత్యధిక అధికారాలు కల్గి ఉన్నది. రాష్ట్ర శాసనసభకు శాసన నిర్మాణాధికారం, ఆర్థికాధికారాలు, మంత్రిమండలిపై అజమాయిషీ, అధికారం మరియు ఇతర అధికారాలు కలవు.

### 11.3.1 శాసన నిర్మాణాధికారం :

'రాజ్యాంగ నిబంధన 246 నమసరించి రాజ్యాంగంలోని 7వ భాగంలో రాష్ట్రజాబితాలోని 66 అంశాలపై రాష్ట్ర శాసనసభ స్వతంత్ర ప్రతిపత్తి లో శాసనాలను రూపొందించే అధికారం కలిగి ఉంటుంది. అయితే ఉమ్మడి జాబితాకు చెందిన 47 అంశాలపై కేంద్ర శాసవాలను అతిక్రమించకుండా శాసనాలను రూపొందించవచ్చు. అన్ని రకాల బిల్లులు అంటే సాధారణ మరియు ఆర్థిక బిల్లులను విధానసభలో ప్రవేశపెడతారు. ద్విసభా విధానం ఉన్నట్లైతే, విధానసభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్తు పరిశీలనకు పంపవలసి యుంటుంది.

విధాన పరిషత్తు ఆ బిల్లును 3 నెలలు లోగా పరిశీలించాలి. విధాన పరిషత్తు ఆ బిల్లును ఆమోదిస్తే గవర్నరు సంతకంతో అది చట్టం అవుతుంది. కాని విధాన పరిషత్తు ఆ బిల్లును తిరస్కరించవచ్చు లేదా కొన్ని సవరణలతో తిరిగి విధాం ఎకు పంపించవచ్చు. లేదా బిల్లును ఆమోదించకుండా మూడు నెలలపాటు తాత్సారం చేయవచ్చు. ఇటువంటి పరిస్థితిలో విధానసభ బిల్లును మరోసారి ఆమోదించి, విధాన పరిషత్తుకు రెండవసారి పంపవచ్చు. ఈ విధంగా రెండవసారి విధానసభ బిల్లును ఆమోదించునపుడు, విధాన పరిషత్తు చేసిన సవరణలను పరిగణనలోనికి తీసికొనవచ్చు లేదా. వాటిని ప్రక్కన బెట్టి తాము అనుకున్న రీతిలో బిల్లును ఆమోదించవచ్చు.

అయితే రెండవసారి పరిశీలనకు వచ్చిన బిల్లును విధాన పరిషత్తు ఒక్క నెలలోగా ఆమోదించవలె. ఏ కారణం వలనైనా విధాన పరిషత్తు నెలలోపల ఆమోదించకపోయినా, బిల్లును తిరస్కరించినా ఆ బిల్లు ఉభయసభల ఆమోదం పొందినట్లుగా భావించి గవర్నర్ ఆమోద ముద్రకు పంపిస్తారు. అది ఆ విధంగా చట్టం అవుతుంది.

ఈ విధంగా రాష్ట్రంలో విధానమండలి ఉంటే ఒక బిల్లు చట్టం కావడానికి లుగు నెలలు కాలయాపన జరుగుతుంది. ఏ బిల్లు విషయంలోనైనా ఉభయ సభల మధ్య వివాదమేర్పడితే దాన్ని పరిష్కరించడానికి ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాట చేయడం గానీ, గవర్నర్ జోక్యం చేసుకోవడం గాని జరగదు.

శాసనసభ అనద్దైన శైలిలో బిల్లును ఆమోదించి చట్టం చేస్తుంటే విధానమండలి స్తబ్ధంగా చూస్తూ ఊరుకోవాల్సిందే. అంటే సాధారణ లేక ఆర్థిక బిల్లులు చట్టాలుగా తయారు కావాలంటే విధానమండలి ప్రమేయంతో సంబంధం లేకుండా శాసనసభ చట్టాలను తయారు చేయగల అధికారాన్ని కలిగి ఉన్నది. రాష్ట్ర శాసనసభ బిల్లును ఆమోదించిన తరువాత దానిని గవర్నర్ ఆమోద ముద్ర కోసం పంపడం జరుగుతుంది.

గవర్నర్ ఆ బిల్లుపై 'వెంటనే తన ఆమోదం ప్రకటించవచ్చు లేదా ఆమోదం తెలపకుండా వెనక్కి పంపవచ్చు లేదా రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును నిలిపి ఉంచవచ్చు. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన బిల్లును రాష్ట్రపతి రాజ్యాంగ నిబంధన 201 ప్రకారం ఆమోదం ప్రకటించవచ్చు. లేదా తిరస్కరించవచ్చు. సాధారణ బిల్లు అయితే రాష్ట్రపతి తన సందేశాన్ని జత చేసి శాసనసభ పునః పరిశీలనకు పంపవల్సిందిగా గవర్నర్ను కోరవచ్చు. ఈ విధంగా వచ్చిన బిల్లును శాసనసభ 6 నెలలలోపు పునఃపరిశీలించి తగిన సవరణలతో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ ద్వారా పంపబడుతుంది. రెండవ దఫా తన ఆమోదం కోసం వచ్చిన బిల్లును రాష్ట్రపతి తప్పక - ఆమోదిస్తాడు. కారణం పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిలో శాసనసభలు ప్రజాభీష్టాన్ని ప్రతిబింబిస్తాయి. కాబట్టి అతడు ఆమోదిస్తాడని మనం విశ్వసించవచ్చు. రాష్ట్రపతి అలాంటి బిల్లును తిరస్కరించగలడా! అనేది రాజ్యాంగంలో విపులీకరించలేదు.

రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో లేని కాలంలో అత్యవసరమని భావిస్తే గవర్నర్ ఆర్డినెన్స్లను 213 రాజ్యాంగ నిబంధన ప్రకారం జారీ చేయవచ్చు. వీటికి చట్టంతో సమాన విలువ ఉంటుంది. అలా తయారు చేసిన ఆర్డినెన్స్లను ఆరు నెలల్లోగా, శాసన సభ సమావేశమైన ఆరు వారాల లోపల సభ ఆమోదం తప్పకుండా పొందాలి. ఆమోదించకపోతే 6నెలల గడువు తరువాత అవి చెల్లవు. అంతేగాక గవర్నర్ వాటిని మధ్యలోనే ఉపసంహరించవచ్చు.

### 11.3.2 ఆర్థికాధికారాలు :

సాధారణ పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం, ఆర్థిక బిల్లులను రాజ్యాంగ నిబంధన 199 ప్రకారం విధాన: ముందు ప్రవేశపెట్టడం జరుగుతుంది. విధాన మండలిలో ఆర్థిక బిల్లును మొదటగా ప్రవేశపెట్టరాదు. ఒకే సభ ఉన్న బిల్లును ఆర్థిక బిల్లును సభ ఆమోదించడం చాలా సులభతరంగా ఉంటుంది. అయితే విధాన మండలి ఉన్నట్లయితే ఆ సభ ఆమోదించిన తరువాత విధాన మండలి ఆమోదం కోసం పంపుతారు. దానిని 14 రోజుల లోపల విధాన మండలి ఆమె తిరిగి విధాన సభకు పంపించాలి.

బిల్లుకు విధాన మండలి సవరణలు ప్రతిపాదించినట్లయితే ఆ సవరణలను విర ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. విధానమండలి ఆర్థిక బిల్లును నిర్ణీత గడువు అంటే 14 రోజులలోపు విదా తిరిగి పంపకపోయినట్లయితే ఆ ఆర్థికబిల్లు విధానమండలి ఆమోదించినట్లుగా భావించి గవర్నర్ మోదద్ర కోసం 3 జరుగుతుంది. గవర్నర్ ఆమోద ముద్రతో ఆర్థిక బిల్లు చట్టంగా రూపు సంతరించుకుంటుంది. ఆర్థిక బిల్లు విషం.. లో విధా పైచేయిగా ఉంటుంది. రాజ్యాంగ నిబంధన 200 ప్రకారం ఒక ఆర్థిక బిల్లును శాసనసభ ఆమోదించి గవర్నర్ ఆమె దం పంపినట్లయితే ఆ ఆర్థిక బిల్లును గవర్నర్ తప్పక ఆమోదించాల్సి ఉంటుంది. తిరస్కరించ వీలు లేదు.

### 11.3.3 కార్యనిర్వాహక శాఖపై నియంత్రణాధికారం :

రాష్ట్ర శాసనసభ చెలాయించే అధికారాలలో కార్యనిర్వాహక శాఖపై నియంత్రణాధికారం అనేది చాలా కీలకు రాష్ట్రమంత్రి మండలి శాసనసభకు సమిష్టిగా బాధ్యత వహిస్తుంది. ముఖ్యంగా విధానసభ విశ్వాసం పొందగల్గినంత మాత్రమే ముఖ్యమంత్రి, అతని మంత్రిమ సహచరులు పదవిలో కొనసాగుతారు.

విధానసభ సభ్యులు ప్రభుత్వ వ్యవ విషయంలో ప్రశ్నలు, అనుబంధ ప్రశ్నలు, తీర్మానాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం నుండి సమాధానాలు, సమాచారాన్ని రాబట్టి అసంతృప్తికర పనితీరు ప్రభుత్వం కనబర్చినచో విధానసభ వివిధ రకాల తీర్మానాలను ఆమోదించి మంత్రులను వ్యక్తిగత కాక సమిష్టిగా కూడా బాధ్యులను చేసి, అవిశ్వాసం ప్రకటించడం ద్వారా ముఖ్యమంత్రితో సహా మొత్తం మంత్రిమం రాజీనామా చేయించవచ్చు. ఈ విధంగా శాసనసభ కార్యనిర్వాహక సంబంధమైన విధులను నిర్వహిస్తూ, ఆ శాఖను చేస్తుంది.

### 11.3.4 ఎన్నిక సంబంధమైన అధికారాలు :

విధానసభ రాజ్యాంగం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం ఎన్నిక సబంధమైన అధికారాలను చెలాయి రాజ్యాంగ నిబంధన 54 (B) ననుసరించి రాష్ట్రపతి ఎన్నికలో విధానసభ సభ్యులు ఓటర్లుగా పాల్గొనాలి. 80(4) రాజ్యాంగ ప్రక ప్రకారం రాజ్యసభకు రాష్ట్రం నుంచి ప్రతినిధులను ఎన్నుకుంటారు. 171(D) రాజ్యాంగ ప్రకరణ ప్రకారం రాష్ట్ర విధాన మం 1/3 వ వంతు సభ్యులను ఎన్నుకుంటారు. 178 నిబంధననుసరించి సభ్లా కార్యకలాపాలను నిర్వహించడానికి స్పీకర్ను, డి స్పీకర్ను ఎన్నుకుంటారు.

### 11.3.5 రాజ్యాంగ సవరణ సంబంధమైన విధులు :

రాజ్యాంగ ప్రకరణం 368 ప్రకారం రాజ్యాంగంలోని కొన్ని భాగాలను సవరించాలంటే పార్లమెంటులోని సభ్యులు ! వంతు మెజారిటీతో ఆ సవరణను ఆమోదించిన తరువాత ఆ సవరణ బిల్లును సగం కన్నా ఎక్కువ రాష్ట్ర శాసనసభలు ఆమోదిం కూడా. ఈ విధంగా మన రాష్ట్ర శాసనసభ రాజ్యాంగ సవరణ బిల్లును చర్చించి ఆమోదించే సందర్భంలో రాజ్యంగ సభ వ్యవహరిస్తుంది.

రాష్ట్రాల శాసనసభల ఆమోదం కావాల్సిన రాజ్యాంగ విభాగాలు ఏవంటే రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ అధికార పరిధి, రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధి, కేంద్రపాలిత ప్రాంతాల్లో హైకోర్టు వ్యవస్థకు సంబంధించినవి, పార్లమెంటులో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాల జాబితాల వగైరాలకు సంబంధించినవి.

## 11.4 శాసన నిర్మాణ ప్రక్రియ :

మన రాజ్యాంగంలో 196 ప్రకరణం నుండి 207 ప్రకరణల వరకు రాష్ట్ర శాసన సభలలో శాసనాలు రూపొందించే ప్రక్రియ. దశలను విపులంగా వివరించడం జరిగింది. ఒక బిల్లుకు ముసాయిదా రూపాన్ని కల్పించి శాసనసభకు చెందిన ఉభయసభల్లో ప్రవేశపెట్టటం మొదలు, వాటి ఆమోదంతో గవర్నర్ ఆమోద ముద్ర పొందితేగాని ఆ బిల్లు చట్టం కాజాలదు. బిల్లులు సాధారణంగా రెండు రకాలు.

అవి

1. సాధారణ బిల్లు
2. ఆర్థిక బిల్లు

### 11.4.1 సాధారణ బిల్లు :

సాధారణబిల్లు తిరిగి రెండు రాకాలుగా ఉంటుంది. అవి ప్రభుత్వ బిల్లు మరియు ప్రభుత్వేతర బిల్లు, ఆర్థికేతర లేక ఆర్థిక సంబంధం లేని ఏ బిల్లునైనా సాధారణ బిల్లు అంటారు. ఆ బిల్లును ప్రభుత్వపక్షాన శాసనసభలో ప్రవేశపెడితే అది ప్రభుత్వ బిల్లు అవుతుంది. ప్రభుత్వపక్షాన కాకుండా శాసన సభ్యులు ఇతరు పార్టీకి చెందినవారైనప్పటికీ రాష్ట్రప్రయోజనం దృష్ట్యా 'చట్టం' చెయ్యాలనే సంకల్పంతో ఉభయ సభల్లో దేనిలోనైన ప్రవేశపెడితే ఆ బిల్లు ప్రయివేట్ బిల్లు లేదా ప్రభుత్వేతర బిల్లు (అనధికారబిల్లు) అవుతుంది.

196, 197 రాజ్యాంగ నిబంధనలు సాధారణ బిల్లును చట్టం చేసే ప్రక్రియను వివరిస్తున్నాయి. సాధారణ బిల్లును ఉభయసభల్లో ఏదేని ఒక సభలో ప్రవేశపెట్టవచ్చు. రాష్ట్రంలో ఒకే ఒక్క సభ ఉన్నట్లయితే ఆ సభలోనే ప్రవేశపెట్టవచ్చు. ఒక సభ బిల్లును క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించిన తరువాత రెండవ సభకు సంపాలి. రెండవ సభ 3 నెలల వ్యవధిలోపల సవివరంగా పరిశీలించి ఆమోదించినట్టయితే దాన్ని గవర్నరు ఆమోదముద్ర కోసం పంపడం జరుగుతుంది. బిల్లుకు గవర్నరు ఆమోదముద్ర పడటంతో అది చట్టం అవుతుంది.

### 11.4.2 ఆర్థిక బిల్లు :

పార్లమెంటరీ సాంప్రదాయాన్ని అనుసరించి రాజ్యాంగ నిబంధన 198 ప్రకారం ఆర్థిక బిల్లులను రాష్ట్ర విధానసభలోనే ముందుగా ప్రవేశపెట్టవలసి ఉంటుంది. రాజ్యాంగ నిబంధన 199 ప్రకారం ఈ క్రింది పేర్కొన్న విషయాలతో సంబంధమున్న బిల్లులను మాత్రమే ఆర్థిక బిల్లులుగా గుర్తించడం జరుగుతుంది.

అవి :

1. క్రొత్తగా పన్ను విధించడం, రద్దు చేయడం, తగ్గించడం లేదా క్రమబద్ధం చేయడం.
2. రాష్ట్ర సంఘటిత నిధి లేదా రాష్ట్ర అగంతక నిధికి సంబంధించిన జమా ఖర్చుల బిల్లులు.
3. సంఘటిత నిధి నుంచి ఇవ్వబడే ద్రవ్య కేటాయింపులు.
4. సంఘటిత నిధికి సంబంధించిన ఖర్చులను ప్రకటించడం లేదా ఖర్చును పెంచడానికి ఉద్దేశించిన బిల్లులు.
5. సంఘటిత నిధికి చేరే ఆదాయం లేదా ప్రజాధనానికి సంబంధించిన లెక్కలు కలిగిన బిల్లులు.
6. ఋణాల క్రమబద్ధీకరణ మరియు ప్రభుత్వం చేపట్టదలచిన ఆర్థిక బాధ్యతలకు సంబంధించిన బిల్లులు వగైరాలు.

ఒక బిల్లు ఆర్థిక బిల్లు లేదా సాధారణ బిల్లు అనే అంశం విధానసభ స్పీకర్ నిర్ణయించి ధృవీకరణ పత్రాన్ని జత పర్చాలి. ఆర్థిక బిల్లును విధానసభలోనే ముందుగా ప్రవేశపెట్టాలి. దానికి గవర్నర్ సిఫార్సు తప్పనిసరి. ఆర్థిక బిల్లును విధానసభ ఆమోదించిన తర్వాత రాష్ట్ర విధాన పరిషత్ (లేక) విధాన మండలికి పంపించాలి. విధాన మండలి 14 రోజుల లోపల ఆర్థిక బిల్లును ఆమోదించి సవరణలను ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. 14 రోజులలోగా విధాన మండలి ఆర్థిక బిల్లును పైన చెప్పన వివరణలతో గాని, తిరస్కరించి గాని తిరిగి విధానసభకు పంపించాలి.

అయితే విధానసభ, విధానమండలి తిరిగి రాష్ట్ర విధానసభకు పంపించాలి. పంపనితో ఆ బిల్లును విధానమండలి ఆమోదించినట్లుగా భావించి గవర్నర్ కోసం పంపించడం జరుగుతుంది. గవర్నర్ ఆర్థిక బిల్లును ఆలస్యం చేయకుండా వెంటనే ఆమోద ముద్ర ఉంటుంది. ఈ విధంగా ఆర్థిక బిల్లు విషయంలో శాసనసభ అధికారాలు తిరుగులేనివి.

## 11.5 శాసన నిర్మాణంలో దశలు :

శాసన నిర్మాణంలో సాధారణంగా బిల్లు చట్టం కావడానికి 7 లేక 8 దశలు ఉంటాయి. కొన్ని బిల్లుల విషయంల దశలు, మరికొన్ని బిల్లుల విషయంలో 8 దశలు ఉంటాయి. అవి:

### 11.5.1 బిల్లు ప్రవేశపెట్టడం :

ఒక మంత్రిత్వ శాఖ తన అధికార పరిధిలో ఏదైనా చట్టం చేయదలిస్తే మొదట న్యాయమంత్రిత్వ శాఖను సంప్రడి బిల్లులోని ప్రతిపాదనలను మంత్రి మండలికి నివేదించి ఆమోదం పొందాలి. ఆ తర్వాత న్యాయమంత్రిత్వ శాఖ

ముసాయి బిల్లును తయారు చేసి, బిల్లు లక్ష్యాలు, దాన్ని ప్రవేశపెట్టడానికి గల కారణాలను వివరించే ఒక ప్రకటనను జత చెయ్యా బిల్లును ఏ సభలో ప్రవేశపెట్టదలిస్తే ఆ సభ యొక్క అధ్యక్షుడికి (స్పీకర్ లేదా ఛైర్మన్) ఒక నెల రోజుల ముందు నోటీసు క సభాధ్యక్షుడు నిర్ణయించిన తేదీన సంబంధిత మంత్రి సభలో బిల్లు లక్ష్యాలను, దాన్ని ప్రవేశపెట్టడానికి గల కారణాలను వివరించిం ఆ బిల్లును ఆమోదించాల్సిందని విజ్ఞప్తి చేస్తాడు. ఆ తర్వాత సభలో ఓటింగు ద్వారా సభ్యుల ఆమోదం తీసుకొని బిల్లు ఆమోదిస్తారు.

### 11.5.2 ప్రథమ పఠనం :

బిల్లును సభలో ప్రవేశ పెట్టడానికి అనుమతి లభించిన తర్వాత సంబంధిత మంత్రి బిల్లును చదివి బిల్లు చట్టం కావడానికి గల కారణాలను, అవసరాన్ని మరియు దాని ప్రాముఖ్యతను సభకు వివరిస్తాడు. అలాగే బిల్లులోని ముఖ్యాంశాలను కూడా వివరిస్తాడు. స్పీకర్ లేదా ఛైర్మన్ అనుమతితో రాష్ట్ర గెజిట్ లో ప్రచురిస్తారు.

### 11.5.3 ద్వితీయ పఠనం :

ప్రథమ పఠనం తర్వాత ముద్రించబడిన బిల్లు ప్రతులను శాసనసభ్యులకు పంచుతారు. ఆ తర్వాత సంబంధిత మంత్రి స్పీకర్ అనుమతితో రెండవ పఠనంకు ఉపక్రమిస్తాడు. ఆ దశలో బిల్లులోని అంశాలను వెంటనే పరిశీలించాలని అందుకోసం ఒక తేదీని నిర్ణయించవచ్చు లేదా బిల్లును నిర్ణాయక కమిటీకి పంపమని కోరవచ్చు లేదా సంయుక్త నిర్ణాయక కమిటీకి నివేదించాలని కోరవచ్చు లేదా బిల్లు గురించి ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు తెలిసే విధంగా చేయవచ్చు. సాధారణంగా ఈ పద్ధతులలో నిర్ణాయక కమిటీకి బిల్లును పంపే పద్ధతి ఎక్కువగా ఆచరణలో ఉంది.

నిర్ణయించిన తేదీన బిల్లుపై సాధారణ చర్చ జరుగుతుంది. సభ్యుల ప్రశ్నలకు, అనుమానాలకు సమాధానం చెప్పడంతో మంత్రి బిల్లుకు సంబంధించి అవసరమైన వివరణలు ఇస్తాడు. అయితే. బిల్లుపై సమగ్రమైన చర్చ జరగడానికి ఈ దశ వీలుండదు. పైన ఇవ్వబడిన పద్ధతులలో దేన్ని అనుసరించాలో తీర్మానించడం, దానిపై సవరణలు ప్రతిపాదించడం జరుగుతుంది. ఓటింగ్ ద్వారా అత్యధిక సంఖ్యాక సభ్యుల అభిప్రాయాన్ని గౌరవిస్తార.

### 11.5.4 కమిటీ దశ :

బిల్లులోని అంశాలు న్యాయసంబంధమైన లేదా రాజ్యాంగపరమైన అంశాల విషయంలోగానీ వివాదాస్పదం అయితే బల్లును నిర్ణాయక కమిటీకి పంపడం తప్పనిసరి అవుతుంది. అలాంటి నిర్ణాయక కమిటీని స్పీకర్ ఏర్పాటు చేస్తాడు. నిర్ణాయక కమిటీ బిల్లును విపులంగా పరిశీలించడం కోసం ఉపసంఘాన్ని కూడా నియమించవచ్చు. ఈ దశలో బిల్లులోని అంశాలను ప్రతీవాక్యం, పదాలను కూలంకషంగా పరిశీలన చేయటం జరుగుతుంది. అవసరమైతే నిపుణులను కూడా సంప్రదిస్తారు. అధికార పత్రాలను కూడా పరిశీలించి, కొన్ని సవరణలను ప్రతిపాదిస్తూ నివేదిక రూపంలో సిద్ధం చేసి, నిర్ణయించిన గడువు లోపల స్పీకరు కమిటీ తన నివేదికను సమర్పిస్తుంది.

### 11.5.5 నివేదిక దశ :

నిర్ణాయక కమిటీ తన నివేదికను స్పీకరు సమర్పించిన తరువాత మంత్రి విజ్ఞప్తితో స్పీకర్ బిల్లుపై చర్చకు . నిర్ణయిస్తాడు. మంత్రిబిల్లులోని అంశాలపై చర్చను ప్రారంభిస్తూ సభ్యులను చర్చలోనికి ఆహ్వానిస్తాడు. బిల్లులోని ప్రతి అంశంపై సవివరమైన చర్చ జరుగుతుంది. సభ్యులు సవరణలు ప్రతిపాదించుకోవచ్చు. ప్రతి సవరణపై ఓటింగు జరుగుతుంది. సభ్యులు ఆమోదిస్తే ఆ సవరణలు బిల్లులో అంతర్భాగాలౌతాయి. దీనితో నివేదిక దశ పూర్తయ్యి బిల్లు తృతీయ పఠన దశకు చేరుకుంటుంది.

### 11.5.6 తృతీయ పఠన దశ :

ఈ దశలో మంత్రి బిల్లుకు ఆమోదాన్ని తెలియజేయాలని సభను కోరతాడు. అప్పుడు బిల్లును ఆమోదించాలా వద్దా? అనే విషయంపై వాగ్వివాదం జరుగవచ్చు. తరువాత స్పీకర్ ఆదేశంపై బిల్లుకు ఓటింగ్ జరుపుతారు. మెజారిటీ ఓటును బట్టి బిల్లును ఆమోదించినట్లు ప్రకటించడం జరుగుతుంది.

ఈ దశ తర్వాత శాసనసభ ఆమోదించిన బిల్లును ఆ రాష్ట్రంలో రెండవ సభ ఉంటే విధాన మండలి ఆమోదం కొరకు పంపిస్తారు. ఈ సభలో కూడా బిల్లుపై చర్చ మొదటి సభలో లాగానే జరుగుతుంది. పరిశీలన పూర్తయిన తర్వాత బిల్లును ఆమోదించి గాని, సవరణలతో గాని శాసనసభకు తిరిగి పంపించడం జరుగుతుంది..

### 11.5.7 గవర్నర్ ఆమోదం :

రెండు సభల ఆమోదం పొందిన బిల్లును గవర్నర్ ఆమోదం కొరకు పంపడం జరుగుతుంది. బిల్లుపై గవర్నర్ ఆమోదముద్ర 'బిల్లు 'చట్టం'' అవుతుంది.

### 11.5.8 రాష్ట్రపతి ఆమోదం :

రాజ్యాంగ నిబంధన 200 ప్రకారం గవర్నర్ అభిప్రాయంలో ఆ బిల్లు చట్టమైనట్లయితే అది రాజ్యాంగరీత్యా రాష్ట్ర హైకోర్టు విధులకు అంతరాయం కలిగిస్తుందని భావించినట్లయితే గవర్నర్ రాష్ట్రపతి సమ్మతి కోరవచ్చు.

రాజ్యాంగ 201 ప్రకారం ఆర్థికేతరమైన సాధారణ బిల్లును ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. లేదా రాష్ట్రపతి అవసరమని భావిస్తే తన సందేశాన్ని జతచేసి రాష్ట్ర శాసనసభ పునః పరిశీలన కోసం పంపాల్సిందని గవర్నర్ను కోరవచ్చు. పునః పరిశీలన కోసం వచ్చిన బిల్లును శాసనసభ సవరణలతో గానీ, యధాతథంగా గాని ఆమోదించి గవర్నర్కు పంపగా, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపిస్తాడు. ఈ విధంగా రెండోసారి వచ్చిన బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలా? వద్దా? అనేది రాజ్యాంగం స్పష్టం చెయ్యలేదు.

కాని పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం రెండవ దఫా వచ్చిన బిల్లును రాష్ట్రపతి తప్పక ఆమోదిస్తాడని భావించవచ్చు.రాష్ట్రపతి ఆమోదంతో బిల్లు చట్టంగా మారుతుంది.

## 11.6 స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్ :

స్పీకర్ పదవి అత్యంత గౌరవప్రదమైనది మరియు చాలా ఉన్నతమైనది. ఈ పదవికి అధికారాల కంటే ఎక్కువ. రాజకీయాలకు అతీతంగా సభా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిష్పక్షపాతంగా నడచుకోవాలి.

స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్ చాలా ఉన్నతమయినవి మరియు గౌరవప్రదమైనవి. ఈ పదవులు రాజకీయాలకు అతీతమైనవిగా ఉంటాయి. విధానసభ సభ్యుల విధానసభ కార్యకలాపాల నిర్వహణకు ఉపకరిస్తుంది. ఈ రెండు పదవులకు ఎన్నిక కావడానికి విధాన సభ సభ్యత్వం తప్పని వారిలో ఒకరిని స్పీకర్గాను, మరొకరిని డిప్యూటీ స్పీకర్ గాను ఎన్నుకుంటారు.

ఈ ప్రక్రియ రాజ్యాంగ నిబంధన 178 అవుతుంది. రాజ్యాంగ ప్రకరణం 179 ప్రకారం కొత్త విధానసభ మొదటి సమావేశానికి ముందు మాత్రమే స్పీకర్ పేరు ఎన్నికకావచ్చు. స్పీకర్గా ఎన్నికైన వ్యక్తి శాసనసభ విశ్వాసమున్నంత వరకూ పదవిలో కొనసాగుతాడు. లేదా తన ఇష్టపూర్వకంగా పదవికి రాజీనామా చేయవచ్చు.

శాసనసభ సమావేశాల సమయంలో ఏ కారణం చేతనైనా స్పీకర్ సమావేశానికి కాలేకపోయినట్లయితే డిప్యూటీ స్పీకర్ సభా కార్యకలాపాలను నిర్వహిస్తారు. ఈ ఇద్దరూ సభకు హాజరు కానట్లయితే స్పీప్ నిర్ణయించిన పేనల్ జాబితాలో ఏ ఒక్కరయినా సభా కార్యకలాపాలను నిర్వహించవచ్చును.

## 11.7 స్పీకర్ అధికారాలు :

స్పీకర్ పదవి అత్యంత గౌరవప్రదమైనది మరియు చాలా ఉన్నతమైనది. ఈ పదవికి అధికారాల కంటే ఎక్కువ. రాజకీయాలకు అతీతంగా సభా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిష్పక్షపాతంగా నడచుకోవాలి. అధికార ప్రతిపక్షాల సభ్యులను సమయోచితంగా ఆకట్టుకుంటూ వారి మన్ననలను పొందే విధంగా నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకుంటూ స్థితప్రజ్ఞుడుగా వ్యవహరించాలి. స్పీకర్, గవర్నర్ ప్రకటన ప్రకారం శాసనసభ సమావేశాలకు అధ్యక్షత వహించి సభా కార్యక్రమాలను హుందాగా నిర్వహిస్తాడు, కీలకమైన బడ్జెట్ సమావేశాలను గవర్నర్ ప్రారంభించగా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ఖరారు. చేయడం మొదలుకొని వివిధ తీర్మానాలపై చర్చకు, వివిధ బిల్లుల పై పరిశీలనకు కార్యక్రమాన్ని ముందుగానే నిర్ణయించి, ప్రశ్నోత్తూల సమయాన్ని కేటాయించి సంబంధిత మంత్రులతో సమాధానాలు రాబడతాడు.

ప్రజా సమస్యలపై చర్చను అనుమతిస్తాడు. సభా నియమ నిబంధనల ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సభను సజావుగా నడిచేటట్లు చూస్తాడు. సభా కార్యక్రమాల నిర్వహణలో ఏ కారణం వల్లనైనా క్రమశిక్షణ లోపిస్తే స్పీకర్ సభ్యులను క్రమశిక్షణ పాటించే విధంగా చూస్తాడు. సభలో గందరగోళం, కోలాహలం పెరిగి సభా కార్యక్రమాలకు భగ్నం కలిగితే సభను వాయిదా వేస్తాడు. అవసరమనిపిస్తే సభను నిరవధికంగా వాయిదా వేయవచ్చు.

విధానసభ విధుల నిర్వహణకు గాను సభాకమిటీలను ఏర్పాటు చేసి, వాటి పరిధిని, పనితీరును పర్యవేక్షిస్తాడు. అం కమిటీలు సకాలంలో తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి చేసి, సభకు నివేదికలను సమర్పించేటట్లు చూస్తాడు. విధానసభ సభ్యులను స్పీకర్ అనుమతి లేనిదే అరెస్టు చేయరాదు. తప్పనిసరి అయితే సంబంధిత అధికారులు సభ్యుని అరెస్టు విషయాన్ని అలాగే విడుదల విషయాన్ని కూడా స్పీకర్కు తెలియజేయాలి.

సభ్యులు సభలో ఉపయోగించే పదజాలం అభ్యంతరకరంగా ఉంటే వాటిని సభా రికార్డుల కెక్కకుండా తొలగిస్తాడు. ఈ విషయంలో స్పీకర్ అధికారానికి తిరుగులేదు. స్పీకర్ తన అధీనంలో ఉన్న ప్రత్యేక సచివాలయం ద్వారా ప్రభుత్వానికీ, శాసనసభకు మధ్య సయోధ్య ఏర్పాటు చేయగల్గుతాడు. వివిధ మంత్రిం శాఖలకు, కమిటీలకు కావల్సిన సమాచారాన్ని అందజేస్తాడు. ఈ విధంగా స్పీకర్, ప్రభుత్వాన్ని శాసనసభకు బాధ్యత వహిం విధంగా చూస్తాడు.

## 11.8 ఉభయ సభల సంబంధాలు :

ఒక రాష్ట్రంలో విధానసభ మరియు విధాన మండలి రెండింటినీ ఏర్పాటు చేసుకోవచ్చు. కాని అత్యధిక రాష్ట్రాలలో ఏక సభావిధానమే కొనసాగుతోంది. అతి కొద్ది రాష్ట్రాలలో మాత్రమే రెండు సభలు ఉన్నాయి. రాష్ట్ర శాసనసభలో విధానసభ ఒక్కటే ఉన్నంతకాలం అది నిరాటంకంగా తన కార్యకలాపాలను, విధులను నిర్వహించగల్గుతుంది. రెండో సభ ఉన్నట్లయితే శాసన కార్యకలాపాల ప్రక్రియలో కొంత మార్పు చోటు చేసుకుంటుంది. ఎందుచేతనంటే దిగువ సభగా చెప్పబడే విధానసభ అధికారాల విషయంలో విధాన మండలి కంటే శక్తివంతమైనది. ఎగువ సభగా చెప్పబడే విధానమండలి ముఖ్యమైన సభ కాని అధికారాల విషయంలో అంత శక్తివంతమైనది కాదు.

ముఖ్యంగా ఆర్థిక విషయాలలో విధానసభకు తిరుగులేదు. ఆర్థిక బిల్లులను ముందుగా విధాన సభలోనే ప్రవేశపెట్టాలి. అది ఆమోదించిన తరువాతే విధానమండలికి పంపాలి. విధానమండలి ఆర్థిక బిల్ల గడువు లోపల ఆమోదించినా, ఆమోదించకపోయినా గవర్నర్ ఆమోదం కోసం పంపిస్తారు. గవర్నర్ ఆమోదంతో ఇది చట్టంగా మారుతుంది. అంతేగాక డిమాండ్ ఫర్ గ్రాంట్స్ బిల్లులపై విధానసభ మాత్రమే ఓటింగ్తో అనుమతిస్తుంది. ఆర్థ ' కర బిల్లులు అంటే సాధారణ బిల్లుల విషయంలో కూడా విధనసభచే పైచేయిగా ఉంటుంది. బిల్లుల ఆమోదం విషయా లోనే గాక, మంత్రిమండలిపై నియంత్రణ విషయంలో కూడా విధానసభచే పైచేయి. రాజ్యాంగ అధికరణం 164(2) ను అనుసరించి మంత్రి మండలి సమిష్టిగా విధానసభకు బాధ్యత వహిస్తుంది.

విధానసభ విశ్వాసం పొందినంత కాలం మాత్రమే మంత్రిమండలి అధికారంలో కొనసాగుతుంది. ఈ అధికారం విధానమండలికి లేదు. ఏ బిల్లు విషయంలోనైనా ఉభయసభల మధ్య వివాదం ఏర్పడితే ఉభయ సభల సంయుక్త సమావేశం మాత్రం ఏర్పాటు చేయడం జరగదు. రాజ్యాంగంలో ఎక్కడా అటువంటి వెసులుబాటు విషయంలోను. కల్పించబడలేదు. దీనిని బట్టి చూస్తే విధానసభ విధాన మండలి కంటే సభ్యుల సంఖ్య విషయంలోను, ప్రాధాన్యత పై చేయిగా ఉంటుంది. విధానసభ సభ్యులు ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడటం చేత విధానసభ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థగా ప్రజా సంకల్పాన్ని ప్రతిబింబించే ప్రజాసభగా ఉంటుంది. విధానమండలి సభ్యుల కంటే విధానసభ సభ్యుల సంఖ్య మూడు రెట్లు ఎక్కువగా ఉంటుంది.

## 11.9 మారుతున్న శాసనసభ పాత్ర :

1950లో రాజ్యాంగం అమలుకు వచ్చింది మొదలుకొని నేటి వరకు మన దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం అనేక ఒడిదుడుకులకు లోనై తనదైన శైలిలో కొనసాగుతూ వస్తున్నది. ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర శాసనసభ 1956లో ఏర్పాటై నేటి వరకూ అంటే 49 సం॥ల చరిత్రలో 32 సం॥లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. మిగిలిన 15 సం॥ల కాలం తెలుగుదేశం పార్టీ ఫ్రెంచి అధికారంలో కొనసాగుతున్నది. ఈ మొత్తం అధికారంలో ఉన్నది. 2004 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కాలంలో శాసనసభ పనితీరును సింహావలోకం చేసుకొన్నట్లయితే శాసనసభ పనితీరు, అది నిర్వహించాల్సిన పాత్ర ఏవిధంగా మారుతున్నదనేది అవగతమౌతుంది. గడచిన 49 సం॥ల కాలంలో అధికార పార్టీ బలంతో పోలిస్తే ప్రతిపక్షం ఎప్పుడూ బలహీనంగా ఉంటూ వచ్చింది. అంతేగాక సంఖ్యాపరంగా బలహీనంగా ఉన్నప్పటికీ ప్రతిపక్షాలలో సభలో ఐక్యత లోపించింది.

దానిమూలంగా ప్రతిపక్షాల వాయిదా తీర్మానాలు, సభాహక్కుల తీర్మానం, అవిశ్వాస తీర్మానం లాంటి తీర్మానాలు ప్రవేశపెట్టినా ఎలాంటి ప్రయోజనం లేదు. దీనితో ప్రతిపక్షాలు' శాసనసభలో ఆశించిన విధంగా ప్రజాసమస్యల పరిష్కార విషయంలోగాని, విధానాల రూపకల్పనలోగాని కీలకపాత్ర నిర్వహించలేకపోతున్నాయి. అలాగని ప్రతిపక్షాలు పూర్తిగా ఏ ప్రయోజనం సాధించలేని పక్షాలుగా పరిగణించలేము. తమకు లభించిన ప్రతి

అవకాశాన్ని సద్వినియోగ పర్చుకొని ప్రజా సమస్యలను చర్చకు తెస్తున్నాయి. తద్వారా ప్రజల దృష్టికి తీసికొని వస్తున్నాయి.

సభలో అధికార ప్రతిపక్ష సభ్యులు నిబంధనలు చిత్తశుద్ధితో అనుసరించి, సభా కార్యక్రమాలు సక్రమంగా జరగడానికి దోహదపడాలి. కాని ఉభయ పక్షాలు శాసనసభలో ఘర్షణ ధోరణితో ప్రతి చిన్న విషయంలో నిరసన తెలుపుతూ సలను బహిష్కరించడం లేదా సభలో ధర్నా కార్యక్రమాలకు ఉపక్రమించడం లేదా స్పీకర్ పోడియం వద్ద బైఠాయించడం వంటి పద్ధతులతో సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారు. అంతేగాక అమూల్యమైన సభా సమయాన్ని ఇలాంటి కార్యక్రమాలతో వృదా చేస్తూ ప్రజా సమస్యలను విస్మరించి పార్టీల ప్రాతిపదికపై సభ్యులు శాసనసభలో వ్యవహరిస్తున్నారు.

శాసనసభా సమావేశాల్లో పరిపాటిగా చర్చించే అంశాలుగా శాంతిభద్రతలు, ధరల పెరుగుదల, నక్సలైట్స్ సమస్య, రైతు సమస్యలు, భూసంస్కరణలు, అవినీతి, ఆశ్రిత పక్షపాతం మొదలైనవి ప్రముఖంగా చెప్పవచ్చును. కాని ఇటీవలి కాలంలో పార్టీలు ప్రజా సంక్షేమ సమస్యలపై గాక ప్రతీ అంశాన్ని పార్టీల ప్రతిష్ఠ ప్రాతిపదికపై చర్చిస్తూ, ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీని నిందించడానికి, నిందారోపణలు చేయడానికి, అప్రతిష్ఠ పాలు చేయడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో సభ్యులు సంయమనాన్ని కోల్పోయి ఉపయోగించకూడని భాష, పద్ధతులను అవలంభిస్తూ సభా నిబంధనలను పాటించుట లేదు.

శాసనసభా సమావేశాలు జరుగుతున్న కాలంలో ప్రతిపక్ష సభ్యులు ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రి నుంచి ఒక ప్రత్యేక విషయం గురించి సమాచారాన్ని రాబట్టే ప్రయత్నం చేస్తారు. కాని మంత్రులు సూటిగా సమాచారాన్ని ఇవ్వకుండా సమస్యను ప్రక్కదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తారు. దానితో ప్రతిపక్ష సభ్యులు సంతృప్తి చెందక సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తారు. గత కొద్ది కాలంగా శాసనసభ వ్యవహారాలను పరిశీలించినట్లయితే అధికార పక్షం ప్రతి పక్షాన్ని చిన్నచూస్తూ సరియైన సమాచారాన్ని ఇవ్వకుండా తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించుకొంటూ సంఖ్యా బలంతో బిల్లులను ఆమోదిస్తున్నాయి. అంతేగాక సమావేశ కాలంలో ముఖ్యమంత్రితో సహా మంత్రులు సభకు హాజరయ్యి సభాకార్యక్రమాలలో పాల్గొనే విషయంలో శ్రద్ధచూపించటం లేదు. తమశాఖకు సంబంధించిన శాఖలను గురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పవలసి ఉందనే వాస్తవాన్ని కూడా విస్మరించి వారు పార్టీ కార్యకలాపాలు, ప్రారంభోత్సవాలు, పర్యటనలతో బిజీగా ఉంటూ సభకు హాజరు. కావటం లేదు. అలాంటి సందర్భాలల్లో ప్రతి పక్షాలు ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలని పట్టుపడుతూ గందరగోళం సృష్టించడం, తద్వారా సభాకాలం వృధా అవటం పరిపాటైంది.

మనరాష్ట్ర శాసనసభ చరిత్రలో సభ్యులు క్రమశిక్షణ నియమాలు ఉల్లంఘించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అనివార్య పరిస్థితుల్లో స్పీకర్ తన అధికారాన్ని ఉపయోగించిన సందర్భాలూ ఉన్నాయి. కారణం ప్రతిపక్ష సభ్యులు రోజువారీ కార్యకలాపాలకు అడుగడుగునా అడ్డుతగలడమే కాకుండా స్పీకర్ హెచ్చరికలను ఖాతరు చేయడం లేదన్నది సభాకార్యక్రమాలు టెలివిజన్ ప్రత్యక్ష ప్రసారాలద్వారా విశదమౌతున్నది. గత రెండు దశాబ్దాలుగా జరిగిన సాధారణ ఎన్నికల్లో రాజకీయపార్టీలు 2/3 వ వంతు మెజారిటీ సాధించి, అధికారాన్ని చేపట్టడం గమనార్హం. దీనితో శాసనసభలో ప్రతిపక్షపార్టీల ప్రమేయం లేకుండానే వారికున్న సంఖ్యాబలంతో బిల్లులను అధికార పార్టీ చట్టాలుగా మారుస్తున్నాయి. దీనితో ప్రతిపక్ష పార్టీల పాత్ర ప్రేక్షక పాత్రగా మారుతున్నది.

రాజకీయ పార్టీలు శాసనసభను పార్టీ ప్రతిష్ఠకు వేదికగా మార్చుకొని అధికార ప్రతిపక్ష పార్టీలు రెండూ వాగ్యుద్ధంతో సభాకార్యక్రమాలకు అంతరాయం కల్పించడమే కాక అమూల్యమైన సభాసమయాన్ని వృధాచేస్తూ, జనాకర్షక విధానాలు, సమస్యల పైగాని, కీలక అంశాల పైగాని దృష్టిపెట్టటం లేదు. తద్వారా రాష్ట్రప్రధాన అంశాలు, సమస్యలను ప్రక్కన పెట్టి పార్టీ ప్రతిష్ఠను పెంచుకోవడానికి అధికార, ప్రతిపక్షపార్టీలు శాసనసభను వేదికగా చేసుకుంటున్నాయి.

కాబట్టి ఎన్నికల అనంతరం రాజకీయ పార్టీలు తమపార్టీ శాసనసభ్యులకు ప్రజాస్వామ్య విలువలపట్ల అవగాహన కల్పించటంతో పాటు ప్రజాసమస్యలను ఏ విధంగా ప్రతిబింబించాలి, శసనసభలో ఏవిధంగా క్రమశిక్షణతో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి అనే విషయాలలో శిక్షణ ఇవ్వాలి.

అంతేగాక తమ పార్టీ కార్యకలాపాలు, సిద్ధాంతాల విషయంలో లక్ష్యశుద్ధి పాటించాలి, తద్వారా శాసనసభ ప్రతిష్ఠను, ఔన్నత్యాన్ని మడింప చెయ్యాలి. కాని శాసనసభలో అల్లరి, గందరగోళం ఆందోళనకర వాతావరణం సృష్టించే సంఘటనలు తరచుగా సంభవిస్తూ ఉండటం విచారకరం. దీనినిబట్టి చూసినట్లయితే శాసనసభ విలువలు, స్థాయి క్రమంగా తగ్గుముఖం పట్టాయని చెప్పడం అతిశయోక్తి కాదు.

## 11.10 సారాంశము :

పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశంలో శాసనసభకు అత్యున్నత స్థానం ఉన్నది. శాసనసభ ప్రజల కోర్కెలను ప్రతిబింబిస్తూ ప్రజలసభగా పరిగణించబడింది. ప్రజాసంక్షేమం మరియు రాష్ట్రాభివృద్ధి దృష్ట్యా చైతన్యవంతమైన నాయకత్వాన్ని అందివ్వటం, మరియు శాసనాలను నిర్మించటం దీని ప్రధాన వృత్తి మరియు ప్రవృత్తి, కార్యక్రమాల నిర్వహణలో, ఆర్థిక వ్యవహారాల్లో శాసన నిర్మాణంలో రాష్ట్రవిధాన సభవిధానమండలి కంటే పైచేయిగా ఉంటూ ఎక్కువ అధికారాలు కల్గిఉంది.

అంతేగాక రాష్ట్రవిధాన సభ మంత్రిమండలిపై కూడా నియంత్రణాధికారం కలిగి ఉంది. విధానసభ విశ్వాసంపైనే ముఖ్యమంత్రి, మంత్రిమండలి తమ పదవుల్లో కొనసాగుతారు. విధానసభ రాష్ట్ర శాసన నిర్మాణంలో కీలక పాత్ర నిర్వహిస్తుంది. విధానమండలి కంటే విధానసభ శాసన నిర్మాణంలో అత్యున్నత అధికారాలు కలిగి ఉంటుందనేది జగమెరిగిన సత్యం. విధానసభ కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించే బాధ్యత స్పీకర్. స్పీకర్ పదవి ఉన్నతమైనది మరియు గౌరవ ప్రదమైనది. రాష్ట్రశాసనసభ ప్రతిష్ఠ, ప్రాభవం స్పీకర్ పై ఆధారపడి ఉంటుంది. ఈయన సభలో స్థితప్రజ్ఞుడుగా, నిష్పక్షపాతిగా, హుందాగా వ్యవహరించాలి. కాని ఇటీవలి కాలంలో మారుతున్న రాజకీయ పరిస్థితుల మూలంగా స్పీకర్ పదవి కొన్ని సందర్భాల్లో విమర్శలకు లోనౌతున్నది. అంతేగాక శాసనసభ్యులు ప్రజాప్రతినిధులుగా కాక పార్టీ ప్రతినిధులుగా సభలో వ్యవహరిస్తూ సభానిబంధనలకు, విలువలకు తిలోదకాలిస్తున్నారు. అంతేకాక శాసనసభ పార్టీ ప్రతిష్ఠను పెంచుకొనే ఒక వేదికగా ఉభయ పక్షాలూ ఉపయోగించుకుంటున్నాయి. ప్రజాసంక్షేమాన్ని విస్మరించి శాసన సభ్యులు తమదైన శైలిలో వ్యవహరిస్తూ ప్రజాసమస్యల్ని ప్రతిబింబించడానికి బదులు పార్టీ సిద్ధాంతాల్ని ప్రతిబింబింపచేస్తున్నారు. అమూల్యమైన, పరిమితమైన సభా సమయాన్ని అవసరమైన విషయాలకు, చర్చలకు, ధర్నాలకు వెచ్చిస్తూ సభాప్రతిష్ఠకు భంగం వాటిల్లే విధంగా సభ్యులు వ్యవహరిస్తున్నారు. మేధావులు, రాజకీయ విశ్లేషకులు శాసనసభస్థాయి దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 11.11 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. శాసనసభ నిర్మాణం, అధికారాలు తెలియజేయ
2. శాసనసభలో శాసన నిర్మాణ ప్రక్రియను వివరిస్తూ నిర్మాణంలో దశలను గూర్చి తెల్పండి.
3. శాసనసభ స్పీకర్ ఎన్నిక, అధికారాలు గూర్చి వ్రాయండి. (లేదా) శాసనసభలో స్పీకర్ పాత్రను అంచనా వేయండి.
4. ఇటీవలి కాలంలో మారుతున్న శాసన సభ పాత్రను విశ్లేషణాత్మకంగా వివరించండి.
5. ఉభయ సభల సంబంధాలను గూర్చి వ్రాయండి.
6. ఆర్థికబిల్లు, సాధారణబిల్లు అంటే ఏమిటో చెప్పి, ఆర్థిక బిల్లు ఆమోదానికి ప్రత్యేక శాసన ప్రక్రియను వివరించండి.

## 11.12 ఉపయుక్త గ్రంధాలు :


1. Prof.K.R.ఆచార్య (Ed) : భారత ప్రభుత్వము -రాజకీయాలు,
2. Prof.K.R.ఆచార్య (Ed) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - రాజకీయాలు.
3. G.Ram Reddy and B.A.V. Sarma. (Ed) : State Government and Politics A.P
4. Prof. A. Prasanna Kumar (Etal) : Andhra Pradesh Government and Politics.


**డా॥ డి. వెంకటేశ్వరరావు.**

# పాఠం-12
# ముఖ్యమంత్రి మరియు మంత్రుల మండలి – అధికారాలు మరియు విధులు

**లక్ష్యము :**

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో మంత్రిమండలి రాజకీయ అధికారానికి కేంద్ర స్థానంగా చెప్పవచ్చును. అటు దేశ పరిపాలనను నిర్వహించటానికి కేంద్ర మంత్రిమండలిని, ఇటు రాష్ట్ర పరిపాలనను నిర్వహించటానికి రాష్ట్ర మంత్రి మండలిని భారత రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేసారు. రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర మంత్రి మండలికి సంబంధించిన వివిధ అంశాలను తెలియ చేయటమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


12.1 పరిచయం

12.2 మంత్రిమండలి- వర్గీకరణ

12.3 మంత్రిమండలి- పదవీకాలం – జీతభత్యాలు

12.4 మంత్రిమండలి నిర్మాణం

12.5 ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నిర్మాణంలో పరిగణనలోనికి తీసుకొనే అంశాలు

12.5.1 పెద్ద మనుషుల ఒప్పందం

12.5.2 ప్రాంతాలవారీగా ప్రాతినిధ్యం

12.5.3 కులాలవారీగా ప్రాతినిధ్యం

12.5.4 ఇతర అంశాలు

12.6 మంత్రిమండలి - మరికొన్ని ముఖ్య అంశాలు

12.6.1 గవర్నరు పేరిట పరిపాలన

12.6.2 మంత్రి శాసనసభ్యుడై ఉండాలి

12.6.3 మంత్రులు ఉభయ సభలకు బాధ్యులే

12.6.4 సమిష్టి బాధ్యత

12.7 మంత్రిమండలి – విధులు

12.8 రాష్ట్ర ముఖ్యమంత్రి

12.9 ముఖ్యమంత్రి - మంత్రిమండలితో సంబంధాలు

12.10 రాష్ట్ర ముఖ్యమంత్రుల జాబితా

12.11 సారాంశం

12.12 స్వీయ అంచనా ప్రశ్నలు

12.13 ఉపయుక్త గ్రంథాలు


## 12.1 పరిచయం :

పార్లమెంటరీ ప్రజాస్వామ్య, వర్ధకు మాతృక బ్రిటన్ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో వాస్తవిక కార్యనిర్వాహక విధులను నిర్వహించే అతి కీలకమైన భాగమే మంత్రిమండలి. భారతదేశాన్ని బ్రిటీష్ వారు పరిపాలించిన రోజులలో మంత్రిమండలిని ఒక క్రమబద్ధమైన పరిపాలనా భాగంగా అభివృద్ధి పరిచారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశాన్ని పరిపాలించిన కాలంలో 'ప్రెసిడెన్సీ ప్రభుత్వ నిర్వహణ కొరకు గవర్నరుకు సహాయపడేందుకు ఒక సలహా మండలి ఉండేది. దీనినే గవర్నరు కార్యనిర్వాహక మండలి అని పిలిచేవారు. ఈ

గవర్నరు కార్యనిర్వాహక మండలి కాలక్రమేపి రాష్ట్ర మంత్రిమండలిగా రూపు చెందింది. 1950లో రచించిన నూతన రాజ్యాంగం ఈ మంత్రి వర్గ నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలకు రాజ్యాంగ బద్ధతను చేకూర్చింది.

విధాన నిర్ణయ కల్పన అధికారం కలిగి ఉండటమే మంత్రిమండలి ప్రత్యేకత. మంత్రి మండలి చేసే విధాన నిర్ణయాలు ప్రకారమే ప్రజా పరిపాలన నిర్వహించబడుతుంది. భారత రాజ్యాంగంలో సమాఖ్య అనే మాట ఎక్కడా ఉపయోగించనప్పటికీ భారతదేశాన్ని సమాఖ్య వ్యవస్థగా అనేక మంది రాజ్యాంగ నిపుణులు పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజ్యాంగం. ద్వారా శాసన, కార్యనిర్వాహక, న్యాయ అధికారాలను విభజించుటయే సమాఖ్య ప్రభుత్వ సారాంశం. (Constitutional Division of Legislative, Executive and Judicial Powers between the centre and states is the essence of Federation) భారతదేశంలో కేంద్రంలోను, రాష్ట్రాలలోను పార్లమెంటరీ తరహా ప్రభుత్వాలను ఏర్పాటు చేసారు. భారత రాజ్యాంగం పరిపాలనా వ్యవస్థలో రెండు అధికార కేంద్రాలను నెలకొల్పింది.

కేంద్రంలో రాష్ట్రపతి దేశాధినేత మరియు నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి. ప్రధానమంత్రి ప్రభుత్వాధినేత మరియు వాస్తవ కార్యనిర్వాహక అధికారి, ప్రధానమంత్రి, ఆయన మంత్రిమండలి దేశ పరిపాలన, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన నిర్ణయాలు చేస్తుంది.రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర గవర్నర్ రాష్ట్రాధినేత మరియు నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వాధినేత. వాస్తవ కార్యనిర్వాహక అధికారి, రాష్ట్రానికి సంబంధించిన పరిపాలన నిర్వహణ, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన నిర్ణయాలను ముఖ్యమంత్రి ఆయన మంత్రిమండలి తీసుకుంటారు.

భారత రాజ్యాంగం 163(1) నిబంధన ప్రకారం, రాష్ట్ర గవర్నర్ తన విధులను నిర్వహించే క్రమంలో ఆయనకు సూచనలు పలహాలు ఇవ్వటానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది.

భారత రాజ్యాంగం 164 (1 నుండి 5) నిబంధన ప్రకారం రాష్ట్ర గవర్నరు ముందుగా ముఖ్యమంత్రిని నియమించును. ఆ తర్వాత ముఖ్యమంత్రి సిఫారసు చేసిన వారిని మంత్రులుగా నియమించును.

## 12.2 మంత్రిమండలి - వర్గీకరణ :

మంత్రిమండలి నిర్మాణ బాధ్యత పూర్తిగా ముఖ్యమంత్రిదే. రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించటానికి, ఎన్నికలలో ప్రజలకు చేసిన వాగ్దానాలను శీఘ్రగతిని నెరవేర్చటానికి మంచి జట్టు (TEAM) కావాలి. ఈ జట్టునే మంత్రిమండలి అంటారు. ముఖ్యమంత్రికి విశ్వాసంగా ఉంటూ ఎవరైతే సమర్థవంతంగా పనిచేయగలుగుతారని భావిస్తాడో అట్టి వారిని మంత్రులుగా ఎంపిక చేసుకొని మంత్రిమండలిని నిర్మించుకుంటాడు. మంత్రిమండలి నిర్మాణమే భవిష్యత్ ప్రభుత్వం యొక్క పనితీరుకు దర్పణం.

అయితే మంత్రిమండలి సంఖ్య ఎంత ఉండాలి అనేది పెద్ద ప్రశ్న? ఎందుకంటే ఇటీవలి కాలంలో మంత్రిమండలి సంఖ్యను ఒక పద్ధతి లేకుండా విపరీతంగా పెంచేస్తున్నారు. ఎంతో విలువైన ప్రజాధనాన్ని వృధాగా ఖర్చు పెడుతున్నారు. ఇది మంచి సాంప్రదాయం కాదు. నిజం చెప్పాలంటే పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం శాసనసభ్యులు మంత్రుల నిష్పత్తి 10:1 గా ఉంటే అన్ని విధాలగాను సమతూకంతో బాగుంటుందని రాజనీతి పండితుల అభిప్రాయం. అంటే పది మంది శాసనసభ్యులకు ఒక మంత్రి సరిపోతాడు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభ్యుల సంఖ్య 294, కనుక మంత్రి మండలి సంఖ్య 30 అయితే బాగుంటుంది. సంజీవరెడ్డి రెండు దఫాలు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. రెండు దఫాలు కూడా కేవలం 14 మంది మంత్రులతో పరిపాలన నిర్వహించడం విశేషం. ఈ సాంప్రదాయాన్ని తరువాత ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన సంజీవయ్య, బ్రహ్మానందరెడ్డి, పి.వి. నరసింహారావు, జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డి వరకు చక్కగా పాటించారు. ఎటొచ్చి టి. అంజయ్య ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనే మంత్రిమండలి సంఖ్యను అనూహ్యంగా 61కి పెంచేసారు. కొంతమంది విమర్శకులు ఈ మంత్రిమండలిని వ్యంగ్యంగా "అంజయ్య ఏర్ బస్ మినిస్ట్రీ" అనగా పుష్పక విమానం అని వ్యాఖ్యానించారు.

ఈ మధ్య కాలంలో రాష్ట్రానికి B.J.P. సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కళ్యాణసింగ్ 90 మంది సభ్యులతో మంత్రి మరియు కావు, సర్వత్రా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మనిషికి మితాహారం ఎంత ఆరోగ్యకరమో, అలాగే మంత్రిమండలి సంఖ్య కూడా పిత నిర్మించి సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇది మాత్రం చాలా విపరీతమైన ధోరణి, ఇటువంటి పోకడలు మంచివి.

మంత్రుల ప్రాధాన్యతను బట్టి మంత్రి మండలిని ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

1. కేబినేట్ మంత్రులు : (CABINET MINISTERS)
2. రాజ్య మంత్రులు : (STATE MINISTERS)
3. ఉప మంత్రులు : (DEPUTY MINISTERS)

వీరు కాకుండా పార్లమెంటరీ కార్యదర్శులు అనే పేరుతో మరో అంచె కూడా ఉంది. (ప్రస్తుతం పార్లమెంటరీ కార్యదర్శులు, నియమించుట లేదు).

1) **కేబినెట్ మంత్రులు :** మంత్రి మండలిలో కేబినెట్ మంత్రులు అత్యంత శక్తివంతమైన రాజకీయ వర్గమని చెప్పవచ్చును. ప్రభుత్వపరమైన విధాన నిర్ణయాలు చేసే అధికారం కేబినెట్కు ఉంటుంది. సాధారణంగా కేబినేట్ మంత్రుల సంఖ్య పరిమితంగా ఉంటుంది. బాగా సమర్ధవంతులైన వారిని మాత్రమే కేబినెట్ మంత్రులుగా నియమించటం జరుగుతుంది. ఆర్థిక, రెవెన్యూ హెూమ్ వంటి కీలకమైన మంత్రిత్వ శాఖలను కేబినెట్ మంత్రులకు కేటాయిస్తారు. వీరు అవసరమైతే స్వతంత్రంగా కూడా నిర్ణయాలు తీసుకొనే అధికారం కలిగి ఉంటారు.
2) **స్టేట్ లేదా రాజ్య మంత్రులు :** తాజ్యమంత్రి ఒక మంత్రిత్వ శాఖను స్వతంత్రంగా నిర్వహించవచ్చును లేదా కేబినిలి మంత్రికి అనుసంధానంగా పనిచేయవచ్చును. ఇతను కేబినెట్ సమావేశాలకు హాజరు కాడు.
3) **డిప్యూటీ లేదా సహాయ మంత్రి:** ఇతను కేబినెట్ మంత్రికి సహాయకారిగా పని చేస్తాడు. సీనియర్ కేబినెట్ మంత్రి కొంత పనిభారం తగ్గించటానికి సహాయమంత్రిని నియమిస్తారు. ఇతను కూడా కేబినెట్ సమావేశాలకు హాజరు కాడు.

పార్లమెంటరీ కార్యదర్శులు పేరుకు తగ్గట్టుగానే పార్లమెంటరీ కార్యక్రమాల నిర్వహణలో తోడ్పడతారు. పరిపాలన సంస్కరణల సంఘం ఈ పదవులను రద్దు చేయమని కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వీటిని రద్దు చేయలేదు. అయితే 197 నుండి కేంద్ర ప్రభుత్వంలో పార్లమెంటరీ కార్యదర్శులను నియమించలేదు.

## 12.3 మంత్రిమండలి - పదవీ కాలం - జీత భత్యాలు :

రాజ్యాంగం ప్రకారం మంత్రిమండలి గవర్నరుకు సంతృప్తి ఉన్నంత కాలం అధికారంలో కొనసాగుతుంది అని చెప్పినప్పటికీ • మాత్రం, శాసనసభ విశ్వాసం పొందినంత కాలం అధికారంలో ఉంటుంది. పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం మంత్రిమండలి పదవీకాలం దిగువ సభ పదవీ కాలంతో ముడిపడి ఉంటుంది. రాష్ట్ర అసెంబ్లీ పదవీ కాలం 5 సంవత్సరాల కనుక మంత్రిమండలి పదవీ కాలం కూడా 5 సంవత్సరాలుగా చెప్పుకోవచ్చును. ముఖ్యమంత్రి రాజీనామా చేసినప్పుడు మంత్రిమండలి కూడా రాజీనామా చేస్తుంది. మధ్యలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడి రాష్ట్రపతి పాలన విధిస్తే, అపుడు కూడా మంత్రిమండలి దద్ధవుతుంది. ఆ తర్వాత అసెంబ్లీని మధ్యంతరంగా అంటే 5 సంవత్సరాలు పూర్తికాక మునుపే రద్దు చేస్తే మంత్రిమండలి కూడా రద్దవుతుంది. రాష్ట్రపతి పాలన విధించకుండా, అసెంబ్లీ ఎన్నికలు జరిపినప్పుడు మాత్రమే మంత్రివర్గం రద్దు కాకుండా, కేర్టేకర్ ప్రభుత్వంగా కొనసాగుతుంది.

**జీత భత్యాలు :** మంత్రుల జీతభత్యాలను రాష్ట్ర శాసనసభ నిర్ణయిస్తూ ఉంటుంది. ప్రస్తుతం మంత్రి జీతం నెలకు రూ. 12,000లు, ఇవికాక అలవెన్సులు, ఉచిత వసతి, కారు, టెలిఫోన్ మొదలైన సౌకర్యాలు ఉంటాయి.

## 12.4 మంత్రి వర్గ నిర్మాణం :

బ్రిటన్ దేశంలోని రాజకీయవేత్తను మీ జీవితాశయం ఏమిటని అడిగితే, కేబినెట్ మంత్రి కావాలనేదే తన జీవితాశయం అని చెబుతాడట. బ్రిటన్లో కేబినెట్ మంత్రి పదవికి ఎంతటి విలువ ఉందో పై వాక్యం తెలియచేస్తుంది. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం రాజకీయ అధికారం కోసం రెండు బలమైన కులాలు తీవ్రంగా పోటీపడుతున్న నేపథ్యంలో మంత్రిమండలి నిర్మాణం ముఖ్యమంత్రికి పెద్ద సవాలుగా పరిణమించింది. ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ పదవులకు ఉన్న విపరీతమైన మోజును దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తే మంత్రిమండలి నిర్మాణం ముఖ్యమంత్రికి ఒక అగ్ని పరీక్ష.

అర్హత ఉన్నా, లేకపోయినా అధికార పార్టీకి చెందిన ప్రతీ శాసనసభ్యుడు మంత్రిపదవి కోరుకునే నేటి తరుణంలో, మంత్రి పదవులు రానివారు ముఠాలు కట్టి అసమ్మతి వర్గంగా ఏర్పడటం, అదిష్ఠానానికి ఫిర్యాదులు పంపడం, తదితర నిరసన పద్ధతులు సర్వసాధారణంగా తయారయ్యాయి. అందరికీ మంత్రి పదవులు ఇవ్వటం సాధ్యం కాదు కదా! ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ పరిస్థితిని ఒకసారి సమీక్షిద్దాం. భారతదేశంలో

రాజకీయాలలో కులం ప్రభావం ప్రధానమైనది అనేది జగమెరిగిన సత్యం. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మినహాయింపు లేనేలేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కుల రాజకీయాలు విలయ తాండవం చేస్తున్నాయి. ఇది అన్ని రాజకీయ పార్టీలకు విస్తరించింది. ఆంధ్రప్రదేశ్లో ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. అదేమనగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధించి, ఎప్పుడు అధికారంలో వచ్చినా. రెడ్డి కులస్తులే ఎక్కువగా ముఖ్యమంత్రులు కాగలుగుతున్నారు. అలాగే ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అధికారంలోకి వస్తే. కమ్మ కులస్థులు మాత్రమే ముఖ్యమంత్రి పదవిని చేపడుతున్నారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర రాజకీయ చరిత్రను సమీక్షిస్తే పై వ్యాఖ్యానంలోని మర్మం ఇట్టే అర్థమౌతుంది.

## 12.5 ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నిర్మాణంలో పరిగణనలోనికి తీసుకునే వివిధ అంశాలు :

- పెద్ద మనుషుల ఒప్పందం.
- ప్రాంతాలవారీగా ప్రాతినిధ్యం
- కులాల వారీగా ప్రాతినిధ్యం
- ఇతర అంశాలు

ఈ పైన పేర్కొన్న అంశాలను వివరంగా పరిశీలించుదాం.

### 12.5.1 పెద్దమనుషుల ఒప్పందం (20-02-1956) :

ఆంధ్రరాష్ట్రానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులకు హైదరాబాదు రాష్ట్రానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయ మధ్య కుదిరిన ఈ ఒప్పందాన్ని, పెద్ద మనుషుల ఒప్పందంగా పిలుస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రాలుగా ఉన్న ఆంధ్రరాష్ట్రంలోని, మాట్లాడే భాష, హైదరాబాదు రాష్ట్రంలోని ప్రజలు మాట్లాడే భాష తెలుగే కనుక, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు చేయబడింది. ఈ ప్రచార ఫలితంగా, ఆంధ్ర మరియు హైదరాబాదు రాష్ట్రాలు ఒకే రాష్ట్రంగా, విశాలాంధ్ర ఆంధ్రప్రదేశ్ తెలుగుభాష మాట్లాడే ప్రజలందరూ ఒకే ఉమ్మడి రాష్ట్రంగా ఏర్పడాలి అనే నినాదం 1955-56 సంవత్సరాలలో అమ్మడి నూతన రాష్ట్రంగా ఏర్పడటానికి, 20-2-1956వ తేదీన ఢిల్లీలో ఒక సమావేశం ఏర్పాటయ్యింది.

ఈ సమావేశంలో, ఒప్పందాన్ని పెద్ద మనుసుల మిమ్మలుకు చెందిన ప్రజులు తకు, తమ రాష్ట్రాల ప్రయోజనాలకు సంబంధించిన వారు. అం పిమ్మట, ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుకూలంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం అని పిలుస్తారు. ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్న ప్రముఖ రాజకీయ నాయకులు

ఆంధ్ర రాష్ట్రం నుండి :

1) శ్రీ బెజవాడ గోపాలరెడ్డి - ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి

2) శ్రీ నీలం సంజీవ రెడ్డి - ఉప ముఖ్యమంత్రి

3) శ్రీ గౌతు లచ్చన్న - కేబినెట్ మంత్రి

4) శ్రీ అల్లూరి సత్యన్నారాయణ రాజు - ఎ.పి. కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్

హైదరాబాదు రాష్ట్రం నుండి :

1) శ్రీ బూర్గుల రామకృష్ణారావు - హైదరాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి

2) శ్రీ కె.వి. రంగా రెడ్డి - కేబినెట్ మంత్రి

3) శ్రీ మర్రి చెన్నారెడ్డి - కేబినెట్ మంత్రి

4) శ్రీ జె.వి. నరసింగరావు - హైదరాబాదు కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్

పెద్ద మనుషుల ఒప్పందంలో అనేక ప్రధానమైన అంశాలు ఉన్నప్పటికీ మంత్రిమండలి నిర్మాణానికి చెందిన అంశాన మీకు వివరించడం జరుగుతుంది.

### మంత్రిమండలి నిర్మాణానికి చెందిన అంశాలు :

1. మంత్రిమండలిలో మంత్రుల నిష్పత్తి, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య 60:40గా ఉండాలి.
2. తెలంగాణా ప్రాంతం నుండి ఒక ముస్లిం తప్పకుండా మంత్రిమండలిలో ఉండాలి.
3. ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాడైతే, ఉప ముఖ్యమంత్రి తెలంగాణా ప్రాంతం వాడై ఉండాలి. ముఖ్యమం తెలంగాణా ప్రాంతం వాడైతే, ఉపముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వాడై ఉండాలి.
4. హెూం, ఆర్థిక, రెవెన్యూ, వాణిజ్యం, పరిశ్రమలు, ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ శాఖలలో కనీసం రెండు శాఖలు తప్పకు తెలంగాణా వారికి కేటాయించాలి.

### 12.5.2 ప్రాంతాలవారీగా ప్రాతినిధ్యం :

మంత్రిమండలిలో, కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు మంత్రి పదవుల పంపిణీ సమతూకంగా ఉండేటట్లు జాగ్రత్త పడాలి. ప్రతిజిల్లాకు తప్పకుండా ఒక మంత్రి పదవి కేటాయించడం సమంజసంగా ఉంటుంది.

### 12.5.3 కులాలవారీగా ప్రాతినిధ్యం :

భారత రాజకీయాలలో ప్రాచీన కాలం నుండి ఈనాటి వరకు కులం ప్రధాన భూమికను నిర్వహిస్తున్నది అనే పరిశీలకుల వ్యాఖ్యానం నూటికి నూరు పాళ్ళు సత్యం. వివిధ రాజకీయ పార్టీల నాయకులు వేదికలెక్కి కులరహిత సమాజాన్ని నిర్మిస్తామని ఎన్ని ఊకదంపుడు ఊపన్యాసాలు చేసినా కులం ప్రభావం రోజు రోజుకూ పెరుగుతున్నదే తప్ప తగ్గటం లేదు. ఎన్నికలలో పార్టీ టిక్కెట్ల కేటాయింపు నుంచి మంత్రి పదవుల కేటాయింపు వరకు కులం ప్రాతిపదిక గానే జరుగుతున్నాయి.

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రధానమంత్రి పదవిలో, బ్రాహ్మణులు మాత్రమే 5 సంవత్సరాల పూర్తి పదవీ కాలాన్ని పూర్తి చేయగలుగుతున్నారు. బ్రాహ్మణేతరులెవ్వరూ కనీసం మూడు సంవత్సరాలు పదవీ కాలాన్ని పూర్తి చేసిన దాఖలాలు లేవు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ పరిస్థితిని సమీక్షించినట్లైతే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎక్కువగా రెడ్డి కులస్తులే ముఖ్యమంత్రులు కావటం, రెడ్డి కులస్తులకే కీలకమైన మంత్రి పదవులు, అధికార హెూదాలు లభిస్తున్నాయి.

ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అధికారంలోకి వస్తే కమ్మ కులస్తులు మాత్రమే ముఖ్యమంత్రి పదవిని, కీలకమైన పదవులను, రాజకీయ లబ్ధిని పొందుతున్నారు. మిగిలిన కులాల పరిస్థితి అంతంత మాత్రమే. దేశంలోను, రాష్ట్రంలోను, అధిక శాతం జనాభా కలిగిన వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డు కులాలు, తెగల వారికి అప్రధానమైన ఒకటి, రెండు శాఖలు కేటాయించి బుజ్జగిస్తారు. మంత్రివర్గంలో ప్రధానమైన కులాలకు కనీసం ఒక మంత్రి పదవి లభించేటట్లుగా ప్రతీ ముఖ్యమంత్రి జాగ్రత్త పడుతున్నారు.

### 12.5.4 ఇతర అంశాలు :

అల్ప సంఖ్యాక వర్గాలకు, స్త్రీలకు, యువకులకు, పార్టీలో నమ్మకస్తులకు అవసరాన్ని బట్టి పదవులు కేటాయించబడుతూ.

### 12.6 మంత్రిమండలి - మరికొన్ని అంశాలు :

### 12.6.1. గవర్నరు పేరిట పరిపాలన:

రాజ్యాంగం 166(1) 'ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలు, గవర్నరు పేరు మీద జరుగుతాయి. అయితే వాస్తవంలో గవర్నరు నామమాత్రపు అధికారి మాత్రమే. ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వం అధికారంలో కొనసాగినంత కాలం ఆయనకు పరిపాలనకు సంబంధించి స్వతంత్ర నిర్ణయాలు చేసే వీలు లేదు. విధాన నిర్ణయాలన్నీ మంత్రి మండలే చేస్తుంది. ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి పరిపాలన సజావుగా సాగటానికి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటూ, రాష్ట్రంలో శాంతి, భద్రతలను కాపాడుతూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి నడిపించాలి. రాష్ట్ర

పరిపాలనకు సంబంధించి మంత్రిమండలి సమిష్టిగా రాష్ట్ర శాసనసభకు బాధ్యత వహిస్తుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక శాఖ, శాసనశాఖకు జవాబుదారీగా ఉంటుంది అనేది చాలా ప్రధానమైన సూత్రం.

### 12.6.2 మంత్రి శాసనసభ్యుడై ఉండాలి :

అధికార పార్టీకి చెంది. శాసనసభలో సభ్యత్వం కలవారికి మాత్రమే మంత్రి పదవి ఇవ్వాలి, అయితే బ్రిటీష్ పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం శాసన సభ్యత్వం లేనివారిని కూడా మంత్రిగా నియమించవచ్చు.

రాజ్యాంగం 164(4) ప్రకారం శాసనసభ్యత్వం లేని వ్యక్తి మంత్రిగా నియమించబడితే, అతను ఆరు నెలలలోపు శాసనసభ సభ్యత్వం పొందాలి. లేనిచో అతని మంత్రి పదవి రద్దు అవుతుంది. 1991 మే నెలలో రాజీవ్ గాంధీ మరణం తర్వాత, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడుగా ఎన్నికైన పి.వి. నరసింహారావు అప్పట్లో పార్లమెంటు ఉభయ సభలలో దేనిలోనూ. కాదు. అయినప్పటికీ ఆయనను ప్రధానిగా నియమించడం జరిగింది. ఆ తర్వాత 6 నెలల నుండి ఎన్నికైన సంగతి మనకు తెలుసు.

### 12.6.3 మంత్రులు ఉభయ సభలకు బాధ్యులే :

శాసనసభలో ఉభయ సభలు ఉన్న చోట, మంత్రి ఏదో ఒక సభలో సభ్యత్వం కలిగి సభలోనే ఓటు వేసే హక్కు ఉంటుంది. తన మంత్రిత్వ శాఖ నిర్వహణకు సంబంధించి, ఉభయ ప్రశ్నలకు, అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ చర్చలలో పాల్గొంటాడు..

### 12.6.4 సమిష్టి బాధ్యత :

ప్రభుత్వ నిర్వహణ, పరిపాలనకు సంబంధించి, మంత్రిమండలి సమిష్టిగా వ్యవహరంలు పరమైన నిర్ణయాలు కేబినెట్ చేసినప్పటికీ, ఆ నిర్ణయాలకు మొత్తం మంత్రిమండలి సభ్యులందరూ ఉత్పన్నమయ్యే తదుపరి పరిణామాలకు అందరూ బాధ్యులే. ఒకవేళ ఏ మంత్రి అయినా ఆ రాజీనామా చేసి అప్పుడు బహిరంగంగా విమర్శించాలి. పదవిలో కొనసాగుతూ విమర్శించ రహస్యంగా ఉంచాలి. అధికారికంగా అనుమతి పొందిన వారు తప్ప, ఇతరులు ఎవ్వరు 1987 ఫిబ్రవరిలో కేబినెట్లో చర్చించిన విషయాలు బహిర్గతం అయ్యాయి అని భావించిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు తాను తప్ప మిగిలిన మంత్రిమండలి సభ్యులందరి చేత రాజీనామా చెయ్యించారు.

శాసనసభలో ప్రతిపక్షం ప్రభుత్వ పనీతీరుపై దాడి చేస్తూ విమర్శ శాస్త్రాలు సంధించినపుడు, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నించినప్పుడు, మంత్రిమండలి సమిష్టిగా ఆ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి. మంత్రిమండలిపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన సందర్భంలో తమ పార్టీ సభ్యులను, సానుభూతి పరులను కూడగట్టుకొని అవిశ్వాస తీర్మానాన్ని ఓడించాలి. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి. ఒకవేళ అవిశ్వాస తీర్మానం నెగ్గితే సమిష్టిగా రాజీనామా చెయ్యాలి.

## 12.7 మంత్రిమండలి అధికారాలు :

1) వాస్తవ కార్యనిర్వాహక అధికారం కలిగినది. రాష్ట్ర పరిపాలన పై నిర్ధం

2) రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్ర పరిపాలనను నిర్వహిస్తుంది. అందుకు సంబంధించిన నియమ నిబంధనలు, విధానాలు, పథకాలను రూపొందించి, ఉద్యోగి బృంద పాలన ద్వారా వాటిని అమలు పరుస్తూ పర్యవేక్షిస్తుంది.

3) రాష్ట్ర పరిపాలనకు అవసరమైన చట్టాలను తయారు చేస్తుంది.

4) శాసనసభ ఆమోదించిన తీర్మానాలను అమలు పరచడం.

5) రాష్ట్ర వార్షిక బడ్జెట్లు ఆర్థిక మంత్రి తయారు చేసి ప్రతీ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపుగా శాసనసభ ద్వారా ఆమోదింప చేయించుట.

6) రాష్ట్ర వార్షిక ప్రణాళికను తయారు చేస్తుంది.

7) దర్యాప్తు సంఘాల నివేదికలను శాసనసభకు నివేదిస్తుంది.

8) రాష్ట్రంలో అత్యున్నత పదవుల నియామకాలకు సంబంధించి గవర్నరుకు సిఫారసు చేయుట.

9) శాసనసభ సమావేశాలు జరగని సమయంలో గవర్నరు చేత అత్యవసర ఉత్తర్వులు (Ordinances) జారీ చేయించులు.

10) ఉద్యోగి బృందం, సర్వీసు నిబంధనలు, వేతన సవరణలు, బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన సోయమ నిబంధనలను రూపొందించి అమలు పరచుట.

11) కేంద్ర శాసనాలను అమలు పరచడం.

12) రాష్ట్రంలో అమలు చేయతలపెట్టిన నీటి పారుదల, విద్యుత్ ప్రాజెక్టులకు, పథకాలకు, కేంద్రం అనుమతి లభించేటట్లు, సంబంధిత మంత్రులు చర్యలు తీసుకోవటం.

13) రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సమీక్షించి మెరుగైన పాలన అందించుట

14) బలహీన వర్గాలు, షెడ్యూల్డు కులాలు, తెగల వారి ప్రయోజనాలకు పథకాలు రూపొందించి అమలు పరచుట.

15) రాష్ట్రం ఆదాయం, వ్యయం పై మదింపు చేసి, రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందే మార్గాలను అన్వేషించుట.

16) ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, అంటురోగాలు ప్రబలినప్పుడు, మత కల్లోలాలు, జరిగినప్పుడు ఆ ప్రాంతాలను, సందర్శించి, ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని కలిగించి, చేదోడు వాదోడుగా మిమ్మల్ని ఆదుకోవటానికి మేమున్నామంటూ ధైర్యం చెప్పి, మంత్రుల పర్యవేక్షణలో సత్వర చర్యలు చేపట్టి పరిస్థితిని చక్కదిద్దుట.

17) ప్రపంచంలోను, దేశంలోను, సంభవిస్తున్న మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలో ఉపయోగకరమైన మార్పులు చేయుట.

18) అంతర్జాతీయ స్థాయిలో, రాష్ట్రం తరపున పాల్గొని భాగస్వాములు కావటం.

## 12.8 ముఖ్యమంత్రి :

రాష్ట్ర ముఖ్యమంత్రి, నియామకం, తొలగింపు మొదలైన అంశాల గురించి పాఠం 3లో వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి. మంత్రిమండలికి జీవం. పార్లమెంటరీ మరియు కాబినెట్ ప్రభుత్వ విధానంలో ప్రధాన మంత్రి లేదా ముఖ్యమంత్రి (First among equals) సమానులలో మొదటివాడు అని అంటారు. అంటే మంత్రిమండలిలో మంత్రులందరూ (ముఖ్యమంత్రితో సహా) సహచరులే. అయితే ముఖ్యమంత్రి ఈ సహచర మంత్రివర్గ బృందానికి నాయకుడు అనేది ఒక అభిప్రాయం. ఈ అభిప్రాయంలో కొంత నిజం ఉన్నప్పటికీ ప్రస్తుత కేబినెట్ ప్రభుత్వ వ్యవస్థలో, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల చుట్టూనే రాజకీయ వ్యవస్థ పరిభ్రమిస్తున్నది. ముఖ్యంగా ముఖ్యమంత్రితోనే రాష్ట్ర మంత్రిమండలి మనుగడ ముడిపడి ఉంది.

ముఖ్యమంత్రి చేయించిన తర్వాత, ముఖ్యమంత్రి సిఫా మంత్రిమండలి లేదు కదా! గవర్నరు ముందుగా ముఖ్యమంత్రితో ప్రకారం మంత్రిమండలి సభ్యులను నియమిస్తారు. అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలోని విజయవంతంగా, సకాలంలో అమలు పరచడానికి తగిన మంత్రివర్గ సభ్యులను ఎంపిక చేసుకొని ముఖ్యమంత్రి పరిపాలు పగ్గాలు చేపడతాడు.

మంత్రి మండలి పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్పులు చేస్తూ ఉంటాడు. మంత్రులను మార్చడం, వారి శాఖలను మార్చడం, పాత మంతులను ఎవరికి ఏ మంత్రి పదవి ఇవ్వాలి అనేది ముఖ్యమంత్రి ఇష్టం. నిర్ణీత కాల వ్యవధిలో తన ప్రభుత్వాధినేత. మొత్తం మంత్రిమండలి ముఖ్యమంత్రి నేతృత్వంలో పనిచేయాలి. మంత్రివర్గం సమర్థవంతంగా పనిచేస్తే ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుంది. మంత్రివర్గం సరిగా పనిచేయకపోతే ఆ వైఫల్యం ముఖ్యమంత్రిపై పడుతుంది.

కార్యక్రమాలు, పథకాలు రూపొందించి తగిన ఆర్థిక వనరులను సమకూర్చుకొని తన మంత్రుల ద్వారా విజయవంతంగా అమలు చెయ్యించాలి. కేంద్రంతో సఖ్యతతో పనిచేస్తూ కేంద్ర సహాయం పొందాలి. మంత్రుల పని తీరును సమీక్షిస్తూ, సమన్వయ పర్వాల మంత్రులలోను, తన పార్టీ శాసనసభ్యులలోను, పార్టీ శ్రేణులలోను ఉత్తేజాన్ని నింపాలి. మంత్రులకు ధైర్యాన్ని, మనోబలాన్ని కలిగిస్తూ వారిని ముందుకు నడిపించాలి. అసమర్థులను తొలగించి, కొత్త వారితో మంత్రి వర్గాన్ని పునర్నిర్మిస్తూ సమర్థవంతంగా పని చెయ్యించాలి. తాను పనిచేస్తూ ఇతరులు పనిచేసేటట్లు స్ఫూర్తినివ్వాలి. ముఖ్యమంత్రి నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలవాలి. కోట్లాది మంది రాష్ట్ర ప్రజలు నూతన ప్రభుత్వంపై పెట్టుకొన్న ఆశలకు కార్యరూపం ఇస్తూ, ఒక ఆదర్శమైన ప్రభుత్వ ఒక ఆదర్శమైన ముఖ్యమంత్రిగా ప్రజారంజితంగా పాలిస్తూ, సుపరిపాలనను ప్రజలకు అందించాలి. ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలి అని నలుగురూ మెచ్చాలి..

## 12.9 ముఖ్యమంత్రికి - మంత్రివర్గంతో గల సంబంధాలు :

ముఖ్యమంత్రికి మంత్రి మండలితో మండలి ముఖ్యమంత్రి సంబంధం పాత్ర నూనెవంటిది. ముఖ్యమంత్రి లేనిదే మంత్రిమండలి లేదు. ముఖ్యమంత్రి నియామకం సత్సంబంధాలు ఉన్నప్పుడే ప్రభుత్వం సమర్ధవంతంగా పని చేస్తుంది. మంత్రి తర్వాత మిగిలిన మంత్రులు ముఖ్యమంత్రి సిఫారసు రాజీనామా చెయ్యాలి. ఒక్కో సందర్భంలో ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యకుండా మంత్రిమండలి సభ్యులందర్నీ రాజీనామా నియమించబడతారు. ముఖ్యమంత్రి రాజీనామా చేస్తే మంత్రులంగా చెయ్యించవచ్చు. మంత్రిమండలి సమిష్టి బాధ్యత అనే సూత్రంపై పని చెయ్యాలి. సమిష్టిగా విజయాన్ని అందుకోవాలి. సమిష్టిగా పరాజయాన్ని స్వీకరించాలి. కలిసి బ్రతకాలి లేదా కలిసి మునగాలి. సమిష్టిగా పని చెయ్యాలి. సమిష్టిగా ప్రతిఫలం స్వీకరించాలి. మంత్రిగా ఉండగా ముఖ్యమంత్రిపై విమర్శలు చేయరాదు. ముఖ్యమంత్రి మిగిలిన మంత్రం.

ఎందుకంటే ఈనాటి మంత్రి రేపు ముఖ్యమంత్రి కావచ్చు. అలా జరిగాయి కూడా .రాష్ట్రమే. ఎంతో సమ్మోహన శక్తి ప్రజాబలం కలిగిన ఎన్.టి. రామారావే. రెండు సార్లు ముఖ్యమంత్రి ఎదవి నుండి వైదొలగవలసిన పరిస్థితి, తన సహచర కేబినెట్ మంత్రులు మరియు అతి నమ్మకస్తులు అనుకున్నవారి నుండే ఉత్పన్నమైన దంటే, ముఖ్యమంత్రి ఎంత జాగ్రత్త వహించాలో వేరే చెప్పనవసరం లేదు.

1984లో జరిగిన కుట్రను భగ్నం చేసి, నాదెండ్ల భాస్కరరావును గద్దె దింపి, తిరిగి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ఎన్.టి. రామారావు, 1995లో జరిగిన తిరుగుబాటును తిప్పికొట్టి నారా చంద్రబాబునాయుడిని పదవి నుంచి దించలేక, తానే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసాడు. తన ముఖ్యమంత్రి పదవిని తిరిగి రాబట్టుకోలేక, కలలోనైనా ఊహించని ఈ పాతాత్పరిణామానికి తట్టుకోలేక మనోవేదనతో 1996 జనవరి 18వ తేదీన మరణించాడు.

## 12.10 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రుల జాబితా :

| **వరుస** | **పేరు** | **నుండి** | **వరకు** |
|---|---|---|---|
| 1 | పర్వశ్రీ నీలం సంజీవరెడ్డి | 01-11-1956 | 16-04-1957 |
| 2 | సర్వశ్రీ నీలం సంజీవరెడ్డి | 17-04-1957 | 10-01-1960 |
| 3 | సర్వశ్రీ దామోదరం సంజీవయ్య | 11-01-1960 | 11-03-1962 |
| 4 | సర్వశ్రీ నీలం సంజీవరెడ్డి | 12-03-1962 | 28-02-1964 |
| 5 | సర్వశ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి | 29-02-1964 | 06-03-1967 |
| 6 | సర్వశ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి | 07-03-1967 | 30-09-1969 |
| 7 | సర్వశ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి | 19-07-1969 | 30-09-1971 |
| 8 | సర్వశ్రీ పి.వి. నరసింహరావు | 30-09-1971 | 20-03-1972 |
| 9 | సర్వశ్రీ పి.వి. నరసింహరావు | 20-03-1972 | 18-01-1973 |
| 10 | రాష్ట్రపతి పాలన | 18-01-1973 | 10-12-1973 |
| 11 | సర్వశ్రీ జలగం వెంగళరావు | 10-12-1973 | 05-03-1978 |
| 12 | సర్వశ్రీ డా॥ మర్రి చెన్నారెడ్డి | 06-03-1978 | 10-10-1980 |
| 13 | సర్వశ్రీ టి. అంజయ్య | 11-10-1980 | 2-02-1982 |
| 14 | సర్వశ్రీ భవనం, వెంకట్రామిరెడ్డి | 24-02-1982 | 09-01-1983 |
| 15 | సర్వశ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి | 20-09-1982 | 09-01-1983 |
| 16 | సర్వశ్రీ డా॥యన్ టి రామారావు | 09-01-1983 | 16-09-1984 |
| 17 | సర్వశ్రీ నాదెండ్ల భాస్కరరావు | 16-08-1984 | 16-09-1984 |

| | | | |
|---|---|---|---|
| 18 | సర్వశ్రీ డా॥యన్ టి రామారావు | 16-09-1984 | 1985 |
| 19 | సర్వశ్రీ డా॥యన్ టి రామారావు | 1985 | 05-12-1989 |
| 20 | సర్వశ్రీ డా॥ మర్రి చెన్నారెడ్డి | 05-12-1989 | 18-12-1990 |
| 21 | సర్వశ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి | 18-12-1990 | 08-10-1992 |
| 22 | సర్వశ్రీ కోట్ల. విజయ భాస్కర రెడ్డి | 09-10-1992 | 12-12-1994 |
| 23 | సర్వశ్రీ డా॥యన్ టి రామారావు | 12-12-1994 | 1995 |
| 24 | సర్వశ్రీ నారా చంద్ర బాబు నాయుడు | 1995 | 13-05-2004 |
| 25 | సర్వశ్రీ డా॥ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి | 14-05-2004 | 2009 |
| 26 | సర్వశ్రీ నారా చంద్ర బాబు నాయుడు | 2009 | 2014 |
| 27 | సర్వశ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి | 2014 to | |

## 12.11 సారాంశం :

రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్ర పరిపాలన, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన నిర్ణయాలు చేస్తుంది. పరిపాలనా తప్పులు, లోపాలకు అదే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మంత్రిమండలి ముఖ్యమంత్రి నాయకత్వంలో పని చేస్తుంది. బాధ్యత అనే అంశం ప్రాతిపదికగా పని చేస్తుంది. రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేది దీని - చెయ్యాలి. మంత్రిమండలి మంత్రిమండలి, రాష్ట్ర అసెంబ్లీ సభ్యుల విశ్వాసం కోల్పోయిన వెంటనే మంత్రిమండలి అసెంబ్లీకి జవాబుదారీగా ఉంటుంది. మంత్రిమండలి నిర్మాణ బాధ్యత అంతా ముఖ్యమంత్రిదే. అలాగే మంత పదవుల కేటాయింపు కూడా ముఖ్యమంత్రి ఇష్టానుసారమే జరుగుతుంది.

సమర్థులైన వ్యక్తులను మంత్రులుగా ఎంపిక చేసుకొని, మంచి పరిపాలనను అందించటానికి ముఖ్యమంత్రి ప్రయత్నించాలి. ప్రజలకు జనరంజకమైన పాలనను అందించాలి. కేంద్రంతో సఖ్యతగా వుంటూ, రాష్ట్రానికి అవసరమైన నిధులు, పథకాల రాబట్టుకోవాలి. స్వంత పార్టీలో అందరినీ కలుపుకొని, ఇతర రాజకీయ పార్టీలతో చర్చించి మంచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆదర్శంగా మెలగాలి.

## 12.12 స్వీయ అంచనా ప్రశ్నలు :

1) రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం, అధికారాలను తెలియచేయుము.
2) ముఖ్యమంత్రి అధికారాలపై ఒక వ్యాసము వ్రాయుము.
3) మంత్రిమండలి నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పరిగణనలోనికి తీసుకునే అంశములు ఏమిటి?
4) పెద్ద మనుషుల ఒప్పందమును వివరింపుము?

## 12.13 ఉపయుక్త గ్రంధాలు :

Text of the Indian Constitution

Prof. G. Ram Reddy
and Prof B.A.V. Sharma : State Govt. and Politics of Andhra Pradesh

Prof: A. Prasanna Kumar
K. Ravi and
Lingamurthy : Govt. and Politics in Andhra Pradesh

Prof. K.R. Acharya (Ed) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – రాజకీయాలు

**డా॥ ఎ.వెంకటరావు**

# పాఠం – 13
# సుప్రీం కోర్టు కూర్పు మరియు నియామకం - అధికారం మరియు విధులు

**లక్ష్యము :**

ఈ సుప్రీంకోర్టు పాఠ్య భాగమును అధ్యయనంచేసిన తరువాత ఈ క్రింది పేర్కొనదగిన అంశాలను గ్రహించగలరు. భారత న్యాయవ్యవస్థ స్వభావమును మరియు నిర్మాణమును తెలుసుకోగలరు.సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల అర్హతల నియామక ప్రక్రియ మరియు వారి వేతన విషయాలను తెలుసుకోగలరు సుప్రీంకోర్టు యొక్క అధికార - విధులను చర్చించగలరు.

ఈ పాఠ్యభాగం అధ్యయనం తరువాత కాబినెట్ మంత్రులు ఎవరు, వారి అర్హతలు, నియామకం, మంత్రుల సంఖ్య, పదవీకాలం. ప్రమాణ స్వీకారం మరియు అధికారాలు - విధులగురించి చెప్పగలరు.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

13.1 పరిచయం
13.2 నిర్మాణం
13.3 నియామకం
13.4 అర్హతలు
13.5 పదవి కాలం మరియు తొలగింపు
13.6 వేతనము
13.7 ప్రమాణ స్వీకారం
13.8 సుప్రీంకోర్టు
13.8.1 ప్రాథమిక విచారణాధికార పరిధి
13.8.2 అప్పీళ్ళ విచారణాధికార పరిధి
13.8.3 సలహాఅధికార పరిధి
13.8.4 కోర్టు ఆఫ్ రికార్డు
13.8.5 విచారణ అధికార పరిధి
13.8.6 న్యాయ సమీక్ష్యాధికారం
13.9 సారాంశం
13.10 స్వీయ అంచనా ప్రశ్నలు
13.11 ఉపయుక్త గ్రంధాలు

## 13.1 పరిచయం :

భారతరాజ్యాంగం శాసన, కార్యనిర్వాక శాఖలతోపాటు స్వతంత్ర్య న్యాయశాఖను ఏర్పాటుచేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతం కావటానికి ఆ వ్యవస్థలోని న్యాయశాఖ ప్రముఖమైన పాత్రను వహిస్తుంది. జాతీయ స్థాయిలో సుప్రీంకోర్టు, దాని క్రింద రాష్ట్ర కోర్టులు ఏర్పాటు చేశాయి. భారతరాజ్యాంగ రూపకర్తలు న్యాయవ్యవస్థ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని 'స్వతంత్ర్య' 'సమగ్రమైన' మరియు 'ఏకీకృత న్యాయ వ్యవస్థను' ఏర్పాటు చేశారు.

మన రాజ్యాంగ వ్యవస్థలోని సమాఖ్య విధానాన్ని రక్షించడంలోను, రాజ్యాంగ విలువలను కాపాడటంలోను భారత న్యాయవ్యవస్థ గణనీయమైన సేవలను అందిస్తున్నది. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంతో భారత న్యాయశాఖ పాత్ర గణనీయమైంది. న్యాయశాఖ సామర్ధ్యంకంటే ప్రజాస్వామ్యానికి మరో గీటురాయి లేదని లార్డ్ బ్రైస్ అనే రాజనీతి పండితుడు పేర్కొన్నాడు.

## 13.2 నిర్మాణము :

భారతదేశంలో సుప్రీంకోర్టు అత్యున్నతమైన న్యాయవ్యవస్థ. దీని ప్రారంభ సమావేశం జనవరి 28, 1950 నాడు జరిగింది. భారత రాజ్యాంగంలోని 124 నుంచి 147 ప్రకరణలు (అధ్యాయం 10 భాగం 5) సుప్రీంకోర్టు నిర్మాణాన్ని, అధికారాన్ని పేర్కొంటాయి.

ప్రస్తుతం భారత సుప్రీంకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి (39) మంది ఇతర న్యాయమూర్తులు ఉన్నారు. వీరుకాక కొంతమంది తాత్కాలిక న్యాయమూర్తులు కూడా ఉండవచ్చు అనేది 127(1) తెలుపుతుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పార్లమెంటుకు పెంచే అధికారం ఉంది. ప్రారంభంలో ఒక ప్రధాన న్యాయమూర్తి, ఏడుగురు ఇతర న్యాయమూర్తులు ఉండేవారు. 1956లో ఇతర న్యాయమూర్తుల సంఖ్య పదికి, 1977 పదిహేనుకు 1986లో ఇరవైఐదుకి మరియు 2021లో ముప్పై తొమ్మిదికి పెంచడం జరిగింది.

## 13.3 నియామకం :

సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను ఆర్టికల్ 124 (2) ప్రకారం రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ నియామకంలో కొన్ని సిఫారసులను సూచనలను సంప్రదాయాలను రాష్ట్రపతి గౌరవించాలి. ఇతర న్యాయమూర్తుల నియామకంలో సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిని సంప్రదించాలని 124 (2) ప్రకరణలోనే పేర్కొనడం జరిగింది.

ప్రధానన్యాయమూర్తి నియామక విషయంలో సంప్రదింపు గురించి రాజ్యాంగ పరంగా ప్రత్యేకమైన నిబంధన ఏదీ లేదు.

కాని సుప్రీంకోర్టు లోని సీనియర్ న్యాయమూర్తిని ప్రధానన్యాయమూర్తిగా నియమించడం ఒక సంప్రదాయం.

## 13.4 అర్హతలు :

1. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిగా నియామకం అవటానికి 124(3) ప్రకరణ ప్రకారం ఈ క్రింది అర్హతలు కల్గివుండాలి.
2. భారతీయ పౌరుడై ఉండాలి.
   a) ఐదు సంవత్సరాలపాటు వరుసగా హైకోర్టు ప్రధానన్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి.
   b) ఒక హైకోర్టులో లేదా రెండు లేదా ఎక్కువ హైకోర్టులలో కనీసం 10 సంవత్సరాలపాటు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి. లేదా
   c) భారత రాష్ట్రపతి అభిప్రాయంలో ప్రముఖ న్యాయ కోవిదుడై ఉండాలి.

## 13.5 పదవీకాలం మరియు తొలగింపు :

సుప్రీంకోర్టు న్యాయమూర్తి 124(2) ప్రకరణ ప్రకారం తనకు 65 సంవత్సరాలు వచ్చేవరకు పదవిలో ఉంటారు. అయితే అతను రాష్ట్రపతికి రాజీనామాను సమర్పించి పదవీ విరమణను ఎప్పుడైనా చేయవచ్చు.

న్యాయమూర్తి వయస్సు విషయంలో 124 (2) ఎ ప్రకరణం ప్రకారం పార్లమెంటు తగిన చట్టం చేయవచ్చు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి తొలగింపు అనేది కొన్ని ప్రత్యేక పరిస్థితులలో 124(4) ప్రకరణలో ప్రత్యేక విధానం ద్వారా తొలగించవచ్చు. దీని ప్రకారం న్యాయమూర్తిని తొలగించటానికి ప్రత్యేక కారణాలు ప్రత్యేక పద్ధతి ఏర్పరచటం జరిగింది. దీనిని సాధారణ పరిభాషలో "మహాభియోగంగా" పేర్కొంటారు.

"నిరూపించిన అనుచిత ప్రవర్తన లేదా అసమర్థత" ఆధారంపై జారీచేసిన ఉత్తర్వులతో రాష్ట్రపతి సుప్రీంకోర్టు న్యాయ మూర్తిని తొలగిస్తారు. పార్లమెంట్ రెండు సభలలోని మెజారిటీ సభ్యులు, సమావేశమైన సభ్యులలో 2/3 వంతు మంది సభ్యులు ఆ న్యాయమూర్తి పైగల అభియోగాన్ని ఆమోదిస్తూ దాని ఆధారంతోనే రాష్ట్రపతి ఈ ఉత్తర్వును జారీ చేస్తారు.

## 13.6 వేతనం :

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి నెలకు రూ. 2.80 లక్షలు ఇతర న్యాయమూర్తులకు 2.50లక్షలు జీతం ప్రస్తుతం లభిస్తున్నాయి. ప్రతి న్యాయమూర్తికి ఉచిత అధికార నివాసం వుంటుంది. వీరి జీతభత్యాలను పార్లమెంటు ఒక చట్టం ద్వారా నిర్ణయిస్తుంది.

### 13.7 ప్రమాణ స్వీకారం :

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు. "దైవ సాక్షి గా, సత్యనిష్ఠతో రాజ్యాంగానికి బద్ధుడినై దాని ఎడల విశ్వాసం చూపుతానని, భారత సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతాన ని విధినిర్వహణలో ఎటువంటి పక్షపాతాన్ని, దురుద్దేశాన్ని చూపనని, ప్రత్యేక అభిమానం, భయం లేకుండా ప్రవర్తిస్తానని" న్యాయ మూర్తి తన ప్రమాణ స్వీకారంలో పేర్కొంటారు. రాజ్యాంగంలోని 3వ షెడ్యూల్లో ప్రమాణస్వీకారానికి సంబంధించిన నమూన వుందని దాని ప్రకారం న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయాలని 124(6) ప్రకరణ పేర్కొంటుంది.

### 13.8 సుప్రీంకోర్టు అధికారాలు - విధులు :

భారత సుప్రీంకోర్టుకు విశాలమైన అధికార పరిధి వుంది. ప్రపంచంలోని అన్ని న్యాయస్థానాల కంటే భారత సుప్రీంకోర్టు అధికారపరిధి విస్తృతమైనదని అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ పేర్కొన్నారు. భారత సుప్రీంకోర్టు అధికారాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

### 13.8.1 ప్రాథమిక విచారణాధికార పరిధి :

రాజ్యాంగంలోని 131వ ప్రకరణ ప్రకారము సుప్రీంకోర్టుకు ప్రాథమిక విచారణాధికార పరిధిలో అధికారాలు వున్నాయి.

వాటిలో ముఖ్యమైనవి:

- కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలు
- కేంద్ర ప్రభుత్వం, ఒకటి లేదా ఎక్కువ రాష్ట్రాలు ఇంకొక పక్కగల వివాదాలను విచారించడం.
- రాష్ట్రాల మధ్య ఉత్పన్నమయ్యే వివాదాలను విచారించడం.
- విదేశీ వ్యవహారాలు దౌత్య కార్యాలయాల అధికారాలు విదేశాలలో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించిన
- వివాదాలు.
- ప్రాథమిక హక్కుల అమలుకు సంబంధించిన వివాదాలు

### 13.8.2 అప్పీళ్ళ వివరణాధికారులు :

భారత సుప్రీంకోర్టు అప్పీళ్ళ విచారణకు తుదికోర్టు. తన క్రింద తీర్పులపై వచ్చే అప్పీళ్ళను సుప్రీంకోర్టు విచారిస్తుంది. అయితే క్రింది కోర్టులో ఇచ్చే ప్రతీ తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీళ్ళు చేసుకోవడం సాధ్యంకాదు. అందుకని నాలుగు సందర్భాలలో మాత్రం సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పులపై విచారణను స్వీకరిస్తుంది. 132, 133, 134, 134ఎ, 136 ప్రకరణలు అప్పీళ్ళ అధికార పరిధిలోని వివిధ అంశాలను వివరిస్తాయి. ఈ పరిధిలో 3 అంశాలు ఉంటాయి.

అవి :

a) సివిల్ కేసులు
b) క్రిమినల్ కేసులు
c) రాజ్యాంగ పరమైన కేసులు
d) ప్రత్యేక (అనుమతితో) వివాదాలు.

సుప్రీంకోర్టు అప్పీళ్ళను విచారించడానికి ముందు వాదులు హైకోర్టు అనుమతిని పొందాలి. రాజ్యాంగంలోని 132 (1) నిబంధన ప్రకారం హైకోర్టు ఇచ్చిన తీర్పులు రాజ్యాంగంపై వ్యాఖ్యానించడానికి సంబంధించినవైనా లేదా అర్థవివరణ ఇవ్వాల్సిన వైనా హైకోర్టు సుప్రీంకోర్టుకు అప్పీళ్ళు చేసుకోవడానికి అనుమతి ఇస్తుంది. ఒకవేళ హైకోర్టు అనుమతి ఇవ్వడానికి నిరాకరిస్తే సుప్రీంకోర్టు తనంతట తానే అప్పీళ్ళను అనుమతినిచ్చి విచారణకు స్వీకరించవచ్చు.

(a) సివిల్ వివాదాలలో సుప్రీంకోర్టుకు అప్పీళ్ళు చేసుకోవడానికి :

1. ఆస్తి, వారసత్వ వివాదాలు, వివాహం, విడాకులు వంటి అనేక వ్యవహారాలు
2. సివిల్ వివాదంలో చట్టానికి సంబంధించిన అర్థవివరణ అవసరమని భావించాలి.

(b) క్రిమినల్ వివాదంలో అప్పీళ్ళు చేసుకోవడానికి :

1. క్రింది స్థాయి న్యాయస్థానం ఒక వ్యక్తిని నేరస్తుడు కాదని పరిగణించిన సందర్భంలో హైకోర్టు అతడిని నేరస్తుడని నిర్ధారణ చేసి శిక్ష విధించినపుడు
2. క్రింది స్థాయి న్యాయస్థానంలో విచారణ జరుగుతున్న సమయంలో ఆ వివాదాన్ని తమ పరిధిలోనికి తీసుకుని విచారించి మరణశిక్ష విధించినపుడు సుప్రీంకోర్టుకు అప్పీళ్ళు చేసుకోవచ్చు.

ఇవే కాకుండా రాజ్యాంగంలోని 136వ నిబంధనను అనుసరించి ప్రత్యేక వివాదాల్లో రాష్ట్ర హైకోర్టు లేదా ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై అప్పీళ్ళకు ప్రత్యేకంగా అనుమతినిచ్చి సుప్రీంకోర్టు విచారణ చేయవచ్చు.

### 13.8.3 సలహా అధికార పరిధి :

సుప్రీంకోర్టు న్యాయసలహా అధికారాన్ని కల్గివుంది. పార్లమెంటు చేయబోయే చట్టాల విషయంలో న్యాయా సంబంధించిన అంశం వుందని భావించినపుడు లేదా విదేశాలతో ఒప్పందాలను కుదుర్చుకునే సందర్భంలో లేదా ప్రభుత్వం తీసుకునే ఒక చర్యపై రాజ్యాంగపరమైన ధర్మ సందేహం కల్గినపుడు భారత రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను 143వ నిబంధన ప్రకారము కోరవచ్చు. అయితే సుప్రీంకోర్టు ఇచ్చే సలహాలను రాష్ట్రపతి పాటించాలి అన్న నియమం లేదు.

### 13.8.4 కోర్టు ఆఫ్ రికార్డు :

సుప్రీంకోర్టు వివిధ వివాదాలలో తాను ఇచ్చిన తీర్పులను ప్రచురించి భద్రపరుస్తుంది. ఈ తీర్పులు ఆయా వివాదాలలో మార్గదర్శక సూత్రాలుగా మిగిలిన న్యాయస్థానాలు అనుసరిస్తాయి. వీటినే "అను పూర్వికాలు" (Precedents) అంటారు. చట్టాల వలే తీర్పులు కూడా శిరోధార్యం. వాటి ధిక్కరణ కోర్టు ధిక్కరణ నేరంగా పరిగణించడం అవుతుంది.

**13.8.5 విచారణ అధికార పరిధి :** అనేక సందర్భాలలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రభుత్వం ఏర్పాటు చేసే విచారణ సంఘాలకు అధ్యక్షత వహించి ఆయా ప్రత్యేక వివాదాలకు సంబంధించిన ప్రాథమిక వివాదాలను సేకరించి ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తారు. ఆ నివేదిక ను అనుసరించి అవసరమని భావించినట్లయితే ప్రభుత్వం న్యాయస్థానపరమైన చర్యలు తీసుకుంటుంది. స్వర్గీయ ఇందిరాగాంధి హత్యకు దారితీసిన పరిస్థితులను విచారించడానికి ఏర్పాటు అయిన థక్కర్ కమీషన్ ఈ సందర్భంలో పేర్కొనవలసిన

ఉదాహరణలు.

### 13.8.6 న్యాయ సమీక్షాధికారం :

కేంద్ర చట్టాలు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల చర్యలు అనగా శాసనసభ చేసిన శాసనాలు గానీ, కేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక వర్గాలు జారీచేసిన ఆదేశాలుగానీ రాజ్యాంగ విరుద్ధంగా వుంటే వాటిని కొట్టివేసే అధికారాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు. భారత సుప్రీంకోర్టు, హైకోర్టుకు ఈ అధికారం ఉంది.

### 13.8.7 ప్రాథమిక హక్కుల పరిరక్షణ :

ప్రాథమిక హక్కులను పరిరక్షించి పౌరులకు లభ్యం చేయవలసిన బాధ్యత సుప్రీంకోర్టుకు వుంది. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు 5 రకాల ప్రత్యేక ఉత్తర్వులను (రిట్స్) జారిచేస్తుందని, 226 నిబంధన పేర్కొంది. ఈ ప్రత్యేక ఉత్తర్వులు ఏమనగా :

i. హెబియస్ కార్పస్ / బంది పత్యక్ష (Hebeas Corpus)
ii. మాండమస్ / పరమాదేశ (Mandamas)
iii. ప్రొహిబిషన్ / ప్రతిషేద (Prohibition)
iv. కోవారెంటో / అధికార పృచ్ఛ (Quo Warrento)

v. సెర్షియోరారీ / ఉత్ప్రేషణ (Certiorari) వీటిద్వారా సుప్రీంకోర్టు పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పిస్తుంది.

**i. హెబియస్ కార్పస్ / బంది ప్రత్యక్ష :** ఏవ్యక్తి అయిన చట్టానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే అతడిని అర్హత కల్గిన అధికారి నిర్బంధించవచ్చు. అయితే కొన్ని సందర్భాల లో సరి అయిన కారణాలు లేకుండానే ఒక వ్యక్తిని ఒక అధికారి అరెస్టు చేయించడం, కాని నిర్బంధించడం కాని చేయవచ్చు.

ఆవిధంగా వ్యక్తిని నిర్బధించడం లేదా అరెస్టు చేయడం సహేతుకం అవునా కాదా అని న్యాయస్థానం విచారిస్తుంది. ఈ విధమైన నిర్బంధం నుంచి ఆవ్యక్తిని రక్షించడానికి న్యాయస్థానం జారీచేసే ప్రత్యేక ఉత్తర్వును హెబియస్ కార్పస్ అంటారు. హెబియస్ కార్పస్ లాటిన్ భాషా పదాలు. "Have the body" శరీరాన్ని చూపించు అని ఈ పదాల అర్థాలు. అంటే "నిర్బంధించిన వ్యక్తిని న్యాయస్థానానికి తీసుకురావాలి" అని ఈ ప్రత్యేక ఉత్తర్వు అర్థం. ఈ రిట్లోని ఆదేశం ప్రకారం సంబంధిత అధికారి తాను నిర్బంధించిన వ్యక్తిని న్యాయస్థానంలో హాజరుపరచి, అతన్ని నిర్బంధించటానికి గల కారణాలను న్యాయస్థానంలో వివరించాలి. ఈ వివరణలు సమంజసంగా లేకపోతే న్యాయస్థానం నిర్బంధించిన వ్యక్తిని విడుదల చేస్తుంది.

**ii. మాండమస్ / పరమాదేశ :** మాండమస్ అంటే ఆజ్ఞ. ఇది కూడా ఒక లాటిన్ పదం. ఎవరైనా ఒక ప్రభుత్వ అధికారి తాను చేయవలసిన విధులను విస్మరిస్తే ఉన్నత న్యాయస్థానం ఈ ఉత్తర్వును జారీ చేస్తాయి. ఈ ఉత్తర్వును ప్రయివేట్ వ్యక్తికి జారీచేయరు.

**iii. ప్రొహిబిషన్ / ప్రతిషేధ :** దిగువ న్యాయస్థానాలు కాని లేదా న్యాయాధికారులు కాని తమ అధికార పరిధిని మించి వ్యవహరిస్తే వారిని నిరోధిం చడానికి ఉన్నత న్యాయస్థానాలు దిగువ న్యాయస్థానాలకు జారీ చేసే ప్రత్యేక ఉత్తర్వునే ప్రొహిబిషన్ అంటారు.

**iv. కోవారెంటో / అధికార పృచ్ఛ :** ఇది కూడా ఒక లాటిన్ పదం. "నీ అధికార ఏమిటి" అని దాని అర్థం. ఏ అధికారి అయిన తనకు సంబంధించని అధికారాన్ని నిర్వహిస్తే ఈ ఉత్తర్వు జారీ చేస్తుంది. ఈ ఉత్తర్వును పొందిన అధికారి తాను ఏ అధికారం పరిధికింద అధికార నిర్వహణ చేశాడో వివరించాలి. అతను సరైన సమాధానం చెప్పకపోతే అతనిని పదవినుంచి తొలగించడం జరుగుతుంది.

**v. సెర్షియోరారీ / ఉత్ప్రేషణ :** ఇది కూడా ఒక లాటిన్ పదమే. దీని అర్థం "యోగ్యత ఏమిటీ?" ఒక దిగువ న్యాయస్థానం తన పరిమితులను దాటి అధికార నిర్వహణ చేస్తే ఉన్నత న్యాయస్థానం ఈ ఉత్తర్వును జారీచేస్తుంది.

ప్రొహిబిషన్, సెర్షియోరరికి మధ్య ఒక ముఖ్యమైన తేడా ఉంది. ప్రొసిడింగ్లు పూర్తిఅయిన తరువాత జారీచేసే ఉత్తర్వు సెర్షియోరారీ. కానీ ప్రొసిడింగ్ జరగక ముందు జారీ చేసే ఉత్తర్వు ప్రొహిబిషన్.

## 13.9 సారాంశం :

సుప్రీంకోర్టు ప్రాముఖ్యం భారత రాజకీయ వ్యవస్థలో రెండు కారణాల వల్ల ఏర్పడింది. ఒకటి, సమాఖ్య రాజ్యాంగం అవటంవల్ల కేంద్ర రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించడం, రెండు, లిఖిత రాజ్యాంగం అధిక్యతను కాపాడటం. ఈరెండు కారణాలవల్ల భారత సుప్రీంకోర్టు ఉన్నత న్యాయస్థానంగా గుర్తింపు పొందింది. అంతేకాక ప్రజల ప్రాథమిక హక్కులను రక్షించడంతోపాటు, వారి ప్రాణరక్షణ, వారి రాజకీయ హక్కుల పరిరక్షణ కూడా సుప్రీంకోర్టు బాధ్యతే. ప్రజలకు తగిన న్యాయం చేకూర్చడానికే న్యాయస్థానం ఉంది అనే భావన ప్రజల్లో స్థిరంగా ఉన్నప్పుడే వారికి రాజ్యాంగం, ప్రజాస్వామ్య సంస్థలపట్ల విశ్వాసం.

## 13.10 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. సుప్రీంకోర్టు నిర్మాణము మరియు అధికార విధులను వివరింపుము?
2. కేబినెట్ నిర్మాణంను వివరింపుము?
3. కేబినెట్ అధికార - విధులు తెలుపుము?

## 13.11 ఉపయుక్త గ్రంధాలు :

1. Indian Government and Politics - J.C Johari.
2. Introduction to the Constitution of India - D.D.Basu.
3. Indian Political System - Hans Raj.

# పాఠం – 14
# న్యాయ సమీక్ష, మరియు న్యాయ క్రియాశీలత

**లక్ష్యము :**

ఈ పాఠ్యభాగం అధ్యయనం చేసిన తరువాత న్యాయసమీక్షాధికారం అనగానేమి, దాని ప్రాముఖ్యత మరియు దానివలన ఏర్పడిన వివాదాలు - తీర్పులు గురించి అవగాహన కల్గిఉంటారు.

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**

14.1 పరిచయం

14.2 న్యాయ సమీక్షాధికారం, తీసుకువచ్చిన వివాదాలు

- 14.2.1 చంపకం దొరైరాజన్ Vs మద్రాస్ (1950)
- 14.2.2 శంకరీ ప్రసాద్ Vs UOI (1951)
- 14.2.3 సజ్జన్ సింగ్ Vs UOI (1965)
- 14.2.4 గోలక్నాథ్ Vs పంజాబ్ (1967)
- 14.2.5 R.C. కూపర్ Vs UOI (1969)
- 14.2.6 కేశవానంద భారతి Vs కేరళ (1973)
- 14.2.7 ఇందిరాగాంధి VS రాజ్ నారాయణ్ (1975)
- 14.2.8 మేనకా గాంధి Vs UOI (1975)
- 14.2.9 మినర్వాయిల్స్ Vs UOI (1980)
- 14.2.10 ఇందిరా సహాని Vs UOI (1992)
- 14.2.11 S.R. బొమ్మై Vs UOI (1994)
- 14.2.12 అశోక్ కుమార్ Vs UOI (2007)
- 14.2.13 I.R. కోయాల్లో Vs తమిళనాడు (2007)

14.3 42వ రాజ్యాంగ సవరణ చట్టం న్యాయ సమీక్షాధికారం

14.4 సామాజిక మార్పు : న్యాయ వ్యవస్థ

14.5 న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యం

14.6 స్వీయ అంచనా ప్రశ్నలు

14.7 ఉపయుక్త గ్రంథాలు

## 14.1 పరిచయం :

కేంద్ర చట్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు రాజ్యాంగ విరుద్ధంగా వున్నట్లయితే అవి "రాజ్యాంగ విరుద్ధమైనవి" (Un Constitutional) చట్టవిరుద్ధమైనవి (Uutra Vires) గా తీర్పిచ్చి వాటిని కొట్టివేసే అధికారాన్నే, న్యాయసమీ క్షాధికారం శాసనంగా గుర్తించి, రాజ్యాంగ నిబంధనలను అన్వయించి వివాదాలపై తీర్పును ఇచ్చే అధికారమే న్యాయసమీక్షాధికారం.

న్యాయ సమీక్షాధికారం రెండు రకాలుగా అవసరం అవుతుంది. ఒకటి, లిఖిత రాజ్యాంగ ఆధిక్యతను కాపాడడానికి, రెండు, ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడడానికి. అంతకంటే ముఖ్యమైన మరొక ప్రయోజనం ప్రభుత్వం తన అధికార పరిధులను అతిక్రమించి వ్యవహరించకుండా చూడడానికి న్యాయ సమీక్షాధికారం అవసరం అవుతుంది.

న్యాయ సమీక్షాధికారం అనే సిద్ధాంతం అమెరికన్ సుప్రీంకోర్టు ద్వారా ఏర్పడిందని అంటారు. కాని న్యాయసమీక్షాధికార భావం ఇంగ్లాండులో జనించిందని ఒక భావన. 1610 వ సంవత్సరంలో బ్రిటిష్ లార్డ్ చీఫ్ జస్టిస్

సర్ ఏడ్వర్డ్ కోక్ ఈ భావనకు అంకురార్పణ చేశారని అంటారు. పార్లమెంట్ చట్టం కంటే ఇంగ్లీష్ కామన్లా ఉన్నతమైనదని ఆయన అన్నారు. కానీ, ఎర్స్కిన్ మే పేర్కొన్నట్లు, బ్రిటిష్ రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ సర్వోన్నతమైన సంస్థ. పార్లమెంట్ ఏవైనా పొరపాట్లు చేస్తే, వాటిని సరిదిద్దే బాధ్యత పార్లమెంటుదే. కాబట్టి, ఇంగ్లాండ్లో న్యాయ సమీక్షాధికారం లేదనిచెప్పవచ్చు. ఈ న్యాయ సమీక్షాధికార సిద్ధాంతానికి అమెరికన్ సుప్రీంకోర్టు మాతృక అని, జస్టిస్ మార్షల్ దానికి పితామహుడు అని చెప్పవచ్చు. 1803 వ సంవత్సరంలో మార్బరి మాడిసన్ కేసులో జస్టిస్ మార్షల్ 1789 లో అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించిన ఒక జ్యుడిసరి యాక్ట్ని రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసి ఈ న్యాయ సమీక్షకు అంకురార్పణ చేశాడు.

భారత రాజ్యాంగ సభ న్యాయ సమీక్షాధికారం ప్రాముఖ్యతను గుర్తించింది. ప్రాథమిక హక్కుల రక్షణకు న్యాయ సమీక్షాధికారం అవసరమనీ, రాజ్యాంగ సభ సభ్యుడు కె. మున్షీ అభిప్రాయపడ్డారు. అయితే అమెరికా రాజ్యాంగంలో లాగా భారత రాజ్యాంగంలో ప్రత్యేకంగా న్యాయ సమీక్షాధికారం గురించి పేర్కొనబడలేదు. అయితే రాజ్యాంగంలోని వివిధ నిబంధనలు న్యాయస్థానాలకు ఈ అధికారాన్ని ఇస్తాయి. 13, 32, 226 అధికరణలలో న్యాయస్థానాలకు గల న్యాయ సమీక్షాధికారం కల్పిస్తుంది.

అలాగే 131 - 136, 143, 145, 246, 251, 254 మరియు 372 అధికరణలలో కూడా న్యాయసమీక్షాధికారం కన్పిస్తుంది ఈ అధికరణలోని అధికారం ప్రకారం శాసనసభ చేసిన శాసనాలను కాని కార్యనిర్వాహక వర్గం చేసిన చర్యలను కాని రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నట్లయితే వాటిని న్యాయస్థానాలు కొట్టివేస్తాయి.

అమెరికాలోని న్యాయస్థానాలు న్యాయ సమీక్షలో "యథోచిత న్యాయ ప్రక్రియ" (Due Process of Law) ని అనుసరిస్తాయి. కాని భారతదేశంలో న్యాయస్థానాలు న్యాయ సమీక్షాధికారం లో "శాసన రీత్యాస్థాపితమైన కార్య సాధనం" (Due Procedure established by law) ని అనుసరిస్తాయి. పార్లమెంటు అధికారాలకు న్యాయసమీక్షకు మధ్య సమతౌల్యాన్ని భారతరాజ్యాంగం ఏర్పరచింది. ఈ విధంగా బ్రిటిష్ పార్లమెంటు సార్వభౌమాధికారాన్ని, నిరంకుశమైన అమెరికా తరహా న్యాయసమీక్షను భారతరాజ్యాంగం ఆమోదించలేదని దీనివల్ల తెలుస్తుంది. రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలను న్యాయస్థానాల అధికారాల పైకొన్ని పరిమితులను కూడా విధిస్తాయి. మంత్రివర్గం రాష్ట్రపతికి ఇచ్చే సలహాను న్యాయస్థానాలు విచారించలేదని 74 వ నిబంధన తెలుపుతుంది. అలాగే పార్లమెంటులోని సభాధ్యక్షులు, శాసన సభలోని సభాధ్యక్షులు న్యాయస్థానాల పరిధిలోకి రారు. ఈ విధంగా న్యాయ సమీక్షాధికారం రాజ్యాంగం ద్వారా వున్నప్పటికీ దానికి అనేక రకాల పరిమితులు కూడా ఉన్నాయని తెలుస్తుంది.

## 14.2 న్యాయ సమీక్షాధికారం- వివాదాలు :

సుప్రీంకోర్టు తనకు ఉన్న న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించి అనేక తీర్పులను అనేక సందర్భాలలో ఇవ్వటం జరిగింది. కొన్ని సందర్భాలలో ఆ తీర్పులు రాజకీయ వివాదాలకు కారణభూతమైనవి లేదా వివాదాలకు ఆస్కారమును ఏర్పరచినవి

### 14.2.1 చంపకం దొరైరాజన్ Vs మద్రాస్ (1950) :

1950 వ సంవత్సరంలో చంపకం దొరై Vs మద్రాస్ హైకోర్టులో జరిగిన వ్యాజ్యంలో విద్యాసంస్థలయందు వెనుక బడిన వర్గాలకు రిజర్వేషన్ చట్టం అనేది ప్రాథమిక హక్కులు కు విరుద్ధమని మద్రాస్ హైకోర్టు తీర్పు ప్రకటించిన నేపథ్యంలో సుప్రీంకోర్టు తన న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించి మద్రాస్ హైకోర్టు ఇచ్చిన రిజర్వేషన్ చట్టం చెల్లదని తీర్పునిచ్చింది

### 14.2.2 శంకరీ ప్రసాద్ Vs UOI (1951) :

మొదటి రాజ్యాంగ సవరణను సవాల్చేస్తూ శంకరీ ప్రసాద్ వేసిన పిటీషన్పై సుప్రీంకోర్టు తన న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించుకున్నది. మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చబడిన సవరణలను సమర్థిస్తూనే 368 నిబంధనను సరించి పార్లమెంటు చేసే రాజ్యాంగ సవరణలను న్యాయసమీక్ష చేసే అవకాశంలేదు అని తీర్పునిచ్చింది.

### 14.2.3 సజ్జన్ సింగ్ Vs UOI (1965) :

ఈ వ్యాజ్యంలో భారత సుప్రీంకోర్టు తనకు గల్గిన న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించి భూ సంస్కరణలు చట్టాలు ను సమర్థిస్తూ తీర్పును ఇవ్వటం జరిగింది.

### 14.2.4 గోలక్నాథ్ Vs పంజాబ్ (1967) :

మధ్య జరిగిన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ పార్లమెంటుకు ప్రాథమిక హక్కులను సవరించే అధికారంలేదని తెలుపుతూ దానికి వ్యతిరేకంగా ప్రాథమిక హక్కులకు భంగం కల్పిస్తే రాజ్యాంగ సవరణను కూడా న్యాయ సమీక్షాధికారంలోకి తీసుకుని రావటం జరుగుతుందని తీర్పు ఇవ్వటం జరిగింది.

### 14.2.5 R.C. కూపర్ Vs UOI (1969) :

బ్యాంకుల జాతీయకరణ వ్యాజ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ బ్యాంకులు జాతీయకరణ అనేది చెల్లదని, ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైనదనీ, ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తన న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించమని తీర్పు ఇచ్చింది.

### 14.2.6 కేశవానంద భారతి Vs కేరళ (1973) :

ఈ వ్యాజ్యంలో సుప్రీంకోర్టు తీర్పు నిస్తూ రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటు కల్గివున్నప్పటికీ, రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భంగం కలిగించే లేదా విరుద్ధంగా సవరణ చేసే అధికారం లేదని తన న్యాయ సమీక్షాధికారాన్ని రాజ్యాంగ సవరణలను కూడా న్యాయ సమీక్ష చేసే అధికారము ఉన్నత న్యాయస్థానం కల్గివున్నది అని పునరుద్ఘాటించింది.

### 14.2.7 ఇందిరాగాంధి VS రాజ్ నారాయణ్ (1975) :

ఈ వివాదంలో ఇందిరాగాంధి ఎన్నికను అలహాబాద్ హైకోర్టు చెల్లదనీ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో పార్లమెంట్ చేయబడిన 39వ రాజ్యాంగ సవరణ చట్టం చెల్లదు, ఇది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తన న్యాయ సమీక్షాధికారం ద్వారా తీర్పును వెలువరించింది.

### 14.2.8 మేనకా గాంధి Vs UOI (1975) :

ఈ వివాదంలో ప్రాథమిక హక్కులను విస్తరించడంలో కీలకపాత్ర పోషించిన ఈ కేసు తీర్పు సుప్రీంకోర్టు అనేక నూతన అంశాలను ప్రతిపాదించినది. అమెరికాలో అమలులో వున్న Due Process of Law అనే సూత్రాన్ని వినియోగించడంతోపాటు సహజ సూత్రాలను వర్తింప చేయటం ద్వారా మాత్రమే ప్రాథమిక హక్కులకు సార్థకత చేకూరుతుందని సుప్రీంకోర్టు తన తీర్పులో ప్రకటించింది.

### 14.2.9 మినర్వామిల్స్ Vs UOI (1980) :

పార్లమెంటు చేసిన రాజ్యాంగ సవరణలను ఏ న్యాయస్థానం ముందు శ్రీమతి ఇందిరాగాంధి 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 368 అధికరణలో చేర్చబడిన (4) వక్లాజ్ న్యాయ సమీక్షాధికారానికి వ్యతిరేకమంటూ పేర్కొంటూ, న్యాయ సమీక్షాధికారం అనే భావన రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమని తన తీర్పులో సుప్రీంకోర్టు పేర్కొన్నది.

### 14.2.10 ఇందిరా సహాని Vs UOI (1992) :

ఈ వ్యాజ్యంలో ఓ. బి. సి. లకు కేంద్రం కల్పించే రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధమేనంటూ పేర్కొంటూ, రిజర్వేషన్లు అవకాశం కల్పించటం అంటే సంక్షేమానికి సంబంధించిన అంశంగా అనగా సంక్షేమ స్వభావం అనే భావన రాజ్యాంగ స్వరూపంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

### 14.2.11 S.R. బొమ్మై Vs UOI (1994) :

సమాఖ్య వ్యవస్థ రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని పేర్కొంటూ 356వ అధికరణ ద్వారా కర్ణాటక, నాగాలాండ్ రాష్ట్రాలలో విధించబడిన అత్యవసర పరిస్థితిని సుప్రీంకోర్టు తన న్యాయ సమీక్షాధికారం ద్వారా రాజ్యాంగ విరుద్ధం అని తెల్పింది.

### 14.2.12 అశోక్ కుమార్ Vs UOI (2007) :

ఈ వ్యాజ్యంలో సుప్రీంకోర్టు తీర్పును ఇస్తూ, కేంద్రప్రభుత్వం విద్యాసంస్థలలో ఓ. బి. సి. లకు రిజర్వేషన్లు కల్పించడాన్ని అదే విధంగా వాటికి రక్షణ కల్పిస్తూ రాజ్యాంగంలో చేర్చబడిన 15 (5) అధికరణను సమర్థించింది.

### 14.2.13 I.R. కోయాల్లో Vs తమిళనాడు (2007) :

ఈ వివాదంలో తమిళనాడులో రిజర్వేషన్లు 69% పెంచడానికి సంబంధించిన చట్టాన్ని 9 వ షెడ్యూల్ లో చేర్చడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. 1973వ సంవత్సరం తరువాత 9 వ షెడ్యూల్లో చేర్చబడిన ఏ అంశం అయినా రాజ్యాంగ మౌళిక స్వరూపానికి విరుద్ధంగా ఉన్నచో వాటిని న్యాయ సమీక్షకు గురి చేస్తామని సుప్రీంకోర్టు తన తీర్పులో ప్రకటించింది.

### 14.3 42వ రాజ్యాంగ సవరణ చట్టం - న్యాయ సమీక్షాధికారం :

42వ రాజ్యాంగ సవరణ చట్టం (1976) న్యాయ సమీక్షాధికారాన్ని పరిమితం ఈ క్రింది విధంగా చేసింది.

1. 368వ నిబంధనకు 4 వ క్లాజ్ సుప్రీంకోర్టు, హైకోర్టులు రాజ్యాంగ సవరణ విషయంలో కల్గివున్న న్యాయ సమీక్షాధికారాన్ని తొలగించింది.
2. 32(A) నిబంధనను చేర్చటం ద్వారా సుప్రీంకోర్టు కేవలం కేంద్ర చట్టాలను మాత్రమే రాజ్యాంగ పరంగా వున్నాయా లేదా పరిశీలించగలదు. అంటే పార్లమెంట్ ఆమోదించిన సాధారణ చట్టాలను ఉన్నత న్యాయస్థానం రాజ్యాంగ బద్ధంగా వున్నాయా లేదా అనే అంశమును మాత్రమే పరిశీలించగలదు. రాష్ట్ర హైకోర్టుల పరిధి కేవలం రాష్ట్ర చట్టాలకు మాత్రమే పరిమితం చేసింది.
3. ఒక చట్టం రాజ్యాంగబద్ధమా కాదా అనే అంశమును పరిశీలించడానికి సుప్రీంకోర్టు, హైకోర్టులలో ప్రత్యేక అంశాలను ఈ సవరణ చట్టం ఏర్పాటు చేసింది. ఈ చట్టం ప్రకారం సుప్రీంకోర్టు ధర్మాసనంలో కనీసం 7గురు న్యాయమూర్తులు వుండాలి. రాష్ట్ర హైకోర్టు లో 6గురు న్యాయమూర్తులు సమీక్ష అంశాన్ని పరిశీలించాలి. కోర్టు తన నిర్ణయంను సాధారణ మెజార్టీతో కాకుండా 2/3 వంతు మెజార్టీతో వుండాలి. అంతే కాకుండా చట్టాన్ని పూర్తిగా లేదా పాక్షికంగా కొట్టివేయాలి అంటే ఈ సవరణ చట్టం సూచించిన కనీస న్యాయమూర్తులు లేనపుడు మొత్తం న్యాయమూర్తులు ధర్మాసనంగా ఏర్పడి ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేయాలి.
4. 42వ రాజ్యాంగ సవరణ చట్టం రాష్ట్ర హైకోర్టులు "రిట్లను జారీ చేసే అధికారాన్ని కూడా పరిమితం చేశాయి. వాదులకు సరియైన న్యాయం జరగని పక్షంలో మాత్రమే ఈ అధికారాలను హైకోర్టులు వినియోగించాలి. ఈ విధంగా 42వ రాజ్యాంగ సవరణ చట్టం సుప్రీంకోర్టు, హైకోర్టు అధికారాలను, ముఖ్యంగా న్యాయ సమీక్షాధికారాన్ని చాలావరకూ తగ్గించడానికి ప్రయత్నించింది.
5. 1977 మార్చిలో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం "ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి పూనుకోవటంవల్ల 43,44 వ రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా న్యాయ స్థానాలకు ఇంతకు పూర్వం ఉన్న న్యాయ సమీక్షాధికారాన్ని తిరిగి పునరుద్ధరించింది వీటితో ప్రత్యేక ఆసనాల ఏర్పాటు కూడా రద్దైంది.

### 14.4 సామాజిక మార్పు : న్యాయవ్యవస్థ :

న్యాయస్థానాలు లేదా న్యాయవ్యవస్థ సామాజిక మార్పులకు సాధనం కాగలదా? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడం చాలాకష్టం. సామాజికమార్పుల స్వరూప స్వభావాలపై దేశ రాజకీయ వ్యవస్థ నిర్మాణం, లక్ష్యాలపై న్యాయవ్యవస్థ ప్రభావం ఎంత వరకు ఉంటుంది అనే ప్రశ్నకు సమాధానం లభ్యమైతే మొదటి ప్రశ్నకు కొంత సమాధానం లభిస్తుంది. కమ్యూనిస్టు దేశాల్లో న్యాయ వ్యవస్థ కుండే పాత్ర పరిమితమైనంది. ఎందుకనగా ప్రజలకు ప్రభుత్వానికి ఉండే సంబంధాల నుండి ఉత్పన్నమయ్యే సమస్య తక్కువగా ఉంటాయి. దేశంలో భౌతిక మార్పులు అన్నీ ప్రభుత్వంపై ప్రభుత్వ యాజమాన్యం ఎక్కువగా ఉన్న కమ్యూనిస్టు రాజ్యాలలో న్యాయవ్యవస్థకు సామాజిక మార్పు అవసరం ఉండదు.

పెట్టుబడిదారీ వ్యవస్థ అమలులో ఉన్న దేశాలు ఆర్థిక పరమైన ప్రజల హక్కులను కాపాడటం న్యాయవ్యవస్థ ఎక్కువగా చేసేపని. అటు పెట్టుబడిదారీ వ్యవస్థ, ఇటు సామ్యవాద వ్యవస్థ పూర్తిగా లేని మూడో ప్రపంచ దేశాల్లో న్యాయవ్యవస్థ పాత్ర సంక్లిష్ట మైనది.

భారతదేశంలోని న్యాయవ్యవస్థ సామాజిక వ్యవస్థ లక్ష్యం స్పష్టంగా ఉన్నాయని చెప్పటానికి వీలులేదు. రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించడం న్యాయవ్యవస్థ లక్ష్యాలలో ఒకటి. రాజ్యాంగం, ప్రభుత్వం చేయవలసిన పనులను ఆదేశాల సూత్రాలను దాంట్లో ప్రకటించింది. అయితే వాటిని న్యాయస్థానాలు అమలు పరిచే అవకాశం లేదు. ఎందుకంటే అవి కేవలం ఆదేశాలు మాత్రమే. వీటిని గురించి కొంత తెలుసుకుందాం.

రాజ్యాంగం ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలను సక్రమంగా అమలు జరిగేలా చూసే బాధ్యత న్యాయవ్యవస్థదే. ఆదేశ సూత్రాల అమలు దేశంలో సాంఘిక మార్పులకు తగిన వాతావరణాన్ని కల్పిస్తాయి.

ఆదేశ సూత్రాలు (Directive Principle of State Policy) భారత రాజ్యాంగానికి ప్రత్యేకతను విశిష్టతను కల్గించాయి. పాశ్చాత్యదేశాల రాజ్యాంగ రాజకీయ సిద్ధాంతాల ప్రభావం ఆదేశ సూత్రాలలో ప్రతిబింబిస్తుంది. బ్రిటన్లో విస్తృత ప్రచారం పొందిన ఫెబియన్ సోషలిజం ముద్ర ఆదేశ సూత్రాలపై చాలావుంది. ఐర్లాండ్ రాజ్యాంగ నమూనాలో భారత రాజ్యాంగం లో ఆదేశ సూత్రాలను చేర్చడం జరిగింది. ఇతర రాజ్యాంగాల రాజకీయాల సిద్ధాంతాల ఆధారంగా రూపొందినవే, అయినా అవి పూర్తి అనుకరణలు కావు. ఆదేశసూత్రాల్లో చాలావరకు భారత సాంఘిక, ఆర్థిక, రాజకీయ వాతావరణం ఆధారంగా రూపొందించిన వే. గ్రామ పంచాయితీలు, కుటీరపరిశ్రమలు, మద్యపాననిషేధం బలహీనవర్గాలకు సంబంధించిన ఆదేశ సూత్రాలు పూర్తిగా స్వదేశీయం. అవి ప్రభుత్వం చేయాల్సిన పనులను సూచిస్తున్నాయి. శాసన కర్తలకు, పాలకులకు ఆదేశ సూత్రాలు ఒక రకమైన ప్రవర్తన నియమావళి.

ఆదేశ సూత్రాలకు ఎంతో ప్రాధాన్యం ఉన్నా అవి న్యాయ సాధ్యమైనవి కాకపోవటంతో రాజ్యాంగంలో వాటిని చేర్చటం విమర్శకు గురి అయ్యింది. న్యాయస్థానాలకు వీటిని అమలు పరిచే అధికారం లేనప్పటికీ సంక్షేమ సమాజ స్థాపనకు ఉద్దేశితమైన ఈ సూత్రాల న్యాయసాధనకు మార్గదర్శకం కాగలవు. ప్రజాశ్రేయస్సును కాంక్షించే న్యాయమూర్తులు వాటి ప్రభావానికి లోను కాకుండా వుండలేరు.

### 14.5 స్వతంత్ర న్యాయశాఖ (Independent Judiciary) :

భారత రాజ్యాంగ నిర్మాతలు మనదేశ న్యాయవ్యవస్థకు స్వతంత్ర్య ప్రతిపత్తిని కల్పించడం జరిగింది. న్యాయస్థానాలు నిష్పాక్షికంగా పనిచేయాలన్నా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నా, ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సంరక్షకులుగా పనిచేయాలన్నా కూడా న్యాయవ్యవస్థ శాసనశాఖ పరిధికిగాని లేక కార్యనిర్వాహక శాఖ పరిధికికాని లోబడి పనిచేయకుండా స్వతంత్ర్య ప్రతిపత్తిలో పనిచేయాలి. రాజ్యాంగంలోని 50వ ప్రకరణం కార్యనిర్వాహక శాఖ పరిధినుంచి న్యాయశాఖను వేరుచేసే అంశాన్ని తెలుపుతుంది. న్యాయశాఖ స్వతంత్ర్య ప్రతిపత్తిలో పనిచేయడానికి రాజ్యాంగ నిర్మాతలు ఈ క్రింది అంశాలను మన రాజ్యాంగంలో పొందు పరిచారు.

అవి :

1. కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరుచేయడం జరిగింది.
2. ఉన్నత న్యాయస్థానాలకు న్యాయసమీక్ష అధికారాన్ని కల్పించడం ద్వారా శాసన శాఖ యొక్క శాసనాలను మరియు కార్య నిర్వాహక శాఖ యొక్క చర్యలను న్యాయవ్యవస్థ సమీక్ష చేస్తుంది.
3. న్యాయమూర్తుల యొక్క జీతభత్యాలను వారు పదవిలో ఉన్నకాలంలో తగ్గించే అవకాశం లేకుండా భద్రత కల్పించారు.
4. న్యాయమూర్తుల యొక్క పదవీకాలానికి భద్రత కల్పించడం జరిగింది.
5. భారతదేశంలో సాధారణంగా న్యాయమూర్తులను పదవినుంచి తొలగించే అవకాశంలేదు. న్యాయమూర్తులను పదవినుంచి తొలగించాలి అంటే పార్లమెంట్ ప్రత్యేక మెజార్టీతో ప్రత్యేక పద్ధతిలో మాత్రమే తొలగిస్తుంది.
6. మనదేశంలో న్యాయమూర్తుల నియామక విషయంలో అనుసరించే పద్ధతులు అనగా సుప్రీంకోర్టు కొలిజీయాన్ని తప్పనిసరిగా సంప్రదించడం, అదే విధంగా కొలిజీయం ఇచ్చిన సలహానే తప్పని సరిగా పాటించాలని ఉండటం.
7. మనదేశంలో న్యాయమూర్తుల తొలగింపు విషయంలో భారత పార్లమెంటు ప్రత్యేకంగా జస్టిస్ ఎంక్వయిరీ రూపొందించడం జరిగింది.
8. రాజ్యాంగ ఆధిక్యతను కాపాడే క్రమంలో రాజ్యాంగానికి అర్థవివరణ చెప్పే అధికారం మనదేశ అత్యున్నతమైన న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు మాత్రమే కల్గివున్నది.

### 14.6 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. న్యాయసమీక్షాధికారం అంటే ఏమిటి?
2. న్యాయసమీక్షాధికారంను అమలులో ఉంచుటలో సుప్రీంకోర్టు పాత్రను వివరింపుము?
3. భారత సుప్రీంకోర్టు స్వతంత్ర్య న్యాయవ్యవస్థ చర్చించుము?

### 14.7 ఉపయుక్త గ్రంథాలు :


1. Indian Government and Politics J.C Johari
2. Introduction to the Constitution of India - D.D.Basu
3. Indian Political System - Hans Raj.

# పాఠం – 15

# హైకోర్టు కూర్పు, అధికారాలు మరియు విధులు, న్యాయమూర్తుల నియామక విధానంపై చర్చ

**లక్ష్యము :**

భారత రాజ్యాంగము స్వతంత్ర ప్రతిపత్తి గల న్యాయవ్యవస్థను రూపొందించింది. కేంద్రంలో సుప్రీం కోర్టువలె రాష్ట్ర స్థాయిలో కూడా శాసనసభ, కార్యనిర్వాహశాఖల వత్తిడులకు లొంగని విధంగా హైకోర్టు మరియు దిగువ న్యాయస్థానాలను రూపొందించింది. రాష్ట్ర న్యాయవ్యవస్థ పనితీరును పరిశీలించుట ఈ పాఠము ప్రధాన లక్ష్యం..

**పాఠ్యాంశ నిర్మాణ క్రమం :**


15.1 పరిచయం
15.2 న్యాయమూర్తుల నియామకం
15.3 అర్హతలు
15.4 పదవికాలం
15.5 జీత భత్యాలు
15.6 పదవి స్వీకారం
15.7 న్యాయమూర్తుల తొలగింపు.
15.8 స్వతంత్ర ప్రతిపత్తి
15.9 హైకోర్టు అధికారాలు విధులు మరియు పరిధి
- 15.9.1 మౌలిక పరిధి
- 15.9.2 అప్పీళ్ళు పరిధి
- 15.9.3 అజమాయిషీ అధికారం
- 15.9.4 రిట్ అధికారం
- 15.9.5 న్యాయ సమీక్ష
- 15.9.6 కోర్టు ఆఫ్ రికార్డు

15.10 రాష్ట్ర హైకోర్టులపై - కేంద్రప్రభుత్వ నియంత్రణ
15.11 జిల్లా న్యాయ వ్యవస్థ - సివిల్ కోర్టులు
- 15.11.1 జిల్లా కోర్టు
- 15.11.2 సబార్డినేట్ కోర్టులు
- 15.11.3 మున్సిపల్ కోర్టులు
- 15.11.4 జిల్లా న్యాయవ్యవస్థ - క్రిమినల్ కోర్టులు
- 15.11.5 సెషన్స్ కోర్టులు అధికార విధులు
- 15.11.6 మెజిస్ట్రేట్ కోర్టులు
- 15.11.7 అధికార విధులు

15.12 రాజధాని నగరంలో (దిగువ) న్యాయ వ్యవస్థ
15.13 సారాంశం
15.14 స్వీయ అంచనా ప్రశ్నలు
15.15 ఉపయుక్త గ్రంధాలు

## 15.1 పరిచయం :

రాష్ట్ర న్యాయవ్యవస్థ ఒక హైకోర్టు మరియు కొన్ని దిగువ కోర్టుల (సబార్డినేట్)తో నిర్మితమైనది. భారత రాజ్యాంగంలోని 24వ నిబంధనను సరించి ప్రతి రాష్ట్రమునకు ఒక హైకోర్టు ఉండాలని తెల్పుచున్నది. అయితే భారత రాజ్యాంగంలోని 231, క్లాజ్ (1) ననుసరించి పార్లమెంట్ ఒక చట్టం ద్వారా రెండు, మూడు రాష్ట్రాలకు కలిపి ఉమ్మడిగా ఒక ఉన్నత న్యాయస్థానంను ఏర్పాటు చేయవచ్చును. లేదా రెండు మూడు చిన్న రాష్ట్రాలకు మరియు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి కలిపి ఒక ఉమ్మడి ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)ను ఏర్పాటు చేయవచ్చును. రాష్ట్రంలో అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు. దానికి దిగువన ఇతర న్యాయస్థానాలు (సబార్డినేట్ కోర్టులు) రాష్ట్రంలో పని చేస్తాయి. రాష్ట్ర హైకోర్టు సాధారణంగా ఆ రాష్ట్ర రాజధానిలో ఉంటుంది.

## 15.2 న్యాయ మూర్తుల నియామకం :

రాజ్యాంగ నిబంధన 216 ప్రకారం ప్రతి రాష్ట్ర హైకోర్టుకు ఒక ప్రధాన న్యాయమూర్తి మరియు కొంత మంది ఇతర న్యాయమూర్తులుంటారు. ఇతర న్యాయమూర్తుల సంఖ్య భారత రాష్ట్రపతి అభిప్రాయముపై ఆధారపడి ఉన్నది. ప్రస్తుతము మన రాష్ట్ర హైకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, 23 మంది ఇతర న్యాయమూర్తులు కలరు.

217వ రాజ్యాంగ నిబంధననుసరించి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను భారత రాష్ట్రపతి నియమించడానికి పూర్వం ప్రధాన న్యాయ మూర్తి విషయంలో సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిని, రాష్ట్ర గవర్నరును ముందు సంప్రదిస్తాడు. సాధారణ న్యాయమూర్తుల విషయంలో రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా సంప్రదిస్తాడు.

223,224వ నిబంధనలననుసరించి రాష్ట్ర హైకోర్టులో పని వత్తిడినిబట్టి తాత్కాలిక మరియు అదనపు న్యాయమూర్తులను భారత రాష్ట్రపతి నియమించ వచ్చును.

## 15.3 అర్హతలు :

భారత రాజ్యాంగ నిబంధన 217(2) ననుసరించి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా నియామకం పొందటానికి ఈ దిగువ పేర్కొన్న అర్హతలుండాలి.

1. అతడు భారత పౌరుడై ఉండాలి
2. 62 సంవత్సరాలు నిండనివాడై ఉండాలి
3. భారతదేశం మొత్తంలో ఏ ప్రాంతంలో అయినా న్యాయపదవిని నిర్వహించినవాడై ఉండాలి.
4. ఏదైనా హైకోర్టుల్లో వరుసగా 10 సంవత్సరాలు న్యాయవాదిగా అనుభవం గడించినవాడై ఉండాలి.

## 15.4 పదవీకాలం :

రాజ్యాంగములోని 217(1)వ నిబంధననుసరించి హైకోర్టు న్యాయమూర్తుల పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలు అనారోగ్యకారణాలతో స్వచ్ఛందంగా పదవి విరమణ కాలంనకు ముందే రాజీనామా చేయవచ్చును.

## 15.5 జీత భత్యాలు :

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నెలసరి జీతం రూ. 30,000 సాధారణ న్యాయమూర్తి నెలసరి జీతం రూ.26,000 సదరు రాజ్యాంగ నిబంధననుసరించి న్యాయమూర్తులు పదవిలో కొనసాగుతుండగా వారికి జీతభత్యాలు, ఇతర సదుపాయాల్లోను నష్టం కలిగే విధంగా చట్టాలు చేయరాదు. 229వ భారత రాజ్యాంగ నిబంధననుసరించి వారి జీత భత్యాలను భారత సంఘటిత నిధి నుంచి చెల్లించడం జరిగుతుంది. జీత భత్యాలతోపాటు దీర్ఘకాలపు సెలవు వేతనం, పించను, ఇతర అలవెన్సులూ, సౌకర్యాలు ఉంటాయి. దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడినప్పుడు భారత రాజ్యాంగ నిబంధన 360ననుసరించి భారత రాష్ట్రపతి దేశంలో " అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, న్యాయమూర్తుల జీతాలను తగ్గించవచ్చును.

## 15.6 పదవి స్వీకారము :

భారత రాజ్యాంగ నిబంధన 219 ప్రకారము రాష్ట్ర హైకోర్టుకు నియుక్తిని పొందిన ప్రతి న్యాయమూర్తి రాష్ట్ర గవర్నరు. సమక్షంలోగాని, అతను నియమించిన అధికారి సమక్షంలోగాని పదవి స్వీకార ప్రమాణం చేయాల్సి ఉంటుంది.

## 15.7 న్యాయమూర్తుల తొలగింపు :

సుప్రీం కోర్టు న్యాయమూర్తులను తొలగించు పద్ధతిలోనే హైకోర్టు న్యాయమూర్తులను కూడా 124న భారత రాజ్యాంగ నిబంధన ప్రకారం భారత పార్లమెంట్ ప్రత్యేక తీర్మానం ద్వారా తొలగించవచ్చును. అంటే హైకోర్టు ఏ న్యాయమూర్తి పై చేసిన ఆరోపణలను పార్లమెంటు ఉభయ సభలు విడివిడిగా చర్చించి, ప్రతి సభలో హాజరై ఓటు చేసిన వారిలో 2/3 వంతు మెజార్టితో బాటు, మొత్తం సభ్యుల మెజారిటీతో తొలగింపు తీర్మానాన్ని ఆమోదిస్తేచాలు. ఆ తీర్మాన ఆమోదు పత్రాన్ని ఆధారంగా రాష్ట్ర రాష్ట్రపతి నిందకు గురైన న్యాయమూర్తిని పదవి నుండి తొలగిస్తూ ఆదేశాలు జారీచేస్తారు. ఇది చాలా కష్టతరమైన విషయం. ఈ పద్ధతి ద్వారా ఇప్పటి వరకు మన రాష్ట్రంలో ఏ న్యాయమూర్తిని తొలగించ లేదు.

## 15.8 స్వతంత్ర ప్రతిపత్తి :

సుప్రీం కోర్టువలనే రాష్ట్ర హైకోర్టు స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడటానికి రాజ్యాంగం, ఈ దిగువ పేర్కొన్న ఏర్పాట్లును చేసింది.

1. భారత రాజ్యాంగ నిబంధన 218 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తులను దుష్ప్రవర్తన లేక అసమర్థత కారణాలపై తొలగించ వచ్చు. అయితే తొలగింపు పద్ధతి అంత సులభమైంది కాదు. పార్లమెంట్లో విడివిడిగానే గాక మొత్తంగా కూడా 2/3 మెజార్టీ సభ్యుల ఆమోదం అవసరం.

2. భారత రాజ్యాంగ నిబంధన 221 ప్రకారం న్యాయమూర్తుల జీతభత్యాలు ఇతర అలవెన్సులు, పించను మొదలైనవన్నీ రాష్ట్ర సంఘటిత నిధి నుంచి చెల్లించటం జరుగుతుంది.

## 15.9 హైకోర్టు అధికారాలు - విధులు మరియు పరిధి :

రాష్ట్ర హైకోర్టుకు ఈ క్రింది అధికారాలు కలవు.

### 15.9.1 మౌలిక పరిధి :

ప్రస్తుతం మన దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాల హైకోర్టుల వలనే మన రాష్ట్ర హైకోర్టు కూడా లెటర్స్ పేటెంట్, సెంట్రల్ ఎండ్ స్టేట్ ఆక్ట్ (Letters Patents, Central and State Acts) చేత నియంత్రతమవుతుంది. ముఖ్యంగా హైకోర్టు సివిల్, క్రిమినల్ ప్రొసీజర్ నిబంధన (కోడ్) చేత నియంత్రణమవుతుంది.

### 15.9.2 అప్పీలు పరిధి :

దిగువ కోర్టులు (జిల్లా సివిల్ కోర్టు, సెషన్స్ కోర్టులు) నుండి వచ్చు సివిల్, క్రిమినల్ కేసుల అప్పీళ్ళు విచారించు అధికారం రాష్ట్ర హైకోర్టుకు కలదు.

### 15.9.3 అజమాయిషీ అధికారం :

భారత రాజ్యాంగ నిబంధన 217 ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దిగువ న్యాయస్థానాల పై హైకోర్టుకు అజమాయిషీ అధికారం కలదు. దిగువ కోర్టులు లేదా ట్రిబ్యునళ్లలో ఫిర్యాదుదార్లకు అన్యాయం జరుగుతుందన్న అనుమానం ఏర్పడ్డప్పుడు లేదా అవి తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాయనో భావించినప్పుడు ఆ కోర్టులు లేక ట్రిబ్యునళ్ల నుంచి తమకు అప్పీలు రాకున్నప్పటికీ వాటిల్లో జోక్యం చేసుకొన వచ్చును. అవసరాన్ని బట్టి కేసును పునర్విచారణ చేసి సంబంధిత వ్యక్తులకు న్యాయం చేయవచ్చును. అయితే ఆడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునళ్లను హైకోర్టు ఆజమాయిషీ పరిధి నుంచి మినహాయించారు.

### 15.9.4 రిట్ల అధికారం :

భారత రాజ్యాంగం 3వ భాగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుల రక్షణ నిమిత్తమేగాక సాధారణ చట్టపరంగా పొద హక్కులకు భంగము కలిగినట్లు అయితే ఈ దిగువ పేర్కొన్న రిట్లను జారీ చేయవచ్చును. రిట్లనగా తప్పనిసరిగా పాటించాల్సిన కోర్టు ఆదేశాలు.

ఆ రెట్లు ఇవి:

1. హెబియస్ కార్పస్ : నిర్బందితుడైన వ్యక్తిని కోర్టులో హాజరు పరచాలని ఆదేశం.
2. మాండమస్ : ఒక అధికారి లేక సంస్థ లేక వ్యవస్థ తమ విధ్యుక్త బాధ్యతను నిర్వర్తించనప్పుడు దాన్ని నిర్వర్తించాల్సిందని చెప్పే ఆదేశం.
3. ప్రొహిబిషన్ : ఒక ఉన్నత న్యాయస్థానం తన క్రింది న్యాయస్థానానికి కేసు విచారణను నిలుపు చేయాల్సిందనే ఆదేశం.
4. సెర్షియోరరీ : దిగువ కోర్టు చేస్తున్న కేసు విచారణను ఆపించి, దాన్ని పేరు కోర్టుకు బదిలీ చేయడానికి సంబంధించిన
5. కో వారంటో : చట్ట రీత్యా అర్హత లేకున్నా పదవిలో అధికారాన్ని చెలాయించడాన్ని నివారించడానికై ఉద్ధేశించిన ఆదేశం..

రిట్టులను జారీ చేసే విషయంలో రాష్ట్ర హైకోర్టుకు సుప్రీంకోర్టు కంటే విస్తృతమైన అధికారం ఉన్నదని చెప్పవచ్చు. సుప్రీకోర్టుకు కేవలం ప్రాథమిక హక్కులకు భంగం కలిగిన కేసులతోనే సదరు రిట్టులను జారీ చేసే అధికారం ఉంది. -కాని హైకోర్టు విషయం అట్లా కాదు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిన కేసులలోనే గాక, సాధారణ చట్టాల అమలు మూలంగా కూడా ఒక పేరుని చట్టపరమైన హక్కుకు భంగం కలిగితే హైకోర్టు రిట్లను జారీ చేయవచ్చు.

### 15.9.5 న్యాయ సమీక్ష :

భారత రాజ్యాంగము 3వ భాగంలో పేర్కొనబడిన ప్రాధమిక హక్కులకు భగం కలిగే రీతిలో రాష్ట్రశాసన సభ చేసే చట్టాలుగాని, రాష్ట్ర కార్యనిర్వాహక శాఖ జారీ చేసే ఆదేశాలు, ఆర్డినెన్స్లుగాని పౌరుని ప్రాధమిక హక్కులను హరించే విధంగా ఉన్నట్లైతే అలాంటి శాసనాలు, ఆదేశాలు లేదా ఆజ్ఞలు చెల్లవని, అవి రాజ్యాంగ విరుద్ధమని చెప్పే అత్యున్నత అధికరాం సుప్రీమ్ కోర్టుతో పాటు హైకోర్టుకు కూడా కలదు అలాంటి అత్యున్నత అధికారన్నే న్యాయ సమీక్షాధికారం (Judicial Review) అందురు.

ఉదాహరణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టరు వై.యస్. రాజశేఖర్రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ 5% రిజర్వేషన్ న్యూ విద్యా సంస్థల్లో, ఉద్యోగాల్లో ముస్లింలకు కల్పిస్తూ జారీచేసిన జి.ఓ. (ప్రభుత్వ కార్యనిర్వాహక ఆదేశం)ను మన రాష్ట్ర హైకోర్టు. చెల్లదని, రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చినది. అదే విధంగా యన్.టి.ఆర్. నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వ కాలం నందు కూడా రాష్ట్రంలో గ్రామాధికార్ల పదవుల రద్దు కేసు, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల రిటైర్మెంట్ నయపతమితిని 58 నుంచి 55కు తగ్గించడం మొదలగునవి ఈ కోవకు చెందినవే.

భారత రాజ్యాంగములోని 226వ నిబంధననుసరించి భారత పౌరు తగు ప్రభుత్వ చర్యలవలన గాని నష్టం వాటిల్లనప్పుడు ప్రత్యక్షం (Direct) గా హైకోర్టును ఆశ్రయించి న్యాయం పొందవచ్చును.

### 15.9.6 కోర్టు ఆఫ్ రికార్డు :

భారత రాజ్యాంగ నిబంధన 215 ననుసరించి ప్రతి రాష్ట్ర హైకోర్టును కోర్టు ఆఫ్ రికార్డుగా ప్రకటించినది. అనగా హైకోర్టు ఇచ్చిన తీర్పులను రికార్డు చేసి భద్రపరచబడును. ముమ్ముందు అలాంటి కేసులే దిగువ కోర్టు (సబార్డినేట్)ల్లో కూడా వచ్చినట్లైతే న్యాయవాదులు గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులను ఉటంకిస్తారు. భారత రాజ్యాంగ నిబంధన 129 ప్రకారం సుప్రీం కోర్టుకు ఏ విధంగా కోర్టు ఆఫ్ రికార్డు అధికారాలు కలిగి ఉన్నాయో అలాంటి అధికారములే రాష్ట్ర హైకోర్టుకు కలవు.

## 15.10 రాష్ట్ర హైకోర్టులపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ :

భారత సమాఖ్య వ్యవస్థలో రాష్ట్ర హైకెట్లు సుప్రీం కోర్టుతో అనుబంధంగా ఉండి కేంద్ర ప్రభుత్వ నియంత్రణకు లోనై ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టులపై దిగువన పద్ధతుల్లో నియంత్రణ చేస్తుంది.

1. భారత రాజ్యాంగ నిబంధన 217 ప్రకారం ప్రధాన న్యాయమూర్తితో సహా ఇతర న్యాయమూర్తుల నియామకం రాష్ట్రపతి చేస్తాడు.
2. ఒక హైకోర్టులో న్యాయమూర్తిగా పని చేస్తూ ఉండే వ్యక్తిని వేరే హైకోర్టుకు కేంద్ర ప్రభుత్వం బదిలీ చేస్తుంది.
3. ఒక ప్రత్యేక పద్ధతిలో పార్లమెంట్ ఆమోదించిన తీర్మానం ఆధారంగా కేంద్రప్రభుత్వం న్యాయమూర్తులను తొలగించే అధికారం ఉంది.

4. భారత రాజ్యాంగ నిబంధన 217(3) ప్రకారం ఏ న్యాయమూర్తి జన్మ తేదీకి సంబంధించి వివాదం ఉత్పన్నమైనట్లైతే, ఆ వివాదాన్ని భారత రాష్ట్రపతి ద్వారా కేంద్ర ప్రభుత్వం పరిష్కరిస్తుంది.
5. పార్లమెంట్ చట్టరీత్యా రాష్ట్ర హైకోర్టు అధికార పరిధిని విస్తరించ వచ్చును.

### 15.11 జిల్లాల్లో న్యాయ వ్యవస్థ - సివిల్ కోర్టులు :

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కాకపూర్వం ఆంధ్రప్రాంతంలో మద్రాస్ సివిల్ కోర్టుల చట్టం, తెలంగాణా ప్రాంతంలో పూర్వపు (నిజాం) హైదరాబాద్ సివిల్ కోర్టు చట్టాలు అమల్లో ఉండేవి. 1972లో ఆంధ్రప్రదేశ్ సివిల్ కోర్టుల చట్టాన్ని రాష్ట్ర శాసనసభ ఆమోదించగా సమగ్ర ఆంధ్రప్రదేశ్ కు ఒకే విధమైన పద్ధతిని అనువర్తింప చేసారు.

### 15.11.1 జిల్లా కోర్టు :

ఈ చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక జిల్లా కోర్టు ఉంటుంది. దానికి జిల్లా జడ్జి అధిపతి, జిల్లా పరిధిలో మౌలికాధికారం గల కోర్టు ఇదే. ఈ కోర్టు రూ. 15,000లకు మించని కేసుల్లో మున్సిపల్ మెజిస్ట్రేట్, సబార్డినేట్ జడ్జి కోర్టుల నుంచి వచ్చిన అప్పీళ్లను విచారిస్తుంది. ప్రాంతీయ ఇన్సాల్వెన్సి ఆక్టు, భూసేకరణ చట్టం, హిందూ వివాహ చట్టం విషయాల్లో జిల్లా కోర్టుకు మౌలికాధికారం ఉంది. ఆంధ్రప్రాంతంలో ఎస్టేట్స్ ఆబాలిషన్ ఆక్టు క్రింద విచారించే కేసుల్లో జిల్లా కోర్టు ట్రిబ్యునల్గా వ్యవహరిస్తుంది.

జిల్లా కోర్టు పరిపాలన పరమైన నియంత్రణాధికారాన్ని చెలాయిస్తుంది. దిగువ సిబ్బంది నియామకం, బదిలీలు, తొలగింపు మొదలగు అధికారాలు ఈ కోర్టుకు కలవు,

### 15.11.2 సబార్డినేట్ కోర్టులు :

అదిలాబాద్, మెదక్ జిల్లాలు మినహా ఇంచుమించు అన్ని జిల్లాల్లో సబార్డినేట్ కోర్టులున్నాయి. ఆంధ్రప్రాంతం జిల్లాల్లో సబార్డినేట్ జడ్జీలకు అపరిమితమైన మౌలిక సివిల్ అధికార పరిధి ఉంది. జిల్లాలోని ఇతర స్థలాల్లో ఉండే సబార్డినేట్ జడ్జి కోర్టులు, జిల్లా మున్సిపల్ లు జారీ చేసిన డిక్రీలు, ఆదేశాలపై వచ్చే అప్పీళ్లును గూడా విచారిస్తాయి. కాని తెలంగాణా ప్రాంత సబ్ జడ్జీలకు అప్పీళ్లును విచారించే అధికారం లేదు. అయితే, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కంట్రోల్ (లీజు. రెంట్, ఖాళీ చేయించడానికి సంబంధించిన) చట్టం 1960 క్రింది వచ్చే కేసుల్లో మాత్రం అప్పీళ్లను తెలంగాణా ప్రాంత సబ్ జడ్జీలు విచారిస్తారు. సబార్డినేట్ జడ్జీలందరూ రూ. 2,000లకు మించని చిన్న చిన్న ఫిర్యాదులను అప్పు ఎగవేత (అప్పు మొత్తం రూ. 5,000లకు మించిన సందర్భాల్లో మాత్రమే) కేసులను కూడా విచారిస్తారు.

### 15.11.3 మున్సిపల్ కోర్టులు :

జిల్లా మున్సిపల్ కోర్టులు లేదా మున్సిపల్ మెజిస్ట్రిట్ కోర్టు అది చాలా చిన్నది ఇది సాధారణంగా తాలూకా స్థాయి లో ఈర్పాటు చేయబడుతుంది.చేయబడుతుంది. ఈ కోర్టులు రూ. 10,000ల పరిమితి విలువ గల కేసులు విచారించడానికి అధికారం ఉంది. చిన్న జిల్లా మున్సిపల్ కోర్టు లేదా మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టు చాలా చిన్న కోర్టు. ఇది సాధారణంగా తాలూకా స్థాయిలో ! విషయంలో మాత్రం మున్సిపల్ అధికారం రూ. 500లకు మించదు.

పౌర కోర్టు (రిఖిరిజిలితిజీశి) అధికార పరిధి ముఖ్యంగా ఈ క్రింది పేర్కొన్న జిల్లాలకు వర్తించదు.

1. తూర్పు గోదావరి
2. పశ్చిమ గోదావరి
3. విశాఖపట్నం.
4. శ్రీకాకుళం

ఈ జిల్లాల్లో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు (తహసీల్దార్లు పదవి రద్దు చేయబడినది) సివిల్ కోర్టు అధికారు చెలాయిస్తారు.

### 15.11.4 జిల్లా న్యాయవ్యవస్థ - క్రిమినల్ కోర్టులు :

**సెషన్స్ కోర్టులు :** క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నిబంధనల ప్రకారం ప్రతి రాష్ట్రాన్ని కొన్ని సెషన్స్ విభాగాలుగా విభజించి, ప్రతి సెషన్స్ కోర్టుకు ఒక సెషన్స్ జడ్జి, ఆదనపు సెషన్స్ జడ్జీలను, అసిస్టెంట్ సెషన్స్ జడ్జీలను నియమించడం, వారికి వారి అధికార పరిధిని నిర్దేశించే పద్ధతి మన దేశంలో ఆచరణలో ఉంది.

మన రాష్ట్రంలో సెషన్స్ జడ్జీల అధికార పరిధి జిల్లా జడ్జీల అధికార పరిధి సమానంగా ఉన్నాయి. జిల్లా జడ్జీలు క్రిమినల్ కేసుల విచారణ సమయంలో సెషన్స్ జడ్జీలుగా వ్యవహరిస్తారు.

### 15.11.5 అధికారాలు - విధులు :

1. ఒక సెషన్స్ జడ్జి తమకు దిగువన మెజిస్ట్రేట్ విచారించిన కేసులను విచారణకు స్వీకరిస్తాడు లేదా దిగువ మెజిస్ట్రేట్లు తామి విచారించిన కేసులపై తీర్పు చెప్పగా, ఆ తీర్పుపై అప్పీళ్లను స్వీకరిస్తాడు.
2. సెషన్స్ జడ్జీలు, ఆదనపు సెషన్స్ జడ్జీలు చట్ట రీత్యా నేరస్తులను శిక్ష విధిస్తారు. అయితే వీరు నేరస్తులకు మరణశిక్ష విధిస్తే మాత్రం హైకోర్టు ధృవీకరించాల్సి ఉంటుంది.
3. అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శిక్షణను 10 సంవత్సరాల వరకు విధించవచ్చును.

### 15.11.6 మెజిస్ట్రేట్ కోర్టులు :

సెషన్స్ కోర్టుల దిగువన ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులుంటాయి. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్లో ఒకరిని చీఫ్ జుడిషయల్ మెజిస్ట్రేట్ అని పిలుస్తారు. ఇతని క్రింద ఇతర మెజిస్ట్రేట్లు పని చేస్తారు.

### 15.11.7 అధికారాలు - విధులు :

1. చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ నేరస్తునికి ఏ శిక్షనైనా విధంచవచ్చును. కాని, జీవిత ఖైదుగానీ, 7 సంవత్సరాల పరిమితిగల శిక్షనుగాని, లేదా మరణశిక్షనుగాని విధించజాలడు.'
2. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటు 3 సంవత్సరాల జైలు శిక్షను లేదా రూ.5,000 జరిమానాను విధించే అధికారం ఉంది.
3. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్కు ఒక ఏడాది జైలు శిక్ష విధించడంతో పాటు రూ. 1,000ల జరిమానా విధించవచ్చును. జిల్లాల్లో నేరాల సంఖ్యను బట్టి వాటి సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పదవులను ఏర్పాటు చేయవచ్చును.

### 15.12 రాజధాని నగరంలో దిగువ) న్యాయ వ్యవస్థ :

రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్లో న్యాయవ్యవస్థను 01-04-1958 నుంచి అమలుకు వచ్చే విధంగా పునర్వ్యవస్తీకరించారు. ఈ వ్యవస్తీరణలో మద్రాస్ నగర పద్ధతిని అనుసరించారు. ఈ చట్టాన్ని అనుసరించి సిటీ సివిల్ కోర్టు, సిటీ క్రిమినల్ కోర్టు కలవు, వీటితో పాటు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటు కోర్టులు మరియు మొబైల్ కోర్టులు కలవు.

### 15.13 సారాంశం :

భారత రాజ్యాంగము సమాఖ్య (Federal System) వ్యవస్థను రూపొందించినది. కేంద్రస్థాయిలో అత్యున్నత న్యాయస్థానమైన చే సుప్రీం కోర్టు మాదిరిగానే రాష్ట్ర స్థాయిలో కూడా హైకోర్టును ఉన్నత న్యాయస్థానంగా రూపొందించింది. సుప్రీం కోర్టు మాదిరిగానే రాష్ట్ర హైకోర్టు కూడా రిట్లు జారీ చేయుటకు, స్టేలు మంజూరు చేయుటకు అధికారం కలదు. సుప్రీం కోర్టుమాదిరిగానే న్యాయ సమీక్షాధికారం కూడా కలదు. మన రాష్ట్రంలో యన్.టి.ఆర్. నాయకత్వంలో తెలుగుదేశరి శాలనా కాలంలో నూటికి 80% ప్రభుత్వ 5 ఆదేశాలు న్యాయసమీక్షాధికారం ద్వారానే రాష్ట్ర హైకోర్టు తీర్పుకు బలైనాయి. రాష్ట్ర స్థాయిలో పౌరుల పౌరహక్కులకు మరియు ప్రాథమిక హక్కులకు సంరక్షకులుగా వ్యవహారించుచున్నది. రాష్ట్ర హైకోర్టు అజమాయిషీలో రాష్ట్రంలోని దిగువ కోర్టులు పనిచేస్తూ, ప్రైవేట్ వ్యక్తుల దౌర్జన్యాల నుండి పౌరుల ధన, మాన, ప్రాణ, ఆస్తిపాస్తులకు రక్షణ కల్పిస్తూన్నాయి. రాష్ట్ర హైకోర్టు తన స్వతంత్ర ప్రతిపత్తిని తన నిర్భయమైన నిష్పక్షపాతమైన తీర్పుల ద్వారా తమ ఉనికిని చాటుకొనుచున్నది.

### 15.14 స్వీయ అంచనా ప్రశ్నలు :

1. రాష్ట్ర హైకోర్టు నిర్మాణమును గూర్చి వ్రాయుము.
2. రాష్ట్ర హైకోర్టు అధికారములు - విధులను పేర్కొనుము.
3. రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానముల నిర్మాణమును, అధికార విధులను పేర్కొనుము.
4. న్యాయసమీక్ష అనగానేమి?
5. హైకోర్టు న్యాయపరిధి పేర్కొనుము.

### 15.15 ఉపయుక్త గ్రంధాలు :


| | | |
|---|---|---|
| Constitutional Law | : | S. N. Panda |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజకీయాలు | : | కె.పాండురంగం |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – రాజకీయాలు | : | కె.ఆర్. ఆచార్య (Ed) |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజకీయాలు | : | యమ్. సత్యనారాయణ రావు |


**యం. పాండురంగారావు**

# పాఠము - 16

# న్యాయ సంస్కరణలు

**అధ్యయన లక్ష్యాలు :**

* భారతదేశ న్యాయవ్యవస్థ, న్యాయస్థానాల నిర్మాణం,
* న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి
* సుప్రీంకోర్టు, హైకోర్ల్డు అధికారాలు
* న్యాయసమీక్ష, న్యాయక్రియాశీలత, న్యాయసంస్కరణలు

**పాఠ్యాంశ విషయ క్రమం :**


16.1 పరిచయం
16.2 న్యాయ వ్యవస్థ స్వభావం
16.2.1 న్యాయమూర్తుల నియామకం
16.2.2 పదవీ భద్రత
16.2.3 న్యాయమూర్తుల ఎలంనాలు
16.3 న్యాయవ్యవస్థ నిర్మాణం
16.3.1 సుప్రీంకోర్టు
16.3.2 హైకోర్టు
16.3.3 దిగువస్థాయి న్యాయస్థానాలు
16.4 న్యాయవ్యవస్థ ప్రాధాన్యత
16.5 న్యాయక్రియాశీలత
16.5.1
16.6 న్యాయసంస్కరణలు
16.6.1 లోక్అదాలత్
16.6.2 సత్వర న్యాయ విచారణ చేసే న్యాయస్థానాలు
16.6.3 నేషనల్ జ్యుడిషియల్ కమిషన్
16.6.4 గ్రామ న్యాయాలయాలు
16.7 ముగింపు


## 16.1 పరిచయం :

భారత రాజ్యాంగం దేశ సమాఖ్య వ్యవస్థలో కేంద్రానికి, రాష్ట్రాలకు ఏకీకృత, సంఘటిత న్యాయవ్యవస్థను ఏర్పాటు చేసింది. భారత న్యాయ వ్యవస్థలో వివిధ రకాలైన కోర్టులు ఉన్నాయి. ప్రతిస్థాయి కోర్టుకు, రాజ్యాంగం నిర్దేశించిన అధికార పరిధినిబట్టి వివిధ అధికారాలు, విధులు ఉంటాయి.

*

## 16.2 న్యాయ వ్యవస్థ స్వభావం:

భారత రాజ్యాంగం ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన ఒక స్వతంత్ర న్యాయశాఖను ఏర్పరచింది. అనగా న్యాయవ్యవస్థ కేంద్ర ప్రభుత్వ కార్యానిర్వాహక శాఖ, శాసన నిర్మాణ శాఖలతో ప్రమేయం లేకుండా స్వతంత్రంగా ఉంటుంది. పౌరుల హక్కులను కాపాడుతుంది.

న్యాయశాఖ స్వతంత్రత అనగా

* ప్రభుత్వ కార్యనిర్వాహక శాఖ, శాసన నిర్మాణశాఖ న్యాయవ్యవస్థ నిర్ణయంతో జోక్యం చేసుకోకూడదు.
* కార్యనిర్వహకశాఖ, శాసననిర్మాణ శాఖలపై న్యాయశాఖ ఆర్థికంగా ఆధారపడదు.
* న్యాయమూర్తులు నిర్భయంగా, నిష్పాక్షికంగా వారి కార్యకలాపాలను నిర్వహించగలగాలి.

రాజ్యాంగంలోని 4వ భాగం న్యాయవ్యవస్థ యొక్క స్వాతంత్ర్యతను చేకూర్చుతుంది. అవి:

ఎ) న్యాయమూర్తుల నియామకం

బి) పదవీభద్రత

సి) న్యాయమూర్తుల వేతనాలు

### 16.2.1 న్యాయమూర్తుల నియామకం :

సుప్రీంకోర్టు, హైకోర్టు న్యామూర్తులను వారికి గల అర్హతలతోపాటు న్యాయవృత్తిలో వారి సామర్థ్యం వంటి యోగ్యతలను బట్టి భారత రాష్ట్రపతి నిర్ణీత కాలానికి నియమిస్తారు.

### 16.2.2 పదవీభద్రత :

న్యామూర్తుల నియామకం రాష్ట్రపతి చేసినప్పటికి, తన అభీష్టం మేరకు వారిని పదవినుండి తొలగించడానికి వేలులేదు. తొలగింపు ప్రక్రియ చాలా క్లిష్టమైనది. కనుక వారికి రాజ్యాంగ పరంగా పదవీ భద్రత ఉంది.

### 16.2.3 న్యాయమూర్తుల వేతనాలు :

సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు భారీవేతనంతో పాటు వారి హెూదాకు తగినట్టుగా వసతి, వైద్యం మోదలగు సౌకర్యాలు, అనేక భాత్యాలు లభిస్తాయి.

## 16.3 న్యాయవ్యవస్థ నిర్మాణం :

భారత రాజ్యాంగం ఏకీకృత, సంఘటిత న్యాయవ్యవస్థను ఏర్పాటు చేసింది. క్రమానుగతంగా మూడు శ్రేణులలో వ్యవస్థీకృమైఉంది. సర్వోన్నత స్థాయిలో సుప్రీంకోర్టు, దాని క్రింది స్థాయిలలో వివిధ

రాష్ట్రాల హైకోర్టులు, వీటి క్రింది జిల్లా స్థాయిలో సబార్డినేట్ కోర్టులు పనిచేస్తాయి. దిగువ స్థాయి కోర్టులన్ని ఉన్నత న్యాయస్థానాల ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేస్తాయి.

### 16.3.1 సుప్రీంకోర్టు:

రాజ్యాంగంలోని 124వ అధికరణం ప్రకారం, సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తితో పాటు 28 మంది న్యాయమూర్తులున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని భారత రాష్ట్రపతి నియమిస్తారు. 1999నుండి సుప్రీంకోర్టు, హైకోర్టులలోని యితర న్యాయమూర్తులను సుప్రీంకోర్టు "కొలీజియం" (..) అనే వ్యవస్థ సూచనల మేరకు రాష్ట్రపతి నియామకం చేస్తున్నారు. ఈ "కొలీజియం" ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో నలుగురు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన బృందం న్యాయమూర్తుల నియామకంలో రాజకీయాలను తొలగించడానికి, కనీస అర్హతలు కల్పించబడ్డాయి. అవి :

ఎ) సుప్రీంకోర్టు న్యామూర్తిగా నియమించబడే వ్యక్తి భారత పౌరుడై ఉండాలి.

బి) ఏదైనా హైకోర్టులో న్యాయమూర్తిగా కనీసం 5సం॥లు పనిచేసి ఉండాలి లేదా,

ఇ) ఏదైన హైకోర్టులో కనీసం 10 సంవత్సరాలు న్యాయవాది అనుభవం కలిగిఉండాలి లేదా,

ఎఫ్) రాష్ట్రపతి అభిప్రాయంలో ఒక ప్రముఖ న్యాయవేత్త అయి ఉండాలి.

నియామకం తరువాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, యితర న్యామూర్తులు 65 సంవత్సరములు వయస్సు నిండేంతవరకు పదవిలో ఉంటారు. రాజ్యాంగంలోని నిర్దేశించబడిన పద్ధతిద్వారా "తొలగింపు" ప్రక్రియ ద్వారా అధ్యక్షుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించవచ్చు. భారత రాజ్యాంగంలోని 2వ షెడ్యూల్ ప్రకారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, యితర న్యామూర్తుల జీతభత్యాలను పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయిస్తుంది. న్యామూర్తుల స్వాతంత్ర్యతను, సమర్ధతను, నిష్పాక్షికతను కలిగించేందుకు వారికి భారీ నెలసరి జీతాలు నిర్ణయిస్తారు.

రాజకీయ వివాదాలనుండి న్యామూర్తులను దూరంగా ఉంచడానికి, రాజ్యాంగం వారికి కొన్ని ప్రత్యేక సదుపాయాలను కల్పించింది. న్యాయమూర్తుల అధికారక నిర్ణయాలు, చర్యలకు వ్యతిరేకంగా విమర్శలు చేయడాన్ని రాజ్యాంగం నిషేధిస్తుంది.

సుప్రీంకోర్టు తీర్పులను ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘించినా, తీర్పులకు పక్షపాతం ఆపాదించినా అటువంటి వారిని న్యాయవాధిక్కారం కింది శిక్షించె అధికారం సుప్రీంకోర్టుకు ఉంటుంది. సుప్రీంకోర్టు అధికారాలు విధులను క్లుప్తంగా తెలుసుకుందాము అవి:

1) స్వత:సిద్ధమైన ప్రాధమిక విచారణ అధికారపరిధి

2) అప్పిళ్ళ విచారణ అధికారపరిధి

3) సలహారూపక విచారణ అధికారపరిధి

4) కోర్టుఆఫ్ రికార్డు

### 16.3.2 హైకోర్టు :

భారత రాజ్యాంగంలోని, 6వభాగంలో 5వ అంశం ద్వారా ప్రతి రాష్ట్రానికి ఉన్నత న్యాయస్థానంగా ఒక హైకోర్టు ఉంటుంది. ఒక రాష్ట్రానికి, కేంద్రపాలిత ప్రాంతానికి లేదా రెండు అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు కలిపి ఒక హైకోర్టు ఉండవచ్చు. యివి భారత సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో పనిచేస్తాయి. ప్రస్తుతం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కలుపుకొని 25 హైకోర్టులు ఉన్నాయి.

ప్రతిహైకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, కొందరు న్యాయమూర్తులు ఉంటారు. న్యాయమూర్తుల సంఖ్య రాష్ట్రాల అవసరాలను బట్టి మారుతూ ఉంటుంది. హైకోర్టు న్యాయమూర్తులను సుప్రీంకోర్టు "కొలిజియం" సిఫార్సుల మేరకు భారత రాష్ట్రపతి నియమిస్తారు. నియమించేటప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఆ రాష్ట్ర గవర్నర్‌ను సంప్రదిస్తారు. హైకోర్టు న్యాయమూర్తిగా నియమించబడే వ్యక్తికి నిర్ధేశించబడిన అర్హతలు కలిగి ఉండాలి అవి:

ఎ) భారత పౌరుడై ఉండాలి

బి) జిల్లాస్థాయి లేదా క్రింద స్థాయి న్యాయస్థానంలో కనీసం పది సంవత్సరాల పాటు న్యాయ సంబంధ పదవిలో ఉండాలి.

సి) ఏదైనా హైకోర్టులలోగాని, వివిధ హైకోర్టుల్లో గాని కనీసం పదేళ్ళపాటు నిరవధికంగా న్యాయవాది అయివుండాలి.

నియమితులైన హైకోర్టు న్యాయమూర్తులు 62 సంవత్సరాల వయస్సువరకు పదవిలో కొనసాగవచ్చు. హైకోర్టు అధికారాలు 3 కేటగిరిల క్రింద పేర్కొనవచ్చు. అవి:

ఎ) ప్రాధమిక విచారణ అధికారపరిధి

బి) పునర్విచారణ అధికారపరిధి

సి) కోర్టుఆఫ్ రికార్డు

### 16.3.3 దిగువస్థాయి న్యాయస్థానాలు

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో జిల్లాస్థాయిలో న్యాయస్థానాలు క్రమానుగత శ్రేణిలో ఉంటాయి. ఇవి అన్ని కూడా హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తాయి. అవి సివిల్ కోర్టులు, క్రిమినల్ కోర్టులు, రెవిన్యూ కోర్టులు యితర న్యాయస్థానాలు. రాష్ట్రప్రభుత్వం ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు లేదా అంతకంటే ఎక్కువ జిల్లాలకు కలిపి, అక్కడి కేసుల సంఖ్య, జనాభాను బట్టి ఒక కోర్టును ఏర్పాటు చేస్తుంది. జిల్లాలో సివిల్, క్రిమినల్, రెవిన్యూ కేసులను విచారించడానికి వేరువేరు కోర్టులుంటాయి. సివిల్ కేసులను విచారించేటప్పుడు జిల్లా జడ్జీకోర్టు అని, క్రిమినల్ కేసులను విచారించేటప్పుడు జిల్లా సెషన్స్ కోర్టు అని వ్యవహరిస్తారు.

భారత రాజ్యాంగం దిగువస్థాయి న్యాయవ్యవస్థకు స్వాతంత్ర్యత కలిపించింది. వీటికి జిల్లాజడ్డి అత్యుతన్న అధికారి జిల్లాకోర్టుల న్యాయమూర్తులను రాష్ట్ర గవర్నర్ సంబంధిత రాష్ట్రంలోని హైకోర్టు

ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి నియమిస్తాడు. జిల్లా కోర్టు న్యాయమూర్తిగా నియామకం కావడానికి ఒక వ్యక్తి ఏడు సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేస్తూ ఉండాలి. జిల్లాకోర్టు ప్రధానవిధి. వివిధ కేసులను విచారించి పరిష్కరించడం ముఖ్యంగా వారసత్వ చట్టం, పెద్దల – పిల్లల పరిరక్షణ చట్టం, భూసేతరణచట్టం మొదలైనవి స్వీకరించవచ్చు.

## 16.4 ప్రాధాన్యత :

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయశాఖను గురించి బ్రిటీష్ కాలంలో గుర్తించవచ్చు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన న్యాయవ్యవస్థ, దేశంలోని దిగువస్థాయి న్యాయస్థానాలన్ని సుప్రీంకోర్టు నిర్ణయాలు తప్పక పాటించాలి హైకోర్టుల నుంచి వచ్చే సివిల్, క్రిమినల్ కేసుల అప్పీళ్ళను సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం. సుప్రీంకోర్టు, హైకోర్టులకు రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారంతోపాటు న్యాయసమీక్ష అధికారం కూడ ఉంటుంది. భారత రాజ్యాంగంలోని నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర–రాష్ట్ర శాసనసభలు నిర్మంచిన శాసనాలు లేదా అధికారిక చర్యలను చెల్లవని ప్రకటించి, కొట్టివేసే అధికారాన్ని న్యాయసమీక్ష అధికారమని అంటారు. ఈ విధంగా సుప్రీంకోర్టు ప్రాధమిక హక్కుల సంరక్షునిగా వ్యవహరిస్తుంది.

యిటీవల కాలంలో ప్రజా ప్రయోజనాలను, మానవ హక్కులను కాపాడటానికి కోర్టులు అనేక తీర్పులు, ఆదేశాలు జారీచేసాయి. ప్రజాప్రయోజనాలు వ్యాజ్యం రూపంలో ఎవరైనా సరే కోర్టులను ఆశ్రయించవచ్చును. ఈ విధానం న్యాయశాఖ క్రియాశీలతను విపరీతంగా పెంపొందించింది. అంతేకాక వివిధ చట్టాల ద్వారా న్యాయవ్యవస్థ సంస్కరణలు చోటు చేసుకున్నాయి.

## 16.5 న్యాయక్రియాశీలత :

న్యాయసమీక్షాధికారం యొక్క మరొక రూపమే న్యాక్రియాశీలత (Judicial Activism) అని భావించవచ్చు. కోర్టులు న్యాపరమైన వివరణకు మాత్రమే పరిమితం కాకుండా తను విచారణ క్రమంలో ఒక చట్టాన్ని సృష్టించడాన్ని న్యాక్రియాశీలత అంటారు. న్యాస్థానాలు వాటి ముందు ఉన్న వివాదాలను పరిష్కరించడానికి పరిమితం కావటానికి బదులుగా ఒక కొత్త నిబంధనను అమలుచేస్తాయి. తద్వారా తను సాంప్రదాయవిధులకు, పాత్రకు పరిమితం కాకుండా శాసనసభవలె వ్యవహరిస్తాయి. శాసన మూలాధారాలలో న్యామూర్తుల వ్యాఖ్యానాలు కూడా ప్రముఖ పాత్ర వహిస్తాయని విదితమే. ప్రభుత్వం, పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీల భాద్యతల వైఫల్యం ఫలితంగా న్యాయశాఖ క్రియాశీలత ఏర్పడుతుంది. శాసననిర్మాణ శఖ, కార్యనిర్వాహక శాఖకు వాటి భాద్యతను గుర్తు చేసి వాటిని కార్యోన్ముఖులుగా చేయడమే న్యాయశాఖ క్రియాశీలత. భారతదేశంలో న్యాయశాఖ క్రియశీలత యొక్క ప్రతిఫలమే "ప్రజా ప్రయోజన వాజ్యం" (Public Interest Litigation, PiL)

న్యాయశీలత ఫలితంగా సామాన్య ప్రజానీకానికి కోర్టులు అందుబాటులోకి వచ్చాయి. న్యాస్థానాలను సామాజికి వ్యవస్థలుగా నెలకొనేందుకు వీలుకల్పించిందని చెప్పవచ్చు. న్యాక్రియాశీలత అధికార పృధక్కరణ

సిద్ధాంతానికి వ్యవతిరేకం అనే వాదన ఉన్నప్పటికి, న్యాయ సంస్కరణలు న్యావ్యవస్థ పట్ల ప్రజాదరణ పెరుగుతుందని పేర్కొనవచ్చును.

16.5.1

న్యాయక్రియాశీలత విదానం ద్వారా లేఖలను, తపాలా ఫిర్యాదులు (పోస్ట్‌కార్డులు) వార్తాపత్రికలు సంపాదకీయాలను సైతం దానాలుగా కోర్టులు స్వీకరిస్తున్నాయి. ఉదా॥ పోలీసుల జులుం వల్ల జైలు ఖైధీలు అంధత్వానికి గురికావడం, రాతి గనులలో శ్రామికుల దుస్థితి మైనరు బాలికలపై అత్యాచారం మొదలైన కేసులు న్యాయక్రియాశీలతే భారతదేశంలో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేలా ప్రయత్నించింది. ఎన్నికల బరిలో ఉన్నత అభ్యర్థులు తమ అర్హతలు, ఆస్తి ఆదాయ వివరాలను అఫిడవిట్ ద్వారా వెల్లడించడం వంటివి న్యాయ క్రియాశీలతకు ఉదాహారణ. ప్రజాదరణ పొందిన ఉమ్మడి సివిల్‌కోడ్ అమలు తీర్పు (షాబానో వివాదం), రాజకీయాలలో నేర ప్రపంచం ప్రభావంపై వోహ్రాని వేదిక (..0 అకాశవాణి, దూరదర్శన్‌లకు స్వయంప్రతిపత్తి, పంజాబ్‌లో మానవహక్కుల ఉల్లంఘన వివాదాలు, న్యాయక్రియాశీలత మూలంగా సామాన్య ప్రజానీకానికి కోర్టులు అందుబాటులోకి రావడమే కాకా, న్యాయస్థానాలను సామాజిక వ్యవస్థలుగా నెకొనేందుకు వీలుకల్పించిందని చెప్పవచ్చును ముఖ్యంగా నిరుపేద, నిమ్నవర్గాలవారు ప్రజా ప్రయోజనాల రూపంలో న్యాయ సహాయం పొందవచ్చు ముఖ్యంగా కార్యనిర్వాహకవర్గం జవాబుదారి తనాన్ని పెంపొందించింది. న్యాయవ్యవస్థ సంస్కరణకు కొన్ని చర్యలు రూపొందించబడ్డాయి. వాటినే న్యాయసంస్కరణలుగా పేర్కొనవచ్చు.

## 16.6 న్యాయసంస్కరణలు :

భారతదేశ న్యాయవ్యవస్థ సంస్కరణలు వాటి ఆవశ్యకతను అవగాహన చేసుకోవలసిన భాద్యత కలదు. భారత న్యావ్యవస్థ పెరిగిపోతున్న పెండింగ్ కేసులు, న్యాయ విచారణలో తీవ్రజాపప్యం విమర్శలకు దారితీస్తుంది. "న్యాయం ఆలస్యం అయితే, న్యాం తిరస్కరించినట్టే" (Justice dlelayed is Justice denied) నేటివరకు తీర్పుకోసం అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం న్యాయవ్యవస్థలో నిర్మాణాత్మకమైన, విధాన పరమైన లోపాలు కలవని విమర్శకుల అభిప్రాయం. ఉద్దేశ్యపూర్వకంగా కేసులని వాయిదా వేయడం, కొత్త కేసులు ఎన్నోరావడం కేసుల భారం పెరిగి తీర్పులు యివ్వడంలో మరింత జాప్యం జరుగుతుంది. క్లిష్టమైన న్యాయప్రక్రియలు, వ్యయ-ప్రయాసలు మరింత ఆలస్యం చేస్తున్నాయి. న్యాయవ్యవస్థని మెరుగుపరచడానికి ఎప్పటికప్పుడు శాసనచర్యలు తీసుకోబడుతున్నాయి. అవే న్యాయసంస్కరణలు. అవి:

(ఎ) లోక్ అదాలత్ (Lok Adalath)

(బి) సత్వర న్యాయవిచారణ చేసే న్యాయస్థానాలు (FAST TRACK COURTS)

(సి) నేషనల్ జ్యుడిషియల్ కమిషన్ (NATIONAL JUDICIAL COMMISSION)

(డి) గ్రామ న్యాయాలయాలు (Village Courts)

### 16.6.1 లోక్ అదాలత్ :

లోక్ అదాలత్ అధికారపరిధి బారత సుప్రీంకోర్టుకు లోబడి ఉంటుంది. లోక్ అదాలత్ అనే హిందీ పదానికి సమాన అర్థం ప్రజాన్యాయస్థానం. సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు ఉచిత, త్వరితగతిన, సరైన న్యాయసేవలను అంఇంచడానికి లోక్ అదాలత్‌లు ఏర్పాటు చేయబడినాయి. భారతదేశంలో 1982లో గుజరాత్ రాష్ట్రంలో మొదటిసారిగా లోక్ అదాలత్ నిర్వహించబడింది. దానిని ప్రాతిపదికగా లోక్ అదాలత్‌కు చట్ట బద్ధత కలిపించే "లీగల్ సర్వీసెస్ అథారిటీస్" చట్టాన్ని 1987లో ఆర్టికల్ – 39ఎ రూపొందించారు. ఒక ప్రాంతంలో ఏర్పరచే లోక్ అదాలత్‌లో పదవిలో ఉన్న లేదా పదవీ విరమణ చేసిన న్యాయాధికారి, యితర వ్యక్తులు సభ్యులుగా వ్యవహరిస్తారు.

లోక్ అదాలత్ విచారణ అధికార పరిధిని వివిధ వివాదాలలో పార్టీల మధ్య రాజీ కుదర్చడానికి లేదా వ్యక్తుల మధ్య సామరస్యం తేవడానికి ఉద్దేంశించబడ్డాయి. ముఖ్యంగా :

1) న్యాయస్థానానికి వెళ్ళి పెండింగ్‌లో ఉన్న వివాదాలు
2) అంతకుముందు ఏ న్యాయస్థానానికి వెళ్ళకుండా, పెండింగ్‌లో ఉండి లోక్ అదాలత్ అధికార పరిధిలోని వచ్చే వివాదాలు.
3) లోక్ అదాలత్ వెలువరించిన నిర్ణయాలకు చట్టబద్ధమైన ప్రతిపత్తి కలిగిఉంటాయి. యిరుపక్షాలు వీటిని తప్పనిసరిగా పాటించాలి.
4) సాధారణ కోర్టులో వీలు కాకపోయిన, లోక్ అదాలత్‌లో యిరుపక్షాలు, జడ్జీను నేరుగా సంప్రదించి, తమ సమస్యలను తెలుపవచ్చు.

**లోక్ అదాలత్ అధికారాలు :**

సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాసేవలను అందించాలని మరియు ...... ఎవరికి న్యాయం నిరాకరించబడకుండా ఉండేలా ఈ చట్టం నిర్ధేశిస్తుంది.

1) లోక్ అదాలత్ సివిల్ కోర్టుకు సమానమైన అధికారాలను కలిగి ఉంటుంది. మరియు సివిల్ ప్రొసిజర్ కోడ్ కింద నిర్వహించబడుతుంది.
2) సాక్షి హాజరును పిలిపించి అమలు చేసే అధికారం దీనికి ఉంది.
3) నిర్ధిష్ట కేసుకు సంబంధించి సాక్ష్యాలను స్వీకరించే అధికారం.
4) లోక్ అదాలత్ ఏదైనా వివాదాన్ని నిర్ణయించడానికి దాని స్వంత విదానాన్ని అనుసరించే అధికారం కలిగి ఉంటుంది.
5) లోక్ అదాలత్ ప్రక్రియలను న్యాపరమైన చర్యలుగా పరిగణిస్తారు.

**లోక్అదాలత్ ప్రక్రియ :**

1) పార్టీలు మొదట వివాదాన్ని దాఖలు చేయాలి. లేదా కనీసం మౌఖికంగా కోర్టుముందు విషయాన్ని ప్రస్తావించాలి.
2) అన్ని పక్షాల వాదనలు విన్న తర్వాత వివాదాన్ని లోక్ అదాలత్ మరియు కోర్టుకు రిఫర్ చేయడానికి పార్టీలోని ఎవరైనా దరఖాస్తును దాఖలు చేయవచ్చు. ప్రాధమిక అవసరాలు నెరవేరినట్లయితే మరియు పరిష్కారానికి ఏదైనా అవకాశం ఉంటే, అప్పుడు పార్టీలు వివాదాన్ని లోక్ అదాలత్కు సూచించవచ్చు.
3) లోక్ అదాలత్ న్యాయం మరియు సమానత్వ సూత్రాలకు అనుగుణంగా సరైన పరిష్కారానికి రావడానికి ప్రయత్నిస్తుంది.
4) లోక్ అదాలత్లో వివాదానికి పరిష్కారము రాకపోతే, వివాదం కోర్టుకు తిరిగివస్తుంది.
5) లోక్ అదాలత్లు అన్ని సివిల్ కేసులు, వైవాహిక వివాదాలు, భూవివాదాలు, విభజన/ఆస్థివివాదాలు, కార్మిక వివాదాలు మరియు కాంపౌండబుల్ కాని క్రిమినల్ కేసులను పరిష్కరించగలవు.
6) లోక్ అదాలత్ అవార్డుకు తీర్పు వ్యతిరేకంగా ఏ కోర్టుకు అప్పీల్ చేయరాదు.
7) లోక్ అదాలత్ బెంచ్ని కలిగి ఉన్న న్యాయ నిపుణులు, స్నేహపూర్వక వాతావరణంలో రాజీలేదా పరిష్కారానికి చేరుకోవడానికి పార్టీలకు మార్గ నిర్దేశం చేస్తారు.
8) లోక్ అదాలత్ ముందు తమ కేసులను పరిష్కరించుకోవడానికి పార్టీలు ఎటువంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదు.

**లోక్ అదాలత్ రకాలు :**

ఎ) జాతీయ లోక్ అదాలత్ – 2015 నుండి భారతదేశం అంతటా నిర్ధిష్ట అంశాలపై ప్రతి నెలా ఇవి నిర్వహించబడుతున్నాయి.
బి) మెగాలోక్అదాలత్ రాష్ట్రంలోని అన్ని కోర్టులలో ఒకేరోజు నిర్వహించబడుతుంది.
సి) మొబైల్ లోక్అదాలత్లు వివాదాలను పరిష్కరించడానికి సహాయపడటంలో దేశవ్యాప్తంగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణిస్తాయి.
డి) శాశ్వత లోక్ అదాలత్ – ఇది సివిల్ కోర్టు దీని ప్రధాన ఉద్ధేశ్యం ఒక వ్యక్తిని లేదా పత్రాన్ని పిలిపించడం. భారతదేశంలో రాష్ట్రస్థాయిలో శాశ్వత లోక్అదాలత్లు ఏర్పాటు చేయబడ్డాయి. యిది ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్కు కట్టుబడి ఉండదు. దాని స్వంత విధానాలను రూపొందించుకోవడానికి దీనికి విస్తృత అధికారాలు ఉన్నాయి. 2015, సెప్టెంబర్ 30 నాటికి లోక్ అదాలత్ల ద్వారా 15.14 లక్షల లోక్ అదాలత్లు నిర్వహించబడ్డాయి.

### 16.6.2 సత్వర న్యాయవిచారణ చేసే న్యాయస్థానాలు :

న్యాయ సంస్కరణలలో భాగంగా భారత ప్రభుత్వం 2000 సం॥లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు (FAST TRACK COURTS ) ఏర్పాటు చేయబడినవి. దిగువ న్యాయస్థానాలలోని పెండింగ్ కేసులని సత్వరం పరిష్కరించడానికి ఇవి ఏర్పాటు చేశారు. కొన్ని ప్రయోజనం లేని కేసులను రద్దు చేయవచ్చునని సుప్రీంకోర్టు ఈ న్యాయస్థానాలకి సూచించింది. అయితే, ఏవైనా కేసుల్లో న్యాయపరమైన అంశాలు ఏమీ లేవని కోర్టు భావించినట్లయితే వాటిని రద్దు చేయవచ్చు.

సత్వర న్యాయవిచారణ చేసేందుకు ఏర్పాటు చేయబడిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, మిగతాకోర్టుల మాదిరిగానే ఈ కోర్టు కూడా న్యాయశాస్త్రానికి లోబడి పనిచేస్తుంది. కాకపోతే ప్రత్యేక అధికారాలుంటాయి. కేసుకు సంబంధించి పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశాక కోర్టులో విచారణ మొదలవుతుంది. ప్రతిరోజు న్యామూర్తి విచారిస్తూ ఉంటారు. పోలీసులు సేకరించిన ఆధారాలను, సాక్ష్యాను పరిశీలిస్తుంటారు. వీలైనంత త్వరగా, కేసును అధ్యయం చేసి, సాక్ష్యాధారాలన్ని పరిశీలించి, తీర్పు చెప్తారు.

ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేశాక, కేసుకు సంబంధించి పోలీసులు త్వరితగతిన ఆధారాలు సేకరిస్తారు. ఆ వెంటనే కోర్టులో ఛార్జిషీట్ వేస్తారు. సాక్షులు చెప్పిన విషయాలను, పోలీసులు సమర్పించిన ఆధారాలను న్యామూర్తి పరిగణలోనికి తీసుకుంటారు. సాక్ష్యాదారాలన్ని పరిశీలించాక, నిజనిజాలు తేలాక దోషులకు కోర్టు శిక్షవిధిస్తుంది.

ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల (FTCలు) ఏర్పాటు మరియు దాని పనితీరు సంబంధిత హైకోర్టులతో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటుంది. 14వ ఆర్థిక సంఘం 2015-20లో క్రూరమైన నేరాలకు సంబంధించి 1800 FTC లను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. మహిళలు, పిల్లలు, సినియర్ సిటిజన్లు, HIV/ AIDS మొదలగు వాటికి సంబంధించిన సివిల్ కేసులు మరియు ఆస్తి సంబంధిత కేసులు 5 సం॥లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి. దేశవ్యాప్తంగా 850 FTC లు పనిచేస్తున్నాయి. 2014 నుండి మొత్తం 33 లక్షలకు పైగా పెండింగ్ కేసులను FTC లు పరిష్కరించాయి.

### 16.6.3 నేషనల్ జ్యుడిషియల్ కమిషన్ ( NJC)

న్యాయసంస్కరణలలో భాగంగా భారత సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో 2005లో కేంద్రప్రభుత్వం న్యాయమూర్తులను జవాబుదారులుగా చేయడానికి నేషనల్ జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యామూర్తి ఆద్వర్యంలో సుప్రీంకోర్టు యితర న్యాయమూర్తులు, హైకోర్టుల ప్రదాన న్యాయమూర్తులు ఈ కమిషన్ సభ్యులుగా ఉంటారు. న్యాయమూర్తుల నిష్పాక్షికత, విక్షరహిత ప్రవర్తన, వారి స్థిరాస్తులను గురించి పర్యవేక్షించడం ఈ కమిషన్ ముఖ్యవిధి.

### నేషనల్ జ్యుడిషియల్ కమిషన్ లో ముఖ్యాంశాలు :

* న్యాయమూర్తుల బదిలీలను నియంత్రించి, న్యాయ ప్రమాణాలను నిర్ధేశిస్తుంది.

* న్యాయమూర్తుల జవాబుదారితనాన్ని, అత్యున్నత న్యాయస్థానం లేదా హైకోర్టు న్యామూర్తి యొక్క అధికార దుర్వినియోగంలేదా అసమర్ధత పై వ్యక్తిగత ఫిర్యాదులను పరిక్షించడానికి మరియు దర్యాప్తు ప్రక్రియలను నియంత్రించడానికి విశ్వసనీయమైన మరియు అనుకూలమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.
* న్యాయమూర్తిని తొలగించె విషయాలకు సంబంధించి రాష్ట్రపతికి పార్లమెంట్ లో చర్చద్వారా తెలియజేయవలసింది.
* జాతీయ న్యాయ నియామకాల కమిషన్ బిల్లు 2014 పారదర్శకమైన వ్యవస్థను కలిగి ఉండటానికి రూపొందించబడింది.
* 99వ రాజ్యాంగ సవరణ చట్టం 2014, NJAC సభ్యులు శాసన, న్యాయ మరియు పౌర సమాజానికి చెందిన సభ్యులను కలిగిఉండాలని చట్టం ప్రతిపాదించింది.

NJAC భావన 1993, 1998 మరియు 2016లో మూడుసార్లు సుప్రీంకోర్టు పరిశీలనలోకి వచ్చింది. మూడుసార్లు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ప్రాముఖ్యతనిస్తూ, సుప్రీంకోర్టు NJAC యొక్క ఫ్రేమ్ వర్క్‌ను కొట్టివేసింది. యిటీవల ఈ బిల్లును రాజ్యసభలో వ్యతిరేకించారు. దీనిని “రాజ్యంగ అసంభవం” అని పేర్కొన్నారు.

న్యాయమూర్తుల నియామకంలో శాసనసభల ప్రమేయం ‘పరస్పరత’ సంస్కృతిని సృష్టించడానికి దారితీయవచ్చు.

### 16.6.4 గ్రామ న్యాయాలయాలు :

న్యాయ సంస్కరణలో మరొక ముఖ్యమైన అంశం గ్రామ న్యాయాలయాల సంస్థను ఏర్పాటు చేయడం. 2003లో జస్టిస్ ఎమ్.జగన్నాధరావు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఏడవలోక్‌కమిషన్ గ్రామ న్యాయాలయాల ఏర్పాటు ను ప్రతిపాదించింది. 2009 గ్రామ న్యాయాలయాల చట్టం ద్వారా కొన్ని రాష్ట్రాలలో గ్రామ స్థాయి న్యాయాలయాలు ఏర్పాటు అయినాయి.

గ్రామీణ ప్రాంతాలలో ఈ న్యాయలయాలు ఏర్పాటు చేస్తారు. ఆస్తికొనుగోలు, కాలువనీరు వినియోగంలో వివాదాలు, కనీస వేతనాల చట్టం, వ్యవసాయ భూమి భాగస్వామ్య వివాదాలు తదితరాలు గ్రామ న్యాయాలయాల పరిధిలోకి వస్తాయి. వీటిద్వారా గ్రామీణ ప్రాంతప్రజల వివాదాలకు ఉచిత, సత్వర న్యాయాన్ని అందించడం వీటి ముఖ్య ఉద్దేశ్యం. సివిల్ కేసులను తొలుత రాజీ మార్గంలో మధ్యవర్తిత్వ కేంద్రాలుగా పనిచేస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 42 గ్రామ న్యాయాలయాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తోంది. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 12 విలేజ్ కోర్టులను, ప్రకాశం జిల్లాలో 8, నెల్లూరు, కర్నూలు, శ్రీకాకుళం

జిల్లాల్లో ఒక్కొక్కటి ఏర్పాటు చేశారు. గ్రామ న్యాయాలయాల చట్టం 2009 అక్టోబరు 2న గాంధీజయంతి సందర్భంగా అమల్లోకి వచ్చింది. ఈ కోర్టులకు క్రిమినల్, సివిల్‌కోర్టులకుండే అధికారాలు ఉంటాయి. న్యాయాధికారిని హైకోర్టు సంబందిత రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. మార్చి 2015 నాటి మన దేశంలో 194 గ్రామ న్యాయాలయాలు ఉన్నాయి. అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో వీటిని ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామ న్యాయాలయంలో ఒక సూపరింటెండెంట్, స్టెనోగ్రాఫర్, జూనియర్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్, ఆఫీస్ సబార్డినేట్ విధులు నిర్వహిస్తారు.

16.7 ముగింపు :

న్యాయ సంస్కరణలలో భాగంగా లోక్‌అదాలత్ సత్వరన్యాయ విచారణ చేసే న్యాయస్థానాలు, నేషనల్ జుడీషియల్ కమిషన్, గ్రామ న్యాయాలయాలు, ఏర్పాటైనా, నిరుపేద, నిమ్న వర్గాల ప్రజలకు సరైన న్యాయం యింకా అందుబాటులో లేదనే చెప్పాలి.

**References Books :**


1) J.J. Johari (1995) : The Constitution of India

2) Subhas Kashyap : our Constitution 2011.
3) D.D. Basu : Introcuction to the constitution of India.


ప్రశ్నలు :

**I**

1) భారత న్యాయశాఖ స్వభావం గురించి వ్రాయుము
2) భారత రాజకీయ వ్యవస్థలో న్యాయసంస్కరణలను తెలుపుము

**II**

1) న్యాయశాఖ క్రియాశీలత
2) సుప్రీంకోర్టు అధికాలు - విధులు
3) న్యాయక్రియాశీలత ప్రాముఖ్యత


పసుమర్తి అప్పారావు,
లెక్చరర్
టి.జె.పి.యస్. కాలేజ్ గుంటూరు.